సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 281

గురువారం 1-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్ న్యూఇయర్ డిస్కౌంట్ సేల్

న్యూఇయర్‌కు సోనోవిజన్ అందించే డిస్కౌంట్‌లో అన్ని కంపెనీల LED, వాషింగ్‌మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, AC, ఎయిర్ కూలర్స్, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ అన్ని పెద్ద కంపెనీల నుండి Premium మోడల్స్ సోనోవిజన్‌లో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్ న్యూ ఇయర్ సందర్భంగా పెద్ద మొత్తంలో లభించే క్యాష్‌బ్యాక్ పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

2026 Happy new year

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్ అందించే అతిపెద్ద ఎలక్ట్రానిక్ స్టోర్

అతి తక్కువ ధరలు · Lowest Prices GUARANTEED Best Service · నమ్మకమైన సర్వీస్

సోనోవిజన్ న్యూ ఇయర్ సేల్

LG 195 Cm (77") OLED — Flexi EMI : 6999/-

SAMSUNG 189 Cm (75") 4K QLED — Flexi EMI : 2990/-

SONY 164 Cm (65") LED 4K Ultra HD Smart — Flexi EMI : 2995/-

LG 164 Cm (65") LED 4K UHD — Flexi EMI : 2999/-

Haier 139 Cm (55") LED 4K HD Smart — Flexi EMI : 1994/-

TCL 139 Cm (55") Mini LED — EMI : 3750/-

LLOYD 108 Cm (43") LED 4K UHD — EMI : 2016/-

vivo 5G X - 300 Pro 8/0, 12/0,24/0 Schemes Available 10% Cash Back — EMI : 4666/-

oppo F-31, F-31 PRO 5G 8/0, 9/0 Schemes & 12/1 Scheme Available — EMI : 2500/-

iPhone 17, 17 Pro 4000/- Cash Back 12/0, 24/0 & 24/8 Schemes Available. Selected Bank Cards (Exchange Bonus 8000/-) iPhone 16 EMI : 3454/- iPhone 16+ EMI : 3745/-

SAMSUNG S-25 Ultra Mobile 12000/- Cash Back 24/0 Scheme Available — EMI : 4875/-

ONEPLUS 15 5G Ram Expandable Instant Cash Back ICICI Credit Card 12/4 Scheme Available — EMI : 3750/-

realme 15 - 5G 6/0, 8/2, 10/3 Schemes Available Selected Models — EMI : 3700/-

mi Redmi 5G Note 15 Series 6/0, 8/0, 10/2, 12/4 Schemes Available

Smart Watch, Ear Buds, Mobile Accessories — Boat, Realme, Fastrack, Hapipola

hp 12/4 Scheme Available — EMI : 4333/-

Lenovo 12/4 Scheme Available — EMI : 4166/-

DELL 15/5 Scheme Available — EMI : 4583/-

ASUS 12/4 Scheme Available — EMI : 3960/-

MacBook 24/0 Scheme Available — EMI : 4166/-

boAt Sound Bar

Brand	Product	Starting EMI
LG	5 & 3Star Inverter A.C	2833/-
LLOYD	5 & 3Star Inverter A.C	2805/-
BLUE STAR	5 & 3Star Inverter A.C	2882/-
VOLTAS	5 & 3Star Inverter A.C	2728/-
DAIKIN	5 & 3Star Inverter A.C	2843/-
Godrej	5 & 3Star Inverter A.C	2799/-
HITACHI	5 & 3Star Inverter A.C	2805/-
Haier	5 & 3Star Inverter A.C	3292/-

Brand	Product	EMI
LG	FL W/M 12/7 Kg 100% Dryer	5125/-
LG	FL W/M 9-Kg	1999/-
SAMSUNG	FL W/M 12-Kg	1990/-
BOSCH	FL W/M 7-Kg	2750/-
LG	TL W/M 7-Kg	1475/-
Whirlpool	TL W/M 7-Kg	1267/-
IFB	TL W/M 7-Kg	1734/-
LG	Semi W/M 7-Kg	892/-
LLOYD	Semi W/M 7-Kg	959/-

Brand	Product	EMI
LG	RF SBS 635 Ltrs	4999/-
SAMSUNG	RF SBS 650 Ltrs	3990/-
LG	RF FF 466 Ltrs	4400/-
LG	RF FF 272 Ltrs	2463/-
Godrej	RF FF 270 Ltrs	1840/-
LG	RF FF 246 Ltrs	1935/-
Haier	RF FF 240 Ltrs	1994/-
Whirlpool	RF FF 235 Ltrs	1800/-
LG	RF DC 210 Ltrs	1583/-
VOLTAS beko	RF DC 175 Ltrs	1041/-
LLOYD	RF DC 188 Ltrs	1160/-

Product	Starting Price
Water Dispenser	Rs: 9500/-
Water Purifier RO	Rs: 13000/-
Water Geyser 10 Litres	Rs: 6500/-
Microwave Oven	Rs: 7500/-

KITCHEN SMALL APPLIANCES

Product	Starting Price
Air Chimney	Rs: 8100/-
3 Burner Glass Cooktop	Rs: 5000/-
Wet Grinder	Rs: 3100/-
Rice Cooker	Rs:1650/-
Mixer Grinder 3 Jar, 750 Watts	Rs: 2900/-

Juicer, Air Fryer, Kettle, Iron Box, Blender

T & C Apply

BAJAJ BUILT FOR LIFE · Preethi · Prestige · HAVELLS · morphy richards · KENT Mineral RO · EUREKA FORBES · FABER · pureit · V-GUARD · Sunflame · Crompton · AO Smith · Butterfly · Vidiem

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం

డైమండ్‌పార్క్-1, ద్వారకా నగర్, వైజాగ్. - 8333924946

డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929

ద్వారకానగర్ 2వ లైన్, పోలక్స్‌స్కూల్ ఎదురు, వైజాగ్. 8712635857, 858, 859.

దువ్వాడ స్టేషన్ రోడ్, కుర్మన్నపాలెం. 8712416261, 62, 63.

శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127

న్యూ గాజువాక జంక్షన్,గాజువాక. 9440804187, 9100991705

న్యూ సుకన్య థియేటర్,గోపాలపట్నం 9100991704, 9154281129

భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833

కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి

కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212

జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119

ఇన్నీస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99

రాజమండ్రి - 4, కోటిపల్లి బస్టాండ్ వి.టి.కాలేజ్ రోడ్ - 9246666212.

రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201

సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78

శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా

చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913

ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు. - 8712600519, 20, 21

ఒంగోలు, బాపూజి మార్కెట్, 9246666329, 9154279911

పశ్చిమ గోదావరి

జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175

బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172

అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112

అంబికాదేవి టెంపుల్, సత్రంపాడు, ఏలూరు - 8712635838, 839

పైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115

తాడేపల్లిగూడెం, గొల్లగూడెం సెంటర్, 8712635854, 55, 56

అమలాపురం, కె.యన్.ఎఫ్. రోడ్, 8712416257, 58, 59.

విజయనగరం

3 లాంతర్ల సెంటర్, 9246666208, 9154281239

ఐస్ ఫ్యాక్టరి జంక్షన్, 8712600523, 8712600535

శ్రీకాకుళం, రామలక్ష్మణ్ జంక్షన్, జి.టి.రోడ్. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా.

రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202

కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209

ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640

మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702

దుర్గా ప్లాజా, యం.జి.రోడ్, పటమట, విజయవాడ. 8712417841, 42, 43.

రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533

పాయకాపురం, విజయవాడ. 8712648704, 05, 06.

విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.

ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664

ఎనికేపాడు - 1, విజయవాడ. 9100991703, 9154281626

ఎనికేపాడు - 2, ఏలూరు రోడ్, విజయవాడ. 8712416250, 51, 52.

గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628

కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537

మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47

గుడివాడ, ఏలూరు రోడ్. 9100991708, 9154281178, 79

మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు, 7331149379, 80, 81

గుంటూరు జిల్లా

జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185

లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24

లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905

బ్రాడిపేట, గుంటూరు. 9246666215, 9100991706

రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903

టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901

మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200

కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368

నరసరావుపేట

రైల్వేస్టేషన్ రోడ్, అరండల్‌పేట, 8712648710, 11, 12.

రాయలసీమ

న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372

అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918

నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916

ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43.

అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48

హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92

రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యన్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96

పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530

తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47

టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం

కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634

వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635

వర్తశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38

కొత్తగూడెం

కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27

సూర్యాపేట, కుడకుడ రోడ్. 8712648761, 62, 63

నల్గొండ, ప్రకాశం బజార్. 8712648715, 16, 17.

వరంగల్

అదాలత్ సర్కిల్, హనుమకొండ. 8712648718, 19, 20.

కరీంనగర్

వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45

వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42

హైదరాబాద్

పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181

మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి, 9154281180, 9154281181

హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365

మలక్‌పేట, హైదరాబాద్. 8333924932 / 933

ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188

బి.యన్.రెడ్డి నగర్, సాగర్ రోడ్. 8712648707, 708, 709

ప్యారడైస్ కాలని, షాద్‌నగర్. 8712648701, 02, 03.

మహబూబ్‌నగర్, మెట్టుగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర. 8712635851, 52, 53

నిజామాబాద్, వినాయక్ నగర్. 8712648766, 67, 68.

మిర్యాలగూడ, అర్.బి సాగర్ రోడ్. వైష్ణవిగ్రాండ్ దగ్గర - 8712635848

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 281

గురువారం 1-1-2026

'ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలు ఎవరినీ క్షమించవు'

2026

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి నూతన సంవత్సర శుభాకాంక్షలు

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మండిపోయిన 2025

2025 పర్యావరణపరంగా అవాంఛనీయ రికార్డు మూటగట్టుకుంది. అత్యంత ఎక్కువ వేడిమి నమోదైన మూడో ఏడాదిగా నిలిచింది.

వివరాలు 6లో ▶

జియాకు కన్నీటి వీడ్కోలు

పదేళ్ల పాటు బంగ్లాదేశ్‌ను పరిపాలించిన ఆ దేశ మాజీ మహిళా ప్రధాని బేగం ఖలీదాకు వేలాది మంది కన్నీటి వీడ్కోలు పలికారు.

వివరాలు 6లో ▶

మరో 'నిర్భయ' ఉదంతం

మరో 'నిర్భయ' ఉదంతం.. హరియాణాలో మృగాళ్లు కదులుతున్న వ్యాన్‌లో యువతిని గ్యాంగ్‌రేప్ చేసి రోడ్డుపై పడేసి వెళ్లారు.

వివరాలు 6లో ▶

ప్రళయ్ క్షిపణి ప్రయోగం సక్సెస్

శత్రు భీకర ప్రళయ్ క్షిపణులను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఒడిశా తీర సమీపంలో విజయవంతంగా పరీక్షించింది.

వివరాలు 6లో ▶

"సంక్షేమ హాస్టళ్లలో 45 మంది పిల్లలు చనిపోవడం చిన్న విషయమేమీ కాదు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల సంరక్షణ ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. జ్వరం, కడుపు నొప్పి, కంటి, బ్లడ్ ఇన్ఫెక్షన్ తదితర కారణాలతో పిల్లలు మృతి చెందారని చెబుతున్నారంటే... ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంలో, తగిన వైద్య సాయం అందించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైనట్లే!

- రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యలు



ప్రభుత్వం దారుణంగా విఫలం

సంక్షేమ హాస్టళ్లలో వరుస మరణాలపై హైకోర్టు తీవ్ర ఆందోళన

45 మంది విద్యార్థులు చనిపోవడం చిన్న విషయం కాదు

- జ్వరం, ఇన్ఫెక్షన్లతో మరణించారంటే వైద్య సాయం అందనట్లే..!
- హాస్టళ్లలో ఉండే పిల్లల సంరక్షణ ప్రభుత్వ బాధ్యతేనన్న హైకోర్టు
- మృతుల కుటుంబాలకు పరిహారం ఏమైనా ఇచ్చారా..?
- ఈ విషయంలో మీవద్ద ఒక నిర్దిష్ట విధానం ఏదైనా ఉందా?
- హాస్టళ్లలో వైద్య శిబిరాలపై కార్యాచరణ రూపొందించండి
- ఏ కారణంతో మరణించారో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వండి
- రాష్ట్ర సర్కారుకు హైకోర్టు ఆదేశాలు

2లో

బాబు కేసుల వివరాలన్నీ మాకివ్వండి

2లో

సువర్ణరాజు పిటిషన్లపై స్పందించిన హైకోర్టు

పూర్తి వివరాలను న్యాయస్థానం ముందుంచాలని సీఐడీకి ఆదేశం.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులపై దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ల విచారణకు స్వీకరణ

విచారణ వచ్చే వారానికి వాయిదా

సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్స్

విద్యార్థులు, ఉద్యోగార్థులకు సదా పట్టంకట్టే సాక్షి.. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న లక్షల మంది విద్యార్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది. ఈ నూతన సంవత్సరం రోజు నుంచే అందుకు శ్రీకారం చుట్టింది. నేటి (2026, జనవరి1) నుంచి టెన్త్ పరీక్షలు పూర్తయ్యేవరకూ దాదాపు 90 రోజులపాటు ఏకధాటిగా స్టడీ మెటీరియల్, ప్రిపరేషన్ గైడెన్స్, మోడల్ పేపర్లు, ప్రాక్టీస్ పేపర్లు, ఎగ్జామ్ రైటింగ్ టిప్స్‌ను అందించనుంది. ఇందుకోసం దశాబ్దాలుగా వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన సాక్షి నిపుణుల బృందం కంటెంట్ రూపొందించడంలో నిమగ్నమైంది.

సగటు విద్యార్థులు సైతం

ఏ గ్రేడ్ సాధించేలా చూడటమే సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్స్ లక్ష్యం!

'బట్టీ కాదు, అవగాహన ముఖ్యం' అనే అంతర్గత సూత్రం పరీక్షల్లో విజయానికి దోహదం చేస్తుంది. అందుకే సాక్షి అందించే స్టడీ మెటీరియల్ సబ్జెక్టుపై విద్యార్థుల అవగాహన పెంచేలా ఉంటుంది. మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, ఇంగ్లిష్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో 90 శాతం మార్కులు స్కోర్ చేసేలా.. కష్టమైన సబ్జెక్టుల కాన్సెప్టులను సులువుగా అర్థం చేసుకునేలా.. పరీక్ష ప్యాట్రన్‌కు అనుగుణంగా ప్రతి రోజూ అత్యంత నాణ్యమైన కంటెంట్‌ను అందించడం జరుగుతుంది.

డైలీ క్విజ్

విద్యార్థులను పరీక్షల ప్రిపరేషన్ దిశగా మరింత ఉత్సాహపరిచేలా, ప్రోత్సహించేలా సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్స్‌లో ప్రతి రోజూ 'డైలీ క్విజ్'ను అందించనుంది. ఆయా సబ్జెక్టుల్లో ముఖ్యమైన కాన్సెప్టులు, ఫార్ములాలు, బేసిక్స్‌పై ఈ క్విజ్ ఉంటుంది.

త్వరలో బోర్డు పరీక్షలు రాయనున్న పదో తరగతి విద్యార్థులకు.. హ్యాపీ న్యూఇయర్!!

ఈ నూతన సంవత్సరం మీ జీవితంలో, కెరీర్ ప్రయాణంలో అత్యంత కీలక మైలురాయిగా నిలిచిపోతుంది. ఎందుకంటే.. పదో తరగతిలో మీరు చూపే ప్రతిభ, సాధించే స్కోర్.. మీ భవిష్యత్ కెరీర్ గమనాన్ని నిర్దేశిస్తుంది. కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని.. ప్రిపరేషన్‌పై దృష్టి నిలిపి శ్రమిస్తే.. సక్సెస్ సాధ్యమే. అందుకే మీ ఈ ప్రిపరేషన్ ప్రయాణంలో, లక్ష్య సాధనలో సాక్షి మీకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది. ...ఆల్ ద బెస్ట్

- వివరాలు 9,10లో ▶

న్యూస్‌రీల్

సాగర గర్భంలో 'స్వదేశీ'సింహం

హిందూ మహాసముద్ర జలాల్లో ఆధిపత్యం చెలాయించే దిశగా భారత నౌకాదళం సరికొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. శత్రు దేశాల గుండెల్లో గుబులు రేపేలా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన నాలుగో 'బాహుబలి'బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి (ఎస్–4 స్టార్) సిద్ధమవుతోంది.

వివరాలు 5లో ▸

చందాల పేరిట వసూళ్ల దందా!

కడపలో భద్రత పెంచేందుకు ధనికుల నుంచి చందాలు వసూలు చేస్తాం. సాక్షి మీడియా, వైఎస్సార్‌సీపీ నేతలు ఎలాంటి ప్రచారం చేసుకున్నా సరే.. సీసీ కెమెరాల ఏర్పాటుకు మాత్రం చందాలు వసూలు చేస్తాం' అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి చెప్పారు.

వివరాలు 5లో ▸

ప్రపంచ వ్యాప్తంగా కార్మికులపై నిరంకుశత్వం

ప్రపంచ వ్యాప్తంగా కార్మిక శక్తిపై నిరంకుశత్వం కొనసాగుతోందని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యూఎఫ్‌టీయూ, పారిస్) ప్రధాన కార్యదర్శి పంబిస్ కీర్టిస్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రేడ్ యూనియన్స్ ఐక్య పోరాటంతోనే కార్మిక హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు.

వివరాలు 8లో ▸

22ఏ భూముల మళ్లీ రీ వెరిఫికేషన్

నిషేధిత జాబితా (22ఏ)లో ఉన్న భూములపై 4 నెలలుగా రెండు సార్లు రీ వెరిఫికేషన్ చేసినా.. ప్రభుత్వం దీనిపై ఓ నిర్ణయానికి రాలేకపోయింది. వివాదాలు లేని భూములపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా ఆ పని చేయలేకపోతోంది. దీంతో మళ్లీ రీ వెరిఫికేషన్ జరిపిస్తోంది.

వివరాలు 3లో ▸

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్	150 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	257 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	177 కిలో	స్కిన్ లెస్	292 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంకుంజూరే

'హ్యాపీ న్యూ ఇయర్'

ఐఐటీలకు బూస్ట్



- ఏఐకి అనుగుణంగా కోర్సుల్లో నాణ్యత తీసుకురావాలి
- సీట్లు, మౌలిక వసతులు పెంచాలంటున్న విద్యాసంస్థలు
- కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు

దేశవ్యాప్తంగా ఎమర్జింగ్ కోర్సులకు డిమాండ్

ఏఐ, డేటాసైన్స్‌కు పునాది వేసే ఇంటర్ డిసిప్లినరీ కోర్సుల అభివృద్ధి అవసరం

2026–27 విద్యా సంవత్సరంలోనే కనీసం 2 వేల సీట్లు పెంచాలి

ల్యాబొరేటరీలను ఉన్నతీకరించాలి.. హాస్టళ్లు పెంచాలి

12లో

తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐఐటీల వినతి

కొత్త ఏడాది ముంగిట.. తీరని వేదన..

పింఛన్ కావాలంటే పిల్లలెత్తుకోవాల్సిందే

పింఛన్ కష్టాలకు ఈ చిత్రమే నిలువెత్తు సాక్ష్యం. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం బోయినగూడకు చెందిన సవర అనప మంచంపై నుంచి దిగలేని పరిస్థితి. ఒక్క అడుగు కూడా వేయలేని అతన్ని పింఛన్ కోసం కిలోమీటరు దూరంలోని జజ్జువ రావాలని సిబ్బంది తెలిపారు. చేసేదిలేక మనుమరాలు బంబడమ్మ తాతను వీపుపై ఎత్తుకుని ఇదిగో ఇలా కిలోమీటరు మేర కొండదారిలో బుధవారం జజ్జువకు తీసుకెళ్లింది. పింఛన్ తీసుకున్నాక తిరిగి తాతను భుజంపై మోస్తూనే కొండెక్కి ఇంటికి చేర్చింది.

- సీతంపేట

అధర్మాస్పత్రిలో అరణ్య రోదన

5లో

శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో సిబ్బంది లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆమదాలవలస మండలం కొర్లకోటకు చెందిన హేమలత ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి సిబ్బంది తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన కుమార్తె హైందవితో కలిసి బుధవారం రిమ్స్ ఎదుట ఆందోళనకు దిగారు.

108 ఆలస్యం.. నిండు ప్రాణం బలి

108 అంబులెన్స్ సేవలను చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో ఓ నిండు ప్రాణం బలైపోయింది. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించేందుకు 108 వాహనం కోసం ఫోన్ చేస్తే 40 నిమిషాలు ఆలస్యంగా రావడంతో క్షతగాత్రుడు చనిపోయిన దుర్ఘటన శ్రీకాకుళం జిల్లాలో జరిగింది.

3లో

క్లుప్తంగా...

2026లో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 2026లో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందం నింపాలని, అందరికీ ఆరోగ్యం అందించాలని.. ఇంకా రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని వైఎస్ జగన్ అభిలషించారు.

8న కేబినెట్ సమావేశం

- 6లోగా ప్రతిపాదనలు పంపాలి
- అన్ని శాఖలకు సీఎస్ ఆదేశం

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈనెల 8వ తేదీ ఉదయం 10.30 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి తీసుకువెళ్లాల్సిన ప్రతిపాదనలను 6వ తేదీ సాయంత్రం 4 గంటలకల్లా సాధారణ పరిపాలన శాఖ (కేబినెట్ విభాగం)కు పంపాల్సిందిగా అన్ని శాఖలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ చట్టాన్ని రద్దు చేయండి

- హైకోర్టులో పిల్.. స్పందించిన న్యాయస్థానం
- ప్రభుత్వానికి నోటీసులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అక్రమ, అనధికారిక నిర్మాణాల క్రమబద్ధీకరణ నిమిత్తం తీసుకొచ్చిన సవరణ చట్టాన్ని, తదానుగుణ జీవో 225ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు స్పందించింది. ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్, పురపాలక శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

అక్రమ నిర్మాణాలపై చర్యలకు ఆదేశించండి

జీవో 225ను సవాలు చేస్తూ ప్రకాశం జిల్లా, చంద్రారెడ్డిపల్లెకు చెందిన చిన్నబోయిన హరికృష్ణ పిల్ దాఖలు చేశారు. అక్రమ, అనధికార నిర్మాణాల కోసం తీసుకొచ్చిన జీవో 225 మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టాల నిబంధనలకు విరుద్ధమని హరికృష్ణ తన పిల్‌లో పేర్కొన్నారు. అనధికార, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఆయన కోర్టును కోరారు.

కొత్త 'ఉపాధి' చట్టంపై అవగాహన సదస్సులు

సాక్షి, అమరావతి: మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం (నరేగా) స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ–జీ రామ్ జీ పథకం ప్రయోజనాలపై గ్రామాల్లో కూలీలు, ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. జోన్ల వారీగా నాలుగు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయం బుధవారం ప్రకటించింది.

రహస్య పర్యటనలో ఆంతర్యమేంటి?

జీవోలను సైతం గోప్యంగా ఉంచడంలో మతలబు ఏమిటి?

బాబు, లోకేశ్ విదేశీ పర్యటనపై ఎన్నో సందేహాలు

సోషల్ మీడియాలో హోరెత్తుతున్న విమర్శలు

సాక్షి, అమరావతి: పారదర్శకతకు పాతరేసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ రహస్యంగా విదేశీ పర్యటనలు చేయడం దుమారం రేపుతోంది. జీవోలను సైతం గోప్యంగా ఉంచి విదేశాల్లో రహస్యంగా పర్యటిస్తుండటంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి తన పర్యటనకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలియకుండా గోప్యంగా ఉంచడం ఏమిటనే ప్రశ్నకు అటు టీడీపీ నుంచి గానీ, ఇటు ప్రభుత్వం నుంచి గానీ సరైన సమాధానం రావడం లేదు. గత నెల 30న ఆయన హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో తన సతీమణితో కలిసి విదేశాలకు వెళ్లారు. సాధారణంగా సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు ఎక్కడికి వెళ్లినా అధికారికంగా ఉత్తర్వులు ఇస్తారు. ఐఏఎస్, ఐపీఎస్ ఇతర అఖిల భారత సర్వీసు సహా వివిధ స్థాయి అధికారులు అధికారిక విధుల్లో భాగంగా ఒక్కరోజు ఢిల్లీ, ఇతర ప్రాంతాలకు వెళ్లినా అందుకు సంబంధించిన వివరాలతో జీవోలు వెలువడతాయి. సీఎం వ్యక్తిగత పర్యటనలకు వెళ్లినా అందుకు సంబంధించిన జీవోలు జారీ చేస్తారు. సీఎం పర్యటన ఉంటే భద్రతా ఏర్పాట్లు చాలా ఉంటాయి కాబట్టి అందుకు సమైనా వివరాలు వెల్లడిస్తారు. కానీ చంద్రబాబు మాత్రం జీవోను బయట పెట్టకుండా విదేశీ పర్యటనకు వెళ్లారు. దీనిపై సోషల్ మీడియాలో విమర్శలు హోరెత్తుతున్నాయి. ఈ విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచడం ఏమిటని రాజకీయ, మేధావి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. సీఎం హోదాలో చంద్రబాబు ఏమీ చెప్పకుండా విదేశాలకు వెళ్లడాన్ని టీడీపీ నేతలు సమర్థించుకుంటూ సోషల్ మీడియాలో హడావుడి చేస్తున్నారు. ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్ ఐదు రోజుల క్రితమే రహస్యంగా విదేశాలకు వెళ్లారు. ఆయన ఎక్కడికి వెళ్లారనే వివరాలు కూడా బయట పెట్టలేదు. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నా గుడ్డిగా సమర్థించుకోవడం తప్ప, తాము ప్రజలకు జవాబుదారీ అనే విషయాన్ని మరచిపోయి టీడీపీ శ్రేణులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాయి.

బాబు కేసుల వివరాలన్నీ ఇవ్వండి

సువర్ణరాజు పిటిషన్లపై స్పందించిన హైకోర్టు

- పూర్తి వివరాలను న్యాయస్థానం ముందుంచాలని సీఐడీకి ఆదేశం
- ఏసీబీ కోర్టు ఉత్తర్వులపై దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ల విచారణకు స్వీకరణ
- విచారణ వచ్చే వారానికి వాయిదా
- చంద్రబాబు కుంభకోణాలపై నమోదైన కేసుల్లో డాక్యుమెంట్లు ఇవ్వడానికి ఏసీబీ కోర్టు నిరాకరణ
- దీనిపై హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్లు దాఖలు చేసిన సువర్ణరాజు
- ప్రస్తుత ప్రభుత్వ పెద్దలపై నమోదైన కేసులను సీఐడీ మూసేస్తోంది
- ఇప్పటికే ఐదారు కేసులను అలా మూసేసింది
- మూసివేత ఉత్తర్వుల కాపీలను కూడా బయటకు రానివ్వడం లేదు
- న్యాయం కోసం థర్డ్ పార్టీగా ఆ కేసుల్లో అన్ని డాక్యుమెంట్లు అడుగుతున్నాం
- హైకోర్టుకు నివేదించిన సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: నారా చంద్రబాబునాయుడు, పొంగూరు నారాయణ, కొల్లు రవీంద్ర తదితరులు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా ఉన్న 2014–19 మధ్య కాలంలో జరిగిన ఏపీ ఫైబర్‌నెట్, మద్యం విధానం, ఉచిత ఇసుక కుంభకోణాలపై సీఐడీ నమోదుచేసిన కేసుల్లో అన్ని డాక్యుమెంట్లను తనకిచ్చేలా విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సువర్ణరాజు దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్లపై హైకోర్టు స్పందించింది. సువర్ణరాజు దాఖలు చేసిన మూడు రివిజన్ పిటిషన్లను హైకోర్టు విచారణకు స్వీకరించింది. పూర్తి వివరాలను తమ ముందుంచాలని సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం-నిందితుల మధ్య అపవిత్ర బంధం

ఏపీ ఫైబర్‌నెట్, మద్యం విధానం, ఉచిత ఇసుక కుంభకోణాలపై సీఐడీ పెట్టిన కేసుల్లో అన్ని డాక్యుమెంట్లను తనకిచ్చేందుకు ఏసీబీ కోర్టు నిరాకరిస్తూ ఈనెల 5న జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేసి, అన్ని డాక్యుమెంట్లను తనకిచ్చేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ సువర్ణరాజు హైకోర్టులో ఇటీవల క్రిమినల్ రివిజన్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యాలపై జస్టిస్ లక్ష్మణరావు బుధవారం విచారణ జరిపారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వం, నిందితుల మధ్య అపవిత్ర బంధం కొనసాగుతోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలపై గతంలో నమోదైన క్రిమినల్ కేసులను అన్యాయంగా, దారుణంగా మూసేస్తున్నారని.. ఇప్పటికే ఇలా ఐదారు కేసులను మూసివేశారని ఆయన వివరించారు. అలా మూసేసిన కేసుల తాలూకు కాపీలను కూడా బయటకు రానివ్వడంలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు నిందితులుగా ఉన్న కేసులకు తాలూకు డాక్యుమెంట్లను కోరినా కూడా ఏసీబీ కోర్టు ఇవ్వడంలేదని తెలిపారు. వాటిని తమకు ఇచ్చేందుకు ఏసీబీ కోర్టు నిరాకరించిందన్నారు. థర్డ్ పార్టీగా అన్ని డాక్యుమెంట్లు పొందే హక్కు పిటిషనర్‌కు ఉందన్నారు. వాస్తవానికి ఆ డాక్యుమెంట్లన్నీ కూడా పబ్లిక్ డాక్యుమెంట్లేనని తెలిపారు.

న్యాయం కోసమే పోరాటం చేస్తున్నాం

సీఐడీ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాణిని సోమయాజీ జోక్యం చేసుకుంటూ.. థర్డ్ పార్టీకి కేసు డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. థర్డ్‌పార్టీ అయినా డాక్యుమెంట్లు పొందవచ్చని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో స్పష్టంగా చెప్పిందని పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆ కాపీలను ఏ ప్రయోజనం కోసం కోరుతున్నారని న్యాయమూర్తి ప్రశ్నించారు. కేసుల మూసివేతపై హైకోర్టులో రివిజన్ పిటిషన్లు దాఖలు చేసేందుకు కోరుతున్నామని సుధాకర్‌రెడ్డి బదులిచ్చారు. కేసుల మూసివేతపై థర్డ్ పార్టీనే పిటిషన్లు దాఖలు చేయాల్సిన అవసరంలేదని, హైకోర్టు సైతం సుమోటోగా స్పందించవచ్చని ఆయన చెప్పారు. న్యాయం కోసమే తాము పోరాటం చేస్తున్నామన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఈ మూడు క్రిమినల్ రివిజన్ పిటిషన్లను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను తమ ముందుంచాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు.

ప్రభుత్వం దారుణంగా విఫలం

సంక్షేమ హాస్టళ్లలో వరుస మరణాలపై హైకోర్టు తీవ్ర ఆందోళన

45 మంది విద్యార్థులు చనిపోవడం చిన్న విషయం కాదు

జ్వరం, ఇన్ఫెక్షన్లతో మరణించారంటే వైద్య సాయం అందనట్లే..!

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినీ విద్యార్థుల వరుస మరణాలపై హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని తేల్చిచెప్పింది. విద్యార్థులు జ్వరం, కడుపు నొప్పి, కంటి, బ్లడ్ ఇన్ఫెక్షన్ తదితర కారణాలతో చనిపోవడం అంటే ముందుజాగ్రత్త చర్యలు, తగిన వైద్యం అందించడంలో దారుణంగా విఫలమైనట్లేనని ఆక్షేపించింది. సంక్షేమ హాస్టళ్లలో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందజేసే విషయంలో నిర్దిష్ట విధానం ఉందా...? అని ప్రశ్నించింది. ఉంటే దానిని తమ ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హాస్టళ్లలో నెలలో ఎన్నిసార్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్న దానిపై కార్యాచరణ రూపొందించాలని, ఇప్పటివరకు సంభవించిన మరణాలపై పూర్తి వివరాలను సమర్పించాలని సూచించింది. విద్యార్థులు ఏఏ కారణాలతో చనిపోయారో చెబుతూ, అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని స్పష్టం చేసింది. మరణించిన వారి కుటుంబాలకు ఇప్పటివరకు ఏమైనా పరిహారం చెల్లించి ఉంటే ఆ వివరాలను కూడా అందించాలంది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే అంశంపై ఇప్పటికే దాఖలైన ఓ పిల్‌లో కూడా ఈ వివరాలు అన్నింటినీ పొందుపరచాలని ప్రభుత్వానికి నిర్దేశించింది.

కారణాలు తెలుసుకుంటాం

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) సింగమనేని ప్రణతి వాదనలు వినిపిస్తూ, 45 మంది విద్యార్థులు చనిపోయారని పిటిషనర్ చెబుతున్నారని... అందుకు కారణాలు ఏమిటి? హాస్టళ్లలోని పరిస్థితుల నేపథ్యమా? లేక ఇతర అంశాలు ఉన్నాయా? అన్న విషయాలను నిర్ధారించుకోవాల్సి ఉందని చెప్పారు. పిల్లలు మరణించినప్పుడు అందుకుగల కారణాలపై నివేదికలు ఉంటాయని, వాటిని కూడా కోర్టు ముందు ఉంచుతామని తెలిపారు. ప్రతి 15 రోజులకు హాస్టళ్లకు వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని గ్రామాల్లోని ఏఎన్ఎంలకు ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనల అనంతరం పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచేందుకు వీలుగా ధర్మాసనం విచారణను 21కి వాయిదా వేసింది.

ఇటీవల హాస్టళ్లలో మరణాలు పెరిగాయి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో పిల్లల బాగోగులు చూసేందుకు హెల్త్ వలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పలక రంజిత్‌కుమార్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... సంక్షేమ హాస్టళ్లలో మృతి చెందిన పిల్లల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ఇటీవల హాస్టళ్లలో మరణాలు పెరిగాయన్నారు. హెల్త్ వలంటీర్లను నియమించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

కలుషిత ఆహారంతో 34 మంది విద్యార్థులకు అస్వస్థత

పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న వెంటనే కడుపునొప్పి, వాంతులు

అన్నమయ్య జిల్లా రాయవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘటన

అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

సుండుపల్లె: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లె మండలం రాయవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం కలుషితమై 34 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న అనంతరం వీరంతా కడుపునొప్పి, వాంతులతో ఇబ్బందులుపడ్డారు. వెంటనే ఉపాధ్యాయులు వారిని రాయవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి.. రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డీఎంహెచ్‌వో, స్థానిక వైద్యులతో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ భావన పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడి విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలు, వారి పరిస్థితి తెలుసుకున్నారు. ఆహార తనిఖీ అధికారి పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన ఆహారాన్ని పరీక్షించారు.

ఏయూ దూర విద్యలో బీఈడీ కోర్సుకు మంగళం?

- కరోనా సమయంలో తాత్కాలికంగా కోర్సును నిలుపుదల చేసిన ఎన్‌సీటీఈ
- అప్పటి వర్సిటీ అధికారులు సమగ్ర వివరాలు సమర్పించడంతో సంతృప్తి
- దీంతో మళ్లీ గుర్తింపు కోసం దరఖాస్తు చేసిన అప్పటి వర్సిటీ యంత్రాంగం
- బాబు ప్రభుత్వం ఏర్పాటుతో పక్కదారి పట్టిన పునఃగుర్తింపు ప్రక్రియ

సాక్షి, అమరావతి: ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) అసమర్థ పాలనలో కునారిల్లుతోంది. చంద్రబాబు ప్రభుత్వ స్వార్థ, కుటుంబ రాజకీయ ప్రయోజనాల కోసం ఉనికి, ప్రగతిని కోల్పోతోంది. దూరవిద్య బీఈడీ కోర్సులకు శాశ్వతంగా స్వస్తి పలికేందుకు సర్కారు పథక రచన చేస్తోంది.

ఉపాధ్యాయులకు తీరని అన్యాయం

కరోనా సమయంలో బీఈడీ స్టడీ మెటీరియల్‌కు యూజీసీ–డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) అనుమతి, ఇతర పరిశీలన కోసం జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) ఏయూలో దూరవిద్య బీఈడీ అనుమతులను తాత్కాలికంగా నిలుపుదల చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ అధికారులు డెబ్‌కు లేఖరాశారు. అటువంటి సెల్ఫ్ లెర్నింగ్ మెటీరియల్‌కు తన అనుమతి అవసరం లేదని డెబ్ తేల్చిచెప్పింది. ఇదే విషయాన్ని అప్పటి అధికారులు ఎన్‌సీటీఈ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 2023 డిసెంబర్‌లో వర్సిటీ అధికారులు సమర్పించిన వివరాలతో ఎన్‌సీటీఈ సంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో పునఃగుర్తింపు కోసం వర్సిటీ అధికారులు ఎన్‌సీటీఈకి దరఖాస్తు పెట్టారు. ఇంతలో ఎన్నికల కోడ్, ఆ తర్వాత కొత్తగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అనుమతుల ప్రక్రియను గాలికొదిలేసింది.

'థర్డ్ మెథడాలజీ'పై అనిశ్చితి

ఉపాధ్యాయులు తమ రంగంలో సబ్జెక్టు పెంచుకునేందుకు, ప్రమోషన్ల కోసం థర్డ్ మెథడాలజీని అభ్యసిస్తున్నారు. దీనిని దూరవిద్యలోనే పూర్తి చేసే వెసులుబాటు ఉంటుంది. అలాంటిది కొన్నేళ్లుగా ఏయూలో థర్డ్ మెథడాలజీకి సంబంధించి నోటిఫికేషన్ వెలువడలేదు. బీఈడీ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు థర్డ్ మెథడాలజీకి నోటిఫికేషన్ ఇవ్వొచ్చనే ఆలోచనతో నిలిపివేశారు. తీరా బీఈడీ కోర్సు పరిస్థితి అగమ్యగోచరం కావడంతో.. థర్డ్ మెథడాలజీ విషయంలోనూ అనిశ్చితి ఏర్పడింది.

వాళ్లకు ఇచ్చిన అనుమతి.. ఇక్కడెందుకు రావట్లేదు?

- తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీ ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఎన్‌సీటీఈ నుంచి 500 బీఈడీ సీట్లతో కోర్సుకు అనుమతి తెచ్చుకుంది.
- మైసూర్‌లోని కర్ణాటక స్టేట్ ఓపెన్ వర్సిటీ సైతం ఎన్‌సీటీఈ నుంచి బీఈడీ కోర్సుల నిర్వహణకు అనుమతి పొందింది.
- ఇక వైస్ చాన్సలర్ సహా ఇప్పటివరకు ఏయూ నుంచి ఒక్క అధికారి కూడా ఎన్‌సీటీఈని సంప్రదించి బీఈడీ కోర్సు పునః గుర్తింపు కోసం అడిగిన పాపాన పోలేదు.
- కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతోంది.

బాబు బంధుప్రీతే కారణం

చంద్రబాబు బంధుప్రీతి ఏయూను నిర్వీర్యం చేస్తోంది. విశాఖలోని తమ కుటుంబానికి చెందిన వ్యక్తుల కార్పొరేట్ విద్యా సంస్థకు మేలు చేసేందుకు ఏకంగా శతాబ్దాలు చరిత్ర కలిగిన ఏయూను దెబ్బతీసేందుకు వెనుకాడట్లేదు. ముందుగా దూరవిద్య నుంచి డ్యామేజ్ మొదలెట్టారు. అందులో భాగంగానే బీఈడీ కోర్సుల అనుమతి పునరుద్ధరణను కావాలనే పట్టించుకోవట్లేదని వర్సిటీ వర్గాలే విమర్శిస్తున్నాయి. త్వరలో అస్మదీయ కార్పొరేట్ విద్యా సంస్థ దూరవిద్యలోకి బీఈడీ కోర్సు వచ్చి చేరినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

రెండేళ్లలో రూ.3.50 కోట్లు నష్టం

ఏయూలో 500 బీఈడీ సీట్ల భర్తీకి ప్రత్యేక ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. ఇందులో దాదాపు 5–6వేల మంది ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు పోటీపడతారు. రెండేళ్ల కోర్సుకు రూ.35 వేల చొప్పున ఫీజు నిర్ణయించింది. అంటే ఏడాదికి రూ.1.75 కోట్లు ఆదాయం దూరవిద్య సంస్థ ద్వారా ఏయూకు వచ్చేది. రెండేళ్లలో వర్సిటీకి రూ.3.50కోట్లకు పైగా నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది.

బాపట్లలో టీడీపీ కార్యాలయానికి రెండెకరాలు

ఎకరానికి ఏడాదికి రూ.వెయ్యి చొప్పున 33 ఏళ్లపాటు లీజు

- ఇప్పటికే విలువైన భూములు ఆ పార్టీ ఆఫీసులకు ధారాదత్తం
- పేదలకు ఇవ్వకుండా సొంత పార్టీకి ఇష్టారాజ్యంగా కేటాయింపులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కోట్లాది రూపాయల విలువైన భూములను తమ పార్టీ కార్యాలయాల కోసం ఇష్టారాజ్యంగా కేటాయించుకుంటున్న సీఎం చంద్రబాబు.. తాజాగా బాపట్లలో రెండెకరాల భూమిని కేటాయించుకున్నారు. పశ్చిమ బాపట్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1341–ఎ లోని రెండెకరాలను 33 ఏళ్ల పాటు లీజుకు టీడీపీ ఆఫీసుకు కేటాయిస్తూ బుధవారం ప్రభుత్వం జీఓ జారీచేసింది. బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షుడి పేరుతో ఆ భూమిని కేటాయించి ఏడాదికి వెయ్యి రూపాయలు లీజు ధరగా నిర్ణయించారు. రెండు నెలల క్రితం తిరుపతి, మచిలీపట్నం నగరాల్లో కూడా అత్యంత విలువైన స్థలాలను ఆ పార్టీ కార్యాలయాల కోసం కేటాయించుకున్నారు.

- కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో రూ.50 కోట్లకు పైగా విలువైన 1.60 ఎకరాలను సంవత్సరానికి రూ.1,000 చొప్పున 33 ఏళ్లకు లీజుకిచ్చారు. ఆ భూమిని గతంలో రవాణా శాఖకు ఇచ్చినా ఆ కేటాయింపును రద్దుచేసి మరీ టీడీపీ జిల్లా కార్యాలయానికి అప్పగించారు.
- తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామంలో రూ.100 కోట్ల విలువైన రెండెకరాల ప్రభుత్వ భూమిని కూడా రూ.వెయ్యికి 33 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేశారు.
- అలాగే, కడప నగరంలో రూ.50 కోట్ల విలువైన రెండెకరాల ఆర్ అండ్ బీ స్థలాన్ని టీడీపీ కార్యాలయానికి కేటాయించుకున్నారు. ఈ భూమికి సంబంధించి వివాదం కొనసాగుతున్నా, కోర్టు పరిధిలో ఉన్నా లెక్కచేయకుండా దాన్ని తన పార్టీ జిల్లా అధ్యక్షుడి పేరు మీద ఇచ్చేశారు.

విశాఖలో రాష్ట్ర సేవా సమితికి 18.57 ఎకరాలు

ఇదిలా ఉంటే.. విశాఖ జిల్లా ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో రాష్ట్ర సేవా సమితికి 18.57 ఎకరాల భూమిని కేటాయిస్తూ మరో ఉత్తర్వు ఇచ్చారు. ఈ భూమిని ఎకరాకు రూ.80 లక్షల చొప్పున మొత్తం రూ.14.85 కోట్లు చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే, అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనలో వేదాంత లిమిటెడ్ కంపెనీ ఆన్‌షోర్ డ్రిల్లింగ్ పనుల కోసం గతంలో ఇచ్చిన 9.88 ఎకరాల భూమి లీజును మరో మూడేళ్లు పొడిగిస్తూ ఇంకో ఉత్తర్వు ఇచ్చారు. ఇక నూజివీడులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుకు 9.96 ఎకరాల భూమిని 33 ఏళ్ల పాటు ఉచితంగా కేటాయించారు. ఆ భూమిని హార్టికల్చర్, సెరికల్చర్ విభాగానికి బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులిచ్చారు.

పేదలకు ఇవ్వకుండా పార్టీకి కేటాయింపులు

తాను అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పట్టణాల్లో అయితే రెండు సెంట్లు, గ్రామాల్లో మూడుసెంట్లు ఇస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకూ ఆ హామీ గురించి పట్టించుకోలేదు. పైగా పేదలకు సెంటు స్థలం కూడా ఇవ్వకుండా తన పార్టీ ఆఫీసులకు మాత్రం వందల కోట్ల విలువైన స్థలాలను కేటాయించుకుంటున్నారు. అంతేకాక.. గతంలో లీజుకు తీసుకున్న భూములపై ఇంకా అధికారాలు పెంచుకునేలా పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూముల కేటాయింపు లీజు కాలాన్ని 33 ఏళ్ల నుంచి 99 ఏళ్లకు పొడిగించారు.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

క్లుప్తంగా...

నకిలీ మద్యం కేసులో రిమాండ్ పొడిగింపు

విజయవాడ లీగల్: నకిలీ మద్యం కేసులో రిమాండ్ ముగియడంతో నెల్లూరు జైలులో ఉన్న 11 మంది నిందితులను వర్చువల్‌గా, విజయవాడ జిల్లా జైలులో ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్, అతని సోదరుడు రామును ఎక్సైజ్ పోలీసులు విజయవాడలోని 6వ అదనపు మొదటి తరగతి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో బుధవారం హాజరుపరిచారు. న్యాయమూర్తి లెనిన్‌బాబు జనవరి 12 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే, జోగి రమేష్ సోదరులు నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు వారికి కల్పించిన సౌకర్యాలు విజయవాడ జిల్లా జైలులోనూ కొనసాగించాలని, జోగి రమేష్‌కు వారంలో మూడు రోజులు ములాఖత్‌లు కల్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసులో దారబోయిన ప్రసాద్, అద్దేపల్లి జనార్దనరావు, అద్దేపల్లి జగన్మోహనరావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై బుధవారం విచారణ జరగ్గా, న్యాయమూర్తి తీర్పును జనవరి 7కు వాయిదా వేశారు. అలాగే తలారి రంగయ్య, దారబోయిన ప్రసాద్, బాలాజీ, సుదర్శన్‌ను కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం వాదనలు ముగిశాయి. దీనిపై తీర్పును న్యాయస్థానం జనవరి 7కి వాయిదా వేసింది.

15లోగా సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని క్రీడా సంఘాలు, క్రీడాకారులు తమ సర్టిఫికెట్లను ఈ నెల 15లోగా క్రీడాయాప్‌లో అప్‌లోడ్ చేయాలని శాప్ బుధవారం ఓ ప్రకటనలో కోరింది. నిర్ణీత గడువులోగా సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయకపోతే స్పోర్ట్స్ కోటా నియామకాలు, నగదు ప్రోత్సాహకాలు మంజూరుకావని స్పష్టం చేసింది. వివరాల కోసం sports.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

ఆప్కాఫ్.. నువ్వా.. నేనా..

చైర్మన్ పదవిపై మంత్రుల కొట్లాట

- తమ వర్గీయులకే దక్కాలని మోహరించిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర
- ఈ పదవికి రాంప్రసాద్‌ను ఎంపిక చేసిన మంత్రి రవీంద్ర
- సీఎంతో చెప్పి నవీన్‌కుమార్‌ను ఎంపిక చేసి... బాధ్యతలు తీసుకునేలా చేసిన అచ్చెన్నాయుడు
- కోర్టుకెళ్లి ఎన్నికలకు ఆదేశాలు తెచ్చిన రవీంద్ర వర్గీయులు
- ఎలా నిర్వహిస్తారో చూస్తానంటూ నిప్పులు చెరుగుతున్న అచ్చెన్న
- నా శాఖలో రవీంద్ర పెత్తనమేంటంటూ ఆగ్రహం

సాక్షి, అమరావతి: సీనియర్ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరింది. ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య (ఆప్కాఫ్) చైర్మన్ పదవి విషయంలో ఇద్దరూ నువ్వా.. నేనా.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మత్స్యశాఖలో కనీస అనుభవంలేని డోలా శంకర్‌ను ఆ శాఖ కమిషనర్‌గా నియమించడంతో మొదలైన వీరి పోరు ఆప్కాఫ్ పదవిపై కత్తులు దూసుకునే స్థాయికి చేరింది.

ఆది నుంచి కొల్లు రవీంద్రదే పెత్తనం

మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడైనా.. తొలినుంచి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఈ శాఖపై పెత్తనం చలాయిస్తున్నారు. వేటనిషేధ భృతి దగ్గర నుంచి కేంద్ర పథకాలకు అర్హుల ఎంపిక, నిధుల వ్యయం వరకు అన్నింటా కొల్లు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. తమ నియోజకవర్గానికి చెందిన డోలా శంకర్‌ను కమిషనర్‌గా నియమించుకోవడమేగాక.. వివిధ హోదాల్లో తన మనుషులకు మత్స్యశాఖలో రూ.లక్షల వేతనంతో కొలువులు కట్టబెట్టి వసూళ్లపర్వం సాగించారన్న ఆరోపణలున్నాయి. కలెక్టర్ల సమావేశంలో డోలా పనితీరుపై సీఎం చంద్రబాబు కూడా మండిపడ్డారు. దీంతో సీనియర్ ఐఏఎస్ అధికారికి కమిషనర్ బాధ్యతలు అప్పగించాలని మంత్రి అచ్చెన్నాయుడు ప్రయత్నించగా.. రవీంద్ర మంత్రి లోకేశ్ ద్వారా చక్రం తిప్పారు. దాదాపు పదేళ్ల కిందట రిటైరైన రామశంకర్‌కు పునర్నియామకం ద్వారా కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. కొల్లు జోక్యంపై అచ్చెన్నాయుడు పలుమార్లు చంద్రబాబుకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా మంత్రి కొల్లు తన అనుచరుడైన కొల్లు పెద్దిరాజుకు దక్కేలా చేయగలిగారు. కార్పొరేషన్ పరిధిలో ఓడబలిజ, జాలారి, నెయ్యల, పట్టపు, గుండ్ల వంటి ఉపకులాలకు చెందిన వారిని కాదని కార్పొరేషన్‌తో సంబంధం లేని అగ్నికులక్షత్రియ వర్గానికి చెందిన నరసాపురం వాసి పెద్దిరాజుకు ఈ పదవి ఇవ్వడంపై అచ్చెన్నాయుడు విభేదించినా ఎవరూ పట్టించుకోలేదు.

సీఎం చెప్పినా.. కోర్టుకెక్కిన కొల్లు వర్గీయులు

నామినేటెడ్ పదవుల పందేరంలో భాగంగా మంత్రి లోకేశ్ అండదండలతో రవీంద్ర తన అనుచరుడైన కడప జిల్లా మత్స్యకార సంఘాల సమాఖ్య చైర్మన్ రాంప్రసాద్‌ను ఆప్కాఫ్ చైర్మన్‌గా అధిష్టానం ద్వారా ప్రకటింప చేయించుకున్నారు. తన శాఖలో మంత్రి కొల్లు జోక్యం ఏమిటో తేల్చాలంటూ మంత్రి అచ్చెన్న ఈ వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చంద్రబాబు.. రాంప్రసాద్‌ను పక్కనపెట్టి నంద్యాల ఎంపీ శబరి అనుచరుడైన కర్నూలు జిల్లా మత్స్యకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడు నవీన్‌కుమార్‌ను ఆప్కాఫ్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. సీఎంవో ఆదేశాల మేరకు నియమితులైన నవీన్‌కుమార్ ఆప్కాఫ్ చైర్మన్‌గా బాధ్యతలు కూడా స్వీకరించారు. దీంతో రాంప్రసాద్‌ను బలపరుస్తున్న మంత్రి రవీంద్ర వర్గీయులైన జిల్లా సమాఖ్యల వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పదవికి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. తనశాఖ మంత్రి అచ్చెన్నాయుడైనా.. తొలినుంచి మంత్రి కొల్లుకు వత్తాసు పలుకుతున్న మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమయ్యారు. జనవరి 8వ తేదీన ఆప్కాఫ్ జనరల్ బాడీ సమావేశం కూడా ఏర్పాటు చేశారు. దీంతో 'నా అనుమతి లేకుండా.. నాకు తెలియకుండా.. నా శాఖ పరిధిలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారో చూస్తా..' అంటూ అచ్చెన్నాయుడు నిప్పులు చెరుగుతున్నారు. మరోవైపు ఈ ఎన్నికల్లో గెలవాలని రాష్ట్రంలోని 13 జిల్లా సమాఖ్య చైర్మన్లను తమ వైపు తిప్పుకునేందుకు రాంప్రసాద్, నవీన్‌కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఓటుకు రూ.5 లక్షల వరకు బేరసారాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు నిర్వహించాలని, నిలిపేయాలని మంత్రులు ఎవరికివారు ప్రయత్నిస్తున్నారు.

రూ.కోట్లు కొల్లగొట్టేందుకే ఆప్కాఫ్‌పై పెత్తనం

ఏపీ సహకార సంఘాల చట్టం–1964 ద్వారా 1987లో ఏర్పాటైన ఆప్కాఫ్.. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో ఉన్న 2,136 మత్స్య సహకార సొసైటీలు, వాటి పరిధిలో ఉన్న మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుంది. వేటకు వెళ్లే బోట్లకు సబ్సిడీ డీజిల్ ఆయిల్ సరఫరా చేసే అవుట్‌లెట్స్, వాటి మార్కెటింగ్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. ఆప్కాఫ్‌కు మత్స్యశాఖ అదనపు డైరెక్టర్ ఎండీగా వ్యవహరిస్తుండగా, బైలా ప్రకారం చైర్మన్, వైస్ చైర్మన్లను జిల్లా సమాఖ్యల ద్వారా ఎన్నుకుంటారు. ప్రాథమిక మత్స్య సహకార సొసైటీలను ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఫ్‌పీవో)లుగా అభివృద్ధి చేసేందుకు రెండేళ్ల కిందట ఆప్కాఫ్‌కు జాతీయ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సీడీసీ) రూ.1,274 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే రూ.637 కోట్లు విడుదల కూడా చేసింది. వీటిని ఎంపిక చేసిన 182 ప్రాథమిక మత్స్య సహకార సొసైటీలను ఎఫ్ఎఫ్‌పీవోలుగా అభివృద్ధి చేసేందుకు ఖర్చు చేయాల్సి ఉంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు పేరు చెప్పి 50 మందికి పైగా తమ అనుచరులను నియమించుకున్నారు. వీరికి పైసా పనిలేకున్నా రూ.లక్షల జీతాలిస్తున్నారు. ఈ నిధులపై కన్నేసినందునే మంత్రులు ఈ శాఖపై పెత్తనం కోసం ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా నిధులు పక్కదారి పట్టాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

108 ఆలస్యం.. నిండు ప్రాణం బలి

శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో దుర్ఘటన

ప్రమాద స్థలంలో నరేంద్ర శర్మ

రణస్థలం (శ్రీకాకుళం): ఒకప్పుడు కుయ్ కుయ్ మంటూ పరుగులు తీసి లక్షలాది మంది ప్రాణాలు కాపాడిన 108 అంబులెన్స్ సేవలను చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో ఓ నిండు ప్రాణం బలైపోయింది. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించేందుకు 108 వాహనం కోసం ఫోన్ చేస్తే 40 నిమిషాలు ఆలస్యంగా రావడంతో క్షతగాత్రుడు నరకయాతన అనుభవించి చనిపోయిన దుర్ఘటన శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. జె.ఆర్.పురం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రణస్థలం మండల కేంద్రంలోని జాతీయ రహదారి – 16పై విశాఖపట్నం వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని వ్యాన్ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనచోదకుడిని ఢీకొట్టి వెళ్లిపోయింది. బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో రావూరి నరేంద్రశర్మ (52) రోడ్డుపై పడిపోయి విలవిల్లాడాడు. కొద్దిసేపటి తర్వాత డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, జె.ఆర్.పురం సీఐ ఎం.అవతారం, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వచ్చారు. ఈలోగా 108 అంబులెన్సు కోసం స్థానికులు ప్రయత్నించగా చాలాసేపు లైన్ కలవలేదు. ఇలా అరగంటకు పైగానే పలువురు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈలోగా 40 నిమిషాలు గడిచిపోవడంతో నరేంద్ర శర్మ ప్రమాద స్థలిలోనే ప్రాణాలు విడిచాడు. నరేంద్ర శర్మ పైడిభీమవరంలోని ఆంధ్రా ఆర్గానిక్స్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. రాత్రి సీ షిఫ్ట్ చేసి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. సకాలంలో 108, హైవే అంబులెన్సులు రాకపోవడం వల్లే ప్రాణం పోయిందని స్థానికులతోపాటు అధికారులు ఆరోపిస్తున్నారు. నరేంద్రశర్మకు భార్య పద్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వగ్రామం గుంటూరు జిల్లా. ఎస్సై ఎస్.చిరంజీవి కేసు నమోదు చేశారు.

జిల్లా కేంద్రం కోసం న్యాయ పోరాటం

వైఎస్ జగన్ పాలనలో అభివృద్ధి వైపు అడుగులు వేసిన రాయచోటిపై కక్షగట్టిన సీఎం చంద్రబాబు

- ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోవాలి
- జిల్లా కోసం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రాజీనామా చేస్తే వచ్చే ఎన్నికల్లో ఆయనపై పోటీచేయను
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి
- జిల్లా కేంద్రాన్ని తరలించడాన్ని నిరసిస్తూ రాయచోటిలో భారీ ర్యాలీ

రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రం నుంచి మదనపల్లెకు మార్చవద్దంటూ చేపట్టిన ర్యాలీకి భారీగా హాజరైన అన్ని వర్గాల ప్రజలు

ర్యాలీలో మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, పార్టీ నేతలు, జేఏసీ నేతలు

రాయచోటి అర్బన్: భౌగోళికంగా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, నిపుణుల కమిటీ నిర్ణయం ప్రకారం గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేసి, రాయచోటిని జిల్లా కేంద్రంగా నిర్ణయించిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు తరలించడాన్ని నిరసిస్తూ శ్రీకాంత్‌రెడ్డి పిలుపుతో బుధవారం రాయచోటిలో వేలాదిమంది ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ జగన్ పాలనలో అన్ని విధాలుగా అభివృద్ధి వైపు అడుగులు వేసిన రాయచోటిపై కక్షతోనే సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడప నుంచి రాజంపేటలో కలిపే విషయంపై, రైల్వేకోడూరును తిరుపతిలో, రాజంపేటను వైఎస్సార్ కడప జిల్లాలో కలపడానికి ప్రజల అభిప్రాయాలు సేకరించారుగానీ.. రాయచోటి ప్రజలపై కక్షసాధింపు చర్యలు చేపడుతూ కనీసం వారి అభిప్రాయాలు చెప్పుకోవడానికి ఒక్కరోజు కూడా గడువు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఉరిశిక్షపడిన ఖైదీని చివరి కోరిక అడుగుతారని.. కానీ రాయచోటి ప్రజలకు మాత్రం అలాంటి అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి వచ్చినప్పుడు ప్రజలకు ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాయచోటి ప్రాంత ప్రజలపై తనకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం కోసం రాజీనామా చేసి వస్తే వచ్చే ఎన్నికల్లో ఆయనపై పోటీకూడా చేయనని చెప్పారు. ఈ ప్రాంత ప్రజల కోసం తాను ఇంతకన్నా ఏం చేయగలనో చెప్పాలని కోరారు. ఈ ప్రాంతం నుంచి ఎన్నికై కేబినెట్‌లో ఉంటూ కళ్లముందే జిల్లా కేంద్రం తరలిపోతుంటే ఎందుకు అపలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కేంద్రం సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంతో పాటు 95 శాఖల జిల్లా కార్యాలయాల్లో పరిపాలన సజావుగా జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసింది మంచిపని అయితే ఇంతమంది స్వచ్ఛందంగా రోడ్లపైకి ఎలా వస్తారని శ్రీకాంత్‌రెడ్డి నిలదీశారు.

రాజకీయ కక్షతోనే రాయచోటికి అన్యాయం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే రాయచోటికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని చెప్పారు. సజావుగా పరిపాలన జరుగుతున్న అన్నమయ్య జిల్లాను స్వార్థ రాజకీయాలతో మూడు ముక్కలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు రాయచోటి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకుండా చరిత్ర హీనుడయ్యాడని విమర్శించారు. మూడు నియోజకవర్గాలకు కేంద్రంగా చేస్తామని ప్రజలను మభ్యపెట్టారని గుర్తుచేశారు. వెన్నుపోటు పొడవడమే చంద్రబాబు నైజమని పేర్కొన్నారు. వైఎస్ జగన్ తీసుకొచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరిస్తున్న వ్యక్తి.. రాయచోటికి మరో మెడికల్ కళాశాల ఇస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. జిల్లా కేంద్రం తరలిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలు, వ్యాపారులతో కలిసి జిల్లా కేంద్రం కోసం ఉద్యమం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

22ఏ భూములపై మళ్లీ రీ వెరిఫికేషన్

- ఇప్పటికి రెండుసార్లు పూర్తి
- అయినా నిర్ణయం తీసుకోకుండా తాత్సారం
- ఈ ముసుగులో భూముల స్వాహాకు టీడీపీ నేతల యత్నాలు

సాక్షి, అమరావతి: నిషేధిత జాబితా (22ఏ)లో ఉన్న భూములపై రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి కసరత్తు జరుగుతోంది. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో భాగంగా యంత్రాంగం నాలుగు నెలలుగా రెండు సార్లు రీ వెరిఫికేషన్ చేసింది. అయినా, ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేకపోయింది. వివాదాలు లేని భూములపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా ఆ పని చేయలేకపోతోంది. దీంతో మళ్లీ వెరిఫికేషన్ జరిపిస్తున్నారు. చంద్రబాబు సర్కారు వచ్చాక 22ఏ నుంచి తమ భూములను తొలగించాలని గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా 6,846 దరఖాస్తులు వస్తే కేవలం 829 మాత్రమే రెవెన్యూ యంత్రాంగం క్లియర్ చేసింది. 305 దరఖాస్తులకు అనుమతివ్వగా 524 తిరస్కరించింది. 6,017 పెండింగ్‌లో ఉంచారు. వీటిపై నిర్ణయం తీసుకోవడానికి కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు వెనుకాడుతున్నారు. వివాదాల భయంతో ప్రభుత్వ స్థాయిలోనే పరిష్కరించాలనే రీతిలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు పంపుతున్నారు. అయితే, సీసీఎల్ఏ, ప్రభుత్వ స్థాయిలోనూ స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో దరఖాస్తులు జిల్లాల నుంచి సీసీఎల్ఏ, అక్కడినుంచి జిల్లాల చుట్టూ తిరుగుతున్నాయి. వాస్తవానికి రైతులు, భూముల యజమానులు పెట్టుకున్న దరఖాస్తులు లక్షల సంఖ్యలో ఉన్నాయి. కాగా, బాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను తొలుత పరిగణనలోకి తీసుకుంది. వాటిలో 90 శాతం పరిష్కరించలేకపోయింది. మండలాల వారీగా 22ఏ జాబితాలో అన్ని భూములపైనా వెరిఫికేషన్ జరిపింది. వీఆర్వో, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్ తనిఖీ చేసిన తర్వాత ఆర్డీవో, జేసీ, కలెక్టర్ స్థాయిలో నిర్ణయం తీసుకోలేకపోతున్నారు.

- తహసీల్దార్... 22ఏ నుంచి తొలగించాలని సిఫారసు చేసిన భూములనూ పెండింగ్‌లో ఉంచారు. ఎమ్మెల్యేలు, టీడీపీ నేతల జోక్యం ఉండడంతో చిక్కుల్లో పడతామని జిల్లా అధికారులు, రెవెన్యూ ఉన్నతాధికారులు జంకుతున్నారు. 22ఏలోని భూములపై కన్నేసిన టీడీపీ ప్రజాప్రతినిధులు సంబంధిత యజమానులతో బేరాలు మాట్లాడుకుని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో సక్రమంగా ఉన్నాసరే పరిష్కారానికి అధికారులు భయపడుతున్నారు. ఎలాగోలా సమస్యకు తెరపడాలని భూ యజమానులు భావిస్తుండగా, దానిని సొమ్ము చేసుకోవడానికి టీడీపీ ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం. దీంతో గందరగోళం నెలకొంది.

పదవీ విరమణ వయసు పెంపును పరిశీలిస్తాం

సాక్షి, అమరావతి: కాంట్రాక్టు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచే విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హామీ ఇచ్చినట్లు ఏపీ ప్రభుత్వ ఐటీఐ అండ్ డీఎల్టీసీ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వ ఐటీఐ అండ్ డీఎల్టీసీ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్‌ను సీఎస్ విజయానంద్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టగుంట రమేష్ బాబు, ఉపాధ్యక్షుడు తోట కృష్ణ కిషోర్, గొంది హరి ధర్మేంద్ర, పి.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలపై 'న్యూ ఇయర్ సెస్'
'పచ్చ' సిండికేట్‌కి కిక్కే కిక్కు

- కొత్త సంవత్సరం జోష్ మాటున దోపిడీ
- అర్ధరాత్రి ఒంటి గంట వరకు విక్రయాలకు అనుమతి
- రెండ్రోజుల్లో రూ.500 కోట్ల మద్యం అమ్మకాలే లక్ష్యం
- సీసాపై ఎంఆర్‌పీ కంటే రూ.50 అధికంగా బాదుడు
- తద్వారా మరో రూ.100 కోట్ల అదనపు దోపిడీకి రంగం సిద్ధం

సాక్షి, అమరావతి: మద్యం అమ్మకాలపై 'న్యూ ఇయర్ సెస్' వసూళ్లకు సర్కారు అనధికారిక అనుమతులు ఇచ్చేసింది. ఈ కానుకతో కొత్త సంవత్సరంతో 'కిక్కే.. కిక్కు' అంటోంది టీడీపీ మద్యం సిండికేట్. రాష్ట్రంలో మద్యం విక్రయాల వ్యవస్థను గుప్పెట పట్టిన టీడీపీ సిండికేట్ నూతన సంవత్సర వేడుకలను అవకాశంగా చేసుకుని మరింత దోపిడీకి తెగబడింది. అదనపు విక్రయ సమయాలకు ప్రభుత్వం అధికారికంగా పచ్చజెండా ఊపగా.. అనధికారిక వసూళ్లకు కూడా సై అంది. తద్వారా రెండ్రోజుల్లోనే రూ.500 కోట్ల మద్యం అమ్మకాలు, అనధికారికంగా మరో రూ.100 కోట్లు కొల్లగొట్టేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కరకట్ట బంగ్లా కనుసన్నల్లో రాష్ట్రంలో సాగుతున్న మద్యం దోపిడీ విధానంలో కొత్త అంకానికి తెరలేచింది. ఇకపై ఏ పండుగ వచ్చినా ఇదే విధానమని స్పష్టమైన సంకేతాలిచ్చింది.

క్వార్టర్ బాటిల్‌పై రూ.50 బాదుడు

కొత్త ఏడాది వేడుకలను టీడీపీ మద్యం సిండికేట్ దోపిడీకి మరో అవకాశంగా చంద్రబాబు ప్రభుత్వం మార్చేసింది. అందుకోసమే బుధ, గురువారాల్లో ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు, అర్ధరాత్రి ఒంటిగంట వరకు బార్లలో మద్యం విక్రయాలకు అధికారికంగా అనుమతి ఇచ్చింది. ఎందుకంటే రాష్ట్రంలోని 3,336 మద్యం దుకాణాలు, 540 బార్లు టీడీపీ సిండికేటే ఏకపక్షంగా దక్కించుకుంది. దాదాపు 75 వేల బెల్ట్ దుకాణాలను అనధికారికంగా ఏర్పాటు చేసి ఊరూ వాడా మద్యం ఏరులై పారిస్తోంది. అంటే మొత్తం మద్యం వ్యవస్థ అంతా టీడీపీ సిండికేట్ గుప్పెట్లోనే ఉంది. ఇప్పటికే బాటిల్‌పై ఎంఆర్‌పీ ధర కంటే రూ.10 చొప్పున అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇక కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా బుధ, గురువారాల్లో మద్యం ధరలను అనధికారికంగా అమాంతం పెంచేశారు. 'న్యూ ఇయర్ సెస్' అంటూ అనధికారికంగా క్వార్టర్ బాటిల్‌పై రూ.50 అదనంగా వసూలు చేయాలని సిండికేట్ నిర్ణయించింది. అంటే ఫుల్ బాటిల్‌పై రూ.200 ధర పెంచేసినట్టే. ఇక బీర్ బాటిల్‌పై కూడా రూ.50 అనధికారికంగా పెంచేశారు. ఆ ప్రకారమే బుధవారం ఉదయం నుంచే మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి వరకు ఈ న్యూ ఇయర్ హంగామా దోపిడీ కొనసాగనుంది.

రెండ్రోజుల్లో రూ.500 కోట్ల అమ్మకాలే లక్ష్యం

బుధ, గురువారాల్లో మద్యం విక్రయాలు ఎంతగా పెరిగితే.. అంతగా దోపిడీ చేయవచ్చని టీడీపీ సిండికేట్ గుర్తించింది. అందుకే మద్యం విక్రయాల సమయాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఇక సాధారణ రోజుల్లో ఎంఆర్‌పీ ధరల ప్రకారం రాష్ట్రంలో రోజుకు దాదాపు రూ.90 కోట్ల మేర మద్యం విక్రయాలు సాగుతున్నాయి. 2025 జనవరి 1న రూ.147 కోట్ల మద్యం, 2025 సంక్రాంతి రోజున రూ.225 కోట్ల మద్యం విక్రయించారు. ఇప్పుడు ఆ రికార్డులను తిరగరాయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. డిసెంబర్ 31న అంటే బుధవారం ఒక్క రోజే రూ.300 కోట్ల మార్కు దాటించాలని స్పష్టం చేసింది. జనవరి 1న విక్రయాలు కలిపి రూ.500 కోట్ల మద్యం విక్రయించాలని ఎక్సైజ్ అధికారులకు అనధికారికంగా టార్గెట్ ఇచ్చింది. వారం రోజులుగా ఎక్సైజ్ శాఖ మొత్తం అదే పనిలో నిమగ్నమైంది. ఎంత వీలైతే అంతగా తాగించేందుకు ఏమేం చేయాలో అన్నీ చేస్తోంది. రాష్ట్రంలోని బీచ్‌లలోని కూల్‌డ్రింక్స్ షాపులు, పల్లెలు, పట్టణాల్లోని కిళ్లీ కొట్లు, కిరాణా కొట్లను కూడా బెల్ట్ దుకాణాలుగా చేసేసుకోవాలని సిండికేట్‌కు పచ్చ జెండా ఊపింది. సూర్యలంక బీచ్‌లో కూల్‌డ్రింక్ దుకాణాల్లో బహిరంగంగానే మద్యం విక్రయిస్తుండటం గమనార్హం. రాష్ట్రం అంతా అదే పరిస్థితి నెలకొంది. కాగా న్యూ ఇయర్ స్పెషల్‌గా క్వార్టర్ బాటిల్‌పై రూ.50, బీరు బాటిల్‌పై రూ.50 అదనపు దోపిడీ ద్వారా మరో రూ.100 కోట్లు కొల్లగొడతారని అంచనా. తద్వారా మద్యం విక్రయాల అసలు విలువ రూ.600 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు.

కరకట్ట బంగ్లా కనుసన్నల్లోనే..

రాష్ట్రంలో టీడీపీ మద్యం సిండికేట్ అంతా కరకట్ట బంగ్లా కనుసన్నల్లోనే సాగుతోందన్నది బహిరంగ రహస్యం. అందుకోసమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసింది. ఆ స్థానంలో ఏర్పాటు చేసిన రాష్ట్రంలోని మొత్తం 3,336 మద్యం దుకాణాలు, 540 బార్ల లైసెన్సులను టీడీపీ సిండికేట్‌కు ఏకపక్షంగా కేటాయించింది. రాష్ట్రంలో విక్రయిస్తున్న ప్రతి మద్యం బాటిల్‌పై రూ.5 చొప్పున కరకట్ట బంగ్లాకు చేరుతోంది. అందుకే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.35వేల కోట్ల మద్యం విక్రయాలను ప్రభుత్వం ఎక్సైజ్ శాఖకు లక్ష్యం నిర్దేశించింది. ఇందుకు కొత్త సంవత్సరం, సంక్రాంతి, ఇతర పండుగల సీజన్‌ను వాడుకోవాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు.

పెండింగ్ పనులపై దృష్టి సారించండి

సాక్షి, అమరావతి: పెండింగ్ పనులపై దృష్టి సారించి గడువులోగా పూర్తి చేయాలని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు.

వక్ఫ్‌బోర్డు సీఈవోగా యాకూబ్ బాషా

ఏపీ వక్ఫ్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా కె.యాకూబ్ బాషా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

“ విందు భోజనాల్లో తెలివిగా తినాలి
కానీ బాగా తినకూడదు ; బాగా మాట్లాడాలి
కానీ తెలివిగా మాట్లాడకూడదు. శుభాకాంక్షలు.

– సోమర్‌సెట్ మామ్

సాక్షి

గురువారం, 1 జనవరి 2026

రాజకీయ రక్తబంధం

రాజకీయాల్లో శాశ్వత మిత్రులే కాదు... శాశ్వత శత్రువులు కూడా ఉండరు. అందులోనూ అధికారం విషయంలో రాజకీయాలను సైతం రక్తసంబంధాలు నిర్ణయిస్తాయని చరిత్ర చెప్పిన సత్యం. దేశంలోనే అత్యంత సంపన్న నగరపాలక సంస్థ 'బృహన్ ముంబయ్ కార్పొరేషన్' (బీఎమ్సీ) ఎన్నికలకు అతి కొద్ది వారాలే ఉన్న నేపథ్యంలో ఆ మహానగర రాజకీయ దృశ్యంలో అక్షరాలా అదే కనిపిస్తోంది. మహారాష్ట్రలోని రెండు అత్యంత శక్తిమంతమైన రాజకీయ కుటుంబాలు మళ్ళీ ఒక్కటయ్యాయి. చీలికలు పేలికలైన శివసేన, జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లలో నిన్నటి దాకా కత్తులు దూసుకున్న పరస్పర ప్రత్యర్థి పవార్ కుటుంబ వర్గాలు, ఠాక్రే కుటుంబ వర్గాలు స్థానిక ఎన్నికలతో కలసి కాలు కదుపుతున్నాయి. దూరదృష్టి కన్నా రాజకీయ ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం, రక్తసంబంధం ఆసరాగా పొడిచిన ఈ కొత్త పొత్తులతో అధికార కూటమిలోని పార్టీలు, ప్రతిపక్షంలోని పార్టీలు తమలో తామే పోటీపడుతున్నాయి. చివరకు ఎవరు అధికార పక్షం, ఎవరు ప్రతిపక్షమనే స్పష్టత లేని పరిస్థితి. ఓటర్లే తికమకపడే దుఃస్థితి.

ముందుగా ఉద్ధవ్ ఠాక్రే, శివసేన నుంచి 2006లో బయటకు వెళ్ళిపోయిన ఆయన సమీప బంధువు రాజ్‌ఠాక్రేలు దాదాపు రెండు దశాబ్దాల తమ శత్రుత్వానికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఇక, కొన్నేళ్ళుగా బాహాటంగా కత్తులు దూసుకున్న శరద్‌పవార్, ఆయన మేనల్లుడు అజిత్ పవార్‌కు మధ్య కూడా సంధి కుదిరింది. ఠాక్రేల విషయానికే వస్తే – ముందు నుంచి బాహాటంగా శుభాభినందనలతో మొదలుపెట్టి, ఉద్ధవ్ జన్మదిన సందర్భంగా 13 ఏళ్ళ తర్వాత మాతోశ్రీ నివాసానికి రాజ్ వెళ్ళడం దాకా ఓ పద్ధతి ప్రకారం రాజకీయ అడుగులు పడ్డాయి. అదేమంటే, మహారాష్ట్ర, మరాఠీ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ పొత్తు అని నేతలిద్దరూ బల్లగుద్దారు. ఇప్పటికే మహారాష్ట్రపై పట్టు కోల్పోయిన ఠాక్రేలు ఉమ్మడి శివసేన కాలంలో కంచుకోట లాంటి ముంబయ్‌నైనా కాపాడుకోవడానికే ఒక లెక్కప్రకారం ఈ పనికి దిగారు. కొన్నేళ్ళ క్రితం ఏక్‌నాథ్ శిందే పార్టీని చీల్చి చావుదెబ్బ తీసి, బీజేపీతో దోస్తీ కట్టడంతో... పార్టీ పేరు, చిహ్నం సైతం కోల్పోయి, శివసేన (యూబీటీ) పేరిట ఆ మధ్య అసెంబ్లీ ఎన్నికల్లో తన ఉనికిని నిలుపుకొనేందుకు ఉద్ధవ్ అస్తుబిస్తు అయ్యారు. మరోపక్క రాజ్ ఠాక్రే సారథ్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేన సైతం అసెంబ్లీ ఎన్నికల్లో 1 శాతం చిల్లర ఓట్లే సంపాదించి, నామమాత్రావశిష్టమైంది. అందుకే, ఠాక్రేల కుటుంబానికి ఈ తాజా ఎన్నికల దోస్తీ రాజకీయ అనివార్యత.

ముంబయ్, థానే, కల్యాణ్, ముంబయ్‌లోని ఇతర శివారు ప్రాంతాలతో పాటు పుణే, నాసిక్, ఛత్రపతి శంభాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నగరపాలిక ఎన్నికలు జరగనున్నాయి. నిజానికి, ఇవంతా కలిపితే మొత్తం మహారాష్ట్రలో నాలుగోవంతు విస్తీర్ణం కూడా కాదు. కానీ, అనేక పరిశ్రమలకు నెలవైన అవి సంపన్న ప్రాంతాలు కావడంతో అన్ని పార్టీలకూ ఈ ఎన్నికలు కీలకమయ్యాయి. పవార్‌ల కుటుంబం సైతం కలిసింది అందుకే. రెండేళ్ళ క్రితం 2023లో పార్టీని చీల్చి, బహిరంగంగా వ్యక్తిగత విమర్శలకు దిగిన అజిత్ పవార్‌కు సైతం నిరుటి లోక్‌సభ ఎన్నికల్లో తలబొప్పి కట్టాక తత్వం బోధపడింది. రాజకీయ ఆచరణవాదాన్ని ఆశ్రయించి, రానున్న పుణే, పింప్రీ – ఛింఛ్వాడీ మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో శరద్ పవార్ పార్టీతో కలసి పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ రెండు పేరున్న రాజకీయ కుటుంబాల పునరేకీకరణ లక్ష్యం ఒకటే. బీజేపీ ప్రాబల్యానికి గండి కొట్టడమే. అది అంత సులభసాధ్యం అనిపించట్లేదు.

చిత్రమేమంటే, బీజేపీ పాలిత రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా ఉంటూనే బీజేపీపైన అజిత్ ఇలా పోటీకి దిగుతున్నారు. అలాగే శరద్ పవార్ తీర్చిదిద్దిన మహా వికాస్ అఘాడీలో ప్రధాన భాగమైన కాంగ్రెస్‌తో పవార్‌లు ఢీ అంటే ఢీ అంటున్నారు. రాజకీయాలంటే అంతే. అక్షరాలా థ్రిల్లర్ సినిమా లాంటివి. అంతా సాఫీగా సాగుతోందనుకున్నవేళ కథలో ఊహించని మలుపు చోటుచేసుకుంటుంది. అందులోనూ ఎన్నికల వేళ ఈ ట్విస్టులు నాటకీయతను పెంచుతాయి. కొత్త ఏడాది జనవరిలోనే వివిధ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నందున రానున్న రోజుల్లో ఇలాంటి పరిణామాలు మరిన్ని చోటుచేసుకోవడం ఖాయం. అటుపైన ఎన్నికల ఫలితాలను బట్టి మొత్తం కథే మారినా ఆశ్చర్యం లేదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** శు.త్రయోదశి రా.8.49 వరకు, తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** రోహిణి రా.9.53 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** ప.2.27 నుండి 3.56 వరకు, తదుపరి రా.3.07 నుండి 4.37 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.10.19 నుండి 11.03 వరకు, తదుపరి ప.2.44 నుండి 3.28 వరకు, **అమృత ఘడియలు:** సా.6.55 నుండి 8.24 వరకు.

సూర్యోదయం : 6.34
సూర్యాస్తమయం: 5.32
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

సోషల్ టాక్

ఆల్ ది బెస్ట్

మెరుగైన రేపటి గురించి మనం కలలు కనటం మాత్రమే కాదు, వాటిని నిజం చేసుకోవటానికి అవిశ్రాంతంగా కృషి చేయాలి. ప్రయాణం ఎంత కఠినమైనదైనా సంకల్పబలం ఉంటే లక్ష్యాన్ని తేలిగ్గా చేరుకోవచ్చు. ఇవాళే మీ కలకు 'కిక్ స్టార్ట్' కొట్టండి.

– జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర మంత్రి

హ్యాపీనెస్

నేను ఫ్యాషనబుల్‌గా ఉండను. కానీ, నాకో 'స్టయిల్' ఉంది. ఆ స్టయిల్‌ను అనుసరిస్తాను. ఏ విషయంలోనూ నేను ఎవరితోనూ పోటీ పడను. ఒకరితో పోటీపడటం ఎప్పుడైతే మానేస్తామో, అప్పట్నుంచీ మనం మరింత హ్యాపీగా ఉండటం మొదలుపెడతాం!

– విద్యాబాలన్, నటి

'శక్తి'త్వం

మీ సర్వస్వం ధారపోసి చేసిన ప్రయత్నం ఫలించకపోవచ్చు. బాధపడకండి. ఆ వైఫల్యం మీ వ్యక్తిత్వాన్ని బలంగా నిర్మించుకోవటానికి సహాయపడుతుంది. ఒకటి జ్ఞాపకం ఉంచుకోండి. మన గొప్ప శక్తులు ఏవైనా గానీ, మనకైన గొప్ప గాయాల నుండే పుట్టుకొస్తాయి.

– కునాల్ బల్, టెక్నాలజీ ఇన్వెస్టర్

ఓం.. కుకింగ్!

నేను విలాసవంతమైన జీవితం గడపను. నా అవసరాలు చాలా పరిమితమైనవి. వంట చేయటం ఇష్టం. అతిథులకు వడ్డించటం కూడా! వంట నాకు యోగా వంటిది. నేను మంచి యాక్టర్ కంటే కూడా మంచి కుక్‌ని. కుకింగ్ నాకు మనశ్శాంతిని చేకూరుస్తుంది.

– నానా పాటేకర్, నటుడు

పిలుపు

ఎక్కడి నుంచి వచ్చాం అనేది కాదు, ఎంత వరకు వచ్చాం అన్నది ముఖ్యం. నేను ఎక్కడికి వెళ్లినా ఇప్పటికీ నన్ను ఒలింపియన్ అనే పిలుస్తుంటారు. నేను ఒక చిన్న గ్రామం నుండి వచ్చాను కనుక అలా పిలిపించుకోవటమే ఒక పెద్ద విజయంలా ఉంటుంది.

– మెర్సీ కుట్టన్, లాంగ్ జంపర్

నడక వేగం



వేగంగా నడవాలనుకుంటే ఒంటరిగా నడవాలి. చాలా దూరం నడవాలనుకుంటే కలిసి నడవాలి. టీమ్‌గా ఉన్నప్పుడు వేగం కంటే కూడా నిలకడగా, స్థిరత్వంతో ముందుకు సాగటమే ఎక్కువ ఫలితాన్నిస్తుంది. ఒంటరి ప్రయాణం వ్యక్తిగత లక్ష్యాలకే సరిపోతుంది.

– రఘునాథ్ ముషేల్కర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త

పాలకుల 'బంగారు' పిచ్చి

విశ్లేషణ

దిలీప్ రెడ్డి

ప్రజా పథకాల అమలులో చిత్తశుద్ధి ముఖ్యం గానీ, పేరు మార్పుతో ప్రజలకు ఒరిగేదేముంది? కేంద్రంలో ఎన్డీయే సర్కారు 'మహాత్మాగాంధీ' గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాక విధానాలనూ మార్చి కొత్త పథకం తెస్తోంది. పాలన వికేంద్రీకరణకు ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తెచ్చిన గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం వ్యవస్థ పేరు మార్పునకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. అమలు అధోగతి పాలై, వ్యవస్థ కుప్పకూలుతుంటే దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా చట్టం ద్వారా పథకం పేరు మార్చే క్రమంలో ఆర్డినెన్స్ తేవడానికి రాష్ట్ర మంత్రివర్గం సిద్ధమైంది. కొత్త పేరు 'స్వర్ణ గ్రామం' 'స్వర్ణ వార్డు' అట! ఈ 'స్వర్ణం' పిచ్చి ఏపీ సీఎం చంద్రబాబుకు కొత్త కాదు. పాతికేళ్ల కింద 'స్వర్ణాంధ్ర' రాగాలు పాడారు. బంగారం ధరలు సామాన్యులకు అందనంత పైపైకి వెళుతుంటే, జనానికి చేరువగా పాలనను తెచ్చే పథకాలకు ఈ 'బంగారం' పేర్లేంటో అర్థమే కాదు!

ప్రభుత్వ పాలనను పౌరులకు మరింత చేరువ చేసే లక్ష్యంతో వికేంద్రీకృత 'సచివాలయ' వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లో 2019లో తీసుకు వచ్చారు. ఇందులో భాగంగా ఏర్పడ్డవే గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాలు. పౌరులకు పెన్షన్ వంటి వ్యక్తిగత లబ్ధి చేకూర్చే వివిధ సంక్షేమ పథకాల అమలుతో పాటు రెవెన్యూ, విద్య, వైద్యం, విద్యుత్తు, వ్యవసాయం, పశుపోషణ, మహిళా భద్రత వంటి వివిధ విభాగాల సేవల్ని గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. గ్రామ, వార్డు స్థాయిలో సచివాలయాల్ని ఏర్పరచి, అందులో పది మందికి పైగా ఉద్యోగుల్ని నియమించి ఈ వికేంద్రీకరణ చేపట్టారు. ముందు కన్సాలిడేటెడ్ వేతనాలపై పనిచేసిన ఈ సిబ్బంది ఇప్పుడు పూర్తిస్థాయి స్కేల్–జీత భత్యాలు పొందుతున్నారు. దీనికి తోడు సగటున ప్రతి 50 కుటుంబాలకు ఒకరి చొప్పున 'స్వచ్ఛంద సేవకుల'ను నియమించి, వాలంటీర్ వ్యవస్థను గత ప్రభుత్వం నడిపింది. వాలంటీర్లకు నెలనెలా అయిదువేల రూపాయల గౌరవ భృతి ఇచ్చేది. సచివాలయానికి, గ్రామస్థులు/వార్డు పౌరులకు మధ్య సంధానకర్తగా ఉండే ఈ వాలంటీర్లు పెన్షన్ డబ్బుల్ని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అప్పగించడం నుంచి పలు సేవలు అందించేది. కుల, జన్మ, మరణ ధ్రువపత్రాలను ఇప్పించడం, వేర్వేరు సేవలకు సంబంధించిన దరఖాస్తుల్ని సచివాలయం ద్వారా సంబంధిత శాఖా కార్యాలయాలకు చేర్చడం, సర్కారు స్పందనల్ని, పరిష్కారాల్ని పౌరులకు అందించడం వరకు వారికి సహాయకారులుగా ఉండేది. కొత్త ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ వ్యవస్థ రద్దయింది.

మొదట మొత్తంగా 15,000 పై చిలుకు సచివాలయాలు ఏర్పడగా 1.34 లక్షల ఉద్యోగులు, 2.52 లక్షల వాలంటీర్లు ఇందుకోసం నియమితులయ్యారు. 35 విభాగాలకు చెందిన 500 సేవలు సకాలంలో, సజావుగా ప్రజలకు అందాలని, ఏ అంశమైనా గరిష్ఠంగా 72 గంటల్లో పరిష్కారమవ్వాలని ఉద్దేశించారు. అసలీ వ్యవస్థ ఇప్పుడు కుప్పకూలే దిశలో సాగుతోంది. ఏపీ మంత్రివర్గంలోని ఒకరు ప్రైవేటు సంభాషణలో అన్నట్టు 'ఆకాశాన్నంటుతున్న ధరలతో ఒక బంగారు చెవిపోగు కూడా కొనలేని పరిస్థితుల్లో ఈ స్వర్ణ గ్రామమేంటో, స్వర్ణ వార్డేంటో!' అనే భావన అక్షర సత్యం.

ఏపీ సీఎం చంద్రబాబు తొలిదఫా ముఖ్యమంత్రి అయిన కాలంలో 'స్వర్ణాంధ్ర' కలలు కనేది! అదే క్రమంలో 'విజన్ 2020' విధాన పత్రాన్ని ప్రకటిస్తే నాటి విపక్ష నేత డా॥ వైఎస్ రాజశేఖరరెడ్డి దాన్నొక 'దశాబ్ది ఉత్తమ కాల్పనిక పత్రం'గా విమర్శించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం, తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 'విజన్–2047' అంటూ రెండు దశాబ్దాల కలల్ని ఇప్పట్నుంచే అమ్మజూపుతున్నాయి. తక్షణ ఆచరణలో నిబద్ధత, చిత్తశుద్ధి లేకుండా సుదూర భవిష్యత్తుకు గేలాలు వేయడం, 'బంగారు తాపడం' పూయడం మాయ కాక మరేమవుతుంది? తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి పదేళ్లు పాలించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు 'బంగారు తెలంగాణ' నినాదం కూడా విమర్శలను ఎదుర్కొంది.

చేసేందుకు ఎంతో ఉంది!

ఏపీలో పదిహేను వేల వరకున్న గ్రామ వార్డు సచివాలయాల్లో కనీసం రోజూ ఆఫీస్ ఊడ్చేవారు లేరు. అందుకవసరమైన వ్యవస్థే లేదు. ఏమంటే 'ఇందుకోసం నిధులు లేవు, జీరో బడ్జెట్' అని నోడల్ అధికారిగా ఉన్న ఒక డిప్యూటీ ఎంపీడీవోనే చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, పెద్ద లక్ష్యాలతో వస్తే మొదట వాలంటీర్లతో చేయించిన పనులు ఇప్పుడు తమతో చేయిస్తున్నారనే ఆవేదన, తమ సేవలకు తగిన గుర్తింపు దక్కడం లేదనే ఆక్రోశం మెజారిటీ సచివాలయ ఉద్యోగుల్లో కనిపిస్తోంది.

'సచివాలయ వ్యవస్థ' తాజా స్థితిపై రాష్ట్రవ్యాప్త అధ్యయనం చేపట్టిన 'పీపుల్స్ పల్స్' రిసెర్చ్ సంస్థ పరిశీలనకు వస్తున్న అంశాలు ఆసక్తికరంగానే కాదు, ఒకింత ఆందోళన కలిగించేవిగానూ ఉన్నాయి. పెద్దమొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్వహిస్తున్న ఈ వ్యవస్థను సంస్కరించకుండా ఇలాగే నడిపిస్తే సమీప కాలంలోనే కుప్పకూలడం ఖాయంగా కనిపిస్తోంది. వ్యవస్థ సమర్థ నిర్వహణకు సరైన నిఘా, నియంత్రణ, అజమాయిషీ తక్షణావసరమని సర్వేలో వెల్లడవుతున్న అభిప్రాయం. ఈ అధ్యయనం జరుగుతున్న సమయంలోనే 'పేరు మార్పు' మంత్రివర్గ నిర్ణయం వెలువడింది. అవసరానికి మించి గ్రామ వార్డు సచివాలయాల్లో ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారనేది ఒక విమర్శ. అందుకే, ఉద్యోగుల సంఖ్యను హేతుబద్ధం చేసే ప్రక్రియను ఇటీవల చేపట్టారు. ఇదివరకున్నట్టు అన్ని సచివాలయాల్లో 11 మంది కాకుండా, జనాభాను బట్టి 6, 7, 8 మంది సిబ్బందితో సరిపెట్టడం, ఆ మేర సర్దుబాటు చేయడం అనే ప్రక్రియ మొదలైంది. కానీ అది సవ్యంగా జరగటం లేదు. దాన్ని సరిగా జరిపించి, ఆశించిన లక్ష్యం మేరకు ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో, సులభంగా అందేట్టు చూడాలి. గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని నిజం చేసే దిశలో ఇదొక మార్గం కావాలి.

ప్రభుత్వం నిరంతర ప్రక్రియ

పాలనలోకి రాజకీయ పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ప్రభుత్వమన్నది నిరంతరంగా ఉండే ఒక బాధ్యత, అంతకు మించి జవాబుదారీతనం! నిన్నటి ప్రభుత్వ విధానాలను, పేర్లను నేడు గౌరవించక, గుడ్డిగా మార్చేసే వారికి రెండు, మూడు దశాబ్దాల 'విజన్' పేరిట కార్యక్రమాలు మొదలెట్టే నైతిక హక్కు ఏముంటుంది? 'మీరు ఎన్నికైంది అయిదేళ్లకోసమే కదా, మీలాగానే మీ తర్వాత వచ్చినవారు మీ విధానాలను కొనసాగించక, పక్కన పడేస్తే ఏమిటి పరిస్థితి?' అని అడిగితే ఏం సమాధానమిస్తారు! పైగా ప్రజోపయోగంగా విధానాలను సరిదిద్దకుండా పేరు మారిస్తే ఏమొస్తుంది? 'ఇంటిపేరు కస్తూరివారు, ఇంట్లో గబ్బిలాల కంపు' అన్నట్టుంటే– గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థే కాదు, ఏదీ సవ్యంగా ఉండదు. పౌర సేవల్ని సజావుగా అందిస్తూ, పాలనను ప్రజలకు చేరువ చేసే చిత్తశుద్ధిని ప్రభుత్వాలు ప్రదర్శించాలి. ఇదే ప్రజాస్వామ్య ధర్మం!

వ్యాసకర్త పొలిటికల్, సోషల్ ఎనలిస్ట్; డైరెక్టర్, పీపుల్స్ పల్స్ రిసెర్చ్ సంస్థ

కార్పొరేట్లకు కాసులు... సామాన్యుడికి కన్నీళ్లు

సందర్భం

జూలకంటి రంగారెడ్డి

ఎన్డీయే నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో దేశ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. 'మేకిన్ ఇండియా', 'ఆత్మనిర్భర భారత్' వంటి ఆకర్షణీయ మైన నినాదాలు ప్రచారానికే పరిమితమయ్యాయి తప్ప సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు తీసుకు రాలేదు.

రాజ్యసభలో వెల్లడించిన అధికారిక గణాంకాల ప్రకారం, 2025–26 నాటికి దేశ మొత్తం రుణం ఏకంగా 200.16 లక్షల కోట్ల రూపాయలకు చేరు తుందని అంచనా. 2020–21 కాలంలో రూ. 121.86 లక్షల కోట్లుగా ఉన్న అప్పులు, ఐదేళ్లలోనే అమాంతం పెరిగాయి. ఇందులో స్వదేశీ రుణం రూ. 177.20 లక్షల కోట్లు కాగా, విదేశీ రుణం రూ. 8.74 లక్షల కోట్లుగా ఉంది. దీనికి తోడు వడ్డీ చెల్లింపుల భారం కూడా రూ. 6.80 లక్షల కోట్ల నుంచి రూ. 11.16 లక్షల కోట్లకు చేరింది. మరోవైపు రూపాయి విలువ పతనం దేశ ఆర్థిక పటిష్టతను దెబ్బ తీస్తోంది. 2014లో డాలర్‌తో పోలిస్తే సుమారు 60 రూపాయలుగా ఉన్న రూపాయి విలువ, ప్రస్తుతం సుమారు 90 రూపాయలకు పడిపోయింది.

దేశానికి వెన్నెముకైన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. జనాభాలో 52 శాతం మంది ప్రత్యక్షంగా, మరో 10 శాతం మంది పరోక్షంగా ఆధారపడిన ఈ రంగాన్ని ఆదుకోవడంలో కేంద్రం విఫలమైంది. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులకు మద్దతు ధర కల్పించకపోగా, విదేశాల ఒత్తిడితో వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటూ దేశ ఖజానాకు రూ. 11 లక్షల కోట్ల నష్టం కలిగిస్తోంది. దేశంలో పండ్లు, కూరగాయలు, పామాయిల్ సాగుకు అవకాశమున్నా, విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవడం గమనార్హం. కొత్త విత్తన చట్టం ద్వారా దేశీయ విత్తన రక్షణను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టారు. దీనివల్ల తెలంగాణ వంటి ప్రాంతాల నుంచి జరిగే విత్తన ఎగుమతులకు బ్రేక్ పడింది.

పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకంపై కూడా కేంద్రం వేటు వేసింది. 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' పేరును 'వీబీ– జీ రామ్ జీ'గా మార్పు చేస్తూ కొత్త చట్టం తెచ్చింది. గతంలో కేంద్రం 90 శాతం నిధులు ఇచ్చేది, ఇప్పుడది 60 శాతానికి తగ్గింది. రాష్ట్రాల వాటా 10 నుండి 40 శాతానికి పెరగడంతో నిధుల లేమితో సతమతమవుతున్న రాష్ట్రాలపై అదనపు భారం పడింది.

కార్పొరేట్ సంస్థల పట్ల మోదీ సర్కార్ అనుసరిస్తున్న అనుకూల విధానాలు విస్మయం కలిగిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో దాదాపు 9,26,947 కోట్ల రూపాయల భారీ పరిశ్రమల రుణాలను పారుబాకీలుగా ప్రకటించారు. కేవలం ఒక శాతం మంది చేతుల్లోనే దేశంలోని 40 శాతం సంపద పోగుపడటం వివక్షకు నిదర్శనం. బ్రిటిష్ కాలం నాటి ట్రేడ్ యూనియన్ హక్కులను కాలరాస్తూ కొత్త లేబర్ కోడ్లను తీసుకువచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచాలని చూస్తున్న కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి కేంద్రం తలొగ్గుతున్నట్లు కనిపిస్తోంది.

పదవీ విరమణ చేసిన కార్మికులకు కనీస పింఛన్ రూ. 9 వేలకు పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోని ప్రభుత్వం, వారి కష్టార్జితమైన పొదుపు సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడిగా పెడుతోంది. అదుపులేని ధరలు, పెరిగిన పన్నుల భారం, నిరుద్యోగంతో దేశ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రజా సంక్షేమానికి తూట్లు పొడిచి, కార్పొరేట్లకు కల్పతరువుగా మారిన కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వ్యాసకర్త సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

అసలైన కర్తవ్యం

ఇన్ బాక్స్

2025 సంవత్సరం ముగిసి నూతన ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. గడచిన కాలం అంతర్జాతీయంగా, జాతీయంగా అనేక చేదు పాఠాలను, ప్రశ్నలను మిగిల్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అనాలోచిత భారీ సుంకాలు భారత్‌తో సహా పలు దేశాల వాణిజ్య ప్రయోజనాలను దెబ్బతీశాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఉనికి ప్రశ్నార్థకం కావడమే కాకుండా, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమం మానవత్వాన్నే నివ్వెరపరుస్తోంది. ఐక్యరాజ్యసమితి తీర్మానాలను బేఖాతరు చేస్తూ సాగుతున్న ఈ యుద్ధక్రీడకు వేలాదిమంది చిన్నారులు, సామాన్యులు బలయ్యారు. రష్యా–ఉక్రెయిన్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. శాంతి వచనాలు పలుకుతూనే ఆయుధాలు అమ్ముతున్న ట్రంప్, నోబెల్ శాంతి బహుమతిని ఆశించడం ఒక విడ్డూరం.

మన దేశ పరిస్థితులను గమనిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ సూత్రాలకు ముప్పు పొంచి ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థ వంటివి పెను సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. భారత్ ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదుగుతున్నా... దేశ సంపదలో 65 శాతం కేవలం 10 శాతం మంది సంపన్నుల వద్దే కేంద్రీకృతమైంది. పెరిగిన జీడీపీ సామాన్యుడి కొనుగోలు శక్తిని పెంచలేకపోయింది. 'వికసిత్ భారత్' నినాదాలు వినిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో సరైన ప్రణాళికలు రూపొందలేదు. ఉపాధి కొరత దేశాన్ని పీడిస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ నిధుల్లో రాష్ట్రాల వాటా పెంచడం పేదలపై భారం వేయడమే! ఐటీ రంగంలో కొలువులు పోవడం, రూపాయి విలువ పతనం, ధరల పెరుగుదల మధ్య సామాన్యుడు నలిగిపోతున్నాడు.

మహిళా భద్రత ప్రశ్నార్థకమవుతోంది. 'ఉన్నావ్' ఘటన నిందితుడికి బెయిల్ లభించడం దేశాన్ని ఆందోళనకు గురిచేయగా, సుప్రీంకోర్టు జోక్యంతో అది రద్దయింది. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం. స్వదేశీ పల్లవి పాడుతూనే కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం మోకరిల్లుతోంది. పర్యావరణ విధ్వంసం, మతపరమైన విభజన రాజకీయాలు దేశాభివృద్ధికి అవరోధాలుగా మారాయి. 'వందేమాతరం' గీతంపై పార్లమెంటులో జరిగిన అవాస్తవ చర్చలు గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. దేశ సమైక్యత కోసం మేధావులు, సామాజిక వేత్తలు ఏకమై ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావాలి. ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాల వైపు అడుగులు వేయడమే కొత్త ఏడాదిలో మన ముందున్న అసలైన కర్తవ్యం.

– వి.వి.కె. సురేష్ | గుంటూరు

ఆహారంలో కల్తీ

డేటా పాయింట్

దేశంలో ఆహార కల్తీ కేసులు ఇటీవలి కాలంలో భారీగా పెరిగాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిర్వహిస్తున్న తనిఖీల్లో ప్రమాణాలకు అనుగుణంగా లేనివాటి సంఖ్య భారీగానే ఉంటోంది.

సంవత్సరం	విశ్లేషించిన శాంపిళ్లు	ప్రమాణాలకు అనుగుణంగా లేనివి
2021–22	1,44,345	32,934
2022–23	1,77,511	44,626
2023–24	1,70,513	33,808
2024–25	1,70,535	34,388

ఆధారం: లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య శాఖ

మరో కొత్త వత్సరం...

సంబరాలూ, సందడులూ లేకుండా సాగే జీవితం నీరసం, నిస్సారం. అలా స్తబ్ధంగా జీవిస్తే, మనిషికి మనో వికాసం ఎక్కడ? స్ఫూర్తి ఎక్కడ? సృజనాత్మకత ఎక్కడ? అవి లేకపోతే పురోగతి ఎక్కడ? అయితే ఈ సంబరాలూ, ఉత్సవాలూ వాటంతట అవి ఊడిపడవు. సామాజికులలో ఎప్పటికప్పుడు నూతనోత్సాహాలు నింపేందుకు, రకరకాలైన వేడుకల వాడుకలను సమాజమే సమష్టి కృషితో సృష్టించుకోవాలి.

ఈ విషయంలో భారతీయులు భాగ్యశాలురు. పర్వదిన ప్రియత్వం మనకు ప్రకృతిసిద్ధమైన వరం. ప్రతి నెలా ఇక్కడ మూడు పండగలూ, ఆరు పర్వదినాలుగానే సాగుతుంది. ఉదాహరణకు, ఇతర దేశాలలో జరుపుకొనే పండగలన్నీ కలిపినా, మనం జరుపుకొనే ఉగాది పండగలన్ని ఉండవు. తెలుగు ఉగాది, తమిళ ఉగాది, గుజరాతీ ఉగాది, పంజాబీ ఉగాది... అదుగో, ఆ మాట అనుకొంటుండగానే వచ్చేసింది, ఆంగ్ల ఉగాది!!

ఈ ఉగాదులన్నీ నియతంగా, నిరంతరంగా సాగే కాలప్రవాహానికి మానవ సమాజం ఆదరంగా అందించే హారతి వెలుగులు. కాలం దైవ స్వరూపం, బలవత్తరం, అది అన్ని పురుషార్థాలకూ అవసరమైన, అతి పరిమితమైన, అమూల్యమైన వనరు అని గుర్తు చేసే శుభదినాలు. అది మరవని మనిషి కాలాన్ని దుర్వినియోగం చేసే తప్పు చేయడు. నూతన సంవత్సర ఆరంభం నాడు, గత సంవత్సరంలో జరిగిన ఘటనలనూ, సాఫల్య వైఫల్యాలనూ సింహావలోకనం చేసుకొంటాడు. అలవాటుగా చేస్తున్న పొరపాట్లను గమనించుకొని, అవి పునరావృతం కాకుండా చేసే ప్రయత్నాలకు పునాదులు వేసుకొంటాడు. తన జీవన శైలిలోనూ, మానవ సంబంధాల నిర్వహణలోనూ, ఆహారవిహారాలలోనూ, దినచర్యలోనూ తను కోరుకొనే పెను మార్పుల ఆరంభానికి కొత్త సంవత్సరాదిని సుముహూర్తం చేసుకొంటాడు. పరిమితులు మరవకుండా, బాధ్యతారాహిత్యానికి తావు లేకుండా, ఆరోగ్య భంగానికి ఆస్కారం లేకుండా, ఆప్తులతో వేడుకలు జరుపుకొని, ఆనందోత్సాహాలను ఆస్వాదించి, రాగల కాలంలో సకారాత్మక కార్యశీలతకు కావలసిన శక్తినీ, స్ఫూర్తినీ నింపుకొంటాడు. 2026కు స్వాగతం!

– ఎం. మారుతి శాస్త్రి

సాగర గర్భంలో స్వదేశీ సింహం

7 వేల టన్నుల సామర్థ్యంతో అరిహంత్ సిరీస్‌లో చివరి న్యూక్లియర్ సబ్ మెరైన్	విశాఖ షిప్ బిల్డింగ్ సెంటర్‌లో తుది దశకు నిర్మాణ పనులు
	ఎస్ - 4 స్టార్ పేరుతో 80 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం
	3500 కిమీ పరిధిలో లక్ష్యాన్ని ఛేదించే 8 కే - 4 మిస్సైల్స్‌ని తీసుకెళ్లేలా తయారీ
	సీ ట్రయల్స్ కోసం సముద్ర జలాల్లోకి ప్రవేశం

సాక్షి, విశాఖపట్నం : దేశ రక్షణ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, హిందూ మహాసముద్ర జలాల్లో ఆధిపత్యం చెలాయించే దిశగా భారత నౌకాదళం సరికొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఇప్పటికే వరుస క్షిపణి ప్రయోగాలతో దూసుకెళ్తోన్న నౌకాదళం తాజాగా మరో అడుగు ముందుకేసింది. శత్రు దేశాల గుండెల్లో గుబులు రేపేలా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన నాలుగో 'బాహుబలి' బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి (ఎస్ – 4 స్టార్) సిద్ధమవుతోంది. విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో నిర్మితమవుతున్న 7 వేల టన్నుల బరువున్న ఈ జంబో సబ్‌మెరైన్ రెండు రోజుల క్రితం సీ ట్రయల్స్ కోసం సముద్ర జలాల్లోకి ప్రవేశించింది. 40 ఏళ్ల క్రితం ప్రారంభమైన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్స్ (ఏటీవీ) ప్రాజెక్టులో ఈ సబ్‌మెరైన్ ఒక కీలక మైలురాయిగా మారనుంది.

2027 జనవరిలో నౌకాదళ అమ్ములపొదిలోకి..

- అరిహంత్ క్లాస్ బాలిస్టిక్ మిస్సైల్ సబ్‌మెరైన్ శ్రేణిలో ఇదే చివరిది. అందుకే గత మూడు జలాంతర్గాముల కంటే భిన్నంగా భారీగా తయారు చేస్తున్నారు.
- భారత నౌకాదళంలో ప్రస్తుతం షిప్ సబ్‌మెర్సిబుల్ బాలిస్టిక్ న్యూక్లియర్(ఎస్ఎస్‌బీఎన్)లు నాలుగున్నాయి. ఇందులో ఇప్పటికే రెండు సబ్‌మెరైన్‌లు నౌకాదళంలో సేవలందిస్తున్నాయి.
- మూడో సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిథామన్ సీ ట్రయల్స్ పూర్తి చేసుకుంది. 2026 చివర్లో సేవలందించేందుకు సిద్ధమవుతోంది.
- ఈ సబ్‌మెరైన్ల నిర్మాణం కోసం 1984లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెస్సెల్ (ఏటీవీ) ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారు.
- గతంలో నిర్మించిన 3 సబ్‌మెరైన్లలో 60 నుంచి 75 శాతం స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించగా, ఈ ఎస్–4 స్టార్ జలాంతర్గామిని 80 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించారు.
- తొలివిడత సీ ట్రయల్స్ పరీక్షలు విజయవంతంగా జరుగుతున్నాయని... మరో మూడు విడతల్లో పూర్తి చేసిన తర్వాత 2027 జనవరిలో విధుల్లో చేరనుందని నౌకాదళ వర్గాలు వెల్లడించాయి.

అరిహంత్ క్లాస్‌లో అదరగొట్టే సబ్‌మెరైన్

- మొదటి ఎస్ఎస్‌బీఎన్ అయిన అరిహంత్ క్లాస్ సబ్‌మెరైన్ నిర్మాణం 1998లో మొదలైంది.
- అదే సంవత్సరం పోఖ్రాన్‌లో అణ్వాయుధాలను భారత్ పరీక్షించింది.
- అరిహంత్ 2016 నుంచి సేవల్లో చురుగ్గా ఉంది.
- రెండో సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిఘాత్‌ను 2024 ఆగస్టు 29న జాతికి అంకితం చేశారు.
- అరిథామన్ 2026లో నౌకాదళంలో చేరనుంది.
- వీటన్నింటికంటే భిన్నంగా శత్రు దేశాలకు భయం పుట్టించేలా భారీగా ఎస్–4 స్టార్ సబ్‌మెరైన్ తయారు చేశారు.
- మొదటి మూడు సబ్‌మెరైన్లు 110 మీటర్ల పొడవు, 6 వేల టన్నుల బరువుతో తయారు చేశారు. ఇవి 16 కే, 15 ఎస్ఎల్‌బీఎంలని లేదా కే–4 బాలిస్టిక్ మిస్సైల్స్‌ని నాలుగింటిని మాత్రమే తీసుకెళ్లగలవు. కొత్తగా తయారు చేసిన ఎస్–4 స్టార్ సబ్‌మెరైన్ మాత్రం 120 మీటర్ల పొడవు, 7 వేల టన్నుల బరువుతో నిర్మితమైంది. ఇది ఏకంగా 8 కే–4 బాలిస్టిక్ మిస్సైల్స్‌ని తీసుకెళ్లే సామర్థ్యంతో డిజైన్‌ని విస్తరించారు.

ఎస్ - 5 క్లాస్‌కు తొలి మెట్టుగా

- అరిహంత్ క్లాస్ తర్వాత భారీ సబ్‌మెరైన్లు నిర్మించేందుకు భారత నౌకాదళం ప్రణాళికలు రూపొందించింది.
- ఎస్–5 ప్రాజెక్టుగా 5 జలాంతర్గాములు తయారు చేయనున్నారు.
- దీనికి ఎస్ – 4 స్టార్ సబ్‌మెరైన్ నిర్మాణం తొలి మెట్టుగా భావిస్తున్నారు.
- ఎందుకంటే రాబోయే జలాంతర్గాముల్ని రెట్టింపు బరువుతో అంటే ఏకంగా 13,500 టన్నుల భారీ సామర్థ్యంతో నిర్మించాలని భావిస్తున్నారు.
- 2030 నాటికి ఎస్ – 5 ప్రాజెక్టులో తొలి సబ్‌మెరైన్ సేవలు అందించనుందని నౌకాదళ వర్గాలు చెబుతున్నాయి.
- మొత్తానికి విశాఖ తీరం వేదికగా జరుగుతున్న ఈ పరిణామాలు, హిందూ మహాసముద్రంలో చైనా వంటి దేశాల కదలికలకు చెక్ పెట్టే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులుగా రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

కొత్త సంవత్సరానికి మొక్కలతో స్వాగతం

వివిధ రంగులు, జాతుల మొక్కలతో 2026 సంవత్సరాన్ని స్వాగతిస్తూ రూపొందించిన ఆకృతి ఆకట్టుకుంటోంది. తూర్పుగోదావరి జిల్లా కడియంలోని పల్ల వెంకన్న నర్సరీలో నాలుగు రోజులపాటు 50 మంది కార్మికులు శ్రమించి వేల మొక్కలతో దీన్ని సిద్ధం చేసినట్టు నర్సరీ రైతులు పల్ల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు), వెంకటేశ్, వినయ్ తెలిపారు. సందర్శకుల సౌకర్యార్థం ఈ మొక్కల కూర్పును జనవరి 18 వరకు నర్సరీలో ఉంచనున్నట్టు పేర్కొన్నారు. – కడియం

వైభవం.. చక్రస్నానం

తిరుమలలో బుధవారం చక్రస్నాన మహోత్సవం వైభవంగా జరిగింది. వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 4.30 నుంచి 5.30 గంటల నడుమ స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటిలో చక్రస్నానం వైభవంగా జరిగింది. ఆలయంలో నిత్యకైంకర్యాలు నిర్వహించిన అనంతరం శ్రీ చక్రత్తాళ్వార్‌ను పల్లకిపై ఆలయ వెలుపలకు తీసుకొచ్చారు. శ్రీ వరాహ పుష్కరిణిలో పాలు, పెరుగు, చందనం, వివిధ సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం చేపట్టారు. అనంతరం తులసి మాలను ధరింపజేసి శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా పుష్కరిణి చక్రస్నానం నిర్వహించారు. – తిరుమల

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.92 కోట్లు

అన్నవరం: వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి 36 రోజుల్లో హుండీల ఆదాయం రికార్డు స్థాయిలో రూ.1,91,93,983 సమకూరింది. దేవస్థానంలో హుండీలను బుధవారం లెక్కించారు. నగదు రూ.1,80,68,783, చిల్లర నాణేలు 11,25,200 లభించాయని ఆలయ చైర్మన్ ఐవీ రోహిత్, ఈవో వేండ్ర త్రినాధరావు తెలిపారు. బంగారం 13.8 గ్రాములు, వెండి 825 గ్రాములు వచ్చింది.

టీటీడీకి రూ.కోటి విరాళం

డీడీని టీటీడీ చైర్మన్‌కు అందజేస్తున్న దాతలు

తిరుమల: గుంటూరుకు చెందిన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళంగా అందించారు. దాత చైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

శస్త్రచికిత్స లేకుండా పెద్దపేగు నుంచి పెన్ను తొలగింపు

గుంటూరు జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల ఘనత

వైద్యులను అభినందిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణ, వైద్యులు

గుంటూరు మెడికల్: మూడేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్న బాలుడికి గుంటూరు జీజీహెచ్ వైద్యులు ఆ బాధ నుంచి విముక్తి కల్పించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శస్త్రచికిత్స లేకుండానే ఎండోస్కోపి ద్వారా పేగుల్లో ఇరుక్కుపోయిన పెన్నును తొలగించారు. గుంటూరుకు చెందిన 16ఏళ్ల ఎం.వి.బాలమురళీకృష్ణ మూడేళ్ల క్రితం స్నేహితులతో పందెం కట్టి పెన్ను మింగాడు. విషయం ఇంట్లో తెలియకుండా దాచి పెట్టాడు. ఏడాదిగా కడుపునొప్పి వస్తుండటంతో తల్లిదండ్రులు డిసెంబర్ 27న మురళీకృష్ణకు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు చేయించారు. కడుపులో పెన్ను ఉన్నట్లు తేలడంతో బుధవారం ఎండోస్కోపీ ద్వారా పెద్ద పేగు నుంచి పెన్నును బయటకు తీసినట్లు జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా చెప్పారు. సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులను అభినందించారు.

విశాఖలో డ్రగ్, గంజాయితో ముగ్గురు యువకుల అరెస్ట్

ఎంవీపీకాలనీ: విశాఖ నగరంలో సిటీ టాస్క్‌ఫోర్స్, ఎంవీపీ పోలీసులు సంయుక్తంగా లాసన్స్ బే కాలనీలో చేసిన దాడిలో గంజాయితో పాటు ఎండీఎంఏ డ్రగ్ పట్టుబడింది. ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు.. అనకాపల్లి జిల్లా చోడవరం నుంచి కొందరు యువకులు నగరానికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో సిటీ టాస్క్‌ఫోర్స్, ఎంవీపీ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి గంజాయి, డ్రగ్ తరలిస్తున్న వారిని వెంబడించి ఎంవీపీ కాలనీ సెక్టార్–12 లాసన్స్ బే కాలనీలో అదుపులోకి తీసుకున్నారు.

చందాల పేరిట వసూళ్ల దందా!

- సీసీ కెమెరాల ఏర్పాటుకు ధనికులు డబ్బులు ఇవ్వాలి
- మెడికల్ కళాశాలలను ప్రైవేటుకిస్తే తప్పేంటి?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి

సాక్షి ప్రతినిధి, కడప: 'కడపలో భద్రత పెంచేందుకు చందాలు వసూలు చేస్తాం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ధనికుల నుంచి చందాలు స్వీకరిస్తాం. సాక్షి మీడియా, వైఎస్సార్‌సీపీ నేతలు ఎలాంటి ప్రచారం చేసుకున్నా సరే.. సీసీ కెమెరాల ఏర్పాటుకు మాత్రం చందాలు వసూలు చేస్తాం' అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి చెప్పారు. కడపలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

రెచ్చిపోయిన శ్రీనివాసులరెడ్డి

ఇటీవల ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు రూ.లక్ష చొప్పున చెల్లించాలని కడప ఎమ్మెల్యే దంపతులు అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే. గత వారంలో నగరంలోని 39వ డివిజన్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.. స్థానిక టీడీపీ నేత జిలానీ బాషాని ఉద్దేశించి 'నీ కొడుకును(లైఫ్‌లైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ రబ్బానీ) సీసీ కెమెరాల కోసం డబ్బు అడిగాం. అతడు మా నాన్నను అడిగి చెబుతామన్నాడు. నాన్నతో ఏం పని? డబ్బులు ఇవ్వాలి కదా? డబ్బులు ఇవ్వకపోతే ఆస్పత్రి మీద దాడి చేయిస్తాం' అని శ్రీనివాసులరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై డిసెంబర్ 25న 'సొంత పార్టీ నేతలనూ వదలని వాసు' అంటూ సాక్షిలో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో బుధవారం మీడియా సమావేశంలో టీడీపీ నేత శ్రీనివాసులరెడ్డి రెచ్చిపోయి, సాక్షి మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే తప్పేంటి అంటూ వితండవాదం చేశారు. మెడికల్ కళాశాలలను స్వాధీనం చేసుకోవాలనే దురుద్దేశంతోనే పీపీపీ టెండర్లలో పారిశ్రామికవేత్తలు పాల్గొనకుండా మాజీ సీఎం వైఎస్ జగన్ బెదిరిస్తున్నారని ఆరోపించారు.

శ్రీనివాసులరెడ్డి వ్యాఖ్యల వీడియో కోసం క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

కడపలో ఆందోళనకర పరిస్థితులు

కూటమి సర్కార్ వచ్చిన తర్వాత మునుపెన్నడూ లేని రీతిలో నగరంలో వ్యాపారాలను సైతం గుంజుకుంటున్నారు. నలభై ఏళ్లుగా మద్యం వ్యాపారం చేస్తున్న లక్ష్మీరెడ్డికి చెందిన రెండు బార్ అండ్ రెస్టారెంట్లను తెలుగు తమ్ముళ్లు బలవంతంగా గుంజుకున్నారు. ప్రతిపక్ష నేతలపై పైచేయి సాధించేందుకు కార్పొరేషన్, పోలీసు శాఖలను యథేచ్ఛగా వాడుకుంటున్నారు. అధికారులు సైతం అధికార పార్టీ అండ చూసుకొని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతి వీధిలో సొంత నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎన్నికల ముందు ఎమ్మెల్యే మాధవీరెడ్డి హామీ ఇచ్చారు. అందుకు రూ.50లక్షలు వెచ్చించనున్నట్లు ప్రకటించారు. అయితే అధికారం రాగానే సొంత నిధుల మాట కనుమరుగైంది. సీసీ కెమెరాల ఏర్పాటుకు వైద్యులపై భారం వేశారు. ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు లక్ష చొప్పున చెల్లించాల్సిందిగా అల్టిమేటం జారీ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థనను ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రతినిధులు వైద్యులకు గత ఏప్రిల్‌లో తెలిపారు. ఎమ్మెల్యే అల్టిమేటం పట్ల వైద్యుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ నోరు మెదపలేని పరిస్థితి.

వినాయకుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌కుమార్ బుధవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. – కాణిపాకం

నృసింహుని సేవలో స్వామి వాసుదేవానంద సరస్వతి

మంగళగిరి టౌన్: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ధర్మకర్త స్వామి వాసుదేవానంద సరస్వతిజీ (ప్రయాగ్‌రాజ్) బుధవారం మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని కూడా సందర్శించారు. అర్చకులు శంఖుతీర్థమివ్వగా, ఆలయ అధికారులు స్వామి శేషవస్త్రాలను అందజేశారు.

ఊపిరి తీసిన సెల్‌ఫోన్

ఫోన్ ధ్యాసలో గమ్యాన్ని మరిచిపోయిన విద్యార్థి
హడావుడిగా కదులుతున్న బస్సు నుంచి దూకడంతో మృతి

మృతిచెందిన లక్ష్మీ రెడ్డి

వినుకొండ: సెల్ ఫోన్ ధ్యాస ఓ విద్యార్థి ఊపిరి తీసింది. ఫోన్ చూసుకుంటూ వుండిపోవడంతో దిగాల్సిన స్టాప్ దాటిపోవడంతో కంగారులో కదులుతున్న బస్సు నుంచి దూకిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. వినుకొండ రూరల్ మండలం విఠంరాజుపల్లి సమీపంలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన కన్న వారికి పుత్ర శోకం మిగిల్చింది.వివరాలు... ప్రకాశం జిల్లా పుల్లల చెరువుమండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన లక్ష్మీరెడ్డి(16) గుంటూరు జిల్లా వినుకొండ దరి విష్ణుకుండినగర్‌లో బంధువుల ఇంటి వద్ద ఉండి స్థానిక బాలాజీ ఐటీఐ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. రోజూలాగానే కళాశాలకు వెళ్లేందుకు బుధవారం బస్సు ఎక్కిన లక్ష్మీరెడ్డి సెల్‌ఫోన్‌లో లీనమయ్యాడు. దిగాల్సిన బస్టాప్ వచ్చిన విషయాన్ని గమనించలేకపోయాడు. స్టాప్ దాటి బస్సు వెళ్తుండగా తేరుకుని డ్రైవర్‌ను బస్సు ఆపాలని కోరాడు. డ్రైవర్ బస్సు ఆపే ప్రయత్నం చేస్తుండగానే లక్ష్మీరెడ్డి బస్సులో నుంచి కిందకు దూకేశాడు. దీంతో నియంత్రణ కోల్పోయి రోడ్డుపై పడిపోవడంతో నడుము, వెన్నెముక భాగానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని లక్ష్మీరెడ్డిని ఆస్పత్రికి తరలించారు. కొంతసేపటికి విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రయాణ సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, పెద్దలు సూచిస్తున్నారు.

టాటాఏస్ డ్రైవర్ సజీవ దహనం

మంటల్లో కాలుతున్న టాటాఏస్ ఆటో

రాచర్ల: నంద్యాల-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో మంటలు చెలరేగి టాటాఏస్ వాహన డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తుని నుంచి అనంతపురం వైపు జీడిపప్పు లోడుతో వెళ్తున్న టాటాఏస్ వాహనం బుధవారం తెల్లవారుజామున 5.45 గంటల సమయంలో ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో టాటాఏస్‌లో మంటలు చెలరేగి డ్రైవర్ ఎర్రిస్వామి (50) కాలి సజీవ దహనమయ్యాడు. డ్రైవర్ పక్కనే కూర్చున్న వాహన యజమాని కన్నంపల్లి జయరామిరెడ్డి డోర్ తీసుకుని దూకేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని 108 వాహనంలో గిద్దలూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. రాచర్ల ఎస్ఐ వెంటనే గిద్దలూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా ఫైర్ సీఐ చంద్రశేఖర్‌రావు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. టాటాఏస్‌లో ఇరుక్కుని చనిపోయిన డ్రైవర్ ఎర్రిస్వామి మృతదేహాన్ని అతి కష్టమ్మీద బయటకు తీసి పోస్టుమార్టం కోసం గిద్దలూరు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అధర్మాస్పత్రిలో అరణ్యరోదన

శ్రీకాకుళం రిమ్స్‌లో సిబ్బంది లంచాల పర్వం

- నా భర్త పోలీస్ అని చెప్పినా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు
- ఆస్పత్రిలో నీరు రావడం లేదంటే ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లమంటున్నారు
- మా పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి చెప్పాల్సిన పని లేదు
- రిమ్స్ ఎదుట తల్లీకూతుళ్ల ఆందోళన

సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న హేమలత

శ్రీకాకుళం: శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో రోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, ఇక్కడి సిబ్బంది లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆమదాలవలస మండలం కొర్లకోటకు చెందిన హేమలత అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి సిబ్బంది తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన కుమార్తె హైందవితో కలిసి బుధవారం ఉదయం రిమ్స్ ఎదుట ఆందోళనకు దిగారు. ఆమె మాట్లాడుతూ తన కుమార్తెను రెండు రోజుల క్రితం రిమ్స్‌కు తీసుకురాగా వైద్యులు మంగళవారం ఉదయం శస్త్రచికిత్స(కొండనాలుక వ్యాధి) పూర్తయ్యాక ఐసీయూలో ఉంచారని తెలిపారు. అక్కడకు వెళ్లినప్పటి నుంచి ఆపరేషన్ థియేటర్ సిబ్బంది తరచూ వచ్చి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. వార్డుకు తరలించిన వారు సైతం డబ్బులు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేవని, మరుగుదొడ్లలో నీరు రావడం లేదని చెబితే తనపై కేకలు వేశారని వాపోయారు. కొందరు సిబ్బంది, వైద్యులు వచ్చి బయటకు వెళ్లి చికిత్స చేయించుకోమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త పోలీస్ శాఖలో పని చేస్తున్నారని చెప్పినా డబ్బులు అడుగుతున్నారని, తమ పరిస్థితే ఇలా ఉంటే ఇక పేదల పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో అధికారులు ఆలోచించాలని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రిమ్స్‌లో సిబ్బంది పనితీరు అసలు బాగలేదని, ప్రతిదానికీ లంచాలు ఇవ్వాల్సి వస్తోందని ఆరోపించారు. సుమారు అరగంటకు పైగా ఆమె ఆస్పత్రి వద్ద బైఠాయించగా.. సూపరింటెండెంట్ ప్రసన్నకుమార్ ఆమెకు నచ్చజెప్పి వార్డుకు తీసుకువెళ్లారు. సిబ్బందిని పిలిపించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై గురువారం విచారణ జరిపిస్తామని హేమలతకు హామీ ఇవ్వడంతో ఆమె ఆందోళన విరమించి తిరిగి తన కుమార్తెను ఐసీయూలోకి తీసుకెళ్లారు. నివేదిక అందాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ 'సాక్షి'కి తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 41/2025-26/CE(GVMC)/SE (W-II)/EE-II(W)/DB, dt.31-12-2025.
Number of works : 01 Work, Value of works Rs.306,95,20,085.00
Starting Date : Dt.06-01-2026
Ending date : Dt.12-02-2026
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o. the EE-II Cell No. 99480 95518 For Commissioner

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.టిఓ/185 టు 197/2025-26, తేది : 29.12.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స విభాగము, మచిలీపట్నం వారిచే కృష్ణా జిల్లా పరిధిలో వివిధ నిధుల నుండి మంజూరు కాబడిన 13 త్రాగునీటి సరఫరా పనులకు అంచనా విలువ : రూ.168.00 లక్షలతో టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు తేది: 05.01.2026, ఉ.11.00 గం.ల నుండి https://tender.apeprocurement.gov.in అందుబాటులో ఉందును.ఫోన్ : 9100121319.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, గ్రా.నీ.స విభాగము, మచిలీపట్నం
DIPR RO No.18602/CL/Advt/1/1/2021-22, Dt: 31.12.2025

CSIR-INDIAN INSTITUTE OF CHEMICAL TECHNOLOGY
Uppal Road, Tarnaka, Hyderabad – 500 007, Telangana,
https://www.iict.res.in
NOTICE
Last date for submission of online application form for Technician (1), GroupII(1) in the Dispensary and Catering Area as per CSIR-IICT Advt. No 05/2025 Dated.29.11.2025 has been extended from 30.12.2025 to 14.01.2026 (Up to 11:59 PM).
For further details please visit IICT Website https://www.iict.res.in/CAREERS
All other terms and conditions mentioned in the advertisement shall remain same.
Sd/-
Controller of Administration

అసాధారణ పత్రం
పార్ట్-II సెక్షన్ 3 సబ్-సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
PUB/1692
ప్రకటన
సికింద్రాబాద్, 18 డిసెంబర్ 2025
S.O.5927(E).- రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (7A) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో సదరు పట్టికలోని కాలమ్ (3)లో తెలిపిన రాష్ట్రంలో ఎగ్జిక్యూషన్, మెయిన్‌టెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు, పట్టికలోని కాలమ్ (2)లో తెలిపిన విధంగా ప్రత్యేక రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ కొరకు సమర్థ ప్రాధికారి విధులను నిర్వర్తించడానికి దిగువ పట్టికలోని కాలమ్ (5)లో తెలిపిన అధికారికి కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా అధికారం ఇస్తోంది.
పట్టిక

క్ర. సం.	ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు	రాష్ట్రం	జిల్లా	భూసేకరణ కొరకు సమర్థ ప్రాధికారి
(1)	(2)	(3)	(4)	(5)
1.	తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 378/10-12 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 270 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం.	ఆంధ్రప్రదేశ్	గుంటూరు	సబ్-కలెక్టర్, తెనాలి
2.	తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 379/26-28 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 272 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం.	ఆంధ్రప్రదేశ్	గుంటూరు	సబ్-కలెక్టర్, తెనాలి

[FILE NO.: CAO/CON/RSP/ROB/LAND AQ/2025/7A/147]
(మనోజ్ కుమార్) చీఫ్ ఇంజనీర్/C/RSP
A2155

అసాధారణ పత్రం
పార్ట్-II సెక్షన్ 3 సబ్-సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
PUB/1694
సవరణ
సికింద్రాబాద్, 24 డిసెంబర్ 2025
S.O.6012(E)- "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో లెవల్ క్రాసింగ్స్ స్థానంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి" సంబంధించి S.O.3611(E) ప్రకారం తేది: 06 ఆగస్టు 2025, S.O.3612(E) ప్రకారం తేది: 06 ఆగస్టు 2025 మరియు S.O.3613(E) ప్రకారం తేది: 06 ఆగస్టు, 2025, భారత రాజపత్రం, అసాధారణ పత్రం, పార్ట్ II, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (ii)లో ప్రచురించిన భారత ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటనలో దిగువ వివరించిన విధంగా రైల్వే మంత్రిత్వ శాఖ ఇందుమూలంగా దిగువ సవరణ చేస్తున్నది.

క్ర.సం.	ప్రచురించబడినది	చదువుకోవలసినది
1	రైల్వే చట్టం, 1989లోని S.O.3611(E) ప్రకారం తేది 06 ఆగస్టు, 2025, సెక్షన్ 2లోని క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజాప్రయోజనార్థం జాతీయ మౌలిక నదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో భూసేకరణ కోసం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా "తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 383/04-06 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 275 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం"ను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.	రైల్వే చట్టం, 1989లోని S.O.3611(E) ప్రకారం తేది 06 ఆగస్టు, 2025, సెక్షన్ 2లోని క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజాప్రయోజనార్థం జాతీయ మౌలిక నదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో భూసేకరణ కోసం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా "తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 383/04-06 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 275 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం"ను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.
2	రైల్వే చట్టం, 1989లోని S.O.3612(E) ప్రకారం తేది 06 ఆగస్టు, 2025, సెక్షన్ 2లోని క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజాప్రయోజనార్థం జాతీయ మౌలిక నదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో భూసేకరణ కోసం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా "తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 386/10-12 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 278 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం"ను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.	రైల్వే చట్టం, 1989లోని S.O.3612(E) ప్రకారం తేది 06 ఆగస్టు, 2025, సెక్షన్ 2లోని క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజాప్రయోజనార్థం జాతీయ మౌలిక నదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో భూసేకరణ కోసం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా "తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 386/10-12 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 278 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం"ను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.
3	రైల్వే చట్టం, 1989లోని S.O.3613(E) ప్రకారం తేది 06 ఆగస్టు, 2025, సెక్షన్ 2లోని క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజాప్రయోజనార్థం జాతీయ మౌలిక నదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో భూసేకరణ కోసం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా "తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 389/32-34 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 281 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం"ను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.	రైల్వే చట్టం, 1989లోని S.O.3613(E) ప్రకారం తేది 06 ఆగస్టు, 2025, సెక్షన్ 2లోని క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజాప్రయోజనార్థం జాతీయ మౌలిక నదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో భూసేకరణ కోసం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా "తెనాలి-నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 389/32-34 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 281 స్థానంలో 2-లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం"ను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[F.No. RSP/SC/Gazette/37 A/BPP/BZA-GDR/BZA/Corr/01]
(మనోజ్ కుమార్) చీఫ్ ఇంజనీర్/C/RSP
A2157

ఎస్ఎస్ఎల్వీ మూడో దశ పరీక్ష విజయవంతం

బెంగళూరు: స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) మూడో దశ పరీక్షను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో విజయవంతంగా పూర్తి చేసింది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రంలో సాలిడ్ మోటార్ స్టాటిక్ టెస్ట్ ఫెసిలిటీలో మంగళవారం 108 సెకన్ల పాటు ప్రయోగం విజయవంతంగా జరిగినట్టు ఇస్రో వెల్లడించింది. మూడు దశల లాంచ్ వెహికల్ అయిన ఎస్ఎస్ఎల్వీని ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేసింది. డిమాండ్ను బట్టి వెంటవెంటనే అంతరిక్ష ప్రయోగాలు చేయగలగడం దీని ప్రత్యేకత. పేలోడ్కు సెకనుకు 4 కి.మీ.ల వేగాన్ని అందించడంలో మూడో దశ సాలిడ్ మోటార్ తాలూకు అప్పర్ స్టేజ్ విశేషంగా దోహదపడుతుందని ఇస్రో తెలిపింది. ''ఈ పరీక్షలో వాడిన కార్బన్ ఎపాక్సీ మోటార్ కేస్ వల్ల ఉపగ్రహ బరువు బాగా తగ్గుతుంది. ప్రయోగం తాలూకు కచ్చితత్వం మరింత పెరుగుతుంది. ఇగ్నైటర్, నాజిల్ వ్యవస్థల డిజైన్ను ఈసారి మరింత ఆధునీకరించాం. తద్వారా ప్రయోగ సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఇందులో వాడిన అధునాతన విడిభాగాలను సొంతంగా తయారు చేసుకున్నాం. కార్బన్ ఫిలమెంట్ వూండ్ మోటార్ను విక్రం సారాభాయ్ అంతరిక్ష కేంద్రంలోని కాంపోజిట్స్ ఎంటిటీ ప్లాంట్, సాలిడ్ మోటార్స్ సతీశ్ధవన్ కేంద్రంలోని సాలిడ్ మోటార్ ప్రొడక్షన్ ప్లాంట్లో రూపొందించాం'' అని పేర్కొంది. శ్రీహరికోటలో సాలిడ్ మోటార్ ఉత్పత్తి వ్యవస్థలను గత జూలైలోనే ఏర్పాటు చేశారు.

ప్రళయ్ క్షిపణి ప్రయోగం సక్సెస్

న్యూఢిల్లీ: శత్రు భీకర ప్రళయ్ క్షిపణులను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) విజయవంతంగా పరీక్షించింది. బుధవారం ఒడిశా తీర సమీపంలో రెండు క్షిపణులను వెంటవెంటనే ప్రయోగించినట్టు సంస్థ వెల్లడించింది. ప్రళయ్ 150 నుంచి 500 కి.మీ.ల స్వల్ప శ్రేణి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణి. 500 నుంచి 1,000 కిలోల సంప్రదాయ పేలోడ్ను మోసుకెళ్లగలదు. మేకిన్ ఇండియా మిషన్లో భాగంగా దీన్ని పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతోనే రూపొందించడం విశేషం. పూర్తిస్థాయి కచ్చితత్వం ప్రళయ్ క్షిపణుల ప్రత్యేకత. ఇందులో అమర్చిన అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థ అందుకు కారణం. పరీక్షను విజయవంతం చేసినందుకు డీఆర్డీఓ, వాయుసేన, సైన్యంతో పాటు ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలకు రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ అభినందనలు తెలిపారు. ప్రళయ్ క్షిపణిని డీఆర్డీఓతో పాటు పలు రక్షణ సంస్థలతో కలిసి రీసెర్చ్ సెంటర్ ఇమారత్ రూపొందించింది.

మండిపోయింది..

మూడో అత్యుష్ణ ఏడాదిగా 2025 రికార్డు • తక్షణం కళ్లు తెరవాలి: సైంటిస్టులు

అనుకున్నట్టుగానే 2025 పర్యావరణపరంగా మరో ఆందోళనకర రికార్డు మూటగట్టుకుని నిష్క్రమించింది. చరిత్రలో అత్యంత ఎక్కువ వేడిమి నమోదైన మూడో ఏడాదిగా నిలిచింది. నంబర్పరంగా మూడో స్థానమే అయినా, ప్రపంచవ్యాప్తంగా 2025 పొడవునా అత్యంత తీవ్రతతో కూడిన వాతావరణ మార్పులు వడివడిగా చోటుచేసుకుని వణికించాయి. ముఖ్యంగా అతి తీవ్ర వాతావరణ పరిస్థితులు ఏకంగా 157 నమోదు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. ''ఇవన్నీ పర్యావరణ మార్పుల విపరిణామాలే. ఈ విపత్తులను దీటుగా ఎదుర్కొనే ప్రయత్నాలు తక్షణం ముమ్మరం చేయాలి. ఇందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసి రావాలి. లేదంటే అంతే సంగతులు. మరో రెండు మూడేళ్ల తర్వాత తత్వం బోధపడ్డా, దిద్దుబాటు చర్యలకు అప్పటికి బాగా ఆలస్యమవుతుంది. అప్పుడిక ఏం చేసినా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమే కాగలదు'' అంటూ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

పరిమితిని దాటేశాం!

2025 అత్యంత భారీ ఉష్ణోగ్రతలు చవిచూసిన సంవత్సరాల జాబితాలో మూడో స్థానంలో నిలిచిందని మనిషి అత్యాశ వల్ల పుట్టుకొచ్చిన పర్యావరణ విపరిణామాల నిపుణులు లెక్కతేల్చి చెబుతున్నారు. అంతే కాదు, గత మూడేళ్ల భూ సగటు ఉష్ణోగ్రత పెరుగుదల 2015 నాటి పారిస్ ఒప్పందంలో నిర్దేశించుకున్న 1.5 డిగ్రీ సెంటీగ్రేడ్ పరిమితిని దాటేసింది. ఇలా జరగడం ఇదే తొలిసారి!. ఇది కచ్చితమైన ప్రమాద సంకేతమేనని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2025లో కేవలం అత్యుష్ణ ప్రతాపాలే కాదు, భయానక తుఫాన్లు, వరదల వంటివి కూడా బెంబేలెత్తించడం గమనార్హం. నిజానికి 2025లో వాతావరణాన్ని చల్లబరిచే లా నినా ఆధిపత్యమే కొనసాగింది. అయినా యూరప్తో పాటు ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఎండలు మండిపోయాయంటే ఆలోచించాల్సిన విషయమేనన్నది నిపుణుల మాట. ''ముఖ్యంగా శిలాజ ఇంధనాల వాడకానికి మనం తక్షణం గుడ్బై చెప్పాల్సిన అవసరం చాలా ఉంది. లేదంటే అతి త్వరలో పరిస్థితులు చేయి దాటిపోవచ్చు'' అని వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్ సహ వ్యవస్థాపకుడు, లండన్ ఇంపీరియల్ కాలేజీ పర్యావరణ శాస్త్రవేత్త ఫ్రెడరిక్ ఒట్టో స్పష్టం చేశారు. ''2025లో వచ్చిన పలు వడగాడ్పులు 2015తో పోలిస్తే ఏకంగా 10 రెట్లు శక్తిమంతమైనవి. పైగా ఏడాది పొడవునా అవి పదేపదే సంభవించాయి. ఇదంతా మనిషి కోరి తెచ్చుకుంటున్న విపత్తే'' అని ఆయన అన్నారు.

ప్రమాదంలో కోట్ల మంది

2025లో ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల వాతావరణ పరిస్థితులు అతి వేడిమి నుంచి తీవ్ర వరదలదాక చూస్తుండగానే మారుతూ వచ్చాయి. ''గ్రీస్, టర్కీ మొదలుకుని అమెరికా, ఆస్ట్రేలియా దాకా పలు దేశాల్లో ఎటు చూసినా కార్చిచ్చులు, మెక్సికోను వణికించిన వరదలు, ఫిలిప్పీన్స్ను కుదిపేసిన ఫుంగ్ వాంగ్ తుఫాను, మెక్సికోలో వానాకాలమంతా ఏదో ఒక ప్రాంతాన్ని అతలాకుతలం చేసిన వరదలు... ఇవన్నీ వాతావరణ మార్పుల విపరిణామాల సంకేతాలే'' అని ఫ్రెడరిక్ స్పష్టం చేశారు. ''జమైకా, క్యూబా, హైతీ వంటి దేశాలను హరికేన్ మెలిస్సా అతలాకుతలం చేసింది. కనీసం హెచ్చరికలు జారీ చేసే వ్యవధి ఇవ్వకుండా మెరుపు వేగంతో వచ్చి పడింది. ఆ తర్వాత వెంటనే ఆయా దేశాలు ఉష్ణోగ్రతలతో అల్లాడిపోయాయి. ఇలాంటి వెంటవెంటనే మార్పులను తట్టుకోలేక ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రభావితులవుతున్నారు. వారి జీవనోపాధి దెబ్బతింటోంది. ఇది లక్షలాది కుటుంబాలను దారిద్ర్యం దిశగా నెడుతోంది. తద్వారా పలు దేశాల్లో నిశ్శబ్దంగా అతి పెద్ద సంక్షోభాలు పురుడు పోసుకుంటున్నాయి. ఇది మంగళకరం కాదు'' అని ఆయన అన్నారు.

'శిలాజ' ముప్పుపై చర్యలేవీ?

ఇటీవల బ్రెజిల్లో జరిగిన ఐక్యరాజ్య సమితి పర్యావరణ చర్చలు ఈ ప్రమాదకర పరిణామాన్ని హైలైట్ చేశాయి. ముఖ్యంగా గ్లోబల్ వార్మింగ్కు ప్రధాన కారకాల్లో ఒకటైన శిలాజ ఇంధనాల వాడకానికి కళ్లెం వేయాలని, వీలైనంత త్వరగా సున్నాకు తేవాలని తీర్మానించాయి. ''కానీ దేశాలన్నీ ఇలాంటి ప్రమాణాలను ఏటా చేస్తూనే ఉన్నాయి. ఆ తర్వాత తీరిగ్గా విస్మరిస్తున్నాయి. చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నాలు మాత్రం ఎక్కడా పెద్దగా జరగడం లేదు. చైనాయే ఇందుకు ఉదాహరణ. ఒకవైపు సంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యాన్ని భారీగా పెంచుకుంటున్నా, మరోవైపు బొగ్గు గనుల తవ్వకాన్ని కూడా విచ్చలవిడిగా విస్తరిస్తోంది. ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలు కొనసాగినంతకాలం పర్యావరణ మార్పులపై సమర్థంగా యుద్ధం చేయడం అసాధ్యమే'' అని ఫ్రెడరిక్ కుండబద్దలు కొట్టారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

మరో 'నిర్భయ' ఉదంతం

- పాతికేళ్ల యువతిపై వ్యానులో సామూహిక అత్యాచారం
- వేగంగా వెళ్తున్న వాహనం నుంచి విసిరివేత
- తలకు, ముఖానికి గాయాలు
- 12కుపైగా కుట్లు
- విషమంగా బాధితురాలి ఆరోగ్యం
- హరియాణాలో దారుణ ఘటన
- ఇద్దరు నిందితుల అరెస్ట్

ఫరీదాబాద్/చండీగఢ్: భారతావనిలో మహిళలకు రక్షణలేదని చాటిన అత్యంత దారుణమైన 'నిర్భయ' ఉదంతాన్ని 13 ఏళ్ల తర్వాత మళ్లీ స్మరణకు తెస్తూ హరియాణాలోని ఫరీదాబాద్లో మృగాళ్లు యువతిని గ్యాంగ్రేప్ చేసి రోడ్డుపై పడేసి వెళ్లారు. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో వ్యాన్ను పోనిస్తూ అందులో యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన రాక్షసపర్వం సోమవారం అర్ధరాత్రి దాటాక నుంచి మంగళవారం తెల్లవారు జాము మూడు, నాలుగింటిదాకా కొనసాగింది. ఈ హేయమైన అత్యాచారం తర్వాత యువతిని వేగంగా వెళ్తున్న వ్యాను నుంచి రోడ్డు మీదకు విసిరేసి వెళ్లారు. దీంతో తల, ముఖం, భుజానికి తీవ్రమైన గాయాలై యువతి నడిరోడ్డుపై రక్తమోడింది. జీవచ్ఛవంలా పడి ఉన్నా బలాన్ని కూడదీసుకుని ఎలాగోలా తన సోదరికి ఫోన్ చేసి విషయం చెప్పింది. దీంతో హుతాశురాలైన సోదరి హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని బాద్షా ఖాన్ పౌర ఆస్పత్రిలో చేర్పించింది. పరిస్థితి విషమించడంతో వెంటనే అక్కడి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వేగంగా రోడ్డుపైపడటంతో తల, ముఖం, భుజం దెబ్బతిన్నాయి. ఇప్పటికే 12కుపైగా కుట్లు వేశారు. ముఖంలో ఎముకలు విరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని వార్తలొచ్చాయి. అయితే ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు. మెరుగైన చికిత్స కోసం ఢిల్లీకి తరలించాలని సూచించారు. విషయం తెల్సుకున్న హరియాణా పోలీసులు రంగంలోకి దిగి ఇంతటి దారుణానికి పాల్పడిన మృగాళ్లను అరెస్ట్చేశారు. వీరిలో ఒకరికి ఉత్తరప్రదేశ్కాగా మరొకరిది మధ్య ప్రదేశ్. వీళ్లిద్దరూ ఫరీదాబాద్లోనే నివసిస్తున్నారు.

లిఫ్ట్ అడిగితే...

బాధితురాలి సోదరి, ఫరీదాబాద్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పాతికేళ్ల బాధితురాలు వైవాహిక జీవితంలో సమస్యల కారణంగా ఫరీదాబాద్లోని తల్లిదండ్రులు, సోదరితో కలిసి ఒకే ఇంట్లో ఉంటోంది. సోమవారం రాత్రి 8.30 గంటలప్పుడు తల్లితో గొడవపడి సెక్టార్23 పరిధిలోని తన స్నేహితురాలి ఇంటికి వెళ్లింది. రాత్రి కాస్తంత ఆలస్యమయ్యాక ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు న్యూ ఇండస్ట్రియల్ టౌన్షిప్–2 వరకు ఆటోలో వచ్చింది. అక్కడి నడుచుకుంటూ మెట్రో చౌక్కు చేరుకుంది. అక్కడి నుంచి ప్రజారవాణా బస్సులో ఇంటికెళ్లేందుకు రోడ్డు మీద ఎదురుచూసింది. అదే సమయంలో అటుగా వ్యానులో వచ్చిన ఇద్దరు నిందితులు తాము కూడా అదే కళ్యాణ్పురికి వెళ్తున్నామని నమ్మబలికారు. లిఫ్ట్ ఇస్తామని చెప్పి వ్యానులో ఎక్కించుకున్నారు. బాధితురాలిని గమ్యస్థానంలో దిగబెట్టకుండా వేరే మార్గంలో గురుగ్రామ్ సిటీ వైపు వ్యానును పోనిచ్చారు. కదులుతున్న వ్యానులోనే ఇద్దరూ ఆమెను గ్యాంగ్రేప్ చేశారు. ఆ వ్యాను రాజ్చౌక్ రోడ్డులో మంగళవారం రాత్రి 3 గంటలప్పుడు వెళ్తున్నప్పుడు గంటకు 90 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నట్లు సీసీటీవీ వీడియోలో రికార్డయింది. రేప్ చేశాక ఆమెను నిర్మానుష్యంగా ఉన్న ముల్లా హోటల్ వద్ద రహదారిపై విసిరేసి వెళ్లారు. కాపాడండంటూ సాయం కోసం దిక్కులు పిక్కటిల్లేలా అరిచినా అర్ధరాత్రి రోడ్లు నిర్మానుష్యంగా ఉండటం, దట్టంగా కమ్ముకున్న పొగమంచులో ఒక్కరూ స్పందించలేదని బాధితురాలు సోదరితో చెప్పినట్లు తెలుస్తోంది. గాయాలపాలైన యువతి ఎలాగోలా తన సోదరికి ఫోన్ చేయడంతో ఆమె వచ్చి ఆస్పత్రిలో చేర్పించింది. సోదరి ఇచ్చిన ఫిర్యాదులో కొత్వాలీ పోలీస్స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు వెంటనే నిందితుల కోసం వేట మొదలెట్టి ఇద్దరినీ బుధవారం మధ్యాహ్నం అరెస్ట్చేసి సిటీ కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జి ఇద్దరినీ జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలిచ్చారు. నేరాన్ని నిందితులిద్దరూ జడ్జి ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. ''ఐడెంటిఫికేషన్ పరేడ్ నిర్వహించేదాకా నిందితుల వివరాలను వెల్లడించబోము. తీవ్ర గాయాల కారణంగా బాధితురాలు ఆస్పత్రిలో వాంగ్మూలం ఇచ్చే పరిస్థితిలో లేదు'' అని ఫరీదాబాద్ పోలీస్ ప్రజాసంబంధాల అధికారి యశ్పాల్ యాదవ్ బుధవారం మీడియాతో చెప్పారు. దారుణోదంతంలో కీలకంగా మారిన వ్యానును మారుతి సుజుకీ ఎకోగా గుర్తించారు. దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ బృందాలు వ్యాను నుంచి బలమైన సాక్ష్యాధారాలను సేకరించే పనిలో పడ్డారు. భారతీయ న్యాయ సంహితలోని 70(1) (యువతిపై గ్యాంగ్రేప్), 351(3) (నేరపూరిత లైంగికదాడి), 3(5) (మూకుమ్మడి దురుద్దేశం) సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. బాధితురాలికి ముగ్గురు పిల్లలున్నారు.

గ్లకోమాకు 3డి చికిత్స

ఢిల్లీ ఆర్మీ ఆస్పత్రి ఘనత

న్యూఢిల్లీ: కంటి చూపును క్రమంగా దెబ్బ తీసే గ్లకోమా వ్యాధికి దేశంలోనే తొలిసారిగా 3డి శస్త్రచికిత్స చేసి ఢిల్లీలోని ఆర్మీ (రీసెర్చ్ అండ్ రెఫరల్) ఆస్పత్రి నేత్రవైద్య విభాగం రికార్డు సృష్టించింది. అత్యాధునిక 3డి ఆపరేటింగ్ మైక్రోస్కోప్ అడ్వాన్స్డ్ ఇమేజింగ్ సాయంతో ఈ ఘనత సాధించింది. మరింత కచ్చితత్వంతో కంటి ఆపరేషన్లు చేసేందుకు ఈ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. భారత వైద్య శాస్త్రంలో ఇదో మైలురాయి వంటి ఘనత అని రక్షణ శాఖ పేర్కొంది. ''3డి మైక్రోస్కోప్తో పాటు సరికొత్త స్టాండ్ మౌంటెడ్ స్పెక్ట్రాలిస్ సిస్టమ్ను కూడా శస్త్రచఇకిత్సలో వినియోగించారు. 3డి ఫ్లెక్స్ ఆంజియోగ్రఫీ ద్వారా విజయవంతంగా ఐస్టెంట్ వేశారు. నేత్రవైద్య రంగంలో ముమ్ముందు మరిన్ని అధునాతన ప్రయోగాలకు ఈ శస్త్రచికిత్స బాటలు వేసింది' అని అభిప్రాయపడింది.

ఉత్తరాఖండ్లో లోకో ప్రమాదం

గోపేశ్వర్/డెహ్రాడూన్: ఉత్తరాఖండ్లో రెండు లోకో రైళ్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 88 మంది గాయపడ్డారు. చమోలీ జిల్లాలో నిర్మాణంలో ఉన్న విష్ణుగడ్–పీపల్కోటీ జలవిద్యుత్కేంద్రం తాలూకు సొరంగం లోపల మంగళవారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లోకో రైళ్లలో ఒకదాంట్లో కార్మికులు, అధికారులుండగా మరో రైల్లో నిర్మాణ సామగ్రిని తీసుకెళ్తున్నారు. కార్మికుల రైలు సొరంగంలో రెండు కిలోమీటర్ల లోపలికి వెళ్లాక నిర్మాణ సామగ్రితో ఎదురుగా వస్తున్న రైలు అదుపు తప్పి దాన్ని ఢీకొన్నట్టు జిల్లా కలెక్టర్ గౌరవ్కుమార్ తెలిపారు. క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. రైల్లో మొత్తం 109 మంది ఉన్నట్టు జిల్లా ఎస్పీ సుర్జీత్సింగ్ పన్వర్ చెప్పారు.

రాజస్తాన్లో ఉగ్ర కుట్ర భగ్నం!

జైపూర్: రాజస్తాన్లోని టోంక్–జైపూర్ జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీల్లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు లభ్యం కావడం సంచలనాత్మకంగా మారింది. వీటిని ఉగ్రవాద కార్యకలాపాల కోసమే తరలిస్తున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బుధవారం రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. మారుతి సియాజ్ కారును ఆపి తనిఖీ చేయగా, యూరియా సంచుల్లో నింపి కారులో తరలిస్తున్న 150 కిలోల అమ్మోనియం నైట్రేట్ లభించింది. అలాగే 200 ప్రమాదకరమైన పేలుడు కార్ట్రిడ్జ్లు, 6 బండిళ్ల సేఫ్టీ ఫ్యూజ్ వైరును సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ వైరు 1100 మీటర్ల పొడవు ఉన్నట్లు గుర్తించారు. కారులోని సురేంద్ర పట్వా, సురేంద్ర మోచీని అరెస్టు చేశారు. వారిద్దరూ బుండీ జిల్లాలోని కార్వార్కు చెందినవారుగా పోలీసులు చెప్పారు. పేలుడు పదార్థాలను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు? దీని వెనకున్న అసలు సూత్రధారులెవరు? వారి ఉద్దేశం ఏమిటి? అనే అంశాలపై నిందితులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నూతన సంవత్సరానికి ముందు రోజే భారీగా పేలుడు పదార్థాలు దొరికిపోవడం గమనార్హం.

జియాకు కన్నీటి వీడ్కోలు

ఢాకాలో బేగం ఖలీదా జియా అంత్యక్రియలు పూర్తి

పార్లమెంట్ ప్రాంగణంలో జియాను స్మరిస్తూ ప్రార్థనల్లో పాల్గొన్న వేలాది మంది పార్టీ కార్యకర్తలు. హాజరైన ప్రభుత్వ చీఫ్ యూనుస్, జియా కుమారుడు తారిఖ్ (ఇన్సెట్లో)

ఢాకా: దశాబ్దకాలంపాటు బంగ్లాదేశ్ను పరిపాలించిన ఆ దేశ మాజీ మహిళా ప్రధానమంత్రి బేగం ఖలీదా జియాకు వేలాది మంది అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. బుధవారం ఢాకా నగరంలోని దేశ మాజీ అధ్యక్షుడు, ఆమె భర్త, దివంగత జియావుర్ రహ్మాన్ సమాధి పక్కనే జియా పార్థివదేహాన్ని ఖననంచేశారు. మూడు సార్లు ప్రధాని పగ్గాలు చేపట్టి బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక భూమిక పోషించిన 80 ఏళ్ల జియా మంగళవారం పలు దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా ఆస్పత్రిలో కన్నుమూయడం తెల్సిందే. బుధవారం ఢాకాలోని మాణిక్ మియా అవెన్యూ సమీపంలోని షేర్–ఎ–బంగ్లా నగర్లోని శ్మశానవాటికలో పూర్తి అధికారిక లాంఛనాలతో జియా అంత్యక్రియలను సాయంత్రం 4.30 గంటలకు మొహమ్మద్ యూనుస్ తాత్కాలిక ప్రభుత్వం పూర్తిచేసింది. తొలుత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్పీ) కార్యకర్తలు, వేలాది మంది అభిమానుల సందర్శనార్థం జియా పార్థివదేహాన్ని జాతీయ సంసద్ భవన్(పార్లమెంట్) సమీప మాణిక్ మియా అవెన్యూలో ఉంచారు. జియా మృతదేహంపై బంగ్లాదేశ్ జాతీయ జెండాను కప్పారు. అక్కడే మధ్యాహ్నం రెండో నమాజు 'జుహుర్'తర్వాత అంత్యక్రియల సంబంధ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బైతుల్ మొకర్రం జాతీయ మసీదు ప్రధాన మతాధికారి మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు జరిగాయి. గడ్డకట్టించే చలిని సైతం లెక్కచేయకుండా సుదూరాల నుంచి సైతం జియా అభిమానులు కడసారి ఆమెను చూసేందుకు తరలివచ్చారు. దీంతో పార్లమెంట్ చుట్టూతా ఉన్న రహదారులన్నీ బీఎన్పీ కార్యకర్తలు, అభిమానులతో జనసంద్రంగా మారాయి. రోడ్లమీదనే జియా కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జియా ఫొటోలున్న భారీ ప్లకార్డులను చేతబూని ఆమె దేశానికి చేసిన సేవను గుర్తుచేసుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహమ్మద్ యూనుస్, చీఫ్ జస్టిస్ జుబేయర్ రహ్మాన్ చౌదరి, బేగం జియా కుమారుడు, బీఎన్పీ తాత్కాలిక చైర్మన్ తారిఖ్ రెహ్మాన్, పలు దేశాల ప్రత్యేక ప్రతినిధులు, రాయబారులు, హైకమిషనర్లు, అంతర్జాతీయ సంస్థల చీఫ్లు ఈ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ హాజరై జియా కుమారుడికి ప్రధాని మోదీ తరఫున సంతాప లేఖను అందజేశారు.

కట్టల కొద్దీ నగదు | సూట్కేస్ నిండా నగలు

- ఢిల్లీలో ఓ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న ఈడీ
- మనీలాండరింగ్ కేసులో ఇంద్రజిత్ యాదవ్పై 14 ఎఫ్ఐఆర్లు

న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసులో దేశరాజధానిలోని ఒక ఇంట్లో జరిగిన సోదాల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రూ.5.12 కోట్ల నగదు, రూ.8.80 కోట్ల విలువైన నగలు స్వాధీనం చేసుకుంది. మనీలాండరింగ్ కేసులో ఇంద్రజిత్ యాదవ్, అతని సహచరులపై హరియాణా, ఉత్తర ప్రదేశ్ పోలీసులు 14 ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. ఈ కేసులో 26, 27 తేదీల్లో ఢిల్లీ, గురుగ్రామ్, రోహతక్లోని 10 ప్రదేశాల్లో ఈడీ మొదటి దశ సోదాలు నిర్వహించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా దక్షిణ ఢిల్లీలోని సర్వప్రియ విహార్లోని నివాస ప్రాంగణంలో ఈడీ బుధవారం దాడులు చేసింది. ఇప్పటివరకు రూ.5.12 కోట్ల నగదు, రూ.8.80 కోట్ల విలువైన బంగారం, వజ్రాభరణాలతో కూడిన సూట్కేస్, బ్యాంకు చెక్ పుస్తకాలు ఉన్న బ్యాగ్, రూ.35 కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నది. వివిధ కేసుల్లో మోస్ట్ వాంటెడ్గా ఉన్న యాదవ్ పరారీలో ఉన్నాడని, యూఏఈ నుంచి పని చేస్తున్నాడని ఈడీ తెలిపింది. ప్రైవేట్ ఫైనాన్సర్ల నుంచి పెద్ద మొత్తాలను అప్పుగా తీసుకున్న అపోలో గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, ఝుజ్జర్ కంపెనీలు పోస్ట్ డేటెడ్ చెక్కులను జారీ చేశాయని, ఈ వందల కోట్ల రూపాయల ఆర్థిక వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిగా యాదవ్ వ్యవహరించాడని ఈడీ తెలిపింది.

చట్టాలు ఉల్లంఘిస్తే శిక్షలే!

భారత్లోని అమెరికా ఎంబసీ హెచ్చరిక

న్యూఢిల్లీ: వలసదారులకు భారత్లోని అమెరికా రాయబార కార్యాలయం మరో హెచ్చరిక జారీ చేసింది. అమెరికాలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని తేల్చిచెప్పింది. క్రిమినల్ నేరాల కింద శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు యూఎస్ ఎంబసీ తాజాగా సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ''చట్టాలను గౌరవించకపోయినా, ఉల్లంఘించినట్లు తేలినా కఠిన చర్యలు తప్పవు. క్రిమినల్ నేరాలుగా పరిగణించి శిక్ష విధిస్తారు. అక్రమ వలసలను పూర్తిగా నియంత్రించడమే లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. దేశ సరిహద్దులను, పౌరులను రక్షించుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయం''అని స్పష్టంచేసింది. నూతన సంవత్సరం సందర్భంగా ఈ పోస్టు చేయడం గమనార్హం. వలసదారులపై ట్రంప్ సర్కార్ కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. వీసా నిబంధనలు మార్చేసింది. ప్రధానంగా హెచ్–1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచేసింది. మరోవైపు హెచ్–1బీ వీసా ఇంటర్వ్యూలను హఠాత్తుగా వాయిదా వేయడంతో వేలాది మంది భారతీయ వృత్తినిపుణులు స్వదేశానికే పరిమితయ్యారు. ఇంటర్వ్యూ తేదీల కోసం ఎదురుచూస్తున్నారు. వారి సోషల్ మీడియా ప్రొఫైల్స్ను, పోస్టులను అమెరికా అధికారులు క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. ఇలాంటి సమయంలో చట్టాలను ఉల్లంఘించవద్దంటూ అమెరికా ఎంబసీ హెచ్చరించడం చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వలసదారులకు కష్టాలు మొదలయ్యాయి. ట్రంప్ ప్రభుత్వం వారిపై కక్షగట్టినట్లు వ్యవహరిస్తోంది. ఈ ఏడాది 6.05 లక్షల మందిని బలవంతంగా బయటకు పంపించింది. అక్రమ వలసదారులను గుర్తించే ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. రాబోయే రోజుల్లో ఇంకా చాలామందిని అమెరికా నుంచి వెళ్లగొట్టడం తథ్యమని ట్రంప్ ఇప్పటికే సంకేతాలిచ్చారు.

2026కు విశ్వమానవాళి వెల్కమ్

అందరికంటే ముందే సంబరాలో మునిగిపోయిన దక్షిణ పసిఫిక్ దేశాలు

మెల్బోర్న్/న్యూఢిల్లీ: కొత్త ఆశలను మోసుకొచ్చిన నూతన సంవత్సరానికి ప్రపంచదేశాలు ఆనందోత్సాహాల నడుమ సాదర స్వాగతం పలికాయి. నూతన సంవత్సరం సందర్భంగా అర్ధరాత్రి న్యూయార్క్లోని టైమ్స్ స్క్వేర్లో అత్యంత ఆడంబరంగా జరిగే బాల్ డ్రాప్ వేడుక కంటే 18 గంటలు ముందుగానే దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోని కిరిటిమాటి ద్వీపవాసులు నూతన ఏడాది వేడుకలను జరుపుకున్నారు. స్థానికకాలమానం ప్రకారం కొత్త ఏడాది అన్నిదేశాలకంటే ముందుగా అక్కడే మొదలైంది. ఏటా డిసెంబర్ 31 అర్ధరాత్రి ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగర హార్బర్ బ్రిడ్జిపై కన్నులపండువగా జరిగే బాణసంచా షోను చూసేందుకు జనం ఈసారి సైతం తండోపతండాలుగా తరలివచ్చారు. అయితే రెండు వారాల క్రితం బాండీ బీచ్ వద్ద ఇద్దరు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 15 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఈసారి జనసమ్మర్ధ ప్రాంతాల్లో ఆస్ట్రేలియాపోలీసులు మునుపెన్నడూ లేనంతగా మోహరించారు. చాలా మంది పోలీస్ అధికారులు తొలిసారిగా ర్యాపిడ్ఫైర్ రైఫిళ్లను వెంటేసుకుని తిరిగారు. న్యూజిలాండ్లోని అక్లాండ్ సిటీలో ప్రఖ్యాత స్కై టవర్పై పేల్చిన బాణసంచా అక్కడి వారికి కనువిందుచేసింది. ఆస్ట్రేలియా సమీప ఇండోనేసియాలోనూ సంబరాలు అంబరాన్నంటాయి. నెల క్రితమే వేయి మందికిపైగా ప్రజలను వరదలు కబళించిన బాధ నుంచి జనం తేరుకుని కొత్త ఏడాది వేడుకల్లో మునిగిపోయారు. అయితే ఇండోనేసియాలోని బాలీలో మాత్రం భారీ వేడుకలను ఈసారి రద్దుచేశారు. జపాన్లో జనం కొత్త ఏడాది గంట కొట్టగానే బౌద్ధారామాలను దర్శించుకున్నారు. దక్షిణ కొరియా, సింగపూర్ వాసులూ తమదైన శైలిలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. జర్మనీలోని బెర్లిన్ నగర క్యాథడ్రల్, ప్రఖ్యాత బ్రాండెన్బర్గ్ గేటు వద్ద జనం పోగై ఒకరికొకరు నూతన సంవత్సర శుభకాంక్షలు చెప్పుకున్నారు. భారత్లో ఊరూవాడా జనం సంబరాల్లో మునిగిపోయారు.

బ్రహ్మపుత్రపై డ్యామ్కు రూ. 15.27 లక్షల కోట్లు!

న్యూ ఇయర్ ప్రసంగంలో జిన్పింగ్ వెల్లడి

బీజింగ్: భారత్కు అత్యంత ముప్పుగా చెబుతున్న బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్ నిర్మాణానికి ఏకంగా దాదాపు రూ.15.27 లక్షల కోట్లు(170 బిలియన్ డాలర్లు) కేటాయిస్తున్నట్టు అధ్యక్షుడు షీ జిన్ పింగ్ ప్రకటించారు. బుధవారం నూతన సంవత్సర ప్రసంగంలో ఆయన ఈ మేరకు వెల్లడించారు. విద్యుదుత్పత్తి సాకుతో అరుణాచల్ ప్రదేశ్ కు అతి సమీపంగా టిబెట్ భూభాగంలో ఈ భారీ డ్యామ్ నిర్మాణాన్ని చైనా తలపెట్టడం తెలిసిందే. దీనివల్ల ఈశాన్య రాష్ట్రాలకు వరద ముప్పు పెరుగుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక వైషమ్యాలు పెచ్చరిల్లిన వేళ ప్రాజెక్టులోని జలరాశిని మనపైకి జలఖడ్గంలా చైనా వాడే ప్రమాదం కూడా ఉందని వారంటున్నారు. అలాంటి డ్యామ్ విషయంలో దూకుడుగా ముందుకు వెళ్లేందుకే చైనా నిర్ణయించుకుందని జిన్ పింగ్ ప్రకటన తేటతెల్లం చేసింది.

తైవాన్కు వార్నింగ్

తైవాన్ను ఎప్పటికైనా చైనాలో విలీనం చేసుకుని తీరతామని జిన్ పింగ్ పునరుద్ఘాటించారు. దీన్ని ఎవరూ ఆపలేరని కూడా అన్నారు. తద్వారా తైవాన్ కు మద్దతు పలుకుతున్న అమెరికా వంటి దేశాలను అన్యాపదేశంగా ఆయన హెచ్చరించారు. తైవాన్ చుట్టూ సైనిక కసరత్తులను కొద్ది రోజులుగా చైనా మరింత ముమ్మరం చేసిన సంగతి తెలిసిందే.

ప్రగతికి 'త్రి'ఫార్మ్స్: మోదీ

న్యూఢిల్లీ: 'దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించాలంటే సంస్కరణలు (రిఫార్మ్), పనితీరు (పర్ ఫార్మ్), రూపాంతరణ (ట్రాన్స్ ఫార్మ్) చాలా ముఖ్యం. అవే ప్రగతి మంత్రం' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రో యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ (ప్రగతి) 50వ భేటీ బుధవారం ఢిల్లీలో మోదీ అధ్యక్షతన జరిగింది. గత పదేళ్లలో కనీసం రూ.85 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను పట్టాలకు ఎక్కించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రతి ప్రాజెక్టులోనూ సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. రూ.40 వేల కోట్లకు పైగా విలువైన ఐదు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఈ సందర్భంగా సమీక్షించారు. వీటిలో భాగంగా ఐదు రాష్ట్రాల పరిధిలో రోడ్లు, రైల్వేలు, విద్యుత్, జల వనరులు, బొగ్గు వంటి రంగాల్లో పనులు చేపడుతున్నారు. పీఎం శ్రీ పథకం పనితీరును నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు మోదీ సూచించారు. రాష్ట్రాల్లోని ఇతర స్కూళ్లన్నింటికీ పీఎం శ్రీ స్కూళ్లు ఆదర్శ నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు. 'సకాలంలో నిర్ణయాలు,, మెరుగైన సమన్వయం, జవాబుదారీతనం, వేగవంతమైన ప్రభుత్వ పనితీరు ఎంతటి సత్ఫలితాలను సాధిస్తాయో మా పాలనే ప్రజలకు చెబుతోంది. గుజరాత్ సీఎంగా ఉండగా స్వాగత్ పేరిట నేను అమలు చేసిన ప్రాజెక్టు తాలూకు అనుభవమే ప్రగతి వేదికకు మూలం' అని మోదీ గుర్తు చేసుకున్నారు.

ప్రపంచకప్‌లు... ప్రతిష్టాత్మక ఈవెంట్లు...

2026లో క్రీడాభిమానులకు పండగ

మూడు ఐసీసీ వరల్డ్ కప్‌లతో కళ ● 'ఫిఫా'తో ఫుల్ జోష్

జూనియర్, సీనియర్, మహిళల వరల్డ్ కప్‌లతో పరుగుల లెక్కలు... మెస్సీ, రొనాల్డోల మెరుపులను చివరిసారి చూసేందుకు ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూపులు... భిన్న క్రీడాంశాల్లో సత్తా చాటి అందరి దృష్టినీ ఆటగాళ్లు తమ వైపు తిప్పుకునే కామన్వెల్త్, ఆసియా క్రీడల రూపంలో రెండు నెలల వ్యవధిలో రెండు చాన్స్‌లు... ఇక స్వదేశంలో మన షట్లర్ల స్థాయిని ప్రదర్శించేందుకు 17 ఏళ్ల తర్వాత వచ్చిన బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ నిర్వహణావకాశం... ఇలా 2026లో పలు ప్రతిష్టాత్మక ఈవెంట్లు క్రీడాభిమానులను అలరించనున్నాయి. జనవరి నుంచి అక్టోబర్ వరకు నిరంతరాయంగా పది నెలల పాటు ఫుల్ స్పోర్ట్స్ జోష్ కనిపించడం ఖాయం.

టి20 వరల్డ్ కప్
7 ఫిబ్రవరి-8 మార్చి
(వేదిక: భారత్, శ్రీలంక)

బౌండరీ వద్ద సూర్యకుమార్ యాదవ్ అత్యద్భుత క్యాచ్... రోహిత్ శర్మ మెస్సీ స్టయిల్లో ట్రోఫీని అందుకున్న క్షణాలు ఇంకా మనసునుంచి చెరిగిపోక ముందే మరో టి20 వరల్డ్ కప్ వచ్చేసింది. ఈ సారి డిఫెండింగ్ చాంపియన్‌గా, అదీ సొంతగడ్డపై బరిలోకి దిగుతుండటం ఇప్పటికే బలంగా ఉన్న భారత జట్టు బలాన్ని రెట్టింపు చేసింది. ఈ ఏడాది క్రికెట్ అభిమానులను ఎక్కువగా అలరించే అవకాశం ఉన్న టి20 వరల్డ్ కప్‌కు భారత్‌తో పాటు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది. గతంలో తరహాలోనే 20 జట్లు టోర్నీలో బరిలోకి దిగుతున్నాయి. ముంబై, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతాలతో పాటు ఫైనల్ జరిగే అహ్మదాబాద్ కూడా మన దేశంలో వేదికలుగా ఉన్నాయి. 2024 వరల్డ్ కప్‌తో పోలిస్తే రోహిత్, కోహ్లిలాంటి స్టార్లు ఈ టోర్నీలో కనిపించరు కానీ అభిషేక్, తిలక్‌లాంటి యువ ఆటగాళ్లు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారు. తొలిసారి ఇటలీ జట్టు వరల్డ్ కప్ ఆడే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇప్పటి వరకు జరిగిన 9 టి20 వరల్డ్ కప్‌లలో భారత్, వెస్టిండీస్, ఇంగ్లండ్ రెండేసి సార్లు విజేతలుగా నిలవగా... పాకిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా ఒక్కో టైటిల్ గెలిచాయి.

వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్
ఆగస్టు 17-23
(వేదిక: న్యూఢిల్లీ)

బ్యాడ్మింటన్‌లో గత కొన్నేళ్లుగా తమదైన ముద్ర వేసిన భారత్ రెండో సారి వరల్డ్ చాంపియన్‌షిప్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రపంచ టాప్ షట్లర్లంతా పాల్గొనే ఈ మెగా ఈవెంట్ ఢిల్లీలో జరుగుతుంది. గతంలో భారత్‌లో ఒకేసారి వరల్డ్ చాంపియన్‌షిప్ (2009లో హైదరాబాద్‌లో) జరిగింది. వాస్తవానికి 2023లో భారత్ సుదిర్మన్ కప్‌ను నిర్వహించాల్సి ఉండగా... కోవిడ్ కారణంగా ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో పలు వేదికల్లో మార్పులు జరిగాయి. ఈ క్రమంలో భారత్‌కు వరల్డ్ చాంపియన్‌షిప్ అవకాశం దక్కింది. 2025లో పారిస్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో భారత్ తరఫున సాత్విక్–చిరాగ్ కాంస్యపతకం గెలుచుకున్నారు. స్వదేశంలో మన ఆటగాళ్లు ఈ సారి మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చే అవకాశం ఉంది.

కామన్వెల్త్ క్రీడలు
23 జులై-2 ఆగస్టు
(వేదిక: గ్లాస్గో, స్కాట్లాండ్)

అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత ఆటగాళ్లు సత్తా చాటేందుకు కామన్వెల్త్ క్రీడలు సరైన వేదికగా నిలుస్తున్నాయి. పెద్ద సంఖ్యలో మన వర్ధమాన ఆటగాళ్లు ఈ క్రీడల ద్వారా గుర్తింపు దక్కించుకుంటున్నారు. 2022 క్రీడల్లో భారత్ 22 స్వర్ణాలు సహా మొత్తం 61 పతకాలు గెలిచి నాలుగో స్థానంతో ముగించింది. అయితే ఆర్థికపరమైన, నిర్వహణాపరమైన ఇతర సమస్యల కారణంగా 2026 పోటీలను కేవలం 10 క్రీడాంశాలకే పరిమితం చేశారు. భారత ఆటగాళ్లు కచ్చితంగా పతకం గెలిచే అవకాశం ఉన్న హాకీ, బ్యాడ్మింటన్, టి20 క్రికెట్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్‌లను తప్పించడంతో ఈ సారి భారత పతకాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. అన్నీ కలిపి 215 ఈవెంట్లలో దాదాపు 3 వేల మంది ఆటగాళ్లు పాల్గొనే అవకాశం ఉంది. 2014లోనే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన గ్లాస్గో తక్కువ వ్యవధిలో మరోసారి ఈ పోటీలకు వేదిక కానుండటం విశేషం. గతంలో బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా ఉన్న 74 దేశాలు తలపడే ఈ పోటీలు ఎలిజబెత్ మహారాణి–2 మరణించిన తర్వాత జరుగుతున్న తొలి గేమ్స్ కానున్నాయి.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

మహిళల టి20 వరల్డ్ కప్
12 జూన్-5 జులై
(వేదిక: ఇంగ్లండ్)

తొలిసారి వన్డే వరల్డ్ కప్ గెలిచి శిఖరాన నిలిచిన ఉత్సాహంలో ఉన్న భారత మహిళల జట్టు ఈ సారి టి20 వరల్డ్ కప్‌పై గురి పెట్టింది. 2020లో జరిగిన టోర్నీలో అత్యుత్తమంగా రన్నరప్‌గా నిలిచిన భారత జట్టు మిగతా 8 ప్రయత్నాల్లోనూ పేలవ ప్రదర్శనతో విఫలమైంది. అయితే ఇటీవల జట్టులో వచ్చిన మార్పులు, టి20 స్పెషలిస్ట్‌ల ప్రదర్శన మన టీమ్‌లో ఆశలు పెంచుతున్నాయి. దానికి తగినట్లుగా ఇప్పటినుంచి వరల్డ్ కప్ కోసం జట్టు సన్నాహకాలు కొనసాగుతున్నాయి. 2009లో తొలి టోర్నీని నిర్వహించిన తర్వాత ఇప్పుడు మరోసారి ఇంగ్లండ్ ఈ మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇస్తోంది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో ఫైనల్ నిర్వహిస్తారు. టి20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా ఏకంగా 6 సార్లు విజేతగా నిలవగా...ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఒక్కో సారి ట్రోఫీని అందుకున్నాయి. న్యూజిలాండ్ డిఫెండింగ్ చాంపియన్.

పురుషుల అండర్-19 వరల్డ్ కప్
15 జనవరి-6 ఫిబ్రవరి
(వేదిక: జింబాబ్వే, నమీబియా)

యువ క్రికెటర్లు చెలరేగి భవిష్యత్తులో సీనియర్ జట్టుకు ప్రమోట్ అయ్యేందుకు అండర్–19 ప్రపంచ కప్ చక్కటి అవకాశం కల్పిస్తోంది. భారత జట్టులో అలాంటి యువ ఆటగాళ్లకు కొదవ లేదు. తమ ప్రతిభతో ఐపీఎల్‌లో ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్న వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మాత్రే, భారత జట్టుకు వరల్డ్ కప్ అందించేందుకు అండర్–19 స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. కొత్త ఏడాదిలో అన్నింటికంటే ముందుగా క్రికెట్ అభిమానులకు అలరించే సిద్ధమైన ఈ కుర్రాళ్ల పోరులో మొత్తం 16 టీమ్‌లు బరిలోకి దిగుతున్నాయి. 2024లో టైటిల్ సాధించిన ఆస్ట్రేలియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతుండగా... ఫైనల్లో ఓడిన భారత్ రన్నరప్‌గా నిలిచింది. అయితే మొత్తం 15 సార్లు జరిగిన అండర్–19 వరల్డ్ కప్‌లో 5 సార్లు కప్ గెలుచుకొని భారత్ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.

ఆసియా క్రీడలు
19 సెప్టెంబర్-4 అక్టోబర్
(వేదిక: నగోయా, జపాన్)

కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన రెండు నెలల లోపే మన భారత క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఆసియా గేమ్స్ రూపంలో మరో అవకాశం దక్కుతోంది. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలో ఆసియా క్రీడల్లో సుదీర్ఘ కాలంగా భారత్ బలమైన ముద్ర వేసింది. కోవిడ్ కారణంగా ఏడాది కాలం వాయిదా పడటంతో 2022లో జరగాల్సిన గేమ్స్‌ను 2023లో నిర్వహించారు. ఇప్పుడు మళ్లీ నాలుగేళ్ల ఈవెంట్‌గా షెడ్యూల్ ప్రకారం 2026లో నిర్వహిస్తున్నారు. జపాన్‌లోని నగోయా నగరం ప్రధాన వేదిక కాగా, ఐచి రాష్ట్రంలోని ఇతర వేదికల్లో కూడా పోటీలు జరుగుతాయి. 41 క్రీడాంశాల్లో కలిపి 45 దేశాల నుంచి సుమారు 15 వేల మంది అథ్లెట్లు పాల్గొనే అవకాశం ఉంది. ఆసియా క్రీడలను జపాన్ నిర్వహించడం ఇది మూడో సారి. 2023 ఏషియాడ్‌లో 28 స్వర్ణాలు సహా 106 పతకాలు నెగ్గిన భారత్ నాలుగో స్థానంలో నిలిచింది.

'ఫిఫా' వరల్డ్ కప్
12 జూన్-20 జులై
(వేదిక: అమెరికా, కెనడా, మెక్సికో)

ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానులను అలరించేందుకు ఈ ఏడాది వరల్డ్ కప్ వచ్చేసింది. మూడు దేశాలు కలిసి టోర్నీని నిర్వహిస్తుండటం ఇదే మొదటిసారి కాగా, మొత్తం 16 వేదికల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. 'ఫిఫా' వరల్డ్ కప్ చరిత్రలో 2022 వరకు 32 జట్లతోనే టోర్నమెంట్‌ను నిర్వహించగా... తొలిసారి 48 జట్లు బరిలోకి దిగుతుండటం ఈ సారి అన్నింటికంటే పెద్ద విశేషం. కేప్ వెర్డె, క్యురాకో, జోర్డాన్, ఉజ్బెకిస్తాన్ తొలిసారి ప్రపంచ కప్ ఆడనున్నాయి. అర్జెంటీనా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో దిగ్గజ స్థాయి ఆటగాళ్లుగా గుర్తింపు పొందిన లయోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో చివరి సారిగా వరల్డ్ కప్ బరిలోకి దిగి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 2026 వరల్డ్ కప్ మ్యాచ్‌లను మైదానంలో చూసేందుకు దాదాపు 70 లక్షల టికెట్లు అందుబాటులో ఉండగా...తొలి 15 రోజుల్లోనే 15 కోట్లకు పైగా టికెట్ దరఖాస్తులు రావడం ఈ టోర్నీ స్థాయికి చూపిస్తోంది. ఎప్పటిలాగే భారత్ మాత్రం ప్రపంచకప్ టోర్నీలో కనిపించదు. ఆసియా నుంచి క్వాలిఫై అయ్యేందుకు 9 జట్లకు అవకాశం ఉండగా... అతి పేలవమైన ఆటతో భారత్ అర్హతకు సుదూరంగా ఉండిపోయింది.

సాక్షి సినిమా

ఆది ఇకపై దూసుకుపోవాలి

● ఆది, అల్లు అరవింద్, సాయికుమార్

- అల్లు అరవింద్

ఆది సాయి కుమార్, అర్చన అయ్యర్ జోడీగా నటించిన సినిమా 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మించిన ఈ చిత్రం డిసెంబరు 25న విడుదలైంది. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ–''శంబాల'ని ఎంజాయ్ చేశాను. కొంచెం ఆలస్యమైనా ఈ మూవీతో ఆది విజయాన్ని అందుకున్నాడు. ఇక నుంచి తను దూసుకుపోవాలి'' అని తెలిపారు. ''నా సినీ జర్నీ మొదలై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదికి 'శంబాల'తో హిట్ రావడం ఆనందంగా ఉంది'' అని చెప్పారు సాయికుమార్. ''ఆదికి హిట్ వస్తే.. నాకు వచ్చినట్టే. నేను నిర్మాతగా ఆదితో ఓ సినిమా తీస్తాను'' అని పేర్కొన్నారు సందీప్ కిషన్. ''శంబాల' సక్సెస్ జర్నీలో నాకు సపోర్ట్‌గా నిలిచిన అందరికీ ధన్యవాదాలు'' అని తెలిపారు ఆది సాయికుమార్. ''మా సినిమాను హిట్ చేసిన ఆడియన్స్‌కు థ్యాంక్స్'' అన్నారు మహీధర్‌రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు, యుగంధర్ ముని. ''శంబాల' విజయం సాధించడం సంతోషంగా ఉంది'' అని దర్శకులు బాబీ, వశిష్ఠ, నిర్మాతలు కోన వెంకట్, రాజేష్ దండా పేర్కొన్నారు.

వైవిధ్యమైన గంగ

● నయనతార

యశ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నయనతార, హూమా ఖురేషి, కియారా అద్వానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీలో గంగ పాత్రలో నయనతార నటిస్తున్నట్లు వెల్లడించి, ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ–''ఈ చిత్రంలో గంగ అనే ఓ వైవిధ్యమైన పాత్రలో నయనతారను ఆడియన్స్ చూస్తారు. ఈ పాత్రలో ఆమె లీనమై నటిస్తున్నారు. ఈ సినిమాతో తనలాంటి మంచి ఫ్రెండ్ నాకు దొరికింది'' అని చెప్పారు. వెంకట్ .కె. నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 19న రిలీజ్ కానుంది.

అందుకే సంక్రాంతికి వస్తున్నాం

- నవీన్ పొలిశెట్టి

● నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ చౌదరి

''నేను కూడా ప్రేక్షకుల్లో నుంచి వచ్చిన వాడినే. ఒకప్పుడు ఏ హీరోల సినిమాలైతే థియేటర్‌కి వెళ్లి చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు, నా సినిమా కూడా విడుదలవుతుండటం సంతోషంగా ఉంది. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రేక్షకులకు థ్యాంక్స్. మీ అందరి వల్లే ఇంతటి వినోదంతో నిండిన 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని సంక్రాంతి పండుగకు తీసుకొస్తున్నాం'' అని నవీన్ పొలిశెట్టి తెలిపారు. ఆయన హీరోగా నటించిన సినిమా 'అనగనగా ఒక రాజు'. మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించారు. మారి దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'రాజుగారి పెళ్లి రిసెప్షన్ వేడుక'లో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ–''ఈ సంక్రాంతికి విడుదలవుతున్న మా సినిమాతో పాటు చిరంజీవిగారి 'మన శంకరవరప్రసాద్‌గారు', ప్రభాస్‌గారి 'ది రాజా సాబ్'తో పాటు అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''ఇది నా మూడో సంక్రాంతి సినిమా. 'అనగనగా ఒక రాజు' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. అందరికీ ఈ మూవీ నచ్చుతుంది'' అని మీనాక్షీ చౌదరి పేర్కొన్నారు.

కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉన్నాను

- టీనా శ్రావ్య

ఏఐ టెక్నాలజీని బాధ్యతాయుతంగా వినియోగించాలని, తోటివారి గౌరవానికి భంగం కలిగేలా ఉపయోగించడం మంచి విధానం కాదని చెబుతున్నారు హీరోయిన్ టీనా శ్రావ్య. హిట్ ఫిల్మ్ 'కమిటీ కుర్రోళ్ళు' (2024)తో వెండితెరపై కనిపించిన ఈ తెలుగమ్మాయి, ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిట్ ఫిల్మ్ 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'లో హీరోయిన్‌గా యాక్ట్ చేశారు. ఈ కొత్త సంవత్సరం సందర్భంగా టీనా పంచుకున్న విశేషాలు..

● కొత్త సంవత్సరం (2026) నాకు చాలా ఎగ్జైటింగ్‌గా ఉండబోతుందని ఆశిస్తున్నాను. విభిన్నమైన పాత్రలు చేసేందుకు నటిగా కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. నేను చేసే ప్రతి సినిమాలో ఓ కొత్త తరహా పాత్రతో ఓ యాక్టర్‌గా ఆడియన్స్ ముందుకు వెళ్లాలనుకుంటున్నాను. ● వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ప్రతి సంవత్సరం నేను కొత్త గోల్స్‌ను సెట్ చేసుకుంటూనే ఉంటాను. నా గోల్స్ పట్ల చాలా క్లియర్‌గా ఉంటాను. ఇందుకోసం రాజీ లేకుండా కష్టపడతాను. అదే సమయంలో నా ఆరోగ్యం గురించి కూడా సరైన జాగ్రత్తలు పాటిస్తాను. ఇంకా కొత్త తరహా నైపుణ్యాలను నేర్చుకోవాలనుకుంటున్నాను. ● నిరంతరం కష్టపడుతూ ఉండటం, ఒదిగి ఉండటం వంటి లక్షణాలను నేను మరింతగా పెంపొందించుకోవాలని నిర్ణయించుకున్నాను. నిజాయితీగా ఉండటం, ఓర్పుతో నేర్పుగా మెలగడం ఈ ఇండస్ట్రీలో చాలా కీలకమని గ్రహించాను. ఇతర భాషలను నేర్చుకోవాలనుకుంటున్నాను. భవిష్యత్‌లో నేను పోషించే ప్రతి పాత్ర తాలూకు స్వభావాన్ని లోతుగా ఎలా అధ్యయనం చేయగలననే విషయాల్లో మరింత మెరుగవ్వాలనుకుంటున్నాను. అప్పుడే ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయగలనని భావిస్తున్నాను. ● ఏఐ టెక్నాలజీని బాధ్యతాయుతంగా, నైతికంగా ఉపయోగించాలి. తోటివారి గోప్యత, గౌరవానికి భంగం కలిగేలా వినియోగించకూడదు. ఫేక్ ఫోటోలను షేర్ చేస్తూ, వారిని ఇబ్బంది పెట్టకూడదు. మరీ ముఖ్యంగా ఈ తరహా దుర్వినియోగం నుంచి మహిళలను రక్షించేందుకు కఠినమైన చట్టాలు ఉండాలని నేను గట్టిగా నమ్ముతున్నాను. నా కొత్త సినిమాలను గురించి త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తాను.

కథ బాగుండే సినిమానే ఆడుతుంది - సురేష్ బాబు


● వంశీ, దామోదర ప్రసాద్, సురేష్ బాబు, బన్నీ వాస్

''చిన్నసినిమా, పెద్ద సినిమా అనేది ఉండదు. కథ బాగుండే సినిమానే ఆడుతుంది. కంటెంట్ బాగుండి, నిజాయితీతో సినిమా తీస్తే హిట్ చేస్తామని 'ఈషా' మూవీతో ప్రేక్షకులు మరోసారి నిరూపించారు'' అని డి. సురేష్ బాబు చెప్పారు. త్రిగుణ్, అఖిల్‌రాజ్ హీరోలుగా, హెబ్బాపటేల్, సిరి హనుమంతు హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. ఈ సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాస్ డిసెంబరు 25 విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ– ''ఈషా' జర్నీ చాలా పెద్దది. ఈ ప్రయాణంలో శ్రీనివాస్ చాలా కష్టపడ్డాడు'' అని తెలిపారు. ''ఈషా' ఆడియన్స్‌కి కనెక్ట్ కాకపోతే ఐదు రోజుల్లోనే ఆరు కోట్ల గ్రాస్ వచ్చేవి కావు'' అని బన్నీ వాస్ పేర్కొన్నారు. ''ఆడియన్స్ సపోర్ట్ చేయడం వల్లే 'ఈషా' వంటి చిత్రాలు విజయాన్ని సాధిస్తుంటాయి'' అని వంశీ నందిపాటి చెప్పారు. ''సినిమా నచ్చకపోతే నచ్చలేదని చెప్పండి.. అంతేకానీ మమ్మల్ని వేధించకండి'' అని శ్రీనివాస్ మన్నె పేర్కొన్నారు. ''మా మూవీకి ఇప్పటికీ హౌస్ ఫుల్స్ పడుతున్నాయి'' అన్నారు హేమ వెంకటేశ్వర రావు.

డబ్బు కంటే గౌరవం ముఖ్యం

- నందు

శ్రీ నందు, యామినీ భాస్కర్ జోడీగా నటించిన సినిమా 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా బుధవారం శ్రీ నందు మాట్లాడుతూ–''ఓ అబ్బాయిని ఓ అమ్మాయి మోసం చేస్తుంది. అదే అబ్బాయి జీవితంలోకి మరో అమ్మాయి రావడంతో, ఆ అబ్బాయి జీవితం ఎలా బాగుపడింది? అన్నదే కథ. 18ఏళ్లు ఇండస్ట్రీలో ఉన్నాను. నాకు డబ్బు కంటే గౌరవం చాలా ముఖ్యం. ఈ క్రమంలో నా జడ్జ్‌మెంట్ ఎంతమేరకు కరెక్ట్ అనేది తెలుసుకోవడానికి నిర్మాతగా మారాను. నిర్మాత డి. సురేశ్‌బాబు గారు సపోర్ట్ చేస్తున్నారు. అక్కడే నా జడ్జిమెంట్ కరెక్ట్ అనిపించింది. అలాగే రానాగారి సపోర్ట్‌ను మర్చిపోలేను. నేను నటించిన 'అగ్లీ స్టోరీ' చిత్రం ఫిబ్రవరిలో రిలీజ్ అవుతుంది. అలాగే నేను, వెన్నెల కిషోర్, 'వైవా' హర్ష కలిసి ఓ సినిమా చేయబోతున్నాం'' అని చెప్పారు.

ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు

- ఆషికా రంగనాథ్

● దుష్యంత్, ఆషిక

ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'గత వైభవం'. ఈ చిత్రానికి సునీ దర్శకత్వం వహించడంతో పాటు నిర్మాత దీపక్ తిమ్మప్పతో కలిసి సహ నిర్మాతగా వ్యవహరించారు. కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నేతృత్వంలోని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాను నేడు (గురువారం) తెలుగులో రిలీజ్ చేస్తోంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ దుష్యంత్ మాట్లాడుతూ–''మా సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేసిన నాగార్జునగారికి ధన్యవాదాలు. కన్నడలో హిట్ అయిన ఈ సినిమాని అదే నమ్మకంతోనే తెలుగులో రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు. ''మా 'గతవైభవం' సినిమాకు ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు'' అని చెప్పారు ఆషికా రంగనాథ్.

మ్యాజిక్‌ని హిట్ చేయాలి

- మెహర్ రమేష్

● జితేంద్ర జోషి , మెహర్ రమేష్, రాజు సత్యం

''పునీత్ రాజ్‌కుమార్ గారితో నేను చేసిన 'వీర కన్నడిగ' చిత్రంలో రాజు నటించాడు. అప్పటి నుంచి మా స్నేహం కొనసాగుతూనే ఉంది. ఆయన ఇప్పుడు 'మ్యాజిక్' మూవీని నిర్మించారు. ట్రైలర్ చాలా గ్రిప్పింగ్‌గా అనిపించింది. హైదరాబాద్‌లోని మరాఠీలంతా 'మ్యాజిక్'ని హిట్ చేయాలి'' అని డైరెక్టర్ మెహర్ రమేష్ చెప్పారు. జితేంద్ర జోషి హీరోగా రవీంద్ర విజయ కర్మార్కర్ దర్శకత్వం వహించిన చిత్రం 'మ్యాజిక్'. టు త్రీ వెంచర్స్ బ్యానర్‌పై రాజు సత్యం నిర్మించిన ఈ మరాఠీ చిత్రం నేడు విడుదలవుతోంది. హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన సమావేశానికి మహారాష్ట్ర మండలి అధ్యక్షురాలు గీతా, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, దర్శకుడు మెహర్ రమేష్ అతిథులుగా హాజరయ్యారు. రాజు సత్యం మాట్లాడుతూ–''హైదరాబాద్‌లో చాలా మంది మరాఠీలున్నారు. అరుణ్‌గారి సహకారంతో 'మ్యాజిక్' ని ఇక్కడ రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు.''మ్యాజిక్' ని సపోర్ట్ చేయండి'' అని జితేంద్ర జోషి కోరారు.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	546	85,221
నిఫ్టీ ▲	191	26,130

విదేశీ సూచీలు

నాస్‌డాక్	23,365	▽	51
డోజోన్స్	48,245	▽	122
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,931	▽	9
డాక్స్	24,490	▽	139
షాంఘై	3,969	▲	4
నికాయ్ (మంగళవారం ముగింపు)	50,339	▽	187

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.47	90.49
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.60	112.64
€	యూరో	ఎస్‌బీఐ	104.20	107.07
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.81	58.20
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.56	61.47
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.55	71.26
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.07	24.58
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.58	24.84
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.98	13.80

వొడాఫోన్‌కి ఊపిరి

- ఏజీఆర్ బకాయిలకు 5 ఏళ్ల మారటోరియం
- 2031–32 నుంచి పదేళ్ల పాటు చెల్లించే వెసులుబాటు
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

న్యూఢిల్లీ: ఆర్థిక సంక్షోభంలో కూరుకున్న టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా (వీఐఎల్)కు భారీ ఊరట లభించింది. సవరించిన స్థూల ఆదాయానికి (ఏజీఆర్) సంబంధించిన బాకీల చెల్లింపులో కంపెనీకి వెసులుబాటునిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. బాకీలను రూ. 87,695 కోట్ల స్థాయిలో ఫ్రీజ్ చేస్తూ, అయిదేళ్ళ పాటు మారటోరియం ఇచ్చే ప్రతిపాదనకు ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీని ప్రకారం వీఐఎల్ సదరు బాకీలను 2031–32 నుంచి మొదలుపెట్టి 2040–41 వరకు చెల్లించడానికి వెసులుబాటు లభించినట్లవుతుందని పేర్కొన్నాయి. దీనికి తోడు 2017–18, 2018–19 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇప్పటికే ఖరారు చేసిన మొత్తాన్ని 2025–26 నుంచి 2030–31 మధ్య కాలంలో కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఏటా సుమారు రూ. 120 కోట్ల చొప్పున, ఆరేళ్ల వ్యవధిలో దాదాపు రూ. 700–800 కోట్ల స్థాయిలో ఉంటుంది. ఫ్రీజ్ చేసిన మొత్తాన్ని ఆడిట్ రిపోర్టుల ఆధారంగా నిర్దిష్ట కమిటీ తర్వాత రోజుల్లో పునఃమదింపు చేసి, ఎంత కట్టాలనేది సూచిస్తుంది. రెండు పక్షాలు దీనికి కట్టుబడి ఉండాలి.

ప్రధాన వ్యాపారంతో పాటు ఇతరత్రా మార్గాల్లో వచ్చే రాబడిని కూడా (వడ్డీలు, అద్దెలు, అసెట్స్ అమ్మకాలు) కలిపి టెల్కోల ఆదాయంగా (ఏజీఆర్) పరిగణిస్తారు. అవి కట్టాల్సిన లైసెన్సు ఫీజు, స్పెక్ట్రం యూసేజీ చార్జీలను లెక్కించేందుకు దీన్నే పరిగణనలోకి తీసుకుంటారు.

అన్ని వర్గాలకు ప్రయోజనకరం..

ఇటు టెలికం రంగంలో పోటీ ఉండేలా చూస్తూనే అటు బాకీలకు గాను కంపెనీలో 48.9 శాతం వాటా తీసుకున్న ప్రభుత్వానికి, అలాగే 20 కోట్లకు పైగా ఉన్న సంస్థ యూజర్లకి కూడా ప్రయోజనకరంగా ఉండేలా ఈ ప్యాకేజీని రూపొందించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రత్యర్థి సంస్థల నుంచి తీవ్రమైన పోటీ, అధిక రుణభారం, **నష్టాలు, యూజర్ల తగ్గుదల, భారీ ఏజీఆర్ బకాయిలతో వీఐఎల్ సుదీర్ఘకాలంగా ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. ఓవైపు పోటీ సంస్థలు వేగంగా 4జీ, 5జీ సేవలతో దూసుకె**ళ్తుంటే వీఐఎల్ మాత్రం నిధుల కొరత కారణంగా నెట్‌వర్క్ విస్తరణలో వెనుకబడింది.

సెప్టెంబర్ 30 నాటికి కంపెనీ మొత్తం రుణ భారం రూ. 2.02 లక్షల కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో కంపెనీ రూ. 12,132 కోట్ల నష్టాలు నమోదు చేసింది. కంపెనీని నిలబెట్టేందుకు ప్రభుత్వం పలు రకాలుగా తోడ్పాటునిచ్చినప్పటికీ, దీర్ఘకాలికంగా లాభదాయకంగా కార్యకలాపాలను కొనసాగించాలంటే పాలసీల పరంగాను, పెట్టుబడులపరంగాను కంపెనీకి మరింతగా మద్దతు లభిస్తే తప్ప ముందుకెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ఏజీఆర్ బాకీలను పూర్తిగా కాకపోయినా, పాక్షికంగానైనా ప్రభుత్వం రద్దు చేయొచ్చని భావించారు. కానీ దానికి బదులుగా, కంపెనీ కోలుకునేందుకు కొంత సమయం లభించేలా కేంద్రం మారటోరియం వైపు మొగ్గు చూపింది.

షేరు డౌన్..

తాజా పరిణామాల నేపథ్యంలో బుధవారం వొడాఫోన్ షేరు బీఎస్ఈలో 11% క్షీణించి రూ. 10.76 వద్ద క్లోజయ్యింది. ఏజీఆర్ బాకీలను రద్దు చేయొచ్చనే అంచనాలతో ఇంట్రాడేలో 52 వారాల గరిష్ట స్థాయి రూ. 12.80ని తాకిన ప్పటికీ లాభాలను నిలబెట్టుకోలేకపోయింది.

లాభాలతో వీడ్కోలు

- 546 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 26,100 దాటిన నిఫ్టీ
- 2025లో రూ. 33.84 లక్షల కోట్ల సంపద సృష్టి

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ 2025 ఏడాది **చివరి ట్రేడింగ్** సెషన్‌లో లాభాల జోరు కనబరించింది. గడిచిన అయిదు ట్రేడింగ్ సెషన్లలో పతనంతో కనిష్టానికి దిగివచ్చిన నాణ్యమైన షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగివచ్చాయి. మార్కెట్ల ఒడుదుడుకుల్ని సూచించే వొలటాలిటీ ఇండెక్స్ (వీఐఎక్స్) 2.9% క్షీణించింది. ఫలితంగా బుధవారం సెన్సెక్స్ 546 పాయింట్లు పెరిగి 85,221 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 191 పాయింట్లు లాభపడి 26,130 వద్ద నిలిచింది. దీంతో సూచీలు గతేడాదికి లాభాలతో వీడ్కోలు పలికినట్లైంది. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆద్యంతం లాభాల్లో కదిలాయి. ఒక దశలో సెన్సెక్స్ 762 పాయింట్లు ర్యాలీ చేసి 85,437 వద్ద, నిఫ్టీ 249 పాయింట్లు ఎగసి 26,188 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని నమోదు చేశాయి. ఆసియాలో దక్షిణ కొరియా, హాంగ్‌కాంగ్ సూచీలు నష్టపోగా, చైనా మార్కెట్ లాభంతో ముగిసింది. జపాన్ మార్కెట్‌కు సెలవు. యూరప్ మార్కెట్లు 1.50% లాభపడ్డాయి. అమెరికా సూచీలు

స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.

- కొన్ని రకాల స్టీల్ ఉత్పత్తుల దిగుమతులపై సేఫ్‌గార్డ్ డ్యూటీని మూడేళ్ల పాటు పొడిగిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంతో స్టీల్ షేర్లు మెరిశాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 5%, సెయిల్ 4%, జిందాల్ స్టీల్ 3%, టాటా స్టీల్ 2.50%, ఏపీఎల్ అపోలో ట్యూబ్స్ 1.50%, జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్ 0.15 శాతం లాభపడ్డాయి.
- 2025 ఏడాది మొత్తంగా సెన్సెక్స్ 9%(7,082 పాయింట్లు) నిఫ్టీ 10.50%(2,484 పాయింట్లు) లాభపడ్డాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 6.62% క్షీణించగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ మాత్రం 1.09 శాతం లాభపడింది. ఈ ఏడాదిలో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.33.84 లక్షల కోట్లు పెరిగి రూ.475.79 లక్షల కోట్లకు చేరింది.

ఐపీవోకు ఓయో

సెబీకి తాజాగా ప్రాస్పెక్టస్ దాఖలు

న్యూఢిల్లీ: గ్లోబల్ ట్రావెల్ టెక్ సంస్థ ప్రిజమ్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుమతించమంటూ క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. ప్రైమరీ మార్కెట్లో ఇటీవల కనిపిస్తున్న ట్రెండ్‌కు అనుగుణంగా ఓయో బ్రాండ్ కంపెనీ సైతం గోప్యతా విధానంలో ప్రాస్పెక్టస్ సమర్పించింది. ఐపీవో ద్వారా రూ. 6,650 కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో 7–8(సుమారు రూ. 72,000 కోట్లు) బిలియన్ డాలర్ల విలువను ఆశిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2025 డిసెంబర్ 20న నిర్వహించిన అసాధారణ సమావేశం(ఈజీఎం)లో కొత్తగా ఈక్విటీ జారీ ద్వారా రూ. 6,650 కోట్లు సమీకరించేందుకు వాటాదారుల నుంచి అనుమతి పొందిన విషయం విదితమే. కంపెనీ ఇంతక్రితం 2021లో తొలుత రూ. 8,430 కోట్ల సమీకరణ కోసం సెబీకి దరఖాస్తు చేసింది. తదుపరి 2023లో తాజా ఫైనాన్షియల్, నిర్వహణ సంబంధ సమాచారంతో ఫైలింగ్ చేసినప్పటికీ అనిశ్చిత మార్కెట్ పరిస్థితుల కారణంగా ఐపీవో యోచనను విరమించుకుంది. 2012లో రితేష్ అగర్వాల్ ఏర్పాటు చేసిన కంపెనీలో పీఈ దిగ్గజం సాఫ్ట్ బ్యాంక్ అతిపెద్ద వాటాదారుగా ఉంది.

స్టీల్ దిగుమతులపై సుంకాలు

- దేశీ పరిశ్రమను కాపాడుకునే చర్య
- 2028 ఏప్రిల్ వరకు పొడిగింపు

న్యూఢిల్లీ: కొన్ని రకాల స్టీల్ ఉత్పత్తుల దిగుమతులపై సుంకాలను మూడేళ్ల కాలానికి పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. చైనా తదితర దేశాల నుంచి చౌకగా వస్తున్న స్టీల్ ఉత్పత్తుల నుంచి దేశీ పరిశ్రమను కాపాడుకునేందుకు ఈ చర్య తీసుకుంది. 2025 ఏప్రిల్ నుంచి స్టీల్ ఉత్పత్తుల దిగుమతులపై 12 శాతం సుంకాన్ని 200 రోజుల పాటు అమల్లో ఉండేలా కేంద్రం ఆదేశాలు తీసుకొచ్చింది. ఇప్పుడు 2028 ఏప్రిల్ వరకు వీటిని పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం తన నోటిఫికేషన్‌లో ప్రకటించింది. మొదటి ఏడాది కాలం అంటే 2026 ఏప్రిల్ 20 వరకు 12 శాతం, తదుపరి ఏడాది పాటు 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం చొప్పున 2028 ఏప్రిల్ 20 వరకు సంకాలు అమలు కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం చర్య దేశీ స్టీల్ పరిశ్రమలో స్థిరత్వాన్ని కొనసాగిస్తూనే, వినియోగదారులు, ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు నిరంతర సరఫరా కొనసాగించేందుకు ఉద్దేశించినదని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ (ఐఎస్ఏ) ప్రెసిడెంట్ నవీన్ జిందాల్ (జిందాల్ స్టీల్ చైర్మన్) తెలిపారు. చైనా, జపాన్, కొరియా, వియత్నాంలో మిగులు స్టీల్ ఉత్పాదకతను భారత మార్కెట్‌వైపు మళ్లించడం వల్ల దేశీ సామర్థ్య వినియోగానికి సమస్యలు ఏర్పడుతున్నట్టు, పెట్టుబడుల ప్రణాళిక, ఉపాధిపై ప్రభావం చూపిస్తున్నట్టు చెప్పారు.

చిన్న మొత్తాల పొదుపుపై అదే వడ్డీ

న్యూఢిల్లీ: చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లపై ప్రభుత్వం యథాతథ స్థితిని కొనసాగించింది. ప్రజా భవిష్య నిధి(పీపీఎఫ్), జాతీయ పొదుపు పత్రం(ఎన్ఎస్‌సీ) తో పాటు ఇతర పొదుపు పథకాలపై పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ఈ నిర్ణయం 2026 జనవరి 1 నుంచి ప్రారంభమయ్యే త్రైమాసికానికి వర్తిస్తుంది. ''ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) నాలుగో త్రైమాసికానికి (జనవరి 1 నుంచి మార్చి 31) చిన్న మొత్తాలపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయడం లేదు'' అని ఆర్థిక మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద చేసే డిపాజిట్లకు 8.2% వడ్డీ రేటు లభిస్తుంది. మూడేళ్ల కాలపరిమితి డిపాజిట్లకు 7.1% వడ్డీ రేటు కొనసాగుతుంది. పీపీఎఫ్‌కూ ఇదే వడ్డీ రేటు (7.1 శాతం) వర్తిస్తుంది. పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు కూడా ఎలాంటి మార్పు లేకుండా 4 శాతమే కొనసాగనుంది. కిసాన్ వికాస్ పత్ర పథకానికి వడ్డీ రేటు 7.5% (115 నెలలకు మెచ్యూరిటీ), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకానికి 7.7%, నెలవారీ ఆదాయ పథకంపై 7.4% వడ్డీ రేటు లభించనుంది. చివరిసారిగా 2023–24 నాలుగో త్రైమాసికంలో ఈ వడ్డీ రేట్లను ఆర్థిక శాఖ సవరించింది.

వడ్డేశ్వరానికి ఉద్యాన శాఖ కమిషనరేట్ కార్యాలయం

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనరేట్ కార్యాలయం గుంటూరు నుంచి మంగళగిరి సమీపంలోని వడ్డేశ్వరంలోకి మార్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వడ్డేశ్వరంలోని ప్రైమ్ హిల్ క్రెస్ట్ భవన సముదాయంలోకి మార్చేందుకు అనుమతినిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పురాతన వస్తువుల విభజనకు కొత్త కమిటీ

సాక్షి, అమరావతి: ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజనకు 8 మంది సభ్యులతో ప్రభుత్వం కొత్త కమిటీని నియమించింది. తెలంగాణ మ్యూజియంలో భద్రపరిచిన వస్తువుల్లో ఏపీకి రావాల్సిన పురాతన వస్తువులను లెక్క తేల్చేందుకు ఏపీ తరఫున కమిటీ పని చేయనుంది. ఏపీ క్రియేటివ్, కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి చైర్మన్‌గా, పురావస్తు–ప్రదర్శనశాల శాఖ డైరెక్టర్/కమిషనర్ కన్వీనర్ మెంబర్‌గా, హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ మాజీ ప్రొఫెసర్ వకుళాభరణం రామకృష్ణ, ఏపీ పురావస్తు శాఖ రిటైర్డ్ స్థపతి ఈమని శివనాగిరెడ్డి, ఏపీ పురావస్తు శాఖ ప్రస్తుత డీడీ, ఏపీ పురావస్తు శాఖ రిటైర్డ్ డీడీ కేశవ, రిటైర్డ్ ఏడీ వాసుదేవ చారి, ఆర్థికశాఖ జేడీ యోగిరెడ్డి మెంబర్లుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

డెంగీ మరణాల్లో ఏపీకి 4వ స్థానం

రెండేళ్లుగా మరణాలు..

రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన చంద్రబాబు ప్రభుత్వం

- ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడంపైనే ధ్యాస
- 2025 జనవరి నుంచి నవంబరు మధ్య 2,386 కేసులు
- గతేడాది రాష్ట్రంలో డెంగీకి ఇద్దరు, మలేరియాకు ముగ్గురు బలి
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీతో పేదలకు సకాలంలో వైద్యం
- వివరాలు వెల్లడించిన కేంద్ర ఆరోగ్య శాఖ

సాక్షి, అమరావతి : ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు ఉందన్నట్లుగా ఉంది రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం పనితీరు. దోమలపై డ్రోన్లతో యుద్ధం అంటూ మాటలు కోటలు దాటించిన కూటమి సర్కారు.. ఆచరణలో మాత్రం అభాసుపాలవుతోంది. కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌కు కట్టబెట్టడంపైనే ధ్యాస పెట్టిన ప్రభుత్వం.. ప్రజారోగ్య రక్షణపై మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. ఫలితంగా.. డెంగీ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణలో దారుణంగా విఫలమవుతోంది. వ్యాధుల బారినపడి బాధితులు మరణిస్తుంటే విషయం బయటకు పొక్కకుండా చూసుకునే పనిలో పడింది తప్ప వాటి నియంత్రణ చర్యలపై ఏమాత్రం దృష్టిసారించడంలేదు. దీంతో.. డెంగీ మరణాల్లో దేశంలోనే ఏపీ నాలుగో స్థానం దక్కించుకుంది. ఈ బండారాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ బట్టబయలు చేసింది. ఈ వివరాల ప్రకారం.. 2025 జనవరి నుంచి నవంబరు మధ్య ఏపీలో 2,386 కేసులు నమోదు కాగా.. ఐదు మరణాలు సంభవించినట్లు వెల్లడించింది. 49 మరణాలతో కేరళ తొలి స్థానంలో, మహారాష్ట్ర (13), తమిళనాడు (12) రెండు, మూడుస్థానాల్లో ఉన్నాయి. 2025 జనవరి నుంచి నవంబరు మధ్య దేశవ్యాప్తంగా 1.13 లక్షల పాజిటివ్ కేసులు, 94 మరణాలు నమోదైనట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది.

రూ.25 వేలు ఖర్చయింది..

రెండు నెలల కిందట వైరల్ జ్వరం రావడంతో నగరంలోని ప్రైవేట్ ల్యాబ్‌లో పరీక్ష చేయించగా డెంగీ అని తేలింది. దీంతో.. వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రికి వెళ్తే ఉచిత వైద్యం కుదరదన్నారు. గత్యంతరంలేక బిల్లు చెల్లిస్తానని చెప్పి అడ్మిట్ అయ్యాను. చివరికి రూ.25 వేల ఖర్చయింది. డబ్బు కోసం బంధువుల దగ్గర అప్పుచేయాల్సి వచ్చింది.

– అప్పారావు, విజయవాడ

అయితే, రాష్ట్ర ఆరోగ్య శాఖ వివరాల ప్రకారం.. 2023లో రాష్ట్రంలో డెంగీ మరణాలు నమోదు కాలేదు. మలేరియా, జపనీస్ ఎన్సెఫాలిటిస్ (జేఈ) వైరస్ మరణాలు కూడా 2023లో ఒక్కటంటే ఒక్కటీ నమోదుకాలేదు. కానీ, 2025 జనవరి నుంచి సెప్టెంబరు వరకు.. ఈ వ్యాధులతో పలువురు చనిపోయారు.

- అల్లూరి సీతారామరాజు జిల్లాలో ముగ్గురు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళంలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం ఐదుగురు మలేరియా బారినపడి మరణించారు.
- గతేడాది శ్రీకాకుళం, అల్లూరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు.
- ఇక డెంగీతో ఈ ఏడాది నవంబరు నాటికి ఐదుగురు మరణించారు. మృతులు కర్నూలు, అన్నమయ్య, బాపట్ల, ఇతర జిల్లాల వారు.
- గతేడాది కూడా ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో ఇద్దరు డెంగీ బారినపడి మృత్యువాతపడ్డారు.
- 2024లో జేఈ వైరస్ బారినపడిన ఇద్దరు మరణించారు.
- ఇదే ఏడాది కలరా బారినపడి ఏడుగురు మరణించారు.

చికిత్సల కోసం అప్పులు..

వ్యాధుల వ్యాప్తి నియంత్రణలోనే కాక, బాధితులకు ఉచిత సేవల కల్పనలోనూ చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కిడ్నీ, గుండె సంబంధిత, క్యాన్సర్ వంటి పెద్ద జబ్బులతో పాటు సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి కూడా ఆరోగ్యశ్రీ పథకం అమలుచేసింది. కొన్నేళ్లుగా రాష్ట్రంలో వైరల్ జ్వరాల బారినపడిన వారిలో ప్లేట్‌లెట్స్ తగ్గుదల సమస్య తలెత్తుతోంది. ఈ క్రమంలో.. ఎలిసా నిర్ధారణ పరీక్షతో సంబంధంలేకుండా వైరల్ జ్వరంతో బాధపడుతూ ర్యాపిడ్ కిట్‌లో పాజిటివ్ ఉండి, ప్లేట్‌లెట్ తగ్గుదల సమస్య ఉన్న వారికి ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా డెంగీ చికిత్స అందించే విధానాన్ని వైఎస్ జగన్ హయాంలో అమలుచేశారు. అయితే, చంద్రబాబు గద్దెనెక్కాక ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడంతో డెంగీ, మలేరియా తదితర వ్యాధులతో పాటు, గుండె, కిడ్నీ బాధితులకు సైతం ఉచిత వైద్యసేవలు అందడంలేదు. డెంగీ, వైరల్ జ్వరాల చికిత్సలకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకూ ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో.. ఆరోగ్యశ్రీ వర్తించక వైద్యం కోసం అప్పులుచేయాల్సి వస్తోందని పేద, మధ్యతరగతి కుటుంబాల వారు గగ్గోలు పెడుతున్నారు.

మహిళల రక్షణను గాలికొదిలేసిన చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మహిళలకు పథకాలను ఆశ చూపి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. వాటిని నెరవేర్చకుండా మోసం చేయడమే కాకుండా, మహిళలకు రక్షణ అన్నదే లేకుండా చేశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చెప్పారు. కూటమి నేతల బాధితులకు వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్ అండగా నిలబడ్డారని, కొత్త సంవత్సరంలోనూ మహిళలకు ఆ భరోసా ఇస్తామని తెలిపారు. కళ్యాణి బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'మహిళల్ని కోటీశ్వరుల్ని, పారిశ్రామికవేత్తల్ని చేస్తాం, ఇంట్లో ఉంటే చాలు రూ.లక్ష వచ్చేలా చేస్తాం అంటూ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక దగా చేశారు. రాష్ట్రంలోని మహిళలు, బాలికలకు అఘాయిత్యాలు, ఆర్తనాదాలే మిగిలాయి. మహిళలు, బాలికలపై నిత్యం నేరాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని కలెక్టర్ల సదస్సులో స్వయంగా సీఎం చంద్రబాబే అంగీకరించారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌కు ఫోన్ చేస్తే 3 నుంచి 5 నిమిషాల్లో పోలీసులు బాధితులకు రక్షణ ఇచ్చేవారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలను నివారించేందుకు దిశ యాప్ తెచ్చి, 18 దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశారు. అందుకే వైఎస్ జగన్ హయాంలో రాష్ట్ర పోలీసు వ్యవస్థకు 85 అవార్డులు వచ్చి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. పోలీసు వ్యవస్థ ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో పూర్తిగా దిగజారింది. చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగంలో పోలీసు వ్యవస్థను దిగజార్చి.. విపక్షాలు, ప్రశ్నించిన ప్రజలపై అక్రమ కేసులు పెట్టడానికే వినియోగిస్తున్నారు. ప్రజల భద్రత, అభివృద్ధి, సంక్షేమం ఏ కోశానా లేకపోగా, పాలకులే ప్రజల్ని భక్షిస్తున్నారు. రాష్ట్రాన్ని మద్యం, గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా మార్చేశారు.' అని కళ్యాణి ధ్వజమెత్తారు. హాస్టళ్లలో పిల్లలు చనిపోతున్నా, రోగాల బారిన పడుతున్నా పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతిపక్ష నేత మీద వెకిలి చేష్టలు... ఇది సంస్కారమా?

'సింహాచలం పుణ్యక్షేత్రంలో పులిహోర ప్రసాదంలో నత్త వచ్చిందని అడిగితే ఆ భక్తుల పైనే నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారు. తప్పులు జరిగితే సరిదిద్దుకోకుండా ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారు. జల్సా సినిమా రీరిలీజ్ ఫంక్షన్లో టీడీపీ, జనసేన కార్యకర్తలు జగనన్న, అల్లు అర్జున్ ఫొటోలు మాస్కులుగా పెట్టుకుని వెకిలి చేష్టలతో అసహ్యంగా ప్రవర్తించడం బాధాకరం. ఇది సంస్కారమా? నీతులు బోధించే వీళ్ల నాయకులు.. వెకిలి చేష్టలు చేసిన వారి కార్యకర్తలపై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలి' అని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

యాప్ పేరుతో వేధించడం సరికాదు

- వాట్సాప్ గవర్నెన్స్ ఫెయిలైతే ఆ నెపం సచివాలయాల ఉద్యోగులపై నెడితే ఎలా?
- వైఎస్సార్‌సీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: మనమిత్ర యాప్ పేరుతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ సేవలను 68 శాతం మంది ప్రజలు ఉపయోగించడం లేదని ప్రభుత్వ సర్వేలో వెల్లడైందని వైఎస్సార్‌సీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ బాగుందని ప్రజలు ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని చెప్పారు. ఇంటి గడపవద్దే అన్ని ప్రభుత్వ సేవలందించిన వలంటీర్లను తొలగించి, ఆ స్థానంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి ప్రజలపై బలవంతంగా రుద్దాలని కూటమి ప్రభుత్వం చూసిందని తెలిపారు. అనేక కారణాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మనమిత్ర యాప్‌ను ఉపయోగించకపోవడంతో వాట్సాప్ గవర్నెన్స్‌లో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా యాప్ రూపొందించకుండా వాట్సాప్ గవర్నెన్స్ ఫెయిలైందన్న కోపాన్ని సచివాలయ ఉద్యోగులపై చూపడం సరికాదన్నారు. ఫెయిల్యూర్ నెపాన్ని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై నెట్టి 27,280 మంది నుంచి వివరణ కోరడం హేయమని పేర్కొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా కార్మిక శక్తిపై నిరంకుశత్వం

ఐక్య పోరాటంతోనే కార్మిక హక్కుల పరిరక్షణ సాధ్యం

- డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి పంబిస్ కీస్ట్రిస్

పంబిస్ కీస్ట్రిస్‌ను సత్కరిస్తున్న సీఐటీయూ అఖిలభారత అధ్యక్షురాలు హేమలత

ఎంవీపీ కాలనీ: ప్రపంచ వ్యాప్తంగా కార్మిక శక్తిపై నిరంకుశత్వం కొనసాగుతోందని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యూఎఫ్‌టీయూ, పారిస్) ప్రధాన కార్యదర్శి పంబిస్ కీస్ట్రిస్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రేడ్ యూనియన్ల ఐక్య పోరాటంతోనే కార్మిక హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 18వ అఖిల భారత మహాసభలు బుధవారం విశాఖలో ప్రారంభమయ్యాయి. ఈ నెల 4 వరకు సభలు జరగనుండగా తొలిరోజు దేశవ్యాప్తంగా ఉన్న సీఐటీయూ, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మికులను కట్టుబానిసలుగా మార్చేందుకు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చినట్లు ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాసే ఆ లేబర్ కోడ్స్‌ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే పోరాటంలో కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. తొలిరోజు సభలో నాలుగు తీర్మానాలను ఆమోదించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం, లేబర్ కోడ్స్ రద్దు, కార్మికుల ఉద్యమాలకు మద్దతు, కార్మిక శక్తి బలోపేతం, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక హక్కుల పరిరక్షణకు సమష్టి కృషి చేయాలని నిర్ణయించారు.

English has become almost a necessity for people to learn, if they are to enter a global workforce. Learning English really can change your life although it can be challenging. Learning English is crucial for success in today's globalized world. English proficiency can be a key factor in achieving your goals.

REVISED CURRICULUM AND EXAM FORMAT

Following the instructions from the government of AP, SCERT has progressed with curriculum change along with change in examination pattern. Now the language learning method has changed drastically with a different conceptualization. The state curriculum framework has defined the academic standards which cover reading comprehension, grammar, vocabulary and creative writing conceived as the syllabus is academic standards.

To score good marks in English exam follow the tips below:

1. Focus on creating a structured study plan
2. Actively engage with the material
3. Understand concepts rather than just memorizing
4. Practice mock tests
5. Identify and address your weak areas
6. Manage your time effectively
7. Maintain a dedicated study space
8. Minimize distractions.

In this connection studying the textbook thoroughly makes the students' achieve their target. It is also important to notice that the main objective is not only to pass in the examination but also to acquire skills which the students can use in their life. Since the examination is the target, students need to be meticulous in their preparation.

Students of class 10 should focus on their examination at this crucial stage. Most of the time rote learning and memorizing, which is often the case, prevent the students from thinking on their own way; they are not able to answer by applying their knowledge and experience. This entire process enhances pressure which may affect on their preparation.

We would like to bring a comprehensive plan for the benefit of the students in order to enhance their awareness on the new examination pattern. We shall brief the guidelines which are useful for the students to achieve their target.



We should understand that the public exam question paper is designed and prepared as per the academic standards . Keeping in view the weightage given to Section : A (Reading Comprehension) and Section : C (Creative Expression) which carry the same percentage of marks it is necessary to accelerate your preparation for the final examination. Rote learning and mechanical completion of syllabus may not give the students score maximum marks instead enhance your skills and abilities by following a perfect plan.

Alterations to study the plan and exam structure

Now let us have a glance at the new exam question paper pattern.

Academic Standards wise weightage

Academic Standard	Weightage	Marks
Reading Comprehension	30%	30
Grammar	20%	20
Vocabulary	20%	20
Creative Expression including conventions of writing	30%	30
Total	**100%**	**100**

Academic Standard	Syllabus
Reading Comprehension Q.1-5	All prose lessons in the textbook. (First Flight)
Q. 6-10	All poems in the reader. (First Flight)
Q. 11-15	All lessons from Supplementary Reader (Footprints without Feet.)
Q. 16 **Study Skills**	Comprehension based on data, pie-chart, bar chart or tree diagram (Unseen)
Q. 17	Unseen passage for jumbled sentences.
Grammar Q. 18 - 26	All Grammar topics given in the textbook and workbook. (Words and expressions)
Vocabulary Q. 27 - 34	Textual and based on prose lessons.
Creative Expression Q. 35 **Conversation**	From all prose lessons.
Q. 36 **Diary entry**	From all prose lessons.
Q. 37 **Letter Writing**	Textual theme based or independent of textual theme (both formal and informal)
Q. 38 **Script for speech**	All prose lessons in the textbook. / beyond the textbook based on contemporary issues (Ref: Speaking section in the reader)
Q. 39 **Description**	All Supplementary Reader lessons. (Footprints without feet)
Q. 40 **Information transfer**	Based on data (tables) Tree diagram Bar diagram Pie-Chart

Academic guidelines

Section A

- A comprehension passage from any prose lesson, a poem for comprehension in the textbook, a comprehension passage from any lesson in the supplementary reader, reading data arranged in a tabular form or a pie chart or a bar chart or a tree diagram, reading a story or an incident or any specific event and arranging the jumbled sentence in a meaningful order will be given under Reading Comprehension.
- To answer these questions, the students should know about the speaker or the narrator of the context for all the readings.The answers should be accurate and reflect the context of the readings. There is no need to write a complete sentence, while answering these questions on textual comprehension.The answers should be free from errors and should not be lengthy.

Section B(Grammar and Vocabulary)

- All the questions are taken from the textbook.They are contextually embedded.Students have to be thorough with all the grammar elements given under the grammar component of all the units as well as in the workbook.
- The questions under vocabulary are completely linked to the reading passages of all the units of the textbook.It includes synonyms, antonyms, right form of words, suffixes prefixes, spelling, writing sentences of your own etcetera. Thorough reading of all the passages helps to score good marks in this section.

Section C (CreativeExpression)

- This section carries 30 marks.There is an internal choice.The questions under this section are descriptive and creative to test students' proficiency in English. Students have to use expressions of personal reflections, thoughts and feelings.They have to use language appropriate to the context with well-formed sentences by proper sequencing of ideas and conventions of writing.
- There are no fixed answers to these questions. Hence students have to keep in mind the indicators of the discourses.
- To get good marks in the most valuable remaining days, we give a comprehensive material for all the units

Passages for comprehension

(Questions 1- 5): Read the following passage carefully.

1. His Mother had picked up a piece of the fish and was flying across to him with it. He leaned out eagerly. Tapping the rock with his feet, trying to get nearer to her as she flew across but when she was just opposite to him, she halted, her wings motionless, the piece of fish in her beak almost within reach of his beak, he waited a moment in surprise, wondering why she did not come nearer and then, maddened by hunger, he dived at the fish with a loud scream he fell outwards and downwards into space. Then a monstrous terror seized him and heart stood still. He could hear nothing but it only lasted a minute. The next moment he felt his wings spread outwards the wind rushed against this breast feathers, then under his stomach and against his wings. He could feel the tips of his wings cutting through the air. He was not falling head long now. He was soaring gradually downwards and outwards. He was no longer afraid. He just felt dizzy. The he flapped his wings once and he soared upwards (His First Flight)

Now, answer the following questions. **5 X 2 = 10M**

1. What did the seagull's mother do?
2. What surprised the young seagull?
3. What made the young seagull dive into the sky?
   A) hunger B) anger C) fear
4. The young seagulls why did the young seagull's heart stand still?
   A) The seagull fell into the water
   B) The seagull's mother maddened him
   C) The seagull was terrified to enter the space towards and downwards
5. What made the seagull fearless?
   A) The experience of flight into the sky
   B) The sight of the fish
   C) The encouragement of siblings

Answers:

1.The seagull's mother picked up a piece of fish and was flying across to the young seagull.
2.The young seagull was surprised because his mother came nearer to him with a piece of the fish but suddenly stopped flying across him and he couldn't reach the food.
3. A(hunger)
4. C (the seagull was terrified to enter the space outwards and downwards)
5. A (theexperience of the flight into the sky)

2. So, in order not to shake the writer's faith in God, the postmaster came up with an idea: answer the letter. But when he opened it, it was evident that to answer it he needed something more than goodwill, ink and paper. But he stuck to his resolution: he asked for money from his employees, he himself gave part of his salary, and several friends of his were obliged to give something 'for an act of charity.' It was impossible for him to gather together the hundred pesos, so he was able to send the farmer only a little more than half. He put the money in an envelope addressed to Lencho and with it a letter containing only a single word as a signature: God. (A Letter to God)

Now, answer the following questions. 5 x 2 = 10 M

1. The postmaster came up with an idea ……What was his idea?
2. How much money did Lencho ask from God?
3. Who read Lencho's letter?
   A) the postman B) the postmaster
4. To whomdidLencho write aletter?
   A) a friend B) God
   C) Lencho's wife D) the postmaster
5. The reply letter to Lencho was written by __________
   A) the postman B) thepostmaster C) God

Answers:

1.The postmaster's idea was to help Lencho.
2.Lencho asked for one hundred pesos from God.
3.(B) the postmaster
4.(B) God
5.(B) the postmaster

3. "The moon was coming up in the east, behind me, and stars were shining in the clear sky above me. There wasn't a cloud in the sky. I was happy to be alone high up above the sleeping countryside. I was flying my old Dakota aeroplane over France back to England. It was an easy flight."

Answer the following questions. 5 x 2 = 10 M

1. Where was the narrator flying to?
2. What was the weather like during the flight?
3. What type of aeroplane was the narrator flying?
   a) Boeing 747 b) Dakota
   c) Concorde d) Airbus A320
4. In which country was the narrator flying?
   a) England b) France
   c) Germany d) Spain
5. What time of the day was it during the flight?
   a) Morning b) Afternoon
   c) Evening d) Night

Answers:

1. The narrator was flying back to England.
2. The sky was clear with no clouds, and the stars were shining.
3. b) Dakota 4. b) France
5. d) Night

C. Bhagya Sekhar Reddy
SA, English
Govt. High School
Chandragiri, Tirupati Dt

Daily Quiz

1. **The distance between the pole and centre of curvature of a mirror is called**
   A) Focal length B) Diameter
   C) Radius of curvature D) Aperture
2. **Rear view mirrors in vehicles are**
   A) Plane B) Concave
   C) Convex D) Parabolic
3. **The focal length of a concave mirror is**
   A) Equal to radius
   B) Double the radius
   C) Half the radius
   D) One fourth of radius
4. **When the object is between focus and pole of a concave mirror, image is**
   A) Real and inverted
   B) Virtual and erect
   C) Real and diminished
   D) Virtual and diminished
5. **The mirror formula is**
   A) $1/f = v + u$
   B) $1/f = 1/u - 1/v$
   C) $1/f = 1/v + 1/u$ D) $f = u + v$

క్విజ్‌లు.. వినోదంతోపాటు మెదడుకు మంచి వ్యాయామాన్ని అందిస్తాయి. విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లోని అంశాలపై ఎంత అవగాహన ఉందో తెలుసుకోవడానికి క్విజ్‌లు సహాయపడుతాయి. కాబట్టి పదోతరగతి విద్యార్థుల కోసం సాక్షి 'టెన్త్‌క్లాస్ స్పెషల్'లో ప్రతిరోజూ క్విజ్‌ను అందించనుంది. మరెందుకు ఆలస్యం.. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సమాధానాలు రాయండి.

పింఛన్ కోసం బారులు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ చిట్టినగర్ కొండ ప్రాంతంలో పెన్షన్ కోసం రోడ్డుపైనే పడిగాపులు పడుతున్న లబ్ధిదారులు

ఇంటి పన్ను కడితేనే పింఛన్!

సామాజిక పింఛన్ లబ్ధిదారులకు చంద్రబాబు ప్రభుత్వం నూతన సంవత్సరం ప్రారంభంలోనే చుక్కలు చూపించింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో బుధవారం సామాజిక పింఛన్ల పంపిణీతోపాటు లబ్ధిదారులకు బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్), ఇంటి పన్నుల నోటీసులు అందజేశారు. నెల్లూరు నగరంలోని ఫత్తేఖాన్‌పేటలో వెల్ఫేర్ సెక్రటరీ పింఛన్లు ఇస్తుండగా, మీ ఇంటి నిర్మాణాన్ని క్రమబద్ధీకరించుకోవాలంటూ టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చారు. పొదలకూరు మండలంలోని వావింటపర్తి పంచాయతీ ఊసపల్లిలో ఇంటి పన్ను కడితేనే పింఛన్ ఇస్తామంటూ పంచాయతీ కార్యదర్శి మెలిక పెట్టారు. లేదంటే వడ్డీ పడుతుందని, పింఛన్ రాదంటూ బెదిరించారు. ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేయాల్సి ఉండగా, అందరినీ ఒక చోటకు రప్పించారు. గ్రామంలో 57 మంది లబ్ధిదారులు ఉండగా 90 శాతం మందికి ఇంటి పన్ను మినహాయించుకుని పింఛన్ ఇచ్చారని లబ్ధిదారులు వాపోయారు. వచ్చే నెల కడతామని చెప్పినా పంచాయతీ సిబ్బంది వినిపించుకోలేదని తెలిపారు. **-సాక్షి ప్రతినిధి, నెల్లూరు**

పింఛన్లు ఎందుకు తొలగించారు?

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు చేదు అనుభవం ఎదురైంది. బుధవారం అనంతపురం గ్రామంలో పింఛన్ల పంపిణీకి హాజరైన ఆయన్ను ప్రజలు వివిధ సమస్యలపై నిలదీశారు. అర్హత ఉన్నా తమ పింఛన్లను తొలగించారని పలువురు లబ్ధిదారులు నిలదీయడంతో ఎమ్మెల్యే కంగుతిన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛన్ వచ్చేదని, ఇప్పుడు ఎందుకివ్వడం లేదంటూ ఓ వృద్ధురాలు ఎమ్మెల్యేను నిలదీయడంతో ఎమ్మెల్యే తన పర్సులో నుంచి కొంత నగదు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఓ మానసిక దివ్యాంగురాలు (అంధురాలు) తన పింఛను తీసేశారంటూ ఎమ్మెల్యే వద్ద వాపోయింది. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. **- కళ్యాణదుర్గం**

వచ్చే ఏడాదికి 'వెలిగొండ' పూర్తి

2027లో పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం

జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

సాక్షి, అమరావతి : వెలిగొండ ప్రాజెక్టును 2026 సీజన్ మొదలయ్యే నాటికి పూర్తిచేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో బుధవారం సాగునీటి ప్రాజెక్టులపై ఆ శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహ మూర్తిలతో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి మొదటి వారంలో సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించి రూ.456 కోట్లతో చేపట్టనున్న ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులను ప్రారంభిస్తారన్నారు. 2027 గోదావరి పుష్కరాలు నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే దిశగా పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2026లో అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలిస్తామన్నారు. 2019–24 మధ్య పోలవరానికి కేంద్రం రీయింబర్స్ చేసిన రూ.3,000 కోట్లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లించిందని మంత్రి నిమ్మల ఆరోపించారు.

నిధుల మళ్లింపు అంటే అడ్వాన్సును మళ్లించడం నిమ్మలా!?

విభజన చట్టం ప్రకారం పోలవరాన్ని వంద శాతం వ్యయంతో నిర్మించి, ఏపీకి అప్పగించాల్సిన బాధ్యత కేంద్రానిదే. కానీ, కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలంటూ 2014, జూన్ నుంచి 2016 సెప్టెంబరు వరకూ కేంద్రాన్ని నాటి సీఎం చంద్రబాబు ఒత్తిడి తెచ్చారు. ప్రత్యేక హోదాను కూడా తాకట్టు పెట్టేందుకు సిద్ధమవడంతో 2016, సెప్టెంబరు 7న పోలవరం నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి కేంద్రం అప్పగించింది. 2010–11 నాటి పరిమాణాల ప్రకారం 2013–14 ధరలతో నీటిపారుదల విభాగానికి అయ్యే వ్యయాన్ని మాత్రమే ఇస్తామని కేంద్రం పెట్టిన షరతుకు కూడా చంద్రబాబు అంగీకరించారు. ప్రాజెక్టు పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నుంచి తొలుత ఖర్చు చేస్తే.. ఆ తర్వాత రీయింబర్స్ చేస్తామని కేంద్రం విధించిన షరతుకు సైతం చంద్రబాబు తలొగ్గారు. అంటే.. కేంద్రం రీయింబర్స్ చేసే నిధులు రాష్ట్ర ఖజానా నుంచి ఖర్చు చేసినవే. రాష్ట్ర ఖజానాలోని నిధులను ప్రభుత్వం ప్రాధాన్యత పనులకు ఖర్చుచేస్తుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అదే చేసింది. నిధులను మళ్లించలేదు. రాష్ట్రం ఖర్చు చేసిన నిధులనే కేంద్రం తిరిగి ఇచ్చింది. కానీ, మంత్రి నిమ్మల మాత్రం తనకు అలవాటైన రీతిలో అలవోకగా అబద్ధాలు వల్లె వేశారు. పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేయడానికి అడ్వాన్సుగా నిధులిచ్చి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడాలని 2019 నుంచి నాటి సీఎం వైఎస్ జగన్ కోరుతూ వచ్చారు. 2023, జూన్ 5న ఆ ప్రతిపాదనకు కేంద్రం అంగీకరించింది. ఆ ప్రకారమే 2024–25లో రెండు విడతలుగా రాష్ట్రానికి రూ.5,052.71 కోట్లు విడుదల చేసింది. వాటిని ఎస్‌ఎన్‌ఏ (సింగిల్ నోడల్ ఏజెన్సీ) ఖాతాలో జమచేసి.. పోలవరం ప్రాజెక్టు పనులకే వ్యయంచేయాలని కేంద్రం షరతు పెట్టింది. కానీ, ఆ నిధులను చంద్రబాబు సర్కారు ఇతర అవసరాలకు మళ్లించింది. అడ్వాన్సుగా ఇచ్చిన నిధులను ఎలా మళ్లిస్తారంటూ పీపీఏ అధికారులు, కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి, సాక్షాత్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ పదేపదే ఆగ్రహం వ్యక్తంచేయడంతో పలు విడతలుగా ఇప్పటివరకూ రూ.4,352.71 కోట్లను ఎస్‌ఎన్‌ఏ ఖాతాలో ప్రభుత్వం జమచేసి ఖర్చుపెట్టింది. ఇప్పటికీ అడ్వాన్సుగా ఇచ్చిన నిధుల్లో రూ.700 కోట్లను ఇతర అవసరాలకు మళ్లించేసింది. నిధులను సద్వినియోగం చేసుకోకుండా ఇతర అవసరాలకు మళ్లించడంవల్లే 2025–26 బడ్జెట్‌లో పోలవరానికి రూ.5,936 కోట్లను కేంద్రం కేటాయించినా.. ఇప్పటికీ ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్నది వాస్తవం కాదా మంత్రివర్యా!?

దుర్గగుడిలో విద్యుత్ నిలిపివేతపై విచారణ

విద్యుత్ సంస్థల డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణలో సీఎస్ విజయానంద్

సాక్షి, అమరావతి: విజయవాడ కనకదుర్గ గుడిలో విద్యుత్ సరఫరా నిలిపివేత ఘటనపై విచారణ జరుపుతున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు, నెడ్‌క్యాప్, ఏపీ సోలార్ కార్పొరేషన్, విద్యుత్ భద్రత వంటి సంస్థలు వేర్వేరుగా రూపొందించిన 2026 సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా అకారణంగా కరెంటు ఆగినట్టు ఫిర్యాదులు రాకూడదని చెప్పారు. వచ్చే ఏడాది యూనిట్ ధర రూ.4.60 ఉండేలా, 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధర రూ.4కు చేర్చేలక్ష్యంతో ప్రణాళికలు అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ ఎం.కమలాకర్‌బాబు, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ తోలేటి, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ వి.విజయలక్ష్మి, ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయిప్రవీణ్‌చంద్, విద్యుత్‌సంస్థల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పులిహోరలో నత్త వచ్చిందన్న వారిపై ఫిర్యాదు

అది నత్తకాదు.. దాని స్వరూపం అలా ఉండదని సమర్థింపు

ఇది కావాలనే చేశారంటూ దేవస్థానం అధికారుల ఫిర్యాదు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి పులిహోర ప్రసాదంలో నత్త వచ్చిందని గత నెల 29 న ఇద్దరుభక్తులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై విచారణ జరపాలని దేవస్థానం ప్రసాదాల సెక్షన్ ఏఈవో రమణమూర్తి గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి మీడియాతో మాట్లాడుతూ పులిహోరలో నత్త ఉందని ప్రచారం చేసిన ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. భక్తులు కౌంటర్‌లో పులిహోర కొనుగోలుచేసి బయటకు వెళ్లి కొంతసేపటి తర్వాత నత్త ఉందని తిరిగి కౌంటర్ వద్దకు వెళ్లి చూపించారన్నారు. ఇది కావాలనే క్రియేట్ చేసిన విషయంగా భావిస్తున్నామన్నారు. పులిహోరలో పడిన నత్త స్వరూపం ఆ విధంగా ఉండదని.. అది నత్తకాదని తెలిపారు. పులిహోర ప్రసాదానికి వినియోగించే ముడి సరుకులను మూడుదశల్లో శుభ్రం చేస్తామని చెప్పారు.

ప్రసాదంలో నత్త వచ్చిందన్న భక్తులపైనే కేసులా!

వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు నిలదీత

చంద్రబాబు పాలనలో ఆలయాల్లో వరుస అపచారాలు: లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని

ఆలయాలు, భక్తులపైనా రెడ్‌బుక్ రాజ్యాంగం: నాగార్జున యాదవ్

సాక్షి, అమరావతి/విశాఖపట్నం: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి పులిహోర ప్రసాదంలో నత్త రావడంపై ప్రశ్నించిన భక్తులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అత్యంత దారుణమని వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మండిపడ్డారు. బుధవారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రసాదం అపవిత్రమైన ఘటనపై ప్రశ్నించడమే తప్పు అయినట్టు భక్తులను తప్పుడు కేసులతో భయపెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. పైగా ఫిర్యాదు చేసిన వారిపైనే కేసు పెట్టడమనేది రాష్ట్రంలో తప్ప ఎక్కడా లేదన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ పక్కన పెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి అమాయకమైన భక్తులపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. ఆలయాలను రాజకీయాలకు వేదిక చేయడంతో ఈ దుస్థితి దాపురించిందన్నారు. భక్తితో కళ్లకు అద్దుకుని ప్రసాదం తినే భక్తులు, ఇక నుంచి ఆ ప్రసాదాన్ని మొత్తం జాగ్రత్తగా చూసి కానీ తినలేని పరిస్థితి రావడం అత్యంత బాధాకరమని అన్నారు. 'మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరికంలో ఉన్నామా? తప్పు చేసిన వారిని వదిలేసి భక్తులపై కేసులు పెట్టడం ఏంటి. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. తిరుపతి లడ్డూపై చంద్రబాబు సర్కార్ అసత్య ప్రచారం చేస్తే.. అప్పుడు సనాతని అని చెప్పుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సింహాచలం ప్రసాదంలో నత్త వచ్చి అపచారం జరిగితే ఎందుకు మౌనంగా ఉన్నారు? భక్తుడిపై అక్రమ కేసు పెట్టి ఈ ప్రభుత్వం వేధిస్తుంటే ఎందుకు స్పందించడం లేదు? కూటమి అధికారం చేపట్టినప్పటి నుంచి ఆలయాల్లో అపచారాలు, తొక్కిసలాటలు జరిగి సామాన్యులు మరణించిన ఘటనలు చూస్తే.. ఆలయాల పట్ల ఈ ప్రభుత్వం ఎంత అశ్రద్ధగా ఉందో తెలుస్తోంది. ప్రభుత్వ అసమర్థత వల్లే గతంలో చందనోత్సవం రోజున ఏడుగురు భక్తులు మరణించారు. దుర్గమ్మ గుడిలో పవర్ కట్ అంటేనే ప్రస్తుతం ఎంత అసమర్థ పాలన నడుస్తోందో అర్థమవుతోంది. తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారం చేసిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పై ఎలాంటి కేసులు పెట్టాలి' అని కేకే రాజు నిలదీశారు.

వరుస అపచారాలు జరుగుతున్నా పట్టించుకోరా?

చంద్రబాబు పాలనలో ఆలయాల్లో వరుసగా అపచారాలు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. సింహాచలం క్షేత్రంలో పులిహోర ప్రసాదంలో నత్త రావడంతో భక్తులు అధికారుల దృష్టికి తీసుకెళితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. దీనిపై ఫిర్యాదు చేయగా.. వారిపైనే పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ఆలయాలు, భక్తుల మీద కూడా ప్రయోగిస్తున్నారా అని నిలదీశారు. జరిగిన తప్పును సరిచేసుకోకుండా భక్తులపైనే కేసు పెట్టడం పైశాచికం అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దేవుళ్లు, భక్తులపైనా రెడ్‌బుక్ రాజ్యాంగమేనా?



రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని హిందూ దేవుళ్లు, ఆలయాలకు వచ్చే భక్తులపైనా అమలు చేస్తూ టీడీపీ కూటమి ప్రభుత్వం వేధిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వై.నాగార్జున యాదవ్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి నాయకులు హిందూ దేవుళ్లను, ఆలయాలను రాజకీయాలకు వేదిక చేసుకోవడం దుర్మార్గమన్నారు. సింహాచలం ప్రసాదంలో నత్త రావడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. ఇదేమని ఆలయ అధికారులను ప్రశ్నిస్తే ప్రసాదం ప్యాకెట్ లాక్కుని దిక్కున్న చోట చెప్పుకోమని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిపారు. అధికారుల తీరుపై నేరుగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ఫిర్యాదు చేసిన భక్తులపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వేధించడం దుర్మార్గమన్నారు.

క్లుప్తంగా...

డైట్స్‌లో 35 మంది లెక్చరర్ల నియామకం

సాక్షి, అమరావతి: జిల్లా విద్య, శిక్షణ సంస్థ (డైట్)ల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను పాఠశాల విద్యాశాఖ భర్తీ చేసింది. మొత్తం 35 పోస్టుల్లో అర్హత గల స్కూల్ అసిస్టెంట్లను ఫారిన్ సర్వీస్ కింద నియమించింది. ఏడాది కాలంపాటు వీరు ఈ పోస్టుల్లో కొనసాగుతారని విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాల్లో పేర్కొన్నారు.

పాఠశాలల విలీనం తగదు

సాక్షి, అమరావతి: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను విలీనం చేయడం తగదని, ఆ ఆలోచనను విరమించుకోవాలని షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్ల సుధాకర్, కాళింగిరి కుమార్ ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనం చేయడానికి ప్రతిపాదనలు కోరుతున్నారని, ఇలాంటి ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పాఠశాలను మూసివేయబోమని ఇచ్చిన హామీని తప్పడం సరికాదన్నారు.

3 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

మాట్లాడుతున్న గజల్ శ్రీనివాస్, పక్కన రామచంద్రరాజు

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4, 5వ తేదీల్లో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు–2026 గుంటూరు నగరంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన గుంటూరు భారతీయ విద్యాభవన్‌లో మీడియాతో మాట్లాడారు. 3న ఉదయం ఏటుకూరు హైవేలోని శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో ప్రపంచ తెలుగు మహాసభలను సుప్రీంకోర్టు సీనియర్ జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ప్రారంభిస్తారన్నారు. 4న తెలుగు వెలుగుల సభకు మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్, 5న ఆంధ్రమేవ జయతే సభకు సీఎం చంద్రబాబు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు హాజరవుతారన్నారు. అదే రోజు మన తెలుగు భాష–అమృత భాష సభలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సాయంత్రం ముగింపు కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ సీజే ఎన్వీ రమణ, మంత్రి లోకేశ్‌తో పాటు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటారని చెప్పారు.

ఐఐటీలకు బూస్ట్



ఏఐకి అనుగుణంగా కోర్సుల్లో నాణ్యత తీసుకురావాలి

సీట్లు, మౌలిక వసతులు పెంచాలంటున్న విద్యాసంస్థలు

కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు

సాక్షి, హైదరాబాద్: సీట్ల పెంపు, మౌలిక వసతుల కల్పన, కోర్సుల్లో నాణ్యత పెంపుతో దేశంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లను బలోపేతం చేయాలని ఆయా సంస్థలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. దేశవ్యాప్తంగా ఐఐటీలకు డిమాండ్ పెరుగుతోందని, అందువల్ల సీట్లు గణనీయంగా పెంచాలని విజ్ఞప్తి చేశాయి. 2026–27 విద్యా సంవత్సరంలోనే కనీసం 2 వేల సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దూసుకొస్తున్న నేపథ్యంలో దేశంలో ఎమర్జింగ్ కోర్సులకు ప్రాధాన్యత పెరిగిందని పేర్కొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐతో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కోర్సుల నాణ్యత పెంచాలని, లేబొరేటరీలను ఉన్నతీకరించాలని స్పష్టం చేశాయి. ఈ మేరకు మౌలిక వసతులు సైతం పెంచాలని ఐఐటీలు ఇటీవల కేంద్రానికి ప్రతిపాదించాయి. ఆయా అంశాలపై కేంద్రం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశాయి.

ఏఐకి అనుగుణంగా మెరుగులు

'దేశంలో ఏఐపై విస్తృత పరిశోధన జరుగుతోంది. డేటా కేంద్రాల పరిధి పెరుగుతోంది. అంతర్జాతీయ ఏఐ సంస్థలు ఐఐటీల వైపు ఙ్యాన్ని పరిశీలిస్తున్నాయి. ఏఐఎంఎల్, డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, ఇన్‌డెప్త్ ప్రాజెక్టు ఇంటర్న్‌షిప్‌పై దృష్టి పెడుతున్నాయి. ఏఐ, డేటాసైన్స్‌కు బలమైన పునాది వేసే ఇంటర్ డిసిప్లినరీ కోర్సుల అభివృద్ధి అవసరం పెరిగింది. ఈ మేరకు లేబొరేటరీలు ఏర్పాటు చేయడంతో పాటు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది..' అని ఐఐటీలు కేంద్రానికి తెలిపాయి. పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో కూడా ఎగ్జిక్యూటివ్ పీజీ డిప్లొమా ఇన్ ఏఐ, డేటాసైన్స్ లాంటి కోర్సులు పెంచాలని ఐఐటీ ముంబై సూచించింది. 120 గంటల హైబ్రిడ్ ఏఐ కోర్సులను అందించే దిశగా ఐఐటీ కాన్పూర్ ప్రణాళిక సిద్ధం చేసింది. కొన్నిచోట్ల ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో ముందుకెళ్లే ప్రతిపాదనలు కూడా ముందుకు తెచ్చాయి.

ప్రధాన సమస్యగా హాస్టళ్ల కొరత..

ఐఐటీల్లో ప్రస్తుతం హాస్టళ్ల కొరత ప్రధాన సమస్యగా మారింది. విద్యార్థుల సంఖ్య వేగంగా పెరగడం, వసతి సదుపాయాల విస్తరణ ఆ స్థాయిలో జరగకపోవడమే దీనికి మూలకారణం. గత పదేళ్ళుగా ఐఐటీల్లో అండర్ గ్రాడ్యుయేట్, పీజీ, పీహెచ్‌డీ సీట్లు భారీగా పెరిగాయి. 2008 తర్వాత ఏర్పడిన కొత్త ఐఐటీలకు ఇంకా క్యాంపస్‌ల నిర్మాణం పూర్తవ్వలేదు. ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్లకు కూడా వసతి అవసరమవుతోంది. హాస్టల్ ప్రాధాన్యత విద్యార్థులకే కాకుండా పరిశోధకులకు కూడా ఉండటం వల్ల ఒత్తిడి పెరుగుతోంది. నిధులు, భూసేకరణ, నిర్మాణ ఆలస్యాలు, కేంద్రం నిధుల విడుదలలో జాప్యం తదితరాలు కూడా కారణమవుతున్నాయి. ఐఐటీ విద్యార్థులు, ఫ్యాకల్టీకి క్యాంపస్ వెలుపల అద్దె గదులు తీసుకోవాల్సి రావడంతో ఖర్చు పెరుగుతోంది. బయట ఉండేవారి ప్రయాణ సమయం పెరగడం.. బోధన, చదువుపై ప్రభావం చూపుతోంది. మొదటి సంవత్సరం విద్యార్థులకు భద్రతపరమైన సౌకర్యాల సమస్య ఏర్పడుతోంది. టెక్నాలజీ అప్‌డేట్‌తో కూడుకున్న ఐఐటీ విద్యకు క్యాంపస్ హాస్టల్‌లోనే ఉండి చదువుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐఐటీల్లో 18,160 సీట్లు ఉన్నాయి. అయితే 12 వేల మందికి మాత్రమే ఐఐటీ ప్రాంగణాల్లో హాస్టల్ వసతి ఉండటం గమనార్హం. మిగతా విద్యార్థులను ప్రైవేటు వసతి గృహాల్లో ఉంచుతున్నారు.

ఆ కోర్సులకే డిమాండ్..

జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రస్తుతం 62,853 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 40 వేలకు పైగా కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లోనే ఉన్నాయి. గత నాలుగేళ్ళుగా ఏఐకి ప్రాధాన్యత పెరగడంతో కంప్యూటర్ కోర్సుల్లో సీట్లకు డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా పోస్టు–గ్రాడ్యుయేట్ కోర్సుల్లో డేటాసైన్స్, ఏఐఎంఎల్, ఎంబీడెడ్ సిస్టమ్స్, పవర్ సిస్టమ్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్‌కు డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా రాష్ట్రాల ఇంజనీరింగ్ కాలేజీలతో కలుపుకొని 16 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారు. అయితే వీరిలో స్కిల్డ్ ఉద్యోగాలు పొందుతున్న వారు 9 శాతమే ఉంటున్నారు. ఐఐటీల్లో విద్యాబోధన ప్రమాణాలు మెరుగ్గా ఉంటున్నాయి కాబట్టి ఇక్కడ చదివిన విద్యార్థుల్లో 78 శాతం ఉపాధి పొందుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే ఐఐటీలు, ఎన్ఐటీల్లో సీట్ల పెంపుపై కొన్నేళ్ళుగా కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్తున్నాయి. ఈ క్రమంలో ఏఐ ఆధారిత కొత్త కోర్సుల మేళవింపుపై కేంద్ర స్థాయిలో చర్చ జరుగుతోంది.

సీట్ల పెంపు ప్రతిపాదనలు ఇలా..

ఏఐ ఆధారిత కంప్యూటర్ కోర్సులను కోర్ సీఎస్ఈకి అనుసంధానం చేసి కనీసం 800 సీట్లు పెంచాలని ఐఐటీలు సూచిస్తున్నాయి. మరో 400 సీట్లు డేటాసైన్స్‌లో కోరుతున్నాయి. మరో 800 సీట్లు ఇతర కంప్యూటర్ ఎమర్జింగ్ కోర్సులను తీసుకొచ్చి పెంచాలని కోరుతున్నాయి. మరో వైపు జాతీయ ఇంజనీరింగ్ కాలేజీలు (ఎన్ఐటీలు), కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఇంజనీరింగ్ సంస్థల్లో (జీఎఫ్‌టీఐలు) మొత్తం 62 వేలకు పైగా సీట్లున్నాయి. వీటిల్లో సైబర్ సెక్యూరిటీ, ఏఐ, డేటాసైన్స్ కోర్సులతో కూడిన కంప్యూటర్ కోర్సులను రీ డిజైన్ చేయాలని ఐఐటీలు సూచిస్తున్నాయి.

ప్రజలు వద్దంటున్నా.. విగ్రహం పెడతారా?

ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- నాలుగు గంటల పాటు స్టేషన్‌లో నిర్బంధం
- స్టేషన్‌కు భారీగా చేరిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- రావులపాలెంలో తీవ్ర ఉద్రిక్తత

రావులపాలెం: ప్రజలు వద్దంటున్న ప్రాంతంలో విగ్రహం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిని బుధవారం రాత్రి రావులపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఆయనను స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ ఘటన పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. వివరాల్లోకి వెళితే టీడీపీ నాయకుడు ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఒక సామాజిక వర్గం నాయకులు స్థానిక ఎంకేఆర్ కల్యాణ మండపం సెంటర్‌లో ఒక విగ్రహం నెలకొల్పేందుకు మంగళవారం రాత్రి దిమ్మ నిర్మించారు. దీనికి స్థానికులు అభ్యంతరం తెలియజేస్తూ 100 కాల్ ద్వారా పోలీసులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి తదుపరి నిర్మాణ పనులు నిలిపివేయించారు. పోలీస్ పికెట్ కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం విగ్రహం నెలకొల్పడం తిరిగి ప్రారంభమైంది. దీనిని ప్రశ్నించేందుకు జగ్గిరెడ్డి అక్కడకు చేరుకున్నారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం నియోజకవర్గం అంతా వ్యాపించడంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు రావులపాలెం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్ బయట జగ్గిరెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు, పంచాయతీ అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రదేశంలో పోలీసుల మద్దతుతో విగ్రహం పెట్టడం ఏమిటని జగ్గిరెడ్డి ప్రశ్నించారు.

రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని హెచ్చరిస్తున్న డీఎస్పీ మురళీమోహన్

ఈ-పంట యాప్ ఆధునికీకరణ

సాక్షి, అమరావతి: ఈ–పంట యాప్‌ను ఆధునికీకరిస్తున్నట్టు వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ వెల్లడించారు. ఈ పంట నమోదు, యాప్ ఆధునికీకరణపై బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పంట ఉత్పత్తుల కొనుగోలు, సంక్షేమ పథకాల అమల్లో క్రియాశీలకంగా ఉండే ఈపంట నమోదులో గతకొంతకాలంగా సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఈపంట నమోదును మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా యాప్‌ను ఆధునికీకరిస్తున్నట్టు చెప్పారు. డిజిటల్ సెల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను తెలుసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బందికి ప్రతి వారం ఈ పంట నమోదు ప్రణాళిక షెడ్యూల్ తెలియజేస్తారన్నారు. ఈ పంట నమోదుతోపాటు సమాంతరంగా ఈకేవైసీ ధ్రువీకరణ చేయాలన్నారు. సమీక్షలో జాతీయ ఇన్ఫర్మేటిక్స్ కేంద్రం రాష్ట్ర ప్రధాన అధికారి సుభాష్, స్వాతి, సాగర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శివలింగం ధ్వంసం హిందూ ధర్మంపై దాడే

- రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఆగ్రహం
- హిందువుల మనోభావాల్ని దెబ్బతీస్తున్నారు: మల్లాది విష్ణు
- సంప్రోక్షణ చేయకుండా శివలింగాన్ని ఎలా ప్రతిష్ఠిస్తారు: చెల్లుబోయిన వేణు

రామచంద్రపురం రూరల్/రాజమహేంద్రవరం రూరల్ : ద్రాక్షారామంలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి రోజున కపాలేశ్వరస్వామి శివలింగం ధ్వంసం ఘటనను హిందూ ధర్మంపై దాడిగా చూడాలని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్ర బోస్ అన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, రామచంద్రపురం పార్టీ కో–ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ తదితరులతో కలసి శివలింగం ధ్వంసమైన ఆలయాన్ని బుధవారం సందర్శించారు. అనంతరం సుభాష్‌చంద్రబోస్ మీడియాతో మాట్లాడుతూ.. విగ్రహం ధ్వంసమైన అనంతరం అధికారులు చాలా జాగ్రత్తలు తీసుకుని విగ్రహ పునఃప్రతిష్ఠ చేపట్టాల్సింది పోయి హడావుడిగా చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అంతర్వేదిలో రథం దగ్ధమైనప్పుడు దేశమంతా ప్రచారం చేశారని, ఇప్పుడు ఇంత దారుణమైన ఘటన జరిగితే విషయం బయటకు రాకుండా హడావుడిగా రాత్రికి రాత్రే ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో విగ్రహ ప్రతిష్ఠ చేయడాన్ని తప్పుబట్టారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ.. రెడ్‌బుక్ మీద ఉన్న శ్రద్ధ టీడీపీ ప్రభుత్వానికి హిందూ దేవాలయాలపై లేదన్నారు. ప్రాచీన ఆలయంలో ఇంతటి దుర్ఘటన జరిగితే మెట్లు కడిగే సనాతని ఎక్కడున్నారని ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ నేతలకు ఘటన వివరాలు వెల్లడిస్తున్న ఆలయ అర్చకులు

సర్కారు నిర్లక్ష్యం శోచనీయం: మల్లాది విష్ణు

హిందూ ఆలయాల నిర్వహణలో చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం శోచనీయ స్థితిలో ఉందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్లాది విష్ణు మండిపడ్డారు. భారతదేశంలోనే గుర్తింపు పొందిన ద్రాక్షారామంలో జరిగిన ఈ ఘటన దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత హిందూ సమాజానికి విఘాతం కలుగుతోందన్నారు. ఘటనలపై వైఎస్సార్‌సీపీ, హిందూ సంఘాలు ఆందోళనలు చేస్తున్నా చంద్రబాబుకు చీమ కుట్టినట్లు లేదని, దేవుడంటే భయమూ భక్తీ లేవన్నారు. ప్రాచీన ఆలయంలో శివలింగాన్ని ముక్కలు చేయ డం అంటే అది ప్రభుత్వం అసమర్థత అన్నారు. పండితులతో కనీస సంప్రదింపులు లేకుండా జరిగిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి ఆగమేఘాలపై మరో శివలింగాన్ని ప్రతిష్ఠించడం తప్పు అని అన్నారు.

మూఢంలో శివలింగాన్ని ఎలా ప్రతిష్ఠిస్తారు

హిందువులు పరమ పవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి నాడు ద్రాక్షారామంలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో ముక్కంటికి తీవ్ర అపచారం జరిగిందని వైఎస్సార్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. బుధవారం బొమ్మూరులోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. శృంగేరి పీఠాధిపతుల సలహాలతో నడుస్తున్న ఈ ఆలయంలో వారిని సంప్రదించకుండా మూఢంలో, ముహూర్త నిర్ణయం లేకుండా, సంప్రోక్షణ జరగకుండా అధికారులు హడావుడిగా శివలింగాన్ని ప్రతిష్ఠించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. చంద్రబాబు ఎప్పుడూ అధికారంలోకి వచ్చినా ఆలయాల్లో అపచారాలు, ఘోరాలు జరుగుతున్నాయన్నారు. వాటిని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంపై నెపం నెట్టేసి రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్నారని చెప్పారు. గతంలో విజయవాడ, గుంటూరు జిల్లా పరిధిలో 40కి పైగా ఆలయాలను కూల్చివేసిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. తిరుమల క్షేత్రంలో చినజీయర్‌స్వామి లక్ష దీపార్చన చేస్తే పారిశుద్ధ్య కార్మికులతో ఆ దీపాలను తుడిచేసిన పాపాత్ముడు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు సాక్షాత్తు దేవుడితో రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఆయన తీరు మార్చుకోకపోతే వేంకటేశ్వర స్వామి, భక్తుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

శివలింగాన్ని ధ్వంసం చేసింది టీడీపీ నేత సోదరుడే

అమలాపురం టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలోని శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో కోనేరు మెట్ల వద్ద ఉన్న శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. రామచంద్రాపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్ భీమేశ్వరస్వామి దేవస్థానం పూజారి సూరిబాబుపై కక్షతో ఆయనకు చెడ్డపేరు రావాలనే దురుద్దేశంతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడన్నారు. అమలాపురంలోని తన కార్యాలయంలో ఎస్పీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ శ్రీనివాస్ డిగ్రీ వరకు చదువుకున్నాడని, ప్రస్తుతం పాత ఇనుప సామాన్ల దుకాణం నిర్వహిస్తున్నాడని తెలిపారు. శ్రీనివాస్ వ్యక్తిగత సమస్యల నుంచి బయటపడడానికి పూజారి సూరిబాబుతో తన ఇంట్లో హోమం జరిపించాడన్నారు. అయినా ఫలితం లేకపోవడంతో వారిద్దరి మధ్య గొడవలు జరిగాయన్నారు. దీంతో పూజారి సూరిబాబుకు ఎలాగైనా నష్టం కలిగించాలనే ఉద్దేశంతో శ్రీనివాస్ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బైక్‌పై సుత్తి తీసుకువెళ్లి శివలింగాన్ని ధ్వంసం చేశాడని తెలిపారు. ఘటనపై ఐదు ప్రత్యేక పోలీసు బృందాలు గాలించి, 50 సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, నిందితుడు శ్రీనివాస్‌గా గుర్తించినట్లు చెప్పారు. అనంతరం అతడ్ని తోటపేటలోని ఇంటి వద్దే అరెస్ట్ చేశామన్నారు.

ఇది టీడీపీ నేత బాగోతం

నిందితుడు శ్రీనివాస్.. రామచంద్రాపురం మండలం తోటపేటకు చెందిన టీడీపీ నేత శీలం వీరభద్రరావుకు సోదరుడు. గత కార్తీక మాసంలో భీమేశ్వరాలయంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వేసిన కమిటీలో ఓ వ్యక్తి ఇప్పటికే వాడపల్లి పుణ్యక్షేత్రంలో హుండీల లెక్కింపులో చోరీకి పాల్పడి జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ ఘటనను ప్రజలు మరువక ముందే అదే అభివృద్ధి కమిటీలో సభ్యుడైన శీలం వీరభద్రరావును కూడా మంత్రే నియమించారు. అతని సోదరుడు శ్రీనివాస్ ఇంతటి అపచారానికి ఒడిగట్టడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ఘటన సంచలనంగా మారిన తరుణంలో నిందితుడి సోదరుడు శీలం వీరభద్రరావు వేయించిన పార్టీ ఫ్లెక్సీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

నిందితుడు శ్రీనివాస్ సోదరుడు టీడీపీ యూనిట్ కన్వీనర్ శీలం వీరభద్రరావు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

న్యూస్‌రీల్

కోర్టు భవన స్థలాన్ని పరిశీలించిన పల్నాడు కలెక్టర్

చిలకలూరిపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం కోర్టు భవన నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని స్థానిక అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో స్థల వివరాలు, భవిష్యత్ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొప్పూడి సమీపంలోని జాతీయ రహదారికి సంబంధించి ట్రంపెట్ జంక్షన్‌ను పరిశీలించారు. హైవే సర్వీసు రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. పురుషోత్తమపట్నం గ్రామస్తుల వినతి మేరకు గ్రామం నుంచి కోటప్పకొండ ప్రభలు వెళ్లేందుకు అనువుగా సర్వీసు రోడ్డు విస్తీర్ణం పెంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, తహసీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు పాల్గొన్నారు.

3న అమరేశ్వరునికి అన్నాభిషేకం

అమరావతి: అమరావతిలోని శ్రీబాల చాముండికా సమేత అమరేశ్వరునికి శనివారం వేకువ జామున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్ర అన్నాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రేఖ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ధనుర్మాసంలో స్వామివారి జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా దాతల సహకారంతో సుమారు రెండు క్వింటాళ్లకుపైగా బియ్యాన్ని వండి స్వామి వారికి అభిషేకం నిర్వహిస్తారన్నారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని, పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రతి ఎకరాకు సాగు నీరు

ప్రత్తిపాడు: గుంటూరు జిల్లా పెదనందిపాడు బ్రాంచి కెనాల్ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఇరిగేషన్ డీఈ మల్లికార్జున్ అన్నారు. పెదనందిపాడు బ్రాంచి కెనాల్‌పై బుధవారం డీసీ ప్రెసిడెంట్ కల్లూరి కుసుమతో కలిసి ఇరిగేషన్ అధికారులు పర్యటించారు. నాగార్జున సాగర్ కాలువ ద్వారా వస్తున్న సాగు నీటిని మల్లాయపాలెం మేజర్ 15వ నంబరు వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట సబ్ డివిజన్ ఇరిగేషన్ డీఈ మాట్లాడుతూ పీబీసీ పరిధిలో ఇటీవల అవసరమైన పనులు చేయించామని చెప్పారు. నాగార్జున సాగర్ డ్యామ్‌లో ఉన్న నీటి లభ్యతను అనుసరించి విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఈ కోరారు. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రామనామంతో శోభాయాత్ర

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని ప్రధాన రహదారిలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి కట్టమూరివారి వీధిలోని రామాలయం వరకు బుధవారం రాత్రి పూలమాలను రామ నామంతో శోభాయాత్రగా తీసుకువెళ్లి స్వామి వారికి సమర్పించారు. అయోధ్యలో బాలరామ ప్రాణప్రతిష్ట 2వ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్, నారాయణ సేన నగర సంకీర్తన సభ్యులు, ఇతర హిందూ బంధువులు కార్యక్రమం చేపట్టారు. నారాయణ సేన నగర సంకీర్తన కార్యనిర్వాహక సభ్యుడు అన్నం రమణ మాట్లాడుతూ అందరి కృషితో అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట జరుపుకొని రెండు సంవత్సరాల పూర్తయిందన్నారు. అనంతరం గాంధీ చౌక్‌లో ఉన్న వినాయక దేవాలయంలో శ్రీరామ చిత్రపటం ఉంచి పూజలు, భజనలు నిర్వహించారు. తర్వాత భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.

నూతన ఏడాది.. సంతోషాల వారధి

నూతన సంవత్సరం సందర్భంగా గుంటూరు నగరంలో పూలబొకేలు, గిఫ్టింగ్ ప్లాంట్స్, కేకుల విక్రయాలు ఊపందుకున్నాయి. ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులతో మహిళలు, యువతులు తీర్చిదిద్దారు. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకొంటూ బుధవారం అర్ధరాత్రి నుంచి యువత సందడి చేశారు.

స్టిక్కర్లు కొనుగోలు చేస్తున్న యువకులు

దుకాణంలో సిద్ధంగా కేకులు

విక్రయానికి పూల బొకేలు

ఆచార్యా.. అంతా అధ్వానమే

- ఇన్‌చార్జుల పాలనలో దిగజారిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
- ఎన్‌ఐఆర్‌ఎఫ్ ఓవరాల్ కేటగిరీలో 84, రాష్ట్ర వర్సిటీల్లో 24వ ర్యాంకు
- 145 మంది తొలగింపు.. కొత్తగా 40 మంది అయినవారి నియామకం
- నూతన వీసీని నియమించి రెండు నెలలు దాటినా బాధ్యతలు చేపట్టని వైనం
- పరీక్షల దగ్గర్నుంచి పాలనాపరమైన పనుల వరకు అంతులేని నిర్లక్ష్యం
- చంద్రబాబు సర్కారు హయాంలో తీవ్రంగా నష్టపోతున్న విద్యార్థులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నానాటికీ దిగజారుతోంది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అన్నివిధాలుగా వర్సిటీని నాశనం చేస్తున్నారు. విద్యార్థులకు చదువులు చెపాల్సిన చోట అయినవారిని ఇన్‌చార్జులుగా అందలం ఎక్కించి అడ్డగోలు పనులు చేస్తున్నారు. దీంతో ఎన్నో ఆశలతో చేరిన విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లడంతోపాటు వర్సిటీ ప్రతిష్ట నానాటికీ మసకబారుతోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

ఏఎన్‌యూ (పెదకాకాని): రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫేమ్ వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) అద్దం పడుతోంది. రాజధాని ప్రాంతంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పొందిన ర్యాంకులే విద్యావ్యవస్థపై పాలకుల నిర్లక్ష్యాన్ని చాటుతోంది. వర్సిటీలోని వివిధ విభాగాల్లో ప్రాథమిక స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకూ బోధన, పరిశోధన అంశాలలో మెరుగైన శిక్షణ, అడ్మినిస్ట్రేషన్ ఆధారంగా ర్యాంక్‌లను కేంద్రం కేటాయిస్తుంది. కొందరు ఇన్‌చార్జులు పాఠాలు చెప్పడం మాని ఆర్థిక వ్యవహారాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన విద్యాబోధన కుంటుపడింది. ఉమ్మడి గుంటూరుకే ప్రభుత్వ ఉన్నత విద్యాకేంద్రమైన విశ్వవిద్యాలయం ఇన్‌చార్జుల పాలనలో నానాటికీ దిగజారుతోంది. ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ట కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో ఇన్‌చార్జులతో జవాబుదారీతనం లోపిస్తున్నా పట్టించుకునే వారు లేరు. సాక్షాత్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గం మంగళగిరి, పొన్నూరు నియోజకవర్గాల్లో ఏఎన్‌యూ ఉంది. దాదాపు 17 నెలల నుంచి ఇదే తంతు కొనసాగుతున్నా దృష్టి సారించలేదు.

వీసిని నియమించినా..

రాష్ట్ర గవర్నర్ ఏఎన్‌యూకి నూతన వీసీగా ఆచార్య ఎస్‌వీ సత్యన్నారాయణరాజును అక్టోబరు 8న నియమించారు. నెలలు దాటినా ఇప్పటికీ బాధ్యతలు చేపట్టలేదు. త్వరలో బాధ్యతలు స్వీకరిస్తున్నారని, వీసీ రాకుండా పైరవీలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్సిటీ అభివృద్ధి పనులు, నిధులు, సాంకేతిక పరమైన అంశాలు.. ఇలా ఏ నిర్ణయం తీసుకోవాలన్నా తాము ఇన్‌చార్జులం మాత్రమే అని చెబుతూనే వారి సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రం కాంట్రాక్ట్, ఆనరరీ ప్రొఫెసర్, కాంట్రాక్ట్ ఉద్యోగ నియామకాలు చేస్తూనే ఉన్నారు. రిటైర్డ్ అయిన నాలుగేళ్ల తరువాత కూడా ఇదే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురికి ఉద్యోగాలు కట్టబెట్టారు. విశ్రాంత ఉద్యోగులను నియమించగా, దాదాపు వారందరూ ఒకే సామాజిక వర్గం కావడం విశేషం. లక్షల సంఖ్యలో నిరుద్యోగులు ఉన్నా పెన్షన్ తీసుకుంటున్న వారికి వేలల్లో వేతనాలు ఇచ్చి ఉద్యోగ నియమకాలు చేపట్టారు. లోటు బడ్జెట్ పేరుతో సుమారు 145 మందిని విధుల నుంచి తొలగించిన ఇన్‌చార్జులు... ఆపై తిరిగి 40 మందిని వారి సామాజిక వర్గం నుంచి వివిధ పదవుల్లో నియమించడం గమనార్హం. వర్సిటీలో జరుగుతున్న పీజీ పరీక్షల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. బాధ్యులపై చర్యలు మాత్రం శూన్యం.

17 నెలలుగా వారిదే ఆధిపత్యం...

15 మంది ఇన్‌చార్జ్‌లలో ఐదుగురు ఒకే సామాజిక వర్గం వారు. కీలక పోస్టులైన వీసీ, రెక్టార్‌లు కూడా వారే. 2024 జూలై నుంచి (రెక్టార్ మినహా) నేటి వరకు ఇన్‌చార్జుల పాలన కొనసాగుతోంది. తాత్కాలిక వీసీ తన సొంత విభాగంలోనే నిబంధనలకు విరుద్ధంగా బోధనేతర సిబ్బందిగా రిటైర్డ్ అయిన బొబ్బా బసవేశ్వరరావును కన్సాలిడేటెడ్ వేతనంతో అధ్యాపకుడిగా నియమించడంతో నాణ్యమైన బోధనకు ఆటంకం ఏర్పడింది. లెక్చరర్ అర్హత లేని వ్యక్తికి ఏకంగా గైడ్ షిప్ ఇవ్వడం పట్ల పలువురు ఆచార్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 150 మందికి పైగా కాంట్రాక్ట్, అతిథి అధ్యాపకులు ఉన్నారు. బోధనేతర సిబ్బందికి సైతం ఇంతకంటే మంచి అర్హతలు ఉన్నాయి. కానీ ఆయనకే ఈ అవకాశం ఇచ్చి కారు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం తాత్కాలిక వీసీకే చెల్లిందని విద్యావేత్తలు చర్చించుకుంటున్నారు. విజిలెన్స్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మేధావులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వర్సిటీకి నూతన వీసీ వచ్చేలా చూడాలని విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.

అడ్డగోలుగా మట్టి తవ్వకాలు

- పగలు అనుమతులు ఉన్నచోట మైనింగ్
- రాత్రి వేళ అనుమతులు లేని ప్రాంతంలో తవ్వకాలు
- రాజధానికి యథేచ్ఛగా భారీగా గ్రావెల్ తరలింపు
- ప్రైవేటు కాంట్రాక్టు కంపెనీ నిర్వాకం
- అర్ధరాత్రి గ్రామస్తులు అడ్డుకున్నా ఫలితం శూన్యం
- అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు

పచ్చ పార్టీ అండగా యథేచ్ఛగా అక్రమార్కుల దందా

రాత్రివేళ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం

లచ్చన్నగుడిపూడి (తాడికొండ): తాడికొండ మండలం లచ్చన్నగుడిపూడి గ్రామంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. పగలు అనుమతులు ఉన్న ప్రాంతం నుంచి అరకొరగా తరలిస్తున్న ఓ ప్రైవేటు నిర్మాణ కంపెనీ.. రాత్రి వేళ మాత్రం వందల సంఖ్యల లారీలతో అనుమతులు లేని ప్రాంతం నుంచి గ్రావెల్ తరలిస్తోంది. సర్వే నెంబర్ 111/బీ, బీ1, బీ3, బీ5, బీ6, బీ7, బీ8 లలో రాజధానిలో రోడ్లు వేస్తున్న ఓ నిర్మాణ కంపెనీకి చెందిన వ్యక్తికి

తరలిపోతున్న గ్రావెల్ లారీలు

గ్రావెల్‌కు అనుమతులు ఇచ్చారు. సర్వే నెంబర్ 113లో గతంలో అనుమతులకు మించి తవ్వకాలు జరిగాయి. ఆ క్వారీకి పక్కన భూమిని కొనుగోలు చేసి సాగుకు అనుకూలంగా లేని కారణంగా మట్టి తవ్వకానికి దరఖాస్తు చేశారు. రేయింబవళ్లు తవ్వకాలు సాగుతున్నాయి. నిబంధనల ప్రకారం 20 అడుగుల మేర తొలగించాలి. వందల అడుగుల లోతులో తవ్వేసి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రాజధాని పనుల నేపథ్యంలో గ్రావెల్‌కు భారీగా డిమాండ్ ఏర్పడింది. ఈ గ్రామంలో గ్రావెల్ పొలాలు ఎక్కువగా ఉండటంతో అక్రమార్కుల కన్ను పడింది. ఇటీవల మోతడక గ్రామంలో అసైన్డ్ భూమిలో 200 అడుగుల కుపైగా పొలాలను అక్రమంగా తవ్వి రూ. కోట్ల గ్రావెల్ తరలించేశారు. ఇప్పుడు లచ్చన్నగుడిపూడిలో పక్క పొలాలకు నష్టం జరిగేలా గ్రావెల్ తరలిస్తున్నారు. ఒకే వే బిల్లుతో అనేక లారీలను రాత్రివేళ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

అధికార పార్టీ అండతోనే..

అధికార పార్టీకి చెందిన షాడో వత్తాసుతోనే ఇదంతా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమదీ అధికార పార్టీ అయినా రాత్రివేళ అడ్డుకొని అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదున్నారు. పైగా దాడులకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కుర్రా శ్రీధర్‌పై టీడీపీ నాయకుడు దాడి చేసిన ఆధారాలతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైనా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, మూత్రపిండాలు దెబ్బతిని చాలామంది చనిపోవడంతోపాటు పలువురు డయాలసిస్ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ నాయకులే దాడి చేశారు

తవ్వకాలను అడ్డుకోవడంతో మోతడక గ్రామానికి చెందిన యడ్లపల్లి సాంబశివరావు అనే టీడీపీ నేత చంపేస్తానంటూ గుంటూరు వచ్చి దాడికి పాల్పడ్డాడు. ఈ ఆడియో, ఇతర ఆధారాలతో పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. టీడీపీ పెద్దల హస్తంతోనే తవ్వకాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టాలి.

– కుర్రా శ్రీధర్,
టీడీపీ నాయకుడు,
లచ్చన్నగుడిపూడి

ఫోన్ చేసినా అధికారులు రావట్లేదు

రాత్రివేళ అనుమతులు లేని ప్రాంతంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నపుడు లారీలు, జేసీబీలను అడ్డుకొని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫోన్ చేస్తే ఒక్కరూ రావడం లేదు. తర్వాత అసలు ఫోన్‌లే లిఫ్ట్ చేయడం లేదు. అధికార పార్టీకి వారమైనా మాపైనా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.

– అంబటి అచ్యుతరావు,
టీడీపీ నాయకుడు,
లచ్చన్నగుడిపూడి

5న పెదకాకాని ఎంపీపీ ఎన్నిక

పెదకాకాని: మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక జనవరి 5వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎంఎల్ నరసింహారావు బుధవారం తెలిపారు. పెదకాకాని మండలంలో మొత్తం 21 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా .. వారిలో 15 మంది వైఎస్సార్ సీపీ సభ్యులు విజయం సాధించారు. ఆరుగురు టీడీపీ సభ్యులు గెలుపొందారు. అప్పట్లో ఎంపీపీగా అనుమర్లపూడి ఎంపీటీసీ సభ్యుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎంపీపీ ఎన్నిక జరిగి నాలుగేళ్ల పూర్తి అయింది. వైఎస్సార్ సీపీకి చెందిన 9 మందిని టీడీపీ నాయకులు చేర్చుకుని నవంబరు 10వ తేదీన అవిశ్వాస తీర్మానం ద్వారా ఎంపీపీని పదవి నుంచి తప్పించారు.

12 నుంచి '108' ఉద్యోగుల సమ్మె

గుంటూరు మెడికల్: జిల్లాలో పనిచేస్తున్న 108 అంబులెన్సు సిబ్బంది జనవరి 12వ తేదీ నుంచి సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు తమ డిమాండ్‌లతో కూడిన సమ్మె నోటీసును గుంటూరు జిల్లా వైద్య అధికారులకు అందజేశారు. 5న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద నిరసన, 7న ముఖ్యమంత్రికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి మెయిల్స్ పంపడం, 10న విజయవాడలో రిలే నిరాహార దీక్ష నిర్వహించనున్నారు. ప్రభుత్వం, 108 నిర్వహణ బాధ్యతలు చూస్తున్న భవ్య మెడికల్ సర్వీసెస్ కంపెనీ స్పందించని పక్షంలో 12 నుంచి విధులు బహిష్కరిస్తామని ఉద్యోగ సంఘ నేతలు తెలిపారు.

బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న సయ్యద్ జియాఉద్దీన్

గుంటూరు లీగల్: జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమన్వయంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు లేని సమాజం నిర్మించడానికి వంద రోజుల అవగాహన సదస్సులో భాగంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించడం అందరి బాధ్యత అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ 'ఆషా' అనే కొత్త కార్యాచరణను రూపొందించిందని తెలిపారు. 18 ఏళ్లలోపు వారికి ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందన్నారు. ఆషా యూనిట్ కొత్త నిబంధలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. విజయ్ కుమార్, డెప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణ, ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు, మీడియేషన్ అడ్వకేట్ వసుమతి పూర్ణిమ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగుల దెబ్బకు చోరీలు

- తొలుత అప్పులు చేసి పందేలు
- తర్వాత ఇళ్లలో దొంగతనాలు
- అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

సీజ్ చేసిన బంగారం, వెండి నగలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : ఆన్‌లైన్ బెట్టింగుల దెబ్బకు చోరీల బాట పట్టిన అంతర్ రాష్ట్ర దొంగను కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం... కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన మర్రి శివగోపి ఇంట్లో ఇటీవల రూ.2.35 లక్షల విలువైన బంగారం చోరీ అయినట్లు కేసు నమోదైంది. తెనాలి డీఎస్పీ జనార్దన్ పర్యవేక్షణలో తెనాలి రూరల్ పీఎస్ సీఐ షేక్ నాయబ్‌రసూల్, కొల్లిపర ఎస్ఐ ఎన్సీ ప్రసాద్‌లు దర్యాప్తు వేగవంతం చేశారు. సీసీ ఫుటేజీలో బైక్‌పై వెళ్తూ ముఖానికి మాస్క్ ధరించిన యువకుడ్ని గమనించి, అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామ వాసి పెనుగొండ మల్లికార్జునరెడ్డి అలియాస్ మల్లిగా గుర్తించారని ఎస్పీ చెప్పారు. అరెస్టు చేసి అతడి నుంచి రూ.16 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, రూ.ఐదు వేల నగదు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గతంలో తెనాలి రూరల్ పీఎస్ పరిధిలో రెండు, మేడికొండూరు పీఎస్ పరిధిలో ఒకటి, తెలంగాణలోని హుజూర్‌నగర్, చింతకాని, అనంతగిరి పోలీస్‌స్టేషన్లల్లో మూడు చోరీ కేసులు అతడిపై ఉన్నాయని తెలిపారు. 2024లో బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన నిందితుడు అప్పులు చేశాడని, తర్వాత చోరీలు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చోరీలు చేస్తున్నట్లు వెల్లడించారు. తెనాలి డీఎస్పీ, తెనాలి రూరల్ పీఎస్ సీఐ, కొల్లిపర పీఎస్ ఎస్ఐతోపాటు ఏఎస్ఐ పోతురాజు, హెచ్‌సీ టి.రామకోటేశ్వరరావు, కానిస్టేబుళ్లు ఎం.కూర్మారావు, ఎన్.పోతురాజులను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు.

కొత్త సంకల్పాలు.. కొత్త విజయాలు..
సరికొత్త సంవత్సరానికి స్వాగతం...
సాక్షి
2026
Happy New Year

నిమ్మకాయల ధరలు

తెనాలి:తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1000, గరిష్ట ధర రూ.2200, మోడల్ ధర రూ.1400 వరకు పలికింది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ GD కానిస్టేబుల్ కోచింగ్ అర్హత: 10వ తరగతి 100% గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. చివరి తేది : 31-12-2025. సంప్ర॥ 93906 11350, 80744 82386

REAL ESTATE
■ జిల్లా కేంద్రం నరసరావుపేటలో బైపాస్ రోడ్డుకు దగ్గరగా ఇంటి స్థలాలు లభించును. ఫోన్ : 7386948543

■ నూతనసంవత్సర శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురంకాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDAఅప్రూవ్డ్‌ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మీ లతీష్ గౌడ్ సం॥ 9848988831

PLOT FOR SALE
■ గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామంలో 172 చ.గ.ల పడమర ఫేసింగ్ నివాస ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. 16లక్షలు. 6303031167, 89859 65594

■ గుంటూరు నుండి 8కి.మీ బుడంపాడు మెయిన్ రోడ్డు దగ్గర్లో వెంచర్స్, 40అ॥33అ. రోడ్లు, కరెంట్ సౌకర్యం.. స్పాట్ రిజిస్ట్రేషన్. గజం9వేలు,15వేలు మాత్రమే. 8317528192

SERVICES
■ జనరేటర్స్ కావలెను. 82.5 Kv కెపాసిటీ గల Kirloskar, Cummins, Ashok Leyland కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 9248711160, 9248733306

BUSINESS OFFER
■ వ్యాపార భాగస్వాములు కావాలి. తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. సంప్రదించండి: RSJ Inspection Service Ltd. సెల్ : 85959 24917.

CHANGE OF NAME
■ I,Seema Vashist, have changed my name to Seema Gundu and shall henceforth be known as Seema Gundu for all purposes.

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

■ బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. ✆ 87907 41166

WANTED
■ ఇంటిపని, ఆవులు, గేదెలు, డ్రైవింగ్, ఆర్గానిక్ వ్యవసాయం తెలిసిన వారు కావలెను. పాలు పితుకట & డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతము. 98481 32048

■ ప్రముఖ ఇంటి ఆహార వాణిజ్య సంస్థ హోమ్ థాలి Pvt. Ltd కు మంగళగిరి, తాడేపల్లి, ఖాజా, పరిసర ప్రాంతాలకు చెందినవారు మీ ఇంటి నుంచే మీ తీరిక వేళలో పార్ట్ టైమ్ లేదా ఫుల్ టైమ్ వంట చేయుటకు సంప్రదించండి. ఫోన్ : 9888562228, 9381982818

■ ఉద్యోగం చేస్తూనే అదనపు ఆదాయం కోసం చూస్తున్నారా? నిరుద్యోగులు, మహిళలు part-time or full time ఖాళీ సమయాల్లో పనిచేస్తూ డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? సంప్రదించండి. సెల్.85003 53577.

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM అనుభవం కలిగిన M/F నర్సింగ్ స్టాఫ్ కావలెను. రూమ్ సౌకర్యం, 10th, బాయ్స్ కావలెను. సంప్ర॥ 9963287870

■ గుంటూరు లక్ష్మీపురం నందు ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. గుంటూరు టూటౌన్ వారికి ప్రాధాన్యత. ✆ 8500808778

■ పల్నాడు జిల్లా మాచర్లలో గల మండాది, నాగార్జున సాగర్ దగ్గర పైపు లైన్ స్టాక్ యార్డ్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 13 వేలు, డ్యూటీ: 12 గంటలు. అర్హత: 10th to Inter, మిగతా వివరాలకు కొరకు సంప్రదించండి. సెల్ నెంబర్ : 96180 87999, 95817 76923.

■ Best Money Gold సంస్థ నందు పనిచేయుటకు డిజిటల్ మార్కెటింగ్, లాయర్, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ కావలెను. సెల్ : 6384002617

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక

చంద్రబాబు ప్రభుత్వంలో కొత్త పింఛన్లు కరువు

- వృద్ధులు, దివ్యాంగులు, పింఛన్ల కోసం ఎదురుచూపులు
- నూతన పింఛన్ల మంజూరు ఎప్పుడో తెలపాలని తెనాలి కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ కోటయ్య వినతి
- చర్చను అడ్డుకున్న టీడీపీ కౌన్సిలర్లు

వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లతో వాగ్వివాదం చేస్తున్న టీడీపీ కౌన్సిలర్లు

చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలిఅర్బన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న ఇప్పటివరకు ఒక్క నూతన పింఛన్లను ఇవ్వలేదు. కనీసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్ కూడా పనిచేయడం లేదు. కొత్త పింఛన్లు ఇప్పించమని వృద్ధులు, దివ్యాంగులు తమ వద్ద ఏకరువు పెడుతున్నారంటూ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ ఆవుల కోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని కౌన్సిల్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. పింఛన్లపై చర్చ జరుగుతుండగా టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి తమ ప్రభుత్వంలో నూతన పింఛన్లు ఇచ్చామని, గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో వైఎస్సార్ సీపీ, టీడీపీ కౌన్సిలర్ల మధ్య వాదోపవాదాలు ప్రారంభమవడంతో సమావేశం గందరగోళంగా మారింది. ఎవరు ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అందరిని శాంతిపచేసి ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలని సూచించారు. అయినా సమావేశం గందరగోళంగా మారడంతో ఐదు నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సమావేశం ప్రారంభం కాగానే వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు లేచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి దాని ప్రకారం నూతన పింఛన్లు ఆరు నెలలకు ఒకసారి మంజూరు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో భర్త చనిపోయితే భార్యకు పింఛన్లు ఇచ్చారని, మిగిలిన ఎటువంటి దివ్యాంగ, వృద్ధాప్య పింఛన్లు నూతనంగా మంజూరు చేయలేదని తెలిపారు. అనంతరం అజెండాలోని మొదటి అంశాన్ని చదవడం ప్రారంభించారు.

– కౌన్సిలర్లు మొగల్ అహ్మద్ బేగ్, తాడిబోయిన రామయ్యలు అధికారులను పట్టణంలోని పలు సమస్యలపై ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు, ఏసీపీ వాణిలు సమాధానమిచ్చారు. అదేవిధంగా వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, మట్లపూడి సంధ్యారాణి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, మల్లిబోయిన సువర్ణరేఖాదేవిలు మాట్లాడారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాధిక ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రైళ్ల రాకపోకల వేళల్లో మార్పులు

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్) : దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ మీదుగా ప్రయాణించే పలు రైళ్ళ రాకపోకల సమయాలను జనవరి 1వ తేదీ నుంచి మార్పులు చేసినట్లు పీఆర్‌ఓ వినయ్‌కాంత్ బుధవారం తెలిపారు. గుంటూరు–సికింద్రబాద్(12705)రైలు గుంటూరు స్టేషన్ నుంచి మధ్యాహ్నం 3.35 గంటలకు బయలు దేరుతుందని, గుంటూరు–కాచిగూడ(17251) రైలు సాయంత్రం 6.40 లకు, గుంటూరు–మాచర్ల(57305) రైలు ఉదయం 7.45 గంటలకు గుంటూరు స్టేషన్ నుంచి బయలు దేరుతాయని తెలిపారు. ఇంకా పలు రైలు వేళల్లో మార్పులు చేసినట్లు వివరించారు.

pnb పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ సంస్థ)
నూతన సంవత్సర శుభాకాంక్షలు..
2026
మా విలువైన ఖాతాదారులందరికీ ఈ 2026 వ సంవత్సరం ఆరోగ్యం, ఆనందం, సమృద్ధి నిండిన నూతన సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తున్నాం.
మీ ఆర్థిక అవసరాలకు నమ్మకమైన సేవలతో, భరోసా కలిగిన బ్యాంకింగ్‌తో మీతో కలిసి ముందుకు సాగుతున్నాం.
- పంజాబ్ నేషనల్ బ్యాంక్
నమ్మకానికి ప్రతీక

ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం పదిలం

ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి

ప్రత్తిపాడు: ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి అన్నారు. గుంటూరు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వంగిపురం రైతు సేవ కేంద్రంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

● ముఖ్య అతిథిగా హాజరైన రాజకుమారి మాట్లాడుతూ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద వంగిపురం గ్రామాన్ని దత్తత తీసుకున్నామన్నారు. రసాయన వ్యవసాయం ద్వారా మనుషుల ఆరోగ్యం, నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతులకు పెట్టుబడుల ఖర్చు తగ్గి, నేల సారవంతంగా మారుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి కూడా పంట తట్టుకుంటుందని వివరించారు. అందుచేత రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు.

– గుంటూరు ఏడీఏ ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ రసాయనాల వాడకం అధికమవ్వడంతో భూమి నిస్సారమవుతుందని చెప్పారు.

● జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం కింద ప్రకృతి వ్యవసాయం, పశువుల పెంపకంలో నూతన పద్ధతులు అవలంబించేలా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

● అనంతరం ద్రవ జీవామృతం, కోడిగుడ్డు, నిమ్మ రసం ఉపయోగాలు, తయారీ విధానాన్ని చేసి చూపించారు. మొక్కజొన్నలో వేయాల్సిన అంతర పంటల కిట్లు అందజేశారు. శిక్షణకు హాజరైన రైతులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఏవో సుగుణ, ప్రకృతి వ్యవసాయం అడిషనల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్యనారాయణ, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి రాజవంశీ, రైతులు, వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులపై రౌడీ షీట్‌లు ఎత్తివేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్) : విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య, యువజన సమాఖ్య నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీషీట్ తెరవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తక్షణమే రౌడీషీట్ ఎత్తివేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.వలి డిమాండ్ చేశారు. గుంటూరు కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద బుధవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా తెరిచిన రౌడీషీట్‌లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్షుడు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్, సహాయ కార్యదర్శి అమర్నాథ్, నగర నాయకులు అజయ్, సతీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం సీసీఐ మార్పులు

కొరిటెపాడు: రైతుల సంక్షేమం కోసం నూతన మార్పులను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రవేశపెట్టిందని జనరల్ మేనేజర్ బుధవారం తెలిపారు. మెరుగైన డిజిటల్ కార్యక్రమాల వల్ల పెరిగిన సేకరణ, మెరుగుపడిన రైతు భాగస్వామ్యం, పత్తి రైతులకు సాధికారత కల్పించడం, కార్యకలాపాలను మెరుగుపరచడం లక్ష్యంగా పలు రైతు–కేంద్రీకృత సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సంస్కరణల్లో భాగంగా 'కపాస్ కిసాన్' మొబైల్ అప్లికేషన్ ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. ఇది రైతులు తమ పంట సేకరణ స్లాట్లను సులభంగా, పారదర్శకంగా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని వెల్లడించారు. ఈ యాప్ వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే సమయం తగ్గడంతోపాటు పత్తి విక్రయ ప్రక్రియ సజావుగా సాగుతోందన్నారు. దీని ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత సీజన్‌లో రాష్ట్రంలో పత్తి సేకరణ పెరిగిందని చెప్పారు. గత ఏడాది ఇదే సమయానికి 14,63,341.24 క్వింటాళ్ల పత్తి సేకరించగా, ఈ ఏడాది అది 15,73,108.98 క్వింటాళ్లకు చేరుకుందన్నారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
గ్యాస్ట్రో ఎంటిరాలజిలో...
డా॥ సిద్ధార్థ రెడ్డి ఆళ్ళ
ప్రత్యేకతలు:
సిద్ధార్థ గ్యాస్ట్రో కేర్
1వ లైను, గుంటూరు వారి తోట, ఓల్డ్ క్లబ్ రోడ్, గుంటూరు.
అపాయింట్‌మెంట్ కొరకు : 96133 74999, 96133 84999

సబ్ జూనియర్ రగ్బీ పోటీల్లో బంగారుపతకం

తాడేపల్లి రూరల్ : రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ రగ్బీ పోటీల్లో గుంటూరు జిల్లా తరపున మంగళగిరి, కుంచనపల్లి అరవింద స్కూల్ విద్యార్థులు పాల్గొని ఘనవిజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం గుంటూరు జిల్లా కార్యదర్శి దత్తారావు మాట్లాడుతూ కర్నూలు జిల్లా, ఆదర్శ విద్యామందిరంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ చాంపియన్ షిప్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల నుంచి జట్లు పాల్గొనగా అరవింద స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఇంద్రాణి, సాయి అరవింద్‌లు విద్యార్థులను అభినందించారు.

కిమ్స్-చక్ర క్యాన్సర్ సెంటర్
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద క్యాన్సర్ హాస్పిటల్ అత్యాధునిక సదుపాయాలు,
ప్రశాంతమైన వాతావరణం, అనుభవజ్ఞులైన క్యాన్సర్ నిపుణుల ఆధ్వర్యములో...
మా క్యాన్సర్ వైద్య బృందం
సిబార్ డెంటల్ కాలేజ్ దగ్గర, తక్కెళ్లపాడు, గుంటూరు. ఫోన్ : 0863 - 2977002

శుభాకాంక్షలు తెలిపిన అంబటి, లేళ్ల, మోదుగుల

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): జిల్లా ప్రజలకు వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ పల్నాడు, ఎన్టీఆర్ జిల్లా పరిశీలకులు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో అందరు ఆనందంగా జీవించాలని, ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

స్కాట్‌లాండ్ మద్యం స్వాధీనం

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): స్కాట్‌లాండ్ దేశానికి చెందిన మద్యాన్ని గుంటూరు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు ఇన్నర్ రింగ్ రోడ్డు చిల్లీస్ డాబా వద్ద నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఇతర దేశానికి చెందిన మద్యం) కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి స్కాట్‌లాండ్ దేశానికి చెందిన 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వీటిని చెన్నై పోర్టు నుంచి తెప్పించుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు చెప్పారు. ఈదాడిలో ఈఎస్‌టీఎఫ్ సీఐ నయనతార, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ ఆత్మీయులకు ఒక మధుర జ్ఞాపకాన్ని అందిద్దాం.
జిల్లా ప్రకటనలపై 15%
సాయిలోక్ కాంప్లెక్స్
6/1, అరండల్‌పేట, గుంటూరు.
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9912220356, 9912225438

LIC HFL LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
గుంటూరు ఏరియా ఆఫీస్: డోర్ నెం. 6-21-21, గ్రౌండ్ ఫ్లోర్, గోగుల హౌస్, 9/2 అరండల్‌పేట, గుంటూరు-522002, ఫోన్: 0863-2254743, 9704653695.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసుల నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

క్ర సం.	లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
1)	లోన్ ఖాతా నెం. 710800008938 శ్రీ చింతా నరేంద్ర (దరఖాస్తుదారు/ఋణగ్రహీత) గుంటూరు ఏరియా ఆఫీసు: 9704653695 9704020357	షెడ్యూల్-ఎ : సేల్ డీడ్ నెం.13736/2019, తేది.01/10/2019 గల ఆస్తి, గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా ఇలాకా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామపంచాయితీ పరిధి, పెదవడ్లపూడి గ్రామం, డి.నెం.262-బి, డోర్ నెం.6-268/2, అసెస్‌మెంట్ నెం.3526 నందు "మౌనిక రెసిడెన్సీ" అను పేరుతో రెసిడెన్షియల్ ఆస్తి విస్తీర్ణం 532.40 చ॥గ॥ లేదా 445.13 చ॥మీ॥లలోని అవిభాజ్యపు వాటా 32 చ॥గ॥ లేదా 26.75 మీ॥లు భూమి.	రూ. 31,68,000/-	రూ. 3,16,800/- ; బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number:- LHFLVW710800008938 IFSC Code:- HDFC0000109 Property Id:- VW710800008938
	హద్దులు: 1వ ఐటమ్: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: 12 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: యర్ల పద్మనాభం మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: మస్నవ నరసింహారావు మరియు ఇతరుల ఆస్తి. షెడ్యూల్-బి : "మౌనిక రెసిడెన్సీ", ఫ్లాట్ నెం.G3, గ్రౌండ్ ఫ్లోర్ 1100 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియా మరియు పార్కింగ్). హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా మరియు మెట్లు, ఉత్తరం: శూన్యాకాశం.				
2)	లోన్ ఖాతా నెం. 710800006862 శ్రీ మల్లిఖార్జున దమ్ము (దరఖాస్తుదారు/ఋణగ్రహీత) గుంటూరు ఏరియా ఆఫీసు: 9704653695 9704020357	షెడ్యూల్-ఎ: సేల్ డీడ్ నెం.4536/2018 గల ఆస్తి, ఆం.ప్ర-522034, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, కొరిటిపాడు సబ్ జిల్లా ఇలాకా, గోరంట్ల గ్రామ పంచాయితీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, డి నెం.30, వార్డు నెం.57, St.Anns కాలేజ్ దగ్గర, గోరంట్ల, అమరావతి రోడ్డు, ప్లాట్ నెం. 21,22,23 & 24 నందు విస్తీర్ణం 408.11 చ॥గ॥ లేదా 341.22 చ॥మీ॥లలోని అవిభాజ్యపు వాటా 40.81 చ॥గ॥లు స్థలంతో లక్ష్మీ సాయి అపార్ట్‌మెంట్, నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501.	రూ. 32,00,000/-	రూ. 3,20,000/- ; బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number:- LHFLVW710800006862 IFSC Code:- HDFC0000109 Property Id:- VW710800006862
	హద్దులు: 1వ ఐటమ్: తూర్పు: యెర్రంశెట్టి లక్ష్మీ నారాయణ గారి ఆస్తి, హద్దు 88.6 అ॥లు, దక్షిణం: కొమ్మిశెట్టి రాజరాజేశ్వరి గారికి అమ్మిన ఆస్తి, హద్దు 41.6 అ॥లు, పడమర: 30 అ॥ల వెడల్పు రోడ్డు, హద్దు 88.6 అ॥లు, ఉత్తరం: రెయిన్ బో అపార్ట్‌మెంట్ ఆస్తి హద్దు 41.6 అ॥లు. షెడ్యూల్-బి : "లక్ష్మీ సాయి అపార్ట్‌మెంట్", ఫ్లాట్ నెం.501, నాల్గవ అంతస్తు, 2BHK ఫ్లాట్ 1100 చ॥అ॥లు (ప్లింత్ + కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్) హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి వరండా, ఉమ్మడి మెట్లు & ఉమ్మడి లిఫ్ట్, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం.				

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు మరియు ఆస్తి డాక్యుమెంట్స్ ఫోటోకాపీలు కొరకు తేది & సమయం	12.01.2026 ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల మధ్యన
టెండరు / ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	20.01.2026 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	21.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆహ్వానిస్తున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువన చెప్పబడినవి:
1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే, "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s. 4Closure వారిని సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి. జయప్రకాష్ రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారి https://bankauctions.in వెబ్‌సైట్ ద్వారా వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమ నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) ఇతర వివరములకు సంప్రదించండి. ఫోన్: 9704653695 & 9704020357.

తేది: 31.12.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
గుంటూరు ఏరియా ఆఫీస్: డోర్ నెం. 6-21-21, గ్రౌండ్ ఫ్లోర్, గోగుల హౌస్, 9/2 అరండల్‌పేట, గుంటూరు-522002, ఫోన్: 0863-2254743, 9704653695.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

క్ర సం.	లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
1)	లోన్ ఖాతా నెం. 710800007974 శ్రీ పెరికల బాబు రావు (ఋణగ్రహీత) సహ-ఋణగ్రహీతలు: 1. శ్రీమతి పెరికల షైలరాణి, 2. శ్రీ పెరికల జాన్‌హైడ్. గుంటూరు ఏరియా ఆఫీసు: 9704653695 9704020357	సేల్ డీడ్ నెం. 4365/2002 గల ఆస్తి: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డవల్లి, రఘురాంనగర్, పాత వార్డు నెం.11, కొత్త వార్డు నెం.9, నమీప డోర్ నెం.11-5-41/1, డి.నెం.109A నందు విస్తీర్ణం 242 చ॥గ॥. హద్దులు: తూర్పు: 25' అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఈమని సత్యనారాయణ రెడ్డి యొక్క ఆస్తి, పడమర: విక్రేత యొక్క ఆస్తి, ఉత్తరం: మొహమ్మద్ రిహానా పర్వీన్ యొక్క ఆస్తి.	రూ. 1,42,00,000/-	రూ. 14,20,000/- ; బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number:- LHFLVW710800007974 IFSC Code:- HDFC0000109 Property Id:- VW710800007974

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు మరియు ఆస్తి డాక్యుమెంట్స్ ఫోటోకాపీలు కొరకు తేది & సమయం	09.01.2026 ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల మధ్యన
టెండరు / ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	19.01.2026 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	20.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

తేది: 31.12.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సెల్‌ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న అన్నపురెడ్డి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నపురెడ్డి కోటిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్, సినిమాలు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప, ఉపాధ్యాయులు శ్రీరామచంద్రరెడ్డి, చామర్తి వెంకటేశ్వరరావు, జేవీఎన్ శాంత, అరుణ, అనిలా సుల్తానా, ఎం.రవి, పి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

మంగళగిరి టౌన్: నూతన సంవత్సరం సందర్భంగా నేటి నుంచి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్‌లోని డీ ఎడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న మైనర్ బాలుడితో కలిసి ఆయన బుధవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. మైనర్ బాలుడితో కేక్ కట్ చేయించి నూతన వస్త్రాలను అందజేశారు. గుంటూరులో జరిగిన అవగాహన కార్యక్రమంలో స్పందించిన ఓ తల్లి ఏపీ ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు కాల్ చేసి తన కుమారుడిని మత్తు చెర నుంచి విడిపించాలని సహాయం కోరిందని తెలిపారు. సదరు బాలుడిని ఈగల్ టీమ్ సహాయంతో మంగళగిరిలోనీ డీ ఎడిక్షన్ సెంటర్‌లో చేర్పించామని పేర్కొన్నారు. అనంతరం ఆయన చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నగేష్ బాబు, డీఎస్పీ సిగయ్య, గుంటూరు ఈగల్ సీఐ విక్టర్, ఎస్ఐ సునీల్ బాబు, సైకియాట్రి విభాగం హెచ్‌వోడీ పవన్‌కుమార్, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

కళా వాచస్పతి జగ్గయ్య శతజయంతి

జగ్గయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

దుగ్గిరాల: తెలుగు సినీనటుడు, రచయిత, మాజీ ఎంపీ, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, కళా వాచస్పతి కొంగర జగ్గయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దుగ్గిరాల బాలుర పాఠశాలలో జగ్గయ్య శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జగ్గయ్య మోరంపూడి గ్రామంలో జన్మించారని.. ఇదే బాలుర పాఠశాలలో పదో తరగతి చదివారని ఉపాధ్యాయులు గుర్తుచేశారు. గుంటూరు ఏసీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న కాలంలో సీనియర్ ఎన్టీఆర్‌తో స్నేహం ఏర్పడిందని.. అనంతరం సినీ పరిశ్రమలో ఆయన ప్రస్థానం కొనసాగిందని వివరించారు.

డీస్లడ్జింగ్ వాహనదారులకు అధికారుల హెచ్చరిక

మంగళగిరి టౌన్: ఎంటీఎంసీ పరిధిలో అక్రమ మలవ్యర్థాలను పారుదల చేసే వాహన యజమానులకు బుధవారం ఎంటీఎంసీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. డీస్లడ్జింగ్ వాహనాల ద్వారా సేకరించిన మల మూత్ర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారుదల చేస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్‌బాషా పేర్కొన్నారు. సేకరించిన మల మూత్ర వ్యర్థాలను రోడ్డ మార్జిన్లు, ఖాళీ ప్రదేశాల్లో అక్రమంగా పారుదల చేయవద్దని సూచించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన డీస్లడ్జింగ్ వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా డీస్లడ్జింగ్ వాహన యజమానులు తమ వాహనాలను తప్పనిసరిగా ఎంటీఎంసీ కార్యాలయంలో 14వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

నూతన సంవత్సరంలో శుభాలు కలగాలి

తాడికొండ: తాడికొండ నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలోకి కొత్త ఆశలు, ఆశయాలతో అడుగుపెడుతున్న అందరికీ 2026 ఏడాది సకల శుభాలు కలగాలని కొరుకుంటున్నట్లు తెలిపారు. గురువారం గుంటూరు మల్లిఖార్జునపేట 5వ లైన్‌లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న కారు

లింగాలఘణపురం: డీజే ప్రోగ్రాంలో పాల్గొని తిరిగొస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృత్యుఒడికి చేరాడు. కారు.. ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం జనగామ – సూర్యాపేట జాతీయ రహదారిపై వడిచర్ల వద్ద చోటు చేసుకుంది. ఎస్సై శ్రావణ్‌కుమార్ కథనం ప్రకారం.. ఏపీలోని విజయవాడకు చెందిన సయ్యపురాజు విష్ణువర్ధన్ (32), కారు డ్రైవర్ లవరాజ్, గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన రాంప్రసాద్, హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన శరత్‌కుమార్ డీజే ప్రోగ్రాం నిమిత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం వెళ్లారు. కార్యక్రమం పూర్తయిన అనంతరం కారులో విజయవాడ బయలుదేరారు. మార్గమధ్యలో వడిచర్ల కల్వర్టు వద్ద ఆగి ఉన్న డీసీఎంను ఎదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో విష్ణువర్ధన్ అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ముగ్గురికి గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు విష్ణువర్ధన్‌కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మంగళగిరి టౌన్: నూతన ఏడాదిలో ప్రతి ఇంట సంతోషాలు వెల్లివిరియాలని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఆయన 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కొత్త ఏడాదిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలని.. కష్ట సమయంలో తోడుగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

తాడికొండలో కొండచిలువ కలకలం

తాడికొండ: తాడికొండలో ఓ కొండచిలువ కలకలం రేపింది. కొండ గట్టుపై ఉన్న నాగేంద్ర స్వామి ఆలయం సమీపంలోని ఓ ఇంట్లోకి 12 అడుగుల కొండచిలువ వచ్చింది. దీంతో స్థానిక యువకులు కొండచిలువను కొట్టి చంపారు. ఎన్నడూ లేనిది జనావాసాల్లోకి కొండ చిలువ రావడంతో అందరూ ఆందోళనకు గురయ్యారు. సకాలంలో యువత స్పందించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

దుగ్గిరాలలో 93.52 శాతం పింఛను పంపిణీ

దుగ్గిరాల: మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ 93.52 శాతం పూర్తయ్యిందని.. మిగిలిన వారికి 2వ తేదీన పంపిణీ చేస్తామని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం దుగ్గిరాల మండల అభివృద్ధి కార్యాలయం నుంచి ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం లబ్ధిదారులు 9,205 మంది ఉండగా 8,468 మందికి పింఛను పంపిణీ చేశామన్నారు.

బాధితులకు వజ్రబాబు పరామర్శ

ఫిరంగిపురం: తూర్పు బజారు 4వ వార్డు మెంబరు, వైఎస్సార్ సీపీ నాయకుడు వడ్లమాను బ్రహ్మయ్య(69) అనారోగ్య కారణంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు బ్రహ్మయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, దాసరి సురేష్, షేక్.మస్తాన్‌వలి, పెరికల చిన్నా, సీహెచ్ రామమోహన్‌రెడ్డి, ఇ.హేమలతారెడ్డి, పాపిరెడ్డి, బి.అంజిరెడ్డి, డి.బాబురావు, పి.శ్రీనివాసరెడ్డి, ఇజ్రాయిల్, జి.రవి, షేక్.జానీ, బాలిరెడ్డి ఉన్నారు.

పోలీసుల అదుపులో బైక్ దొంగ!

మంగళగిరి టౌన్: విజయవాడలో బైక్‌లను చోరీ చేసే వ్యక్తిని మంగళగిరి రూరల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. విజయవాడ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలను దొంగిలించే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. కాగా మంగళగిరి రూరల్ పరిధిలో రెండు బైక్‌లను నిందితుడి వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సీఐటీయూ సభ కరపత్రాల ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: విశాఖలో 4వ తేదీన జరుగనున్న సీఐటీయూ అఖిలభారత బహిరంగ సభ కరపత్రాన్ని బుధవారం తాడేపల్లి పట్టణం పరిధి రామయ్య కాలనీలో నాయకులు ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై స్పష్టమైన విధానం రూపొందిస్తారని నాయకులు అన్నారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

2026 హ్యాపీ న్యూ ఇయర్

'నేను'... 'నేను మాత్రమే' అనే భావన వదిలిపెట్టాలి.
'అందరం'.. 'అందరి కోసం' అనుకోవాలి.
ఆనందం ఆత్మానందం కావాలి... ఒంటరి ఉమ్మడి కావాలి.
ఇంటి నుంచి దేశాన్ని చూడాలి... సమాజం పట్ల కృతజ్ఞత ఉండాలి.
సంతోషమయ జీవితానికి తాళం చెవులు
మన వద్దే ఉన్నాయని తెలుసుకోవాలి.
2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తూ
పెద్దలు ఇస్తున్న సందేశం ఇదే.

అందరి ఆకాంక్ష అందరి ఆనందమే

ఇంటి నుంచి దేశం వరకూ

గతంలో ఉమ్మడి కుటుంబాలుండేవి. కలిసి మెలిసి ఉండేవాళ్లు. అందులో లోటుపాట్లున్నా సుఖసంతోషాలు కూడా ఉండేవి. మేం సికింద్రాబాద్ రైల్వే క్వార్టర్స్‌లో ఒకే కప్పు కింద 14 మందిమి ఉండేవాళ్లం. నవ్వుకునే వాళ్లం. గిల్లి కజ్జాలు పెట్టుకునేవాళ్లం. అంతలోనే కలిసిపోయేవాళ్లం. పంచుకు తినడం అలవాటు చేసుకున్నవాళ్లం. ఇప్పుడు కూడా పంచుకుంటున్నారు... కాకపోతే ఉమ్మడి నుంచి విడిపోయి మైక్రో కుటుంబంగా... మళ్లీ అందులోనూ భార్యకు ఒక గది... భర్తకు ఒక గది... పిల్లలకు చెరో గది... మొన్నెక్కడో చదివాను... చైనాలో 'వన్ ఆర్ నన్' విధానం వల్ల తాత ఒక్కడే, తండ్రి ఒక్కడే, కొడుకు ఒక్కడేగా కొన్ని దశాబ్దాల పాటు సాగి వాళ్లకు మనుషుల మధ్య ఉద్వేగాలే అర్థం కాని స్థితి ఏర్పడిందని. మనుషులతో ఉంటేగా మనుషులు అర్థమయ్యేది. మనుషులకు దూరమయ్యే కొద్దీ మన నుంచి మనం కూడా దూరమవుతామని అర్థం చేసుకోవాలి. కొత్త సంవత్సరంలో మనం ఉమ్మడి కుటుంబాల వైపు వెళ్లాలని చెప్పనుగానీ అంతా మనది అన్న భావనైనా అలవర్చుకుంటే, అన్నీ మనవే అనుకుంటే, ఆ ధోరణి ఇంటి నుంచి బయలుదేరితే దేశం వరకూ పాకుతుంది. అప్పుడు అందరం ఒక కుటుంబం అవుతాం. ఆ తర్వాత అంతా వసుధైక కుటుంబకమే.

– తనికెళ్ల భరణి, నటుడు-రచయిత

ఆనందం నుంచి ఆత్మానందానికి...

మన పుట్టుక ప్రకృతి చేతిలో ఉంది. మన బాల్యం పెద్దల చేతిలో ఉంది. యవ్వనం మాత్రం మన చేతిలోనే ఉంది. 'బీదవాడిగా పుట్టటం నీ తప్పు కాదు. మరణించటం మాత్రం నీ తప్పు' అన్నాడు బిల్ గేట్స్. 'బీద తండ్రికి సంతానమవటం నీ చేతుల్లో లేదు. ధనవంతులైన పిల్లలకి తండ్రి అవటం మాత్రం నీ చేతుల్లో ఉంది' అనేది అర్థం చేసుకోవాలి. ఇలా కొత్త సంవత్సరాన్ని సందర్భంగా తీసుకొని ఎదిగేందుకు సంకల్పించాలి. నెమలి అందంగా ఉంటుంది. చేప నీళ్లలో ఎంత సేపయినా ఈదుతుంది. కోతి అతి వేగంగా చెట్లు ఎక్కగలదు. జింక స్పీడ్‌గా పరిగెడుతుంది. స్థలాలు మారితే అన్నీ ఫెయిల్ అవుతాయి. కాబట్టి నువ్వు ఏ రంగంలో నిష్ణాతుడవో అదే రంగంలో అభివృద్ధి చెందటానికి ప్రయత్నం చెయ్యి. ఆ పనిని ఆనందించు. 2026లో ఇలాంటి నిర్ణయం కూడా తీసుకోవచ్చు. ఆనందం అంటే అనేక సంతోషాల మిశ్రమం. మొదటి రోజు సినిమా టికెట్ దొరికింది. సంతోషం. పిల్లలకు ఫస్ట్ ర్యాంకు వచ్చింది సంతోషం. ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చింది లేదా వ్యాపారంలో లాభం వచ్చింది. సంతోషం. కొత్తగా ఇల్లు కట్టడం జరిగింది. సంతోషం. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సంతోషం కలుగుతూ ఉంటేదాన్ని 'ఆనందం' అంటారు.

ఎదుటివాడు ఇల్లు కట్టుకున్నా సంతోషంగా, ఎదురింటావిడ ఖరీదైన నెక్లెస్ కొనుక్కున్నా సంతోషంగా ఉండగలిగితే దాన్ని 'ఆత్మానందం' అంటారు. ఇలా ఈ సంవత్సరం ఆనందం నుంచి ఆత్మానందానికి ఎదగవచ్చు. ఇక నీ తాలూకు గెలుపు గానీ, ఎదుటివారి ఆనంద విషాదాలతో సంబంధం గానీ లేకుండా ప్రకృతితో లీనమై నిరంతరం ఆనందంతో ఉండగలిగితే దాన్ని 'బ్రహ్మానందం' అంటారు. ఈ స్థితికి చేరితే అంతకుమించి ఏమి కావాలి.

– యండమూరి వీరేంద్రనాథ్, నవలా రచయిత

ఆనందానికి తాళంచెవులు

కొత్త సంవత్సరంలో అందరం ఆనందంగా ఉండాలనే కోరుకుంటాం. మరి ఆనందంగా ఉండటంలోని రహస్యాన్ని తెలుసుకున్నామా? చాలా సులభం. మనం రోజులో రెండు వంతులు గడిపేది కుటుంబ సభ్యులతోటే. కలిసి ఉన్నప్పుడు అభిప్రాయ భేదాలు సహజం. అవి కలతలకు దారి తీయకుండా చూసుకోగలిగితే మనం రోజులో రెండువంతులు సంతోషంగా గడపవచ్చు. మిగిలిన ఒక వంతు వృత్తి, వ్యాపారం, ఉద్యోగంలో గడుపుతాం. పనిని మనం ప్రేమిస్తే అది ఆనందాన్ని ఇస్తుంది. అయితే అందరికీ తాము ప్రేమించే పని చేసే అదృష్టం ఉండదు. కాని చేసే పనిని ప్రేమించడం అభ్యసిస్తే అప్పుడది మానసిక అలసట ఇవ్వదు. మనుషులతో పేచీలు మన ఆనందాన్ని హరిస్తాయి. అందరితో స్నేహంగా ఉంటే ఆనందమే. ఇక సోషల్ మీడియా. జపాన్ వారు పాటించే గోల్డెన్ రూల్ ఏమిటంటే బంధుమిత్రులతో సహా ఎవరితోనూ మతం, రాజకీయాల గురించి చర్చించకూడదు. అప్పుడు సోషల్ మీడియా కూడా ఆనందాన్నిస్తుంది. ఇక సంపాదన ఆనందాన్ని ఇచ్చేలా చూసుకోవాలి. నేరపూరితమైన సంపాదనకి దూరంగా ఉంటే మనశ్శాంతి. మనశ్శాంతే ఆనందం. ఆనందమే మనశ్శాంతి. ఇలా ఆనందానికి తాళం చెవులు చాలా ఉన్నాయి. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం కూడా ఆనందాన్ని ఇస్తుంది. అన్నింటికంటే ముఖ్యం జీవించి ఉండటం ఆనందం. ఆరోగ్యమే ఆనందం.

– మల్లాది వెంకట కృష్ణమూర్తి, నవలా రచయిత

సమాజంలో భాగం అవుతూ... శ్రేయస్సు ఆశిస్తూ

'వచ్చునపుడు కొత్తవే వత్సరాలు.... పాతబడిపోవు మన పాత పనుల వల్ల' అని ఒక మహానుభావుడు అన్నాడు. సంవత్సరాలు కొత్తగానే వస్తాయి... మనం చేసే పాతపనుల వల్ల అవి పాతబడిపోతాయి. అలా కాకుండా కొత్త సంవత్సరంలో కొత్త నిర్ణయాలు, కొత్త బాటలు ఎంచుకుని పయనిస్తే, ఆ నిర్ణయాలకు కట్టుబడి ఉంటే కొత్త సంవత్సరం తప్పకుండా కొత్త ఫలితాలను ఇస్తుంది. కాలంతోపాటు మనం పయనిస్తాం సరే. కాని ఈ పయనంలో విజయం సాధించే విధంగా మన చర్యలు, పనులు ఉండాలి. అయితే విజయంతోపాటు విలువలు కూడా ఉండాలి. మోసాలతో, కల్లబొల్లి కబుర్లతో, ఎదుటివాణ్ణి అణిచేసి సాధిస్తే వచ్చేది తాత్కాలిక విజయం. అలాంటి విజయం చివరికి పాతాళంలో పడేస్తుంది. కాని నిజాయితీతో, నిర్మల హృదయంతో, ధర్మప్రవర్తనతో ప్రయత్నిస్తే వచ్చేది మాత్రం శాశ్వత విజయం. కాబట్టి ఏ విజయం వైపు వెళ్లాలనేది నిర్ణయం తీసుకోవాలి. ఇక మన ఉనికే సర్వస్వం అన్నట్టుగా లోకాన్ని చూడకూడదు. మనం ఈ సమాజంలో ఒక భాగం. మన ఆనందానికి మూలం సమాజంలోని వివిధ శ్రేణుల శ్రమ. కాబట్టి సమాజంలో అందరినీ ప్రేమించాలి. అప్పుడే పూర్తిస్థాయి ఆనందంతో ముందుకు వెళ్లగలం. సమాజం మనకు ఎంతో ఇస్తుంది... సమాజానికి ఇచ్చే సందర్భం వచ్చినప్పుడు ఇవ్వాలి. సమాజంలో చోటు చేసుకుంటున్న జాడ్యాలను చూసి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలని నా ఆకాంక్ష. అలాగే ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలి. ఊరంతా ఆస్తిపాస్తులు ఉన్నా అవి ఊపిరితిత్తులు చేసే పని చేయలేవు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

– చంద్రబోస్, సినీ గేయకర్త

ప్రతి క్షణం ఒక మధుర జ్ఞాపకమే

– శ్రీదేవి

''నా జీవితంలో 2025 ఎప్పటికీ గుర్తుండిపోయే సంవత్సరం. 'కోర్ట్' సినిమాతో నేను హీరోయిన్‌గా పరిచయమయ్యాను. తొలి చిత్రంతోనే ప్రేక్షకుల ఆదరణ పొందడం ఆశ్చర్యంగా, ఆనందంగా ఉంది. 'కోర్ట్' నాకు కేవలం సినిమా మాత్రమే కాదు.. నా కలలకు మొదటి అడుగు. సినిమా విడుదల రోజు నుంచి ప్రేక్షకుల స్పందన వరకూ ప్రతి క్షణం ఒక మధుర జ్ఞాపకమే. కుటుంబం గర్వంగా చూసిన క్షణాలు, ఇండస్ట్రీ నుంచి వచ్చిన అభినందనలు ఎప్పటికీ మరచి పోలేను'' అన్నారు శ్రీదేవి. నూతన ఏడాదిని(2026) పురస్కరించుకుని ఆమె సాక్షితో ఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడారు. ఆ విశేషాలు...

- 'కోర్ట్' మూవీతో నాకు మంచి క్రేజ్ వచ్చింది. బయటికి వెళ్లినప్పుడు జనాలు శ్రీదేవి అనీ, 'జాబిలి'(కోర్ట్ సినిమాలో నేను చేసిన పాత్ర) అని కూడా పిలుస్తున్నారు. 'జాబిలి' అని పిలిచినప్పుడు ప్రత్యేకమైన అనుభూతి కలుగుతోంది. ఆ పాత్రను ప్రేక్షకులు ఎంత ప్రేమించారో అర్థమవుతోంది. ఒక నటిగా మనం చేసిన పాత్రతో జనాలు మనల్ని పిలవడం కంటే మించిన ఆనందం ఏముంటుంది. నిజ జీవితంలో నేను చాలా సింపుల్‌గా ఉంటాను. జాబిలి పాత్ర నాలోని సున్నితమైన మనస్తత్వాన్ని బయటకు తీసుకొచ్చింది. ఆ పాత్ర చేసిన తర్వాత జీవితాన్ని మరింత బలంగా, ధైర్యంగా చూడడం నేర్చుకున్నాను.
- హీరోయిన్ల డ్రెస్సింగ్ విషయంలో జనాల్లో, నెటిజన్స్ నుంచి విమర్శలు వస్తుండటం నిజమే. అయితే ప్రతి ఒక్కరికీ అభిప్రాయాలు ఉంటాయి. పబ్లిక్‌లో ఉన్న వాళ్లుగా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ, పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లడమే ముఖ్యమని నేను భావిస్తున్నాను.
- 2025లో ఊహించినదానికంటే ఎక్కువ లక్ష్యాలను సాధించాను. ముఖ్యంగా ప్రేక్షకుల ప్రేమ, అభిమానం దక్కాయి. 2026లో మంచికథలు ఎంచుకోవడం, బలమైన పాత్రలు చేయడంతోపాటు నటిగా నన్ను నేను మెరుగుపర్చుకోవడమే లక్ష్యం.
- ఒక బలమైన లేడీ ఓరియంటెడ్ క్యారెక్టర్ చేయాలన్నది నా కల. అలాగే మంచి నటిగానే కాదు.. మంచి మనసున్న మనిషిగానూ ప్రేక్షకుల్లో గుర్తుండిపోవాలనుకుంటున్నాను. ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తున్నాను. వాటిలో తెలుగులో 'బ్యాండ్‌మేళం' ఒకటి. కోన ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. తమిళంలో 'హైకూ' అనే చిత్రంతో పాటు కేజేఆర్ ప్రొడక్షన్ బ్యానర్ లో మరో సినిమా చేస్తున్నాను. తెలుగుతోపాటు ఇతర భాషల నుంచి, పెద్ద ప్రొడక్షన్ హౌసెస్ నుంచి మంచి అవకాశాలు రావాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.

ఆ మూడూ నా గోల్స్

– మానసా చౌదరి

'బబుల్ గమ్ మూవీ'తో తెలుగు తెరకు పరిచయమైన మానసా చౌదరి 'లక్కీ భాస్కర్', 'ఆర్యన్' వంటి సినిమాల్లో నటించి తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సాక్షితోఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడారు. ఆ విశేషాలు...

- 2026లో నా లక్ష్యం ఏంటంటే.. వీలైనంత వరకు ఎక్కువ సినిమాలు చేయడమే కాదు, వైవిధ్యమైన పాత్రలలో నటించడం కూడా!
- ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి చాలా ట్రిప్పులకు వెళ్లాలి. ఈసారి ఇంటర్నేషనల్ ట్రిప్స్ ట్రై చేద్దామనుకుంటున్నాను. అలాగే ప్రస్తుతం ఉన్నదానికంటే మరింత చక్కని షేప్ తెచ్చుకోవాలనుకుంటున్నాను. మేజర్‌గా ఈ మూడు నా 2026 గోల్స్. అలాగే పని విషయంలో క్రమశిక్షణగా ఉండాలనుకుంటున్నాను. మీడియాలో యాక్టివ్‌గా ఉండటం. యాక్టింగ్ ఇంకా నేర్చుకోవాలనుకుంటున్నా.. ఇవి కూడా 2026లో నా లక్ష్యంగా పెట్టుకున్నాను.
- 'లోక' లాంటి ఓ అందమైన సినిమా చేయాలన్నది నా డ్రీమ్ రోల్. అలాగే 'అమ్ము, తప్పడ్' వంటి చిత్రాలు చేయాలనీ, 'పడి పడి లేచే మనసు' సినిమాలో సాయిపల్లవిగారిలాంటి క్యారెక్టర్‌లో నటించాలి... ఇలా ఇవన్నీ నా డ్రీమ్ రోల్స్. త్రివిక్రమ్‌గారి సినిమాలో నటించాలన్నది కూడా నా కల.
- ప్రస్తుతం ఇంటర్‌నెట్, ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ని విషయాలు అందుబాటులో ఉన్నాయి.. చాలా విషయాల సమాచారం ఉంటోంది. ఇప్పుడు కొత్తగా ఏఐ కూడా వచ్చింది. దీంతో ఏది నిజం, అబద్ధం అన్నది తెలియకుండా ఉంది. ఏ సమాచారాన్ని అయినా దుర్వినియోగం చేయకుండా మనకు కావాల్సిన దాన్ని మాత్రమే తీసుకోవాలని కోరుతున్నాను.
- కోవిడ్ తర్వాత చాలా మంది హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారు. బాగా ఆరోగ్యంగా ఉన్నవారు కూడా సడెన్‌గా గుండెపోటుకి గురవడం చూస్తున్నాం, వింటున్నాం. కరోనా తర్వాత శరీరంలో అక్కడక్కడా లంగ్స్ ఫామ్ అయిపోయి హార్ట్ ఎటాక్స్, బ్రెయిన్ స్ట్రోక్స్ రావడం చూస్తున్నాం. అందరూ హెల్దీగా లైఫ్ స్టైల్ మెయింటైన్ చేసి, సమయానికి నిద్రపోవడం, తినడం, అలాగే సమయానికి బాడీ చెకప్స్ చేయించుకోవడం చాలా ముఖ్యం అని నేను విన్నవిస్తున్నా. ఒత్తిడి వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. దీన్ని తగ్గించుకోవడానికి యోగా చేయడం, కుటుంబంతో కలిసి సరదాగా గడపడం, స్నేహితులతో సమయాన్ని గడపడం వంటివి చేయాలని కోరుతున్నాను.
- ప్రస్తుతానికి శ్రీవిష్ణు, తరుణ్ భాస్కర్‌గార్లు చేసిన 'గాయపడ్డ సింహం' అనే సినిమాలో చేశాను.. అది పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉంది. సందీప్ కిషన్‌గారు చేసిన 'సూపర్ సుబ్బు' అనే వెబ్ సిరీస్‌లో నటించాను. అది కూడా పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉంది. అంకిత్ కొయ్య హీరోగా గోపీనాథ్ రెడ్డి గారు దర్శకత్వం వహిస్తున్న 'లవ్ జాతర' అనే మూవీ చేస్తున్నాను. అదేవిధంగా తెలుగులో ఓ సినిమా, తమిళంలో మరో సినిమా ఒప్పుకున్నా.

చాలెంజింగ్ రోల్స్ చేయాలని ఉంది

– ఈషా రెబ్బా

న్యూ ఇయర్ సందర్భంగా ఈషా రెబ్బా పంచుకున్న విశేషాలు..

- గత సంవత్సరం అంటే 2025 నాకు మంచి క్లారిటీ ఇచ్చింది. నన్ను నేను అంచనా వేసుకున్న దానికంటే ఎక్కువగానే స్ట్రాంగ్‌గా ఉండగలనని అర్థంచేసుకున్నాను. ఓర్పుతో మెలగాలని తెలుసుకున్నాను. సమయం చాలా విలువైనదని, అది వేగంగా గడిచి పోతుందని కూడా తెలుసుకోగలిగాను. ఇలా చాలా అంశాల పట్ల 2025 నాకు క్లారిటీని ఇచ్చింది. దీంతో వృత్తి పరమైన, వ్యక్తిగతమైన అంశాల్లో నేను సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాననే ఆత్మవిశ్వాసం మెరుగైంది.
- న్యూ ఇయర్ (2026)కి ప్రత్యేకంగా రెజల్యూషన్స్ అంటూ ఏమీ లేవు. కానీ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలనుకుంటున్నాను. ప్రశాంతంగా ఉండాలనుకుంటాను. ఓ యాక్టర్‌గా నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి, చాలెంజింగ్ రోల్స్ చేయాలనుకుంటున్నాను.
- ఇండస్ట్రీలో ఇప్పుడు తెలుగు హీరోయిన్స్‌రు మాత్రమే కాదు.. తెలుగు యాక్టర్స్ అందరికీ సముచిత స్థానం లభిస్తుండటం మంచి పరిణామం.
- ఇటీవల పబ్లిక్ ఈవెంట్స్‌కు వెళ్లిన హీరోయిన్స్ నిధీ అగర్వాల్, సమంతలు తీవ్ర అసౌకర్యానికి గురైన సంఘటనలు చూశాం. ఇలాంటివి చాలా దురదృష్టకరం. భయానకం. నేను కూడా ఆ తరహా ఇబ్బందులను ఎదుర్కొన్నాను. సరైన భద్రతా సిబ్బంది ఉండాలి. క్రౌడ్ కంట్రోల్‌కు సరైన చర్యలు తీసుకోవాలి. బేసిక్ రెస్పెక్ట్‌ను ఫాలో కావాల్సిన అవసరం ఉంది.
- మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటే సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లభిస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- సోషల్ మీడియా మాధ్యమాల్లో హీరోయిన్స్‌ను ఆకారణంగా ట్రోల్ చేయడం, మార్ఫింగ్ ఫోటోలను షేర్ చేయడం...వంటివి చాలా బాధాకరం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవి అమోద యోగ్యం కాదు. సరైన విధానంలో విమర్శించడం వరకు ఒకే. కానీ ఆన్‌లైన్ వేధింపులు సరి కాదు. ఈ అంశాలపై జవాబుదారీతనం ఉండే వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. స్ట్రిక్ట్ యాక్షన్స్ తీసుకోవాలి.
- నేను హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతి:' ఈ జనవరి 23న థియేటర్స్‌లో విడుదల అవుతోంది. ఈ చిత్రంలో నేను నటించిన ప్రశాంతి అనే పాత్ర వాస్తవికతకు దగ్గరగా ఉంటుంది.

టైమ్ లైన్ పెట్టుకుంటాను

– మనికా చిక్కాల

ఇటీవల విడుదలై, ప్రేక్షకాదరణ దక్కించుకున్న 'దండోరా' సినిమాలో సుజాత అనే ఓ ప్రధాన పాత్రలో నటించిన మనికా చిక్కాల ఈ న్యూ ఇయర్ సందర్భంగా పంచుకున్న సంగతులు...

- ఈ ఆధునిక యుగంలో ఇప్పటికీ పరువు హత్యలు జరుగుతుండటం నాకు చాలా బాధగా అనిపిస్తుంది. ఈ సామాజిక సమస్య నిర్మూలనకు మా 'దండోరా' సినిమా కనీసం ప్రేక్షకుల్లో ఒక శాతం మందినైనా ఆలోచింపజేయగలిగినట్లయితే, మేం విజయం సాధించినట్లే.
- అమ్మాయిలు వారి నిజమైన ప్రేమ గురించి ఇంట్లో వ్యక్తపరచే స్వేచ్ఛ విషయంలో ఇప్పుడు పరిస్థితి కొంత మెరుగుపడిందనే చెప్పవచ్చు. పదేళ్ల క్రితం ఈ పరిస్థితి ఇంకా దారుణంగా ఉండేది. లవ్‌మ్యారేజ్‌ల గురించి తల్లీదండ్రులు ఇప్పుడు కాస్త ఓపెన్‌గానే చర్చిస్తున్నారు. చెప్పాలంటే... మా తల్లిదండ్రులు కులం విషయంలో కాస్త కఠినంగానే ఉండేవారు. కానీ మా సిస్టర్ మా అమ్మానాన్నలను ఒప్పించి, ఓ క్రిస్టియన్‌ను వివాహం చేసుకుంది. ఇది చూసి నేనూ హ్యాపీగా ఫీలయ్యాను. ఏ తల్లిదండ్రులైనా వారి కుమార్తె భద్రత గురించే గదా హై ప్రయారిటీ ఇచ్చేది!
- ఈ ఏడాది నాకు చాలా స్పెషల్. వృత్తిపరంగా మా 'దండోరా' సినిమా విడుదలై, మంచి గుర్తింపును తీసుకు వచ్చింది. చాలా హ్యాపీగా అనిపించింది. వ్యక్తిగతంగా నా సిస్టర్ ఓ బేబీకి జన్మనివ్వడం నన్ను ఇంకా సంతోషపరచే విషయం.
- ప్రతి ఏడాది డిసెంబరు 31న మా ఇంట్లో వాళ్లతో కలిసి కేక్ కట్ చేసి, న్యూ ఇయర్‌కి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెబుతాం. సెలబ్రేషన్స్ చేస్తాం. ఇంట్లో కొన్ని గేమ్స్ కూడా ఆడతాం. ఇక న్యూ ఇయర్ రిజల్యూషన్స్ అంటూ ప్రత్యేకంగా ఏమీ నిర్ణయించుకోను. అయితే ఫలానా పనిని, ఫలానా టైమ్ కల్లా సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేయాలనే టైమ్‌లైన్‌ను పెట్టుకుంటాను.

ఇంటర్వ్యూలు:
దేరంగుల జగన్ మోహన్
ముసిమి శివాంజనేయులు

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) డిసెంబర్ 31న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,38,410	1,38,310	1,35,220	1,38,310	1,37,450	1,36,900
బంగారం (22 క్యారెట్లు)	1,26,110	1,24,550	1,23,950	1,28,280	1,26,450	1,25,500
వెండి	2,39,000	2,39,000	2,58,000	2,39,000	2,35,000	2,58,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

గ్రీటింగ్.. చీటింగ్

సైబర్ అలర్ట్

కొత్త సంవత్సర శుభాకాంక్షల లింకులతో జాగ్రత్త

ఒక్క క్లిక్‌తో మొత్తం ఊడ్చేస్తారు

శ్రీకాకుళం క్రైమ్ : ఏడాది మారుతోంది. డిసెంబర్ 31 మొదలుకుని జనవరి 1 వరకు లెక్కలేనన్ని మెసేజీలు సెల్‌ను తాకుతాయి. న్యూ ఇయర్ గ్రీటింగ్స్ పేరిట ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్‌ల ద్వారా సందేశాలు వస్తా యి. వీటితోనే ప్రమాదం పొంచి ఉంది తెలియని సైట్లపై ఏమరపాటుగా క్లిక్ చేసినా మన అకౌంట్లలో నగదు క్షణాల్లో మాయమవుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

చీటింగ్ ఇలా..

న్యూ ఇయర్ సందర్భంగా మొబైల్‌లో వచ్చే రకరకాల చిత్రాలు, సందేశాల పేర్లతో సహా తయారుచేసుకుని మెజేస్ పంపుతారు. మీకు నచ్చేవిధంగా మీ పేరుతో గ్రీటింగ్స్, సందేశాలను పంపుకోవచ్చని, ఫలానా లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని అంటారు. మన మొబైల్‌లో టెలిగ్రామ్, వాట్సాప్‌లను ఏపీకే (ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్) ఫైల్స్ రూపంలో మె సేజ్‌లను పంపిస్తారు. పొరపాటున ఆ లింక్‌ను క్లిక్ చేస్తే అంతే సంగతులు. మన ఫోన్‌లో సమాచారమంతా వారికి పోతుంది. కాంటాక్ట్ నంబర్లు, ఫొటో లు, వీడియోలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలే కాక డాక్యుమెంట్ ఫైళ్లు సైతం వీరికి చేరిపోతాయి.

వెరిఫై చేసుకోవాలి..

రకరకాల గిఫ్ట్ ఓచర్లు, గ్రీటింగ్స్, ట్రావెల్, గాడ్జెట్స్, ఫ్యాషన్లపై ఇచ్చే డిస్కౌంట్లను ఒకటికి రెండుసార్లు నమ్మదగినవా కాదా అన్నది వెరిఫై చేసుకోవాలి. వాటి రివ్యూస్ చూస్తూ వెరిఫైడ్, అథెంటిక్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆఫర్లను తెలుసుకునేందుకు ప్రయత్నించాలి.

కొత్త బృందాలు ఏర్పాటు

శ్రీకాకుళం జిల్లాలో 2025లో వైట్ కాలర్ నేరాలు 171 నమోదయ్యాయి. సైబర్ నేరాల్లో బాధితులకు అందించే రికవరీ సొమ్ము రాబట్టుకునేలా ఇక కృషి చేస్తాం. ఆన్‌లైన్ నేరాలను ఛేదించేందుకు ఇప్పటికే కొత్త బృందాలను ఏర్పాటు చేశాం. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, సైబర్ క్రైమ్ సెల్‌తో సమన్వయం చేసుకుని 1930హెల్ప్‌లైన్ ఆన్‌లైన్ పోర్టల్ నిర్వహిస్తాం. విద్యాసంస్థల్లో, గ్రామాల్లో అవగాహన కల్పిస్తాం.

– శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి

జాగ్రత్తలు తప్పనిసరి..

- అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఏపీకే ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయరాదు.
- ఫోన్‌లోని సెట్టింగ్‌లో ఇన్‌స్టాల్ ఫ్రం అన్‌నోన్ సోర్సెస్ అనే ఆప్షన్‌ను డిసేబుల్ చేసుకోవాలి. ఇలా చేస్తే మనకు తెలియకుండా యాప్స్ ఇన్‌స్టాల్ కావు.
- మొబైల్ సెట్టింగ్‌లో ఫోన్ నంబర్లను యాక్సిస్ చేసే అనుమతి ఇవ్వరాదు.
- తెలియని ఏపీకే ఫైల్స్, మాల్‌వేర్స్ ఇన్‌స్టాల్ అయితే ఫోన్‌ను రీసెట్ చేయాలి.
- ఈ–మెయిల్స్, టెక్స్ట్, ఇతర సోషల్ మీడియా యాప్‌ల ద్వారా నకిలీ లింక్స్‌ను గుర్తించాలి. వాటిని క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలి.
- గివ్ అవేస్ పోటీల ద్వారా వినియోగదారులను ట్రాప్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని దోచేస్తారు. మన వివరాలను సేకరించి డార్క్‌వెబ్‌కు అమ్మేస్తారు.
- మన మొబైల్, ల్యాప్‌టాప్ (కంప్యూటర్)లలో ఉండే ఆపరేటింగ్ సిస్టమ్, యాంటీ వైరస్ ప్రోగ్రామ్, అధికారిక యాప్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.

పింఛన్ సొమ్ము చోరీ

గడ్డిమేటు వద్ద రూ.50 వేలు లభ్యం

రూ.24 వేలు మాయం

రావికమతం: అనకాపల్లి జిల్లా, రావికమతం మండలంలో మరుపాక పంచాయతీ శివారు దాసరిపాలెంలో పింఛన్ సొమ్ము చోరీ జరిగిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వృద్ధులకు కార్యదర్శి శ్రీనివాసరావు పింఛన్ నగదు అందజేస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగులోని నగదును చోరీ చేశారు. కార్యదర్శి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు రావికమతం పోలీసులు విచారణ చేపట్టారు.గ్రామంలో 27 మంది పింఛన్‌దారులున్నారని, రూ.1.20 లక్షలు నగదు తీసుకొచ్చి, పంపిణీ బుధవారం ప్రారంభించామని శ్రీనివాసరావు తెలిపారు. ఉప్పర వీధిలో చిన్నమ్మలు,పెదమ్మలుకు పింఛను సొమ్ము ఇస్తున్న రూ. 72 వేలు నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని చెప్పారు. అయితే బులేకమ్మ గుడి సమీపంలో గడ్డి మేటు కింద రూ.50 వేలు లభించిందని ఆయన తెలిపారు.మిగిలిన 24 వేలు కనిపించలేదు. ఈ విషయమై ఎంపీడీవో మహేష్,రావికమతం ఎస్ఐ రఘు వర్మ ఫిర్యాదు చేయగా, పోలీసులు విచారణ చేపట్టారు.తన బంధువుల వద్ద నుంచి రూ.24 వేలు చేబదులుగా తీసుకుని పింఛన్ కార్యక్రమం పూర్తి చేశామని కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.పింఛన్ నగదు చోరీపై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ రఘువర్మ తెలిపారు.

శిశువు @ 4.8 కిలోల బరువు

అనకాపల్లి: అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో విశాఖ జిల్లా పెందుర్తి ప్రాంతానికి చెందిన కె.రూపవతి అనే మహిళ సాధారణ కాన్పులో బాలభీముడికి జన్మనిచ్చింది. 4.8 కిలోల బరువుతో మగబిడ్డ పుట్టాడు. రూపవతికి నెలలు నిండడంతో కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి ఆస్పత్రిలో జాయిన్ చేశారు. కాన్పు కష్టంగా ఉందని భావించి ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేశారు. అయితే బుధవారం తెల్లవారుజామున సాధారణ కాన్పు జరిగింది. రూపవతికి 8నెలలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లో శిశువు బరువు 3 కేజీలుగా ఉన్నట్లు గురిచారు. 9 నెలలు నిండిన అనంతరం శిశువు బరువు మరింత పెరిగినందున సిజేరియన్ లేదా సహజ ప్రసవం చేసేందుకు వైద్యులు ఏర్పాట్లు చేశారు. శిశువు బరువుగా ఉన్నందున భుజాలు బయటకు వచ్చేందుకు సాధ్యపడలేదు. సిజేరియన్ తప్పదేమో అని అనుకున్నారు. అయితే.. 'వుడ్స్ కార్క్ స్క్రూ'(మ్యాన్‌అవర్) విధానంలోని మెళుకువలను పాటించి, భుజాలు బయటకు వచ్చేలా వైద్యులు చేసిన సహజ ప్రసవం చేయగా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కృష్ణారావు, వైద్యురాలు సౌజన్య మాట్లాడుతూ ప్రసవ సమయంలో తల్లీబిడ్డలకు రిస్క్ ఎదురయ్యే ప్రమాదం ఉందని ముందుగానే గమనించామని, సాధారణంగా 4 కిలోలు లేదా 4. 5 కిలోల కంటే ఎక్కువ బరువు కలిగిన శిశువులకు సిజేరియన్ సెక్షన్‌సూచించే అవకాశాలు ఉంటాయని వారు తెలిపారు.

పొదిలి కొండ వివాదంపై హైకోర్టు స్టే

పొదిలి రూరల్: ఇటీవల మార్కాపురం జిల్లా పొదిలి కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంపై పొదిలి–మర్రిపూడి మండలాల్లో తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దీనికి పొదిలి కొండను మర్రిపూడి మండలంలో కలుపుతున్నట్లు జీవో తెచ్చామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. మంత్రి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన పొదిలి మండలవాసులు పలు దఫాలుగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పృథులగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిరక్షణ కమిటీగా ఏర్పాటు చేసుకున్నారు. ఆ కమిటీ పొదిలి కొండ పొదిలికి చెందినదే అనే పూర్తి ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు వారు దీనిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకుండా నిలుపుదల చేయాలని ఆదేశించారు. ఈవిషయంపై ఆలయ పరిరక్షణ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

దుప్పి మాంసం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

అరెస్టయిన వ్యక్తిని అరెస్టు చూపుతున్న అటవీశాఖ అధికారులు

కార్వేటినగరం: దుప్పిమాంసం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన చిత్తూరు జిల్లా కార్వేటినగరం అటవీశాఖ కార్యాలయం పరిధిలోని దిగువ గెరిగదొన సమీపంలో బుధవారం జరిగింది. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాలు..చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండల బిల్లుదొన గ్రామానికి చెందిన దొరస్వామి కుమారుడు శ్రీను, వెదురుకుప్పం మండలం దిగువ గెరిగదొన గ్రామానికి చెందిన రమేష్, హేమసాయి ముగ్గురు కలిసి బుధవారం తమ గ్రామం నుంచి పొలాల వైపు వెళుతున్న సమయంలో పాలదొన బండపై కుక్కలు చుక్కల దుప్పిని వేటాడి మాంసాన్ని తింటుండటాన్ని చూశారు. వెంటనే కుక్కలను తరమివేసి మిగిలిన కేజీ దుప్పి మాంసాన్ని తీసుకుని ముగ్గురు కలసి గ్రామానికి బయలుదేరారు. ఈ సమయంలో అటుగా వెళుతున్న అటవీశాఖ సిబ్బందిని చూసి మాంసాన్ని ముళ్లపొదల్లో వేసి పారిపోయేందుకు యత్నించారు. దీంతో అధికారులు వారిని వెంటాడి శ్రీను అనే వ్యక్తిని పటుకున్నారు. పరారీలో ఉన్న రమేష్, హేమసాయి కోసం గాలిస్తున్నారు.

నలుగురు ప్రిన్సిపాళ్లకు డీవీఈవోలుగా పదోన్నతి

సాక్షి, అమరావతి: నలుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు జిల్లా వృత్తి విద్యా అధికారులు(డీవీఈవో)గా పదోన్నతి లభించింది. పిడుగురాళ్ల, వరదయ్యపాలెం, ఓర్వకల్లు ప్రిన్సిపాళ్లు ఇప్పటికే డీవీఈవోలుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా పూర్తిస్థాయి డీవీఈవోలుగా నియమించారు. చంద్రగిరి ప్రిన్సిపాల్ తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, ఇప్పుడు డీవీఈవోగా పదోన్నతి కల్పించారు. ఈమేరకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

విశాఖపై నెత్తుటి మరకలు

- ఆందోళనలో సిటీ ఆఫ్ డెస్టినీ
- 2024లో 24 కాగా.. 2025లో 35 హత్యలు
- పెరిగిన ద్వేషపూరిత నరహత్యలు
- రక్తసిక్తం అవుతున్న రహదారులు
- 2025లో 349 మంది దుర్మరణం
- తగ్గిన చోరీలు.. పెరిగిన రికవరీలు
- మొత్తంగా 12.71 శాతం తగ్గిన నేరాల రేటు
- సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడి

విశాఖ నగరానికి నెత్తుటి మరకలు అంటుకుంటున్నాయి. వరుస హత్యలు, నెత్తురోడుతున్న రహదారులతో నగరం ఉలిక్కిపడుతోంది. పోలీస్ శాఖ చేపట్టిన చర్యలతో మొత్తంగా నేరాల రేటు తగ్గిందని గణాంకాలు చెబుతున్నప్పటికీ.. మనిషి ప్రాణాలు తీసే కిరాతక నేరాలు పెరగడం భయాందోళనలకు గురిచేస్తోంది. ముఖ్యంగా 2024తో పోలిస్తే 2025లో హత్యల సంఖ్య గణనీయంగా పెరగడం, రహదారులపై మరణ మృదంగం ఆగకపోవడం నగర ప్రజలను కలవరపెడుతోంది. గత ఏడాది 24గా ఉన్న హత్యలు ఈ ఏడాది 35కు చేరడం, రోడ్డు ప్రమాదాల్లో ఏకంగా 349 మంది బలవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని పోలీసులు భరోసా ఇస్తున్నా.. పెరుగుతున్న ఈ ఘోరాలు చూస్తుంటే 'విశాఖ సేఫేనా?'అనే ప్రశ్న ప్రజల మదిలో మెదులుతోంది.

– అల్లిపురం

విశాఖను సురక్షిత నివాస ప్రదేశంగా మార్చడానికి పోలీస్ శాఖ చేపట్టిన సమర్థవంతమైన చర్యలతో నగరంలో నేరాలు 12.71 శాతం మేర తగ్గుముఖం పట్టాయని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 2025లో పోలీసులు సాధించిన ప్రగతి, ఛేదించిన కేసుల వివరాలను సీపీ వెల్లడించారు. 2024లో 5,921 కేసులు నమోదు కాగా.. 2025లో 5,168 కేసులు నమోదయ్యాయని వివరించారు. 2026లో మరింత సమర్థవంతమైన పోలీసింగ్‌తో, అత్యాధునిక సాంకేతికతను జోడించి 'ప్రశాంత విశాఖే'లక్ష్యంగా ముందుకు వెళతామని సీపీ స్పష్టం చేశారు.

తొలిసారిగా 'బడ్స్'యాక్ట్ అమలు

అనధికార డిపాజిట్ పథకాల నిషేధ(బడ్స్) చట్టం –2019ను రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా విశాఖలో అమలు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ చట్టం కింద 26 కేసులు నమోదు చేశామన్నారు. ఈ ఏడాది మొత్తం 653 ఆర్థిక నేరాలు నమోదైనట్లు వెల్లడించారు.

తగ్గిన దొంగతనాలు

2024లో 1,149 చోరీ కేసులు నమోదు కాగా, 2025లో 1,126 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జరిగిన దొంగతనాల్లో మొత్తం రూ.7.82 కోట్ల సొత్తు చోరీకి గురవగా, అందులో రూ.4.90 కోట్ల విలువైన ఆస్తులను పోలీసులు రికవరీ చేశారు. 2025లో ఇంటి దొంగతనాలు, సెల్‌ఫోన్ దొంగతనాల నేరాల్లో 6 కేజీల బంగారం(విలువ రూ.5.25 కోట్లు), 16.1 కేజీల వెండి, రూ.67లక్షల నగదు, 186 మోటార్ సైకిళ్లు, 9 ఆటోలు, 2 లారీలు, 1 బస్సు, 5 కార్లు, 15 ల్యాప్‌టాప్‌లు, 139 మొబైల్ ఫోన్లు, రూ.6.33 కోట్ల విలువైన 4,222 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. మొత్తం రూ.10.56 కోట్ల విలువైన ఆస్తిని 757 మంది బాధితులకు అందజేశారు.

కలవరపెడుతున్న హత్యలు

నగరంలో 2024లో 24 మంది హత్యకు గురవగా, ఈ ఏడాది 35 హత్యలు జరిగాయి. మద్యం మత్తు, అక్రమ సంబంధాలు, క్షణికావేశమే హత్యలకు ప్రధాన కారణాలు. ద్వేషపూరిత నరహత్యలు 12, వరకట్న హత్యలు 3, మహిళల హత్యలు 7 జరిగాయి. మిగిలిన హత్యలకు ఆర్థిక వివాదాలు, ప్రేమ వ్యవహారాలు, చిన్నపాటి తగాదాలు కారణమయ్యాయి.

ట్రాఫిక్ కఠినం.. అయినా ఆగని మరణాలు

రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలిచ్చినా, మరణాల సంఖ్య స్వల్పంగా పెరిగింది. 2024లో 1,132 ప్రమాదాలు జరగ్గా, 2025లో 1,086 ప్రమాదాలు సంభవించాయి. అయితే మృతుల సంఖ్య 347 (2024) నుంచి 349కి (2025) చేరింది. స్పీడ్ లేజర్ గన్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ, బైక్ రేసర్లపై కేసులు వంటి చర్యలతో ప్రమాదాలు అదుపులోకి వచ్చాయి. వచ్చే ఏప్రిల్ నాటికి ప్రైవేట్ సంస్థల సహకారంతో ట్రాఫిక్ ఉల్లంఘనులకు ఆటోమేటిక్‌గా ఫైన్‌లు వేసే ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

మహిళల భద్రత ప్రాధాన్యం

విజిబుల్ పోలీసింగ్, నేర ప్రభావిత ప్రదేశాల జియో మ్యాపింగ్, మహిళా పోలీసుల పర్యవేక్షణ, కుటుంబ తగాదాలకు సంబంధించి కౌన్సెలింగ్ వంటి చర్యలతో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయని సీపీ తెలిపారు. 2024లో 1,216 కేసులు నమోదు కాగా, 2025లో 951 కేసులు (21.79 శాతం తగ్గుదల) నమోదయ్యాయి. పిల్లలపై నేరాలు కూడా 42.74 శాతం వరకు తగ్గినట్లు సీపీ వెల్లడించారు. 2024లో 131 కేసులు రాగా, 2025లో 75 నమోదయ్యాయి.

డ్రోన్లతో నిఘా నేత్రం

నగర భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ కోసం 22 స్టేషన్ల పరిధిలో 15 డ్రోన్ల ద్వారా 2,833 చోట్ల రెక్కీ నిర్వహించారు. పండగలు, ర్యాలీలు, వీఐపీ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణలో డ్రోన్లను వినియోగించి 453 కేసులు నమోదు చేశారు.

కేసులు	2024	2025
హత్యలు	24	35
ద్వేషపూరిత నరహత్యలు	6	12
కిడ్నాప్‌లు	27	17
అత్యాచారం	126	64
హత్యాయత్నం	159	135
తీవ్ర భౌతిక దాడులు	47	50
స్వల్ప భౌతిక దాడులు	426	389
వైట్‌కాలర్ నేరాలు	747	653
వరకట్న మరణాలు	5	2
వరకట్న హత్యలు	1	3
ఆత్మహత్యకు ప్రేరేపణ	12	7
వేధింపులు	643	499
మహిళలపై వేధింపులు	285	268
మోసాలు	650	553
విధులకు ఆటంకం	70	34
ఆస్తి దొంగతనాలు	1149	1126
ఇతర నేరాలు	1062	752

సైబర్ నేరాల్లో భారీ రికవరీ

సైబర్ కేసులు తగ్గాయని కమిషనర్ తెలిపారు. 2024లో 374 సైబర్ నేరాలు నమోదు కాగా, 2025లో 286 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది 205 మంది సైబర్ నేరస్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.14.64 కోట్లు రికవరీ చేశారు(గతేడాది ఇది రూ.3.89 కోట్లు మాత్రమే). లోన్ యాప్‌ల ద్వారా మోసపోయిన 126 మంది బాధితులకు రూ.56 లక్షలు తిరిగి ఇప్పించారు. ముఖ్యమైన కేసుల్లో ట్రయల్స్ వేగంగా జరిపి, నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా పోలీసులు చర్యలు చేపట్టారు. 2025లో 4,706 కేసులను కోర్టులు పరిష్కరించాయి. ఒక పోక్సో కేసులో 146 రోజుల్లోను, మరో కేసులో 234 రోజుల్లో తీర్పు వెలువడటం గమనార్హం.

ప్రజల సహకారంతో సురక్షిత విశాఖ

విశాఖకు టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు వస్తుండటం, భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం కానుండటంతో ప్రముఖుల తాకిడి పెరిగిందని సీపీ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, ప్రజల సహకారంతో విశాఖను సురక్షిత నివాస ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

గుబ్బల మంగయమ్మ

మునగపాక: అనకాపల్లి జిల్లా మునగపాక మండలంలోని వాడ్రాపల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు గుబ్బల మంగయమ్మ (103) బుధవారం మృతి చెందారు. వాడ్రాపల్లిలో మంగయమ్మ తన కూతురు ఇంటివద్ద ఉంటున్నారు. బుధవారం తనకు వచ్చిన వృద్ధాప్య పింఛన్‌ను తీసుకున్న అరగంట తరువాత మంగమ్మ మృతిచెందారు. మంగమ్మకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగమ్మ అంత్యక్రియలు అదే రోజు గ్రామంలో నిర్వహించారు.

ఘనంగా అధ్యయనోత్సవాలు

శ్రీవారి నిత్యకల్యాణ మండపంలో తిరుమంజనాలు జరుపుతున్న పండితులు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రంలో ద్రవిడ ప్రబంధ అధ్యయనోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినం మొదలుగా పదిరోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహించడం ఇక్కడ సంప్రదాయంగా వస్తోంది. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఆలయంలో ఉభయ దేవేరులతో శ్రీవారిని తొళక్క వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనాన్ని నిత్యకల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చారు. మండపంలో ఏర్పాటు చేసిన రజిత సింహాసనంపై ఉత్సవ మూర్తులను ఉంచి అర్చకులు, పండితులు విశ్వక్సేనపూజ, పుణ్యహావచనను జరిపారు. ఆ తరువాత నవకలశ స్నపన, అభిషేకాలు, తిరుమంజనాలను నిర్వహించి స్వామి, అమ్మవార్లకు హారతులిచ్చారు. అనంతరం సేవాకాలాన్ని జరిపి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆ తరువాత శ్రీవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.

ఇంటెలిజెన్స్ అధికారి భానోజీరావుకు సత్కారం



భానోజీరావు దంపతులను సత్కరిస్తున్న ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ మహేష్‌చంద్ర లడ్హా

సాక్షి, అమరావతి : రాష్ట్ర పోలీసు ఇంటెలిజెన్స్ విభాగంలో అధికారిగా 28 ఏళ్లుగా సేవలందిస్తూ ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ ఎనలిటికల్ అధికారి అల్లంశెట్టి భానోజీరావును బుధవారం ఇంటెలిజెన్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ విభాగం అదనపు డీజీపీ మహేష్‌చంద్ర లడ్హా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో భానోజీరావు అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఏపీ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు భానోజీరావు, హేమలత దంపతులను ఘనంగా సత్కరించారు. భానోజీరావు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో 1992లో విధుల్లో చేరి వివిధ విభాగాల్లో పని చేశారు. 2017 నుంచి రాష్ట్ర ఇంటెలిజెన్స్ కార్యాలయంలో సేవలు అందించారు.

పీఎం శ్రీతో నాణ్యమైన విద్య

సీఎస్‌లతో వీడియో సమావేశంలో ప్రధాని మోదీ

సాక్షి, అమరావతి : పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. వివిధ జాతీయ ప్రాజెక్టులు, పీఎం శ్రీపై బుధవారం ఢిల్లీ నుంచి రాష్ట్రాల సీఎస్‌లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ పాఠశాలలను ఆధునికీకరించి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ – 2020కి అనుగుణంగా తీర్చిదిద్దడమే పీఎం శ్రీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి సారించాలన్నారు. ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, ఆధునిక వసతులు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకానికి కేంద్రం 60 శాతం నిధులు కేటాయిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సమకూర్చుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడంతో విద్యార్థులకు డిజిటల్ విద్య అందుతుందని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో పీఎం శ్రీ పథకం కింద 935 పాఠశాలలు ఎంపిక కాగా వాటిని అభివృద్ధి చేయడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ సాంకేతికతతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు.

విత్తుకూ కష్టం.. విత్తమూ నష్టం!

విత్తనాల నుంచి విక్రయాల వరకు అవస్థలు పడిన రైతులు

టెక్కలి: శ్రీకాకుళం జిల్లాలో రైతులకు 2025 సంవత్సరం అంతగా కలిసి రాలేదు. ఈ ఏడాదిలో విత్తనాల నుంచి ప్రస్తుతం విక్రయాల వరకు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం యుద్ధాలు చేయాల్సిన దుస్థితి దాపురించింది. వరుసగా తుఫాన్లు రావడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపించింది.

- ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో సుమారు 3.80 లక్షల ఎకరాల్లో సాగుకు సిద్ధమయ్యారు.
- ఆరంభంలో విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల వద్ద పడరాని పాట్లు పడ్డారు. విత్తనాల ప్రక్రియ ముగిసిన తర్వాత ఎరువుల అవసరాల కోసం ఆరంభమైన కష్టాలు పెద్ద సంచలనంగా మారాయి.
- రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ డీలర్ల వద్ద కిలోమీటర్ల మేరకు పడిగాపులు కాస్తూ క్యూ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.
- యూరియా కోసం పక్క రాష్ట్రమైన ఒడిశాకు సైతం రైతులు వరుస కట్టారు.
- ఆగస్టు మొదలు కొని అక్టోబర్ వరకు వరుసగా తుఫాన్లు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. వరి ఆశాజనకంగా ఉన్న సమయంలో ఒక సారి, పంట పొలాల్లో కోతల సమయాల్లో మరోసారి వచ్చిన తుఫాన్ల సమయంలో కనీసం టార్పాలిన్ సాయం కూడా అందని స్థితిలో రైతులు ఇబ్బందులు పడ్డారు.

కొత్త ఆశలు... ఆశయాలు

మనిషి ఆలోచించటం మొదలుపెట్టినప్పటి నుండి లెక్కించటం కూడా ప్రారంభించాడు. ప్రకృతిలో వస్తున్న మార్పులని పరిశీలించి, తదనుగుణంగా ఉండటం కోసం కాలాన్ని కూడా గణించటం ప్రారంభించాడు. కాలగణనకి ప్రమాణం ప్రకృతిలో జరిగే పరిణామాలే. కొద్దికాలం జరిగిన తరవాత మళ్ళీ ఇంతకు ముందు ఉన్నట్టే ప్రకృతి కనపడితే ఈ క్రమం ఏమిటి? అన్నది అర్థం చేసుకునే ప్రయత్నంలోనే మనిషి కాలాన్ని లెక్కపెట్టటం జరిగింది. ఒక్కొక్క ప్రాంతం వారు వారికి అనుకూలంగా ఉన్న సమయం నుండి లెక్కపెట్టటం మొదలు పెట్టారు. కాలక్రమంలో దానిలో ఒక హేతుబద్ధతని అవలంబించారు. ప్రకృతి ఆహ్లాదకరంగా ఉండే సమయాన్ని కాలగణనకు మొదలుగా తీసుకున్నారు. పాశ్చాత్యులకి ఆహ్లాదకరంగా ఉండే వసంతం (స్ప్రింగ్)మార్చ్, ఏప్రిల్ నెలలు. మార్చ్ 23ని సంవత్సర మానానికి ఆదిగా పరిగణించేవారు. తరువాత నెల మధ్యలో ఎందుకని ఏప్రిల్ 1 ని సంవత్సరాదిగా జరుపుకునే వారు. కొన్ని రాజకీయ కారణాల వల్ల అది జనవరి 1కి మారింది. మార్చ్ మొదటి నెల కనుక డిసెంబర్ 10 వ నెల, నవంబర్ 9 వ నెల, అక్టోబర్ 8 వ నెల, సెప్టెంబర్ 7 వ నెల అయ్యాయి. ఆ పేర్లే నెలల సంఖ్యని తెలియ చేస్తున్నాయి. ఈ కాలెండర్ ని గ్రెగేరియన్ కాలెండర్ అంటారు. అందరికీ తమ కాలెండర్ ఉన్నా, ఇప్పుడు ప్రపంచం అంతా ఈ కాలెండర్ నే అనుసరిస్తోంది.

ఈ కాలెండర్ ప్రకారం జనవరి ఒకటో తారీకుతో కొత్త సంవత్సరం మొదలు అవుతుంది. సౌరమానాన్ని అనుసరించి ఒక సంవత్సరంలో 365 1/3 రోజులు ఉంటాయి. అందుకని నాలుగు సంవత్సరాలకి ఒక మారు లీప్ సంవత్సరం అని ఒక రోజు అధికంగా వస్తుంది. ఆ రోజు తక్కువ రోజులు ఉండే ఫిబ్రవరికి వెడుతుంది.

అయితే ఆనందోత్సాహాలు ఎందుకు? ఇంతకాలం జీవితాన్ని ఆనందంగా గడిపినందుకు. ఆ విధంగా గడిపే అవకాశం భగవంతుడు ఇచ్చినందుకు. సంవత్సరంలో మొదటిరోజు ఏ విధంగా గడిపితే సంవత్సరం అంతా అదేవిధంగా ఉంటుందని అందరి విశ్వాసం.

రెండువేల ఇరవై ఆరవ సంవత్సరం అందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలని ఆనందాన్ని ఇతోధికంగా ఇవ్వాలని, ప్రపంచంలో శాంతి నెలకొనాలని ఒకరికొకరం ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుందాం.

– లక్ష్మి ఉద్ధవ

కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఇళ్ళని, వీధులని, నగరాలని అలంకరిస్తారు. అలంకారాలు, దీపాలు, టపాకాయలు, కొత్తబట్టలు, మిఠాయిలు పంచుకోవటాలు, విందులు, వినోదాలు, శుభాకాంక్షలు. అంటే రాబోయే కాలం ఆనందదాయకంగా ఉండాలనే ఆకాంక్ష, ఉంటుందనే విశ్వాసం వ్యక్తం చేయటమే వీటిలోని అసలు అర్థం. కాని, అనుభవజ్ఞులైన పెద్దలు చేసే సూచన ఏమంటే జరిగిపోయిన సంవత్సరంలో ఏం చేశాము అని సమీక్షించుకుని, గెలుపోటములని, మానావమానాలని, బేరీజు వేసుకుని, తమ లక్ష్యాలని, లక్ష్యసాధన మార్గాలని నిర్ధారించుకుని, పనికిరాని వాటిని పక్కకి పెట్టి, అవసరమైన వాటిని చేపట్టటానికి నిర్ణయించుకోవలసిన సమయం ఇది అని. తమ ఆయుర్దాయంలో మరొక సంవత్సరం గడిచిపోయింది, చేయవలసిన పనులు త్వరగా చేయాలి అని తమని తాము హెచ్చరించుకోవాలి. అందుకే ఎంతో మంది ఒక చెడు అలవాటుని మానుతామనో, కొత్త పని ఏదైనా మొదలు పెడతామనోఅని నూతన సంవత్సర నిర్ణయాలని ప్రకటిస్తూ ఉంటారు.

● కథానీతి

మాట మహిమ!

ఒక దట్టమైన అడవికి సింహనాథుడనే సింహం రాజు. అది ఎంత బలమైనదో అంత దయగలది కూడా. దాని పాలనలో అడవిలో అన్ని జంతువులు క్షేమంగా, సౌభ్రాతృత్వంతో బతుకుతున్నాయి.

ఆ అడవిలో ఒక నీటికొలను ఉంది. ఒకసారి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. అప్పుడు నీటికోసం జంతువులు ఒకదానితో ఒకటి పోటీపడుతూ, దెబ్బలాడుకుంటూ, ఒకదాన్నొకటి హింసించుకుంటున్నాయి.

అప్పుడు సింహనాథుడు అక్కడికి వచ్చి ''ఎందుకలా పోట్లాడుకుంటున్నారు? సభ్యతా, సంస్కారం లేవా?'' అని కోపంగా గర్జించినా ఫలితం లేకపోయింది.

పక్కనే ఉన్న పెద్ద వృక్షం మీద తెలివైన ముసలికొంగ యిదంతా గమనిస్తుంది. అది కిందకి ఎగిరొచ్చి ఇలా అంది ''సింహరాజా! కోపంతో ఎవరూ ప్రశాంతతను చేకూర్చలేరు, సభ్యతతో కూడిన మాటలు ఎలా మనసును మార్చగలవో చూపిస్తాను మీరు అనుమతి యిస్తే'' అంది.

సింహరాజు ఒప్పుకున్నాడు.

బకి (ముసలి కొంగ) మొదట జింకల దగ్గరకెళ్ళి ''జింక శ్రేష్టులారా! కొంచెం పక్షులను నీళ్ళు తాగనిస్తారా! వాటికి ఎక్కువ నీరు అక్కర లేదు, ముక్కుతో ఒక్క గుక్కనీళ్ళు మాత్రమే తీసుకుంటాయి' అని సౌమ్యంగా, వినయంగా, గౌరవంగా అడిగేసరికి జింకలు కొంచెం వెనక్కి తగ్గి పక్షులకు తావిచ్చాయి. తదుపరి బకి కోతి మిత్రుల దగ్గర కెళ్ళి 'మిత్రులారా! మీరు, నేనూ చెట్టుమీదే ఉంటాం. కొంచెం దయతలచి మీ పక్షిమిత్రునికి ఒక గుక్క నీరు తాగేందుకు చోటివ్వండి'' అనేసరికి కోతులు పొంగిపోయి వెనక్కి తగ్గి నీరు తాగడానికి చోటిచ్చాయి. తర్వాత అది ఏనుగుల దగ్గరకెళ్ళి అంది ''గజరాజులారా! మీరు చాలా బలవంతులు, మీరు నీటిలో ముందు దిగితే నీరంతా పాడయిపోతుంది. తర్వాత వారికి మంచినీరు దొరకదు. మాలాంటి పక్షి జాతిమీద దయతలచండి. మీ నీడన మేము బతుకుతున్నాం, కొంచెం తొలగి నీరు తాగడానికి దారివ్వండి అంది. ఏనుగులు సంతోషించి పక్కకు తొలగాయి. వారికి కృతజ్ఞతలు తెలిపి, బకి నీళ్ళు తాగింది.

కొద్ది సమయంలోనే జంతువులు వరసగా నిలబడి మొదట పక్షులు, తర్వాత జింకలు, తర్వాత కోతులు, ఆ తర్వాత ఏనుగులు వెళ్ళి పోట్లాడుకోకుండా నీళ్ళు తాగి వెళ్ళడంతో చక్కని ప్రశాంత వాతావరణం ఏర్పడింది.

ఇదంతా గమనించిన సింహనాథుడు ''నేను చెయ్యలేని పనిని నువ్వెలా చెయ్యగలిగావు?'' అని అడిగాడు. అందుకు ముసలికొంగ ''రాజా! శక్తి, శరీరాలను అదుపు చేయగలదు కానీ సభ్యత (నమ్రత) మనసుని హత్తుకుంటుంది. పైగా అభిమానంతో గౌరవపూర్వకంగా.. ప్రేమగా మాట్లాడే మాటలు స్నేహ వాతావరణాన్ని సృష్టిస్తాయి'' అని వినయంగా బదులిచ్చింది. ఆ రోజునుంచీ సింహనాథుడు (సింహం) ముసలి కొంగని అడవికి స్నేహ వాతావరణాధికారిగా నియమించింది. ఆ కొంగ ఆధ్వర్యంలో అడవి మునుపెన్నడూ లేనంతగా స్నేహ సౌహార్దంగా మారిపోయింది.

నీతి: సభ్యతాపూర్వక మాటలు వ్యతిరేకతను సహకారిగా మార్చగలవు. ఎంతటి కోపంలో ఉన్న మనుషులను గాని, బలమైన జంతువులను గాని ఒక్కటి చేయగలవు. ఒక్క తాటిపైకి తీసుకురాగలవు.

– డా. విశ్వేశ్వరవర్మ భూపతిరాజు

● సువార్త

లోకమంతా జరిగే పండగలాంటి వేడుక

కొత్త సంవత్సరం లోకమంతా జరిగే ఒక పండుగలాంటి కార్యక్రమం. అంతేకాక ఎవరైనా అంతరిక్షంలో ఉన్నా, ఈ వేళప్పుడు అక్కడ చిక్కుకొన్నవాళ్ళు కూడా జనవరి వేడుకలు చేసుకోవడం అది యావత్తూ ప్రపంచానికి తెలిసేలా ప్రత్యక్ష ప్రసారం చేసే సాంకేతిక నైపుణ్యం మనం ఎప్పుడో సాధించేసాము. ఆ మొట్ట మొదటి రోజే కాకుండా రెండు మూడు రోజులు ఈ మానసిక స్థితిలోనే అంతా ఉంటుంటారు. వారం రోజులే కాక, ఒక పక్షం లేదా ఆ కొత్త నెల అంతా కొత్త సంవత్సరం వేడుకలకే పరిమితమైనవారు అన్ని దేశాలలో ఉంటారు.

ఈ వేడుకల పేరిట వ్యాపారం చేసేవారి గూర్చి ఇక చెప్పనవసరంలేదు.

మెస్సీయ ఒక సందర్భంలో యూదులతో ఇలా అన్నారు... మీరు ఈ లోక సంబంధులు, నేను కాదు. ఏ ప్రభావంతో ఏ ప్రేరణతో రాశాడో గాని ఓ తెలుగు పాటల రచయిత ఇదే చెప్పాడు. నేను ఒక్కడిని ఒక వైపు చుక్కలు ఒకవైపు అంటూ నిండు చంద్రుడ్ని గూర్చి రాశాడు. అయితే లోకంతో సంబంధం లేకుండా ఆరోజు గడిపినవారు, ఆ స్థితి వెంటాడిన వారు ప్రపంచమంతా చాలామంది ఉంటారు. అలాగని వీరంతా భక్తులు, ఆధ్యాత్మిక వాదులు కారు. ప్రత్యేకంగా పండుగ గూర్చి చెప్పే విషయం ఇది. ఆప్తులు దూరమై, ఆరోగ్యం సహకరించక, ఆర్థిక పరిస్థితి బాగాలేక, ఉద్యోగం రాక, పెట్టుబడి సమకూరక ఇలా ఎందరెందరో ఎన్నెన్నో కారణాలతో ఆ ఒక్కరోజునాటి లోకంతో తమ సంబంధాలు పూర్తిగా తెగినవారు.

దీన్ని బట్టి మనకు కొత్తగా తెలిసి వచ్చేది ఏమంటే, ఆప్తులు చుట్టూ ఉంటే దాన్ని మించిన పండుగ ఏముంది? ఆరోగ్య మహాభాగ్యం, భరోసా ఇచ్చే మెరుగైన చక్కని ఆర్థిక స్థితి, చదువుకు తగ్గ గౌరవప్రద పదోన్నతి, ఆలోచనకు గుర్తింపు దక్కితే వారికి వీటిని మించిన పండుగలు ఉన్నాయా? ఇవ్వన్నీ ఎప్పుడూ ఉండేవే కదా! పండుగలు వేడుకలు అనేవి మన స్థితి బాగున్నప్పుడు చెప్పి రావు. సమస్యలన్నీ పక్కన పెట్టి ఎంజాయ్ చేయాలి అనేవారు లేకపోలేదు. పండుగలు వేడుకల కోసం నేను ఎప్పుడూ ఎదురు చూడను. పండుగలు, వేడుకలు, ఉత్సవాలు ఏవైనా నేనే సృష్టిస్తాను. నేనే వాటికి రూపకల్పన చేస్తాను అంటూ స్టార్టప్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ పేరిట యువత కూడా తయారయ్యింది ఉత్సాహంగా.

ఇరువురి మధ్య ఇరువురి ప్రయోజనార్థం అనుసంధానమైన పండుగ పరమార్థాలు ఇలా కూడా ఉన్నాయి. ఆకలి గలవానికి రుచిగల తాజా పౌష్టికాహారం పెట్టి దాహం తీరిస్తే పండుగ. రోగిని పరామర్శించి వైద్యం చేస్తే పండుగ. ఖైదీని సంస్కరిస్తే పండుగ. ధనవంతుడు పేదవానిని ఆదరిస్తే పండుగ. బలవంతుడు బలహీనుడను చేరదీస్తే పండుగ. బీదవారి పిల్లలకు ఉచితంగా చదువు చెబితే పండుగ. యువతకు గ్రంథాలయాలు, నైపుణ్య శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేస్తే అది వారికి పండుగే. చెప్పుకొంటే ఇలా అనేకం.

క్రీస్తు కృపాసనం చెంతకు వచ్చి శరణు కోరేవారికి, క్రీస్తు ద్వారా దేవుని సమీపించే వారికి ఆ రోజంతా వారి చుట్టూ పండుగ వాతావరణాన్ని మించిన ఉల్లాసకర వాతావరణమే కమ్ముకుంటుంది.

– జేతమ్

● ఆత్మీయం

కృష్ణ తత్త్వం మాత్రమే కాదు... ధర్మాచరణ కూడా...

ధర్మాన్ని చెరసాలలో పెడితే ఏమవుతుంది? జన్మించే ప్రతి శిశువుని చంపితే ఏమవుతుంది? ఆస్తిలో సమాన హక్కు, రాజ్యాధికారం ఉన్న వసుదేవుని మోసం చేస్తే ఏమవుతుంది? రాజ్యహంకారంతో మంద బలాన్ని, రాక్షసి మూకలతో మంచివారిని ఇబ్బంది పెడితే ఏమవుతుంది? సర్వ వ్యాపి అయిన ఆ విష్ణువుని ఇతరులలో చూడక హాని చేసే బుద్ధి ఉంటే ఏమవుతుంది? ఇన్ని ప్రశ్నలకి ఒక్కటే సమాధానం ఆ విశ్వరూపి పుట్టుక... ఆ శ్రీ కృష్ణుడి జన్మోదయం. అప్పటి వరకు చీకటి చెరసాలలు, చుట్టూ రాక్షసులు, చేతికి సంకెళ్లు ఆ మాతృమూర్తికి మాయమయిన క్షణం, వసుదేవుడికి వాసుదేవుడు జన్మించిన క్షణానే జగద్గురువుగా దర్శించిన ఘట్టం...

ఆ చిన్ని శిశువు నంద గోకులంలో యశోద ఒడిలో పెరిగి 'దిద్దరానీ మహిమల దేవకీ సుతుడు' అన్న అన్నమయ్య సంకీర్తనకి మూలం ఆ శిశువు.. పూతన, తృణావర్త, శకటాసుర, వత్సాసుర, బకాసుర, అఘాసుర, ధేనుకాసుర, కేసి, వ్యోమాసుర ఇలా కంసుడు పంపిన అసుర శక్తులని ఆడుతూ పాడుతూ గెంతులేస్తూ చంపిన గోవర్ధన గిరి ధారి. కొద్దిమంది అజ్ఞానులు మాట్లాడుతూ చిటికెనవేలుతో కొండని ఎత్తడం ఏంటి అనే వారికి సమాధానం, ఈ విశ్వాన్ని అదే వేలుతో శాసించగల ఆ పరమాత్మకు అందులోని పరమాణువులో కోట్లవంతులో కూడా సమానం కాని ఆ గోవర్ధన గిరి లెక్కా?

సరే, అయితే ఇప్పటి వరకు తలుచుకున్న విషయాలు కేవలం శ్రీ కృష్ణుడి బాల్యం లోని లీలలు.. అందరితో ఆడుతూ, పాడుతూ వెన్నదొంగ అనిపించుకున్న ఆ నల్లని వాడు 'జగద్గురువు'గా ప్రకటించబడిన ఘట్టం శ్రీ మహాభారతం లోని ముఖ్యమైన కురుక్షేత్ర సంగ్రామం..

ధర్మం ఒకవైపు (పంచ పాండవులు), అధర్మం ఒకవైపు వందలాది కౌరవులు... రాజ్యంకోసం, అధికారం కోసం మేమే బాగుండాలి, సొంతవారు అనే బంధం, ప్రేమ మరచి అజ్ఞాన కాంక్షతో సొంత వారిని మాయాజూదంతో ఆస్తిలాక్కొని 12 ఏళ్ళు కఠిన వనవాసం ఒక సంవత్సరం అజ్ఞాతవాసం పాలు చేసినా... ధర్మం వైపు నడిచిన పాండవుల (ధర్మం) వైపు కృష్ణుడు నిలబడ్డారు. ఆయన పరమాత్మ అయింది శక్తుల చేత, బలం చేత కాదు 'ధర్మం చేతనే... అదెలాగో వచ్చేవారం చూద్దాం....

– కోనా నవీన్ కుమార్

● ఇస్లాం వెలుగు

ఇస్లాం క్యాలెండర్ ఎప్పుడంటే..?

క్రీస్తుశకం కాలమానం లేదా ఆంగ్లక్యాలెండర్ తరువాత ప్రపంచంలో అత్యధికంగా ఉపయోగించేది హిజ్రి శకం క్యాలండరే! తెలుగు, తమిళ, మలయాళీ లాంటి ప్రాంతీయ క్యాలెండర్లు వాడుతున్న, ప్రపంచంలో ఇంచుమించు 140 కోట్ల మంది అంటే ప్రపంచ జనాభాలో 25 శాతం ప్రజలు హిజ్రి క్యాలెండర్ అమలుతో తమ రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హీజ్రి క్యాలెండర్ ఇస్లామిక్ ప్రమాణాల అనుబంధంగా లెక్కిస్తారు కాబట్టి దీన్ని ఇస్లామిక్ క్యాలెండర్ గా కూడా పిలుస్తారు.

హిజ్రి క్యాలెండర్ పూర్తిగా చాంద్రమానంపై గుణించబడుతుంది. అంటే రోజు చంద్రుని ఆగమనంతో ప్రారంభం అవుతుంది. మొదట రాత్రి – పగలు ఇలా కాలచక్రం నడుస్తుంది. ఇస్లామీయ పంచాంగం మొట్టమొదటి క్రీ.శ. 638 సంవత్సరంలో రెండవ ఖలీఫా ఉమర్ ఇబ్నె అల్ ఖత్తాబ్ అమలులోకి తెచ్చారు. ప్రవక్తల పుట్టుకనో, యుద్ధాలనో కాలమానం నిర్దేశాలుగా తీసుకోక మహాప్రవక్త ముహమ్మద్ (స) మక్కా నుండి మదీనా వలసపోయిన చారిత్రక దినాన్ని ప్రామాణికంగా తీసుకుని నిర్ధారించారు. మొహర్రం నెల ఒకటవ తేది హిజ్రి శకానికి నాందిగా నిలచింది. ఆ లెక్కన క్రీ.శ. 16-07-622 సంవత్సరం హిజ్రి శకారంభమైంది. ప్రవక్త (స) వలస ఓ శాంతికాముక జీవన విధాన స్థిరత్వతకు పునాదిగా నిలిచింది.

ఇస్లామీయ క్యాలెండర్ పూర్తిగా చంద్రమానంపై లెక్కించడం వల్ల సౌరకక్ష్యలోని భ్రమణ ప్రమాణం మార్పు ప్రతిసంవత్సరం పదకొండు రోజులు ఇతర క్యాలెండర్లకన్నా తక్కువగా ఉంటాయి. అందుకే ముస్లింలు పండుగలు ఒకేకాలంలో రావు. ఈ కాలభ్రమణం ప్రతి 33 సంవత్సరాలకు ఒకసారి పూర్తి అవుతుంది. చంద్రదర్శనంతో మాసం ప్రారంభమవుతుంది కాబట్టి ప్రపంచమంతా అక్కడి కాలానుగుణంగా ఒకరోజు అటో ఇటో మాసారంభం గుర్తిస్తారు. .02 నెలవంక దర్శనమే ప్రారంభం కాబట్టి సామాన్యుడు, పామరులు సైతం కాలమానాన్ని లెక్కించడం సులభమే!

రాత్రినీ, పగులునూ సృష్టించినవాడు, సూర్యచంద్రాదులను పుట్టించినవాడు అల్లాహ్‌యే. అవన్నీ తమ కక్ష్యలో తేలియాడుతున్నాయి.'(దివ్య ఖురాన్: 21-33).

–షేక్ అబ్దుల్ సమద్

హిజ్రి క్యాలెండర్ లోని మాసాలు:

1) మొహర్రం 2) సఫర్ 3) లెస్బియన్ అవ్వల్ 4) రబ్బివుల్ ధాని 5) జమాది అల్ అవ్వల్ 6) జమాది అల్ దాని 7) రజ్జబ్ 8) షాబాన్ 9) రమజాన్ 10) సల్వార్ 11) జిల్ ఖైద్ 12) జిల్ హజ్

అర్జున్ దేశ యువతకు స్ఫూర్తి

హంపి

అర్జున్

భారత చెస్ ఆటగాడిపై ప్రధాని మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ: 'ఫిడే' వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ బ్లిట్జ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన భారత గ్రాండ్‌మాస్టర్, తెలంగాణకు చెందిన అర్జున్ ఇరిగేశిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. దోహా వేదికగా జరిగిన ఈ టోర్నీ సెమీఫైనల్లో ఓడిన అర్జున్ కాంస్యం దక్కించుకున్నాడు. అంతకుముందు ర్యాపిడ్ విభాగంలోనూ అర్జున్ కాంస్యం గెలిచాడు. తద్వారా విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఒకే వరల్డ్ చాంపియన్‌షిప్ రెండు విభాగాల్లో పతకాలు సాధించిన తొలి భారత ఆటగాడిగా అర్జున్ నిలిచాడు. సెమీఫైనల్‌కు ముందు 19 రౌండ్‌లలో కలిపి 15 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచిన అర్జున్... వరల్డ్ నంబర్‌వన్ కార్ల్‌సన్ సహా పలువురు ప్రముఖ ఆటగాళ్లపై విజయాలు సాధించాడు. అయితే సెమీస్‌లో మాత్రం ఉజ్బెకిస్తాన్ గ్రాండ్‌మాస్టర్ అబ్దుసత్తారోవ్ నొదిర్‌బెక్ చేతిలో ఓడి మూడో స్థానానికి పరిమితమయ్యాడు. 'చదరంగంలో భారత్ జోరు కొనసాగుతోంది. వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ బ్లిట్జ్ విభాగంలో కాంస్యం నెగ్గిన అర్జున్ ఇరిగేశికి అభినందనలు. ఇటీవల ర్యాపిడ్ విభాగంలోనూ కాంస్యం నెగ్గిన అర్జున్... బ్లిట్జ్‌లోనూ సత్తా చాటాడు. అతడి విజయం దేశ యువతకు స్ఫూర్తి. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో విజేతలకు 'ఫిడే' బుధవారం పతకాలు అందజేసింది. అర్జున్ రెండు కాంస్య పతకాలు అందుకోగా, మహిళల ర్యాపిడ్‌లో కాంస్యం గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కోనేరు హంపికి కాంస్యం అందించారు. కార్ల్‌సన్ అటు ర్యాపిడ్, ఇటు బ్లిట్జ్ రెండు విభాగాల్లోనూ విజేతలుగా నిలిచాడు. ముగింపు కార్యక్రమంలో 'ఫిడే' అధికారులతో పాటు భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ పాల్గొన్నాడు.



కార్ల్‌సన్

'నాకౌట్‌లో నమ్మకం కలిగింది'

వరల్డ్ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిప్‌లలో రెండు టైటిల్స్ సాధించడం పట్ల నార్వే స్టార్ మాగ్నస్ కార్ల్‌సన్ సంతోషం వ్యక్తం చేశాడు. తనకు సంబంధించి ఆరంభంలో టోర్నీ కఠినంగా సాగినా...చివరకు గెలవగలనని నమ్మానని అతను చెప్పాడు. 'ఈ టోర్నమెంట్ ఆశించినంత సులువుగా సాగలేదు. ఫలితం ప్రతికూలంగా కూడా వచ్చి ఉండేది. అయితే నాకౌట్‌కు వెళ్లిన తర్వాత నాపై నమ్మకం పెరిగింది. ఈ దశలో మరింత ఉత్సాహంగా, బాగా ఆడగలనని అనిపించింది. చివరకు అది బాగా పని చేసింది' అని విజయానంతరం కార్ల్‌సన్ వ్యాఖ్యానించాడు. మరో వైపు రెండు టైటిల్స్ నెగ్గినా కార్ల్‌సన్ క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘించాడంటూ వివాదం రేగింది. స్విస్ విభాగం 14వ రౌండ్‌లో హైక్ మార్టిరోస్యాన్ (ఆర్మేనియా)తో అతను తలపడిన సందర్భంలో అనూహ్య ఘటన జరిగింది. వేగంగా ఆడే ప్రయత్నంలో అతని చేతులు తగిలి బోర్డుపై ఉన్న పావులు కొన్ని కింద పడిపోయాయి. అప్పటికి అతని వద్ద రెండు సెకన్ల సమయం మాత్రమే మిగిలి ఉంది. పావులను సరైన స్థానంలో పెట్టే ప్రయత్నంలో అతను టైమింగ్ క్లాక్‌ను నిలిపివేశాడు. ఫలితంగా అతనికి ఆ రెండు సెకన్ల అదనపు సమయం కలిసొచ్చింది. ఇది నిబంధనలకు విరుద్ధం. దాంతో ఆర్బిటర్స్ జోక్యం చేసుకొని మాగ్నస్‌పై చర్య తీసుకున్నారు. మార్టిరోస్యాన్‌ను విజేతగా ప్రకటించారు. దీనికి అంగీకరిస్తూ అతను వైదొలిగాడు.

అభిరత్, ప్రజ్ఞయ్ సెంచరీలు వృథా

కృనాల్ పాండ్యా

- బరోడా చేతిలో ఓడిన హైదరాబాద్
- 'శత'క్కొట్టిన కృనాల్, నిత్య, అమిత్

రాజ్‌కోట్: ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు పరాజయాల పరంపర కొనసాగుతోంది. గత మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన హైదరాబాద్... వరుసగా నాలుగో పోరులోనూ పరాజయం పాలైంది. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా బుధవారం పరుగుల వరద పారిన పోరులో బరోడా 37 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై గెలుపొందింది. మొదట బరోడ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 417 పరుగులు చేసింది. కెప్టెన్ కృనాల్ పాండ్యా (63 బంతుల్లో 109 నాటౌట్; 18 ఫోర్లు, 1 సిక్స్) అజేయ శతకంతో విజృంభించగా... ఓపెనర్లు నిత్య పాండ్యా (110 బంతుల్లో 122; 12 ఫోర్లు, 1 సిక్స్), అమిత్ పసీ (93 బంతుల్లో 127; 12 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీలతో కదం తొక్కారు. ఆఖర్లో భాను పనియా (27 బంతుల్లో 42 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) వేగంగా ఆడాడు. హైదరాబాద్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోవడంతో... బరోడా బ్యాటర్లు పరుగుల పండగ చేసుకున్నారు. ఎడాపెడా బౌండరీలు బాదిన బరోడా బ్యాటర్లు... ఈ మ్యాచ్‌లో 44 ఫోర్లు, 11 సిక్స్‌లు కొట్టడం విశేషం. మన బౌలర్లలో చామా మిలింద్ 2 వికెట్లు పడగొట్టగా... తనయ్ త్యాగరాజన్, వరుణ్ గౌడ్ చెరో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్యఛేదనలో హైదరాబాద్ 49.5 ఓవర్లలో 380 పరుగులకు ఆలౌటైంది. అభిరత్ రెడ్డి (90 బంతుల్లో 130; 18 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రజ్ఞయ్ రెడ్డి (98 బంతుల్లో 113; 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీలతో పోరాడినా ఫలితం లేకపోయింది. అమన్ రావు (39; 6 ఫోర్లు, 1 సిక్స్), తన్మయ్ అగర్వాల్ (32; 5 ఫోర్లు, 1 సిక్స్), నితీశ్ రెడ్డి (33; 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. బరోడా బౌలర్లలో అతిత్ సేత్, మహేశ్ పితియా చెరో 3 వికెట్లు పడగొట్టారు. అమిత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. మొత్తంగా ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు కలిసి 5 సెంచరీలు నమోదు చేశారు. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓడిన హైదరాబాద్ పాయింట్ల ఖాతా తెరవలేక పట్టికలో ఏడో స్థానంలో ఉంది. తదుపరి మ్యాచ్‌లో శనివారం చండీగఢ్‌తో హైదరాబాద్ తలపడనుంది. చండీగఢ్ కూడా ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓడింది.

ఆంధ్రకు మూడో ఓటమి

74 పరుగులతో సౌరాష్ట్ర గెలుపు

బెంగళూరు: బ్యాటర్ల వైఫల్యంతో ఆంధ్ర జట్టు విజయ్ హజారే ట్రోఫీలో మూడో పరాజయం మూటగట్టుకుంది. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 74 పరుగుల తేడాతో సౌరాష్ట్ర చేతిలో ఓడింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. కెప్టెన్ హార్విక్ దేశాయ్ (81 బంతుల్లో 61; 7 ఫోర్లు), చిరాగ్ జానీ (96 బంతుల్లో 69; 4 ఫోర్లు, 1 సిక్స్), రుచిత్ అహిర్ (54 బంతుల్లో 76; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీలతో రాణించారు. ఆంధ్ర బౌలర్లలో సత్యనారాయణ రాజు 3 వికెట్లు పడగొట్టగా... కలిదిండి రాజు 2 వికెట్లు తీశాడు. నితీశ్ కుమార్ రెడ్డి, జాగర్లపూడి రామ్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. అనంతరం ఓ మాదిరి లక్ష్యఛేదనలో ఆంధ్ర జట్టు తడబడింది. బ్యాటర్లంతా మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచడంలో విఫలమవడంతో... ఆంధ్ర జట్టు 47.2 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. జ్ఞానేశ్వర్ (33; 6 ఫోర్లు), హేమంత్ రెడ్డి (29; 4 ఫోర్లు), కెప్టెన్ నితీశ్ కుమార్ రెడ్డి (30; 4 ఫోర్లు), రాజు (30; 3 ఫోర్లు) తలా కొన్ని పరుగులు చేయగా... శ్రీకర్ భరత్ (4), రికీ భుయ్ (4), యారా సందీప్ (0) విఫలమయ్యారు. సౌరాష్ట్ర బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అంకుర్ పన్వర్ 5 వికెట్లతో సత్తాచాటాడు.

అంకుర్ పన్వర్

గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఒక విజయం, మూడు పరాజయాలతో 4 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఆంధ్ర జట్టు పట్టికలో ఏడో స్థానంలో ఉంది. తదుపరి మ్యాచ్‌లో శనివారం గుజరాత్‌తో ఆంధ్ర జట్టు తలపడనుంది.

సర్ఫరాజ్ సునామీ

75 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్స్‌లతో 157

సర్ఫరాజ్ ఖాన్

- గోవాపై ముంబై ఘన విజయం
- ఒడిశా చేతిలో ఢిల్లీ ఓటమి
- బుధవారం 19 శతకాలు నమోదు
- విజయ్ హజారే వన్డే టోర్నమెంట్

జైపూర్: భారత ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ (75 బంతుల్లో 157; 9 ఫోర్లు, 14 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఫలితంగా దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'సి'లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై జట్టు 87 పరుగుల తేడాతో గోవాపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 444 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సర్ఫరాజ్ భారీ సెంచరీతో కదం తొక్కగా... ముషీర్ ఖాన్ (60; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), హార్దిక్ తమోర్ (53; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. యశస్వి జైస్వాల్ (46; 6 ఫోర్లు), కెప్టెన్ శార్దుల్ ఠాకూర్ (27; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), షమ్స్ ములానీ (22; 2 సిక్స్‌లు), తనుశ్ కొటియాన్ (23 నాటౌట్; 3 ఫోర్లు) కూడా బ్యాట్‌లకు పనిచెప్పారు. ఫలితంగా ముంబై జట్టు భారీ స్కోరు చేయగలిగింది. మొత్తంగా ముంబై బ్యాటర్లు ఈ మ్యాచ్‌లో 35 ఫోర్లు, 25 సిక్స్‌లు బాదారు. గోవా బౌలర్లలో దర్శన్ 3 వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనలో తుదికంటా పోరాడిన గోవా 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 357 పరుగులు చేసింది. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ (24; 5 ఫోర్లు), కశ్యప్ (21; 4 ఫోర్లు), స్నేహల్ (27; 3 ఫోర్లు, 1 సిక్స్), సుయాశ్ ప్రభుదేశాయ్ (31; 2 ఫోర్లు) తలా కొన్ని పరుగులు చేయగా... అభినవ్ (70 బంతుల్లో 100; 5 ఫోర్లు, 8 సిక్స్‌లు) సెంచరీ బాదగా... కెప్టెన్ దీప్‌రాజ్ (28 బంతుల్లో 70; 4 ఫోర్లు, 7 సిక్స్‌లు), లలిత్ యాదవ్ (64; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీలు బాదారు. ముంబై బౌలర్లలో శార్దుల్ ఠాకూర్ 3, యశస్వి జైస్వాల్ రెండు వికెట్లు పడగొట్టారు. గ్రూప్ 'సి'లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ముంబై జట్టు 16 పాయింట్లతో పట్టిక అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో ఛత్తీస్‌గఢ్ 229 పరుగుల తేడాతో సిక్కింపై... పంజాబ్ 6 వికెట్ల తేడాతో హిమాచల్ ప్రదేశ్‌పై... మహారాష్ట్ర 129 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్‌పై గెలుపొందాయి.

రిషభ్ పంత్ విఫలం

త్వరలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించనున్న నేపథ్యంలో... మెరుగైన ప్రదర్శన చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్శింస్తాడనుకున్న వికెట్ కీపర్ రిషభ్ పంత్ నిరాశ పరిచాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ జట్టుకు సారథ్యం వహిస్తున్న పంత్... కీలక పోరులో బ్యాటింగ్‌లో ఆకట్టుకోలేకపోయాడు. ఫలితంగా ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 79 పరుగుల తేడాతో ఒడిశా చేతిలో ఓడింది. మొదట బ్యాటింగ్ చేసిన ఒడిశా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. కెప్టెన్, 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' బిప్లబ్ సమంత్రాయ్ (72; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), హాఫ్ సెంచరీ సాధించగా... తక్కినవాళ్లంతా తలాకొన్ని పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో హృతిక్ షోకీన్ 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఢిల్లీ తడబడింది. 42.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. పంత్ (28 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్), నితీశ్ రాణా (2), ప్రియాన్ష్ ఆర్య (5), సార్థక్ రంజన్ (1) విఫలమవడంతో ఢిల్లీకి పరాజయం తప్పలేదు. ఒడిశా బౌలర్లలో దేబబ్రత ప్రధాన్, సంబిత బరల్ చెరో 3 వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింట గెలిచి ఒక దాంట్లో ఓడిన ఢిల్లీ 12 పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో రైల్వేస్ 4 వికెట్ల తేడాతో గుజరాత్‌పై... హర్యానా 7 వికెట్ల తేడాతో సర్వీసెస్‌పై గెలుపొందాయి.

దేవదత్

మయాంక్, దేవదత్ సెంచరీలు

టీమిండియా ప్లేయర్లు మయాంక్ అగర్వాల్ (124 బంతుల్లో 132; 15 ఫోర్లు, 2 సిక్స్‌లు), దేవదత్ పడిక్కల్ (116 బంతుల్లో 113; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీలతో కదంతొక్కారు. ఫలితంగా ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక 67 పరుగుల తేడాతో పాండిచ్చేరిపై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 363 పరుగులు చేసింది. పడిక్కల్‌తో కలిసి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మయాంక్ అగర్వాల్ తొలి వికెట్‌కు 228 పరుగులు జోడించగా... కరుణ్ నాయర్ (34 బంతుల్లో 62 నాటౌట్; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభినవ్ మనోహర్ (21 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు. అనంతరం ఛేదనలో పాండిచ్చేరి 50 ఓవర్లలో 296 పరుగులకు ఆలౌటైంది. నెయాన్ శ్యామ్ (68; 9 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... జయంత్ యాదవ్ (54), అజయ్ (32), కెప్టెన్ అమన్ ఖాన్ (34), మరిముత్తు (31), సిడాక్ సింగ్ (27) తలా కొన్ని పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్లలో మన్వంత్ కుమార్ 3 వికెట్లు పడగొట్టగా... కరుణ్ నాయర్, విద్వత్ కవేరప్పా చెరో 2 వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. గ్రూప్ 'ఎ'లో భాగంగా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన కర్ణాటక జట్టు 16 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో జార్ఖండ్ 9 వికెట్ల తేడాతో తమిళనాడుపై... కేరళ 2 వికెట్ల తేడాతో రాజస్తాన్‌పై... మధ్యప్రదేశ్ 4 వికెట్ల తేడాతో త్రిపురపై విజయాలు సాధించాయి.

నిప్పులు చెరిగిన ముకేశ్, ఆకాశ్, షమీ

భారత పేసర్లు మొహమ్మద్ షమీ (2/14), ముకేశ్ కుమార్ (4/16), ఆకాశ్‌దీప్ (4/32) సమష్టిగా సత్తా చాటారు. ఫలితంగా బెంగాల్ జట్టు విజయ్ హజారే ట్రోఫీలో భారీ విజయం ఖాతాలో వేసుకుంది. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ 9 వికెట్ల తేడాతో జమ్మూ కశ్మీర్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన జమ్మూకశ్మీర్ జట్టు 20.4 ఓవర్లలో 63 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ పారస్ డోగ్రా (19), శుభమ్ ఖజురియా (12) రెండంకెల స్కోరు చేయగా... మిగిలిన వాళ్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అంతర్జాతీయ స్థాయి బౌలర్ల ముందు జమ్మూ ప్లేయర్లు నిలవలేకపోయారు. షమీ వికెట్ల వేట ప్రారంభించగా... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ముకేశ్, ఆకాశ్ దాన్ని కొనసాగించారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో బెంగాల్ 9.3 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 64 పరుగులు చేసి గెలిచింది. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింట గెలిచిన బెంగాల్ 12 పాయింట్లతో పట్టిక మూడో స్థానంలో ఉంది. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో ఉత్తరప్రదేశ్ 58 పరుగుల తేడాతో అస్సాంపై... విదర్భ 8 వికెట్ల తేడాతో చండీగఢ్‌పై నెగ్గాయి.

ముకేశ్

ఎస్‌జీ పైపర్స్ రెండో విజయం

రాంచీ: మహిళల హాకీ ఇండియా లీగ్ (డబ్ల్యూహెచ్ఐఎల్)లో ఎస్‌జీ పైపర్స్ జట్టు రెండో విజయం ఖాతాలో వేసుకుంది. బుధవారం జరిగిన పోరులో ఎస్‌జీ పైపర్స్ 1–0 గోల్ తేడాతో సూర్మా హాకీ క్లబ్‌పై విజయం సాధించింది. లీగ్ ఆరంభ మ్యాచ్‌లో రాంచీ రాయల్స్‌పై నెగ్గిన ఎస్‌జీ పైపర్స్ అదే జోరు కొనసాగిస్తూ... సూర్మా హాకీ క్లబ్‌ను చిత్తుచేసింది. ఎస్‌జీ పైపర్స్ తరఫున కెప్టెన్ నవ్‌నీత్ కౌర్ 4వ నిమిషంలో ఏకైక గోల్ సాధించింది. లీగ్‌లో భాగంగా గురువారం ప్రాచి బెంగాల్ టైగర్స్‌తో ఎస్‌జీ పైపర్స్ తలపడనుంది.

డామియెన్ మార్టిన్‌కు తీవ్ర అనారోగ్యం

ఆసీస్ మాజీ క్రికెటర్ పరిస్థితి ఆందోళనకరం

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామియెన్ మార్టిన్ (54) తీవ్ర అనారోగ్యంతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. అతను మెదడుకు సంబంధించిన వ్యాధి 'మెనింగైటిస్' బారిన పడి ఆస్పత్రిలో చేరాడు. బాక్సింగ్ డే రోజున మార్టిన్ అనారోగ్యానికి గురి కాగా మంగళవారం సాయంత్రమే అతని ఆరోగ్య స్థితిపై సమాచారం వెల్లడైంది. ప్రస్తుతం అతని పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉందని, కోమాలో వెళ్లే ప్రమాదం ఉందని మార్టిన్‌కు చికిత్స నిర్వహిస్తున్న గోల్డ్ కోస్ట్ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఆస్ట్రేలియా తరఫున అత్యుత్తమ స్ట్రోక్ ప్లేయర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న డామియెన్ మార్టిన్ 1992 నుంచి 2006 మధ్య 67 టెస్టుల్లో ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించి 46.37 సగటుతో 4406 పరుగులు చేశాడు. ఇందులో 13 సెంచరీలు ఉన్నాయి. 2006 యాషెస్ సిరీస్ మధ్యలో అతను రిటైర్మెంట్ ప్రకటించాడు. 208 వన్డేల్లో 40.80 సగటుతో 5 సెంచరీలు, 37 అర్ధ సెంచరీలు సహా 5346 పరుగులు సాధించాడు. భారత్‌తో జరిగిన 2003 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మార్టిన్ 84 బంతుల్లోనే అజేయంగా 88 పరుగులు చేశాడు. మూడో వికెట్‌కు రికీ పాంటింగ్‌తో కలిసి అభేద్యంగా 234 పరుగులు జోడించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

రషీద్ ఖాన్ సారథ్యంలో...

టి20 ప్రపంచకప్‌నకు అఫ్గానిస్తాన్ జట్టు

కాబూల్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) పురుషుల టి20 ప్రపంచకప్‌లో అఫ్గానిస్తాన్ జట్టుకు స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సారథ్యం వహించనున్నాడు. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న వరల్డ్‌కప్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు బుధవారం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. గాయం నుంచి కోలుకున్న నవీన్ ఉల్ హక్ తిరిగి జట్టులోకి రాగా... గుల్బదీన్ నైబ్‌కు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇబ్రహీం జద్రాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. 'గత కొన్ని రోజులుగా జట్టు కూర్పుపై చర్చించాం. గుల్బదీన్ నైబ్ మ్యాచ్ విన్నర్... పెద్ద టోర్నీల్లో అతడిలాంటి ఆటగాడు జట్టు బలాన్ని పెంచుతాడు. నవీన్ చేరికతో జట్టు పేస్ బలం మరింత పెరిగింది. గత ప్రపంచకప్‌లో అఫ్గాన్ జట్టు చక్కటి ప్రదర్శన కనబర్చింది' అని అఫ్గానిస్తాన్ చీఫ్ సెలెక్టర్ అహ్మద్ షా తెలిపారు. 2024లో జరిగిన టి20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్‌కు చేరి అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన అఫ్గాన్ ఈ సారి దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది. అందుకు తగ్గట్లే అన్ని రంగాల్లో పటిష్టమైన జట్టును ప్రకటించింది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కెనడాతో కలిసి అఫ్గాన్ గ్రూప్ 'డి' నుంచి పోటీ పడుతుంది. మెగాటోర్నీలో భాగంగా ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌తో అఫ్గాన్ తొలి మ్యాచ్ ఆడనుంది. వరల్డ్‌కప్ ప్రారంభానికి ముందు అఫ్గానిస్తాన్ జట్టు వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడనుంది.

అఫ్గానిస్తాన్ జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాఖ్, సాదిఖుల్లా అటల్, దార్విష్ రసూలీ, సాహిదుల్లా కమాల్, అజ్మతుల్లా ఓమరజాయ్, గుల్బదీన్ నైబ్, మొహమ్మద్ నబీ, నూర్ అహ్మద్, ముజీబ్ ఉర్ రహమాన్, నవీన్ ఉల్ హక్, ఫజల్ హక్ ఫరూఖీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్. **రిజర్వ్:** ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రహమాన్.

కొత్త ఏడాది సందర్భంగా న్యూయార్క్‌లో టైమ్‌స్క్వేర్ బాల్ కార్యక్రమంలో పాల్గొన్న హాలీవుడ్ ప్రముఖులు రేయాన్ సీక్రెస్ట్, రీటా ఓరా


తైవాన్‌లోని తైపే సిటీలో బాణసంచా వెలుగుల్లో మెరిసిపోతున్న 'తైపే 101' భవంతి

ముంబైలో విద్యుత్ వెలుగుల్లో వెలిగిపోతున్న సీ ప్రామేడ్ చెట్టు వద్ద సెల్ఫీలు దిగుతున్న స్థానికులు

నూతన ఏడాది సందర్భంగా టోక్యోలోని జోజోజీ బౌద్ధాలయాన్ని దర్శించుకునేందుకు పోటెత్తిన జనం

బ్యాంక్‌కు కన్నమేసి భారీ చోరీ

రూ.950 కోట్ల విలువైన బంగారం, నగలు, కరెన్సీ కొట్టేసిన దొంగలు

పశ్చిమ జర్మనీలో ఘటన • వాళ్లను పట్టుకునేందుకు వేట మొదలెట్టిన పోలీసులు

అందరూ నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయిన వేళ జర్మనీలో ఘరానా దొంగలు వందల కోట్ల విలువైన సంపదపై పక్కా ప్రణాళికతో నిపుణులుగా కొట్టేశారు. ఏమాత్రం హడావిడి పడకుండా నెమ్మదిగా పని ముగించి ఏకంగా దాదాపు రూ.950 కోట్ల విలువైన కట్టల కొద్దీ కరెన్సీ, కేజీల కొద్దీ బంగారం, ఆభరణాలను వెంట తీసుకెళ్లారు. ఈ చోరీ కోసం దొంగలు భారీ డ్రిల్లింగ్ మెషీన్‌ను రంగంలోకి దింపారు. అత్యంత దృఢమైన బ్యాంక్ వాల్ట్ గోడకు కన్నమేసి వేలాది మంది బ్యాంక్ వినియోగదారుల విలువైన వస్తువులను తమ వశంచేసుకున్నారు. ఉత్తర రైన్-వెస్ట్‌ఫాలియా రాష్ట్రంలోని గెల్సెన్‌కిర్చెన్ నగరంలోని స్పార్కస్సే సేవింగ్ బ్యాంక్ శాఖలో ఈ భారీ చోరీ జరిగింది.

సెలవు రోజుల్లో పక్కా ప్రణాళికతో

గెల్సెన్‌కిర్చెన్: జర్మనీలో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా బ్యాంకులు సహా పలు రకాల సంస్థలకు సెలవులు ప్రకటిస్తారు. డిసెంబర్ 24 తేదీ నుంచి బ్యాంక్ శాఖలకు తాళాలే వేసి ఉన్నాయి. అటు వైపు కన్నెత్తి చూసే పోలీస్‌నాథుడే ఉండడు. ఇదే సమయాన్ని దొంగలు తమకు అనువుగా మల్చుకుని విజయం సాధించారు. ఈ స్పార్కస్సే సేవింగ్ బ్యాంక్ శాఖలో వందల కోట్ల విలువైన నగలు, బంగారం, కరెన్సీ మూటలను బ్యాంక్ అధికారులు భూగర్భంలోని అత్యంత సురక్షితమైన వాలెట్‌లోనే భద్రపరుస్తారు. ఈ విషయం తెలుసుకున్న దొంగలు తొలుత ఈ బ్యాంక్ బ్రాంచ్ భవంతిని ఆనుకుని ఉన్న ఒక పార్కింగ్ గ్యారేజీలోకి చొరబడ్డారు. గ్యారేజీ గోడలతో అనుసంధానమైన బ్యాంక్ వాలెట్ గోడ సరిగ్గా ఎక్కడుందో కనిపెట్టారు. పెద్దపెద్ద డ్రిల్లింగ్ యంత్రాలను తెచ్చి అత్యంత శక్తివంతమైన డ్రిల్లింగ్ మెషీన్‌తో గోడకు రంధ్రం చేశారు. లోపలికి చొరబడి బ్యాంక్ వినియోగదారులకు చెందిన దాదాపు 3,250 లాకర్లను తెరచి వాటిలోని బంగారు ఆభరణాలు,

లూటీ తర్వాత చిందరవందరగా తయారైన బ్యాంక్ వాలెట్ గది

బంగారం కడ్డీలు, కరెన్సీని వెంట తెచ్చుకున్న సంచుల్లోకి నింపారు. ఈ చోరీపై పోలీస్ శాఖ అధికార ప్రతినిధి థామస్ నోవాక్జిక్ మాట్లాడారు. ''దొంగతనం జరిగిన తీరు చూస్తుంటే ఇందులో అత్యంత నిపుణులైన ఘరానా దొంగలు పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఇంత పక్కాగా దీనా చోరీ చేయడం ఈ మధ్యకాలంలో చూడలేదు. జర్మనీ చరిత్రలోనే అతిపెద్ద బ్యాంక్ చోరీ ఘటన ఇదేనేమో. దాదాపు రూ.950 కోట్ల సంపద పోయిందని భావిస్తున్నాం. కేవలం కొన్ని నిమిషాల వ్యవధిలో చోరీ జరగలేదు. నింపాదిగా ఒక్కో లాకర్‌ను బద్దలుకొట్టారు. వాలెట్‌లోని దాదాపు 95 శాతం లాకర్లలోని విలువైన వస్తువులు గల్లంతయ్యాయి. ఘటనపై ముమ్మర దర్యాప్తు మొదలెట్టాం. ఇప్పటిదాకా ఎవరినీ అరెస్ట్‌చేయలేదు. అత్యంత ప్రతిభావంతులైన డిటెక్టివ్, పోలీస్ బృందాలతో దొంగల వేట ఆరంభించాం''అని ఆయన చెప్పారు.

తెల్లారిందాకా మోశారు!

దొంగలను సంపదను సంచుల్లో నింపుకున్నాక ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము దాకా ఒక్కొక్కటిగా బయటకు తీసుకెళ్లారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ''వాళ్లంతా బ్యాంక్ నుంచి రాలేదు. పక్కనే ఉన్న పార్కింగ్ గ్యారేజీ నుంచి రావడంతో మాకు కొంచెం కూడా అనుమానం రాలేదు. అందరూ మాస్కులు ధరించారు. మెట్ల మీద నుంచి బ్యాగులు మోస్తూ కన్పించారు''అని పొరుగు వాళ్లు చెప్పారు. సమీప సీసీటీవీ ఫుటేజీని పోలీసులు తనిఖీచేశారు. అందులో నలుపు రంగు ఆడీ ఆర్ఎస్6 రకం కారు ఒకటి పార్కింగ్ గ్యారేజీ నుంచి బయటకు రావడం కనిపించింది. ఆ కారులో ఉన్నవాళ్లంతా మాస్కులతో ధరించి ఉన్నారు. డీ-లా షెవరలే స్టాక్ రోడ్డు గుండా కారులో దొంగలు పారిపోయారు. ఆ కారు లైసెన్స్ ప్లేటుపై పోలీసులు ఆరాతీయగా ఘటనాస్థలి నుంచి 200 కిలోమీటర్ల దూరంలోని హనోవర్ సిటీలో చోరీకి గురైన కారుదిగా గుర్తించారు. ఈ మొత్తం ఘటన హాలీవుడ్‌లో హిట్ అయిన 'ఓషన్స్ ఎలెవన్'నేరముతో చోరీని గుర్తుకు తెస్తోందని పలువురు వ్యాఖ్యానించారు. సోమవారం ఉదయం 4 గంటల ప్రాంతంలో బ్యాంక్‌లోని ఒక అలారమ్ మోగడంతో అప్పుడు ఎమర్జెన్సీ బృందం రావడంతో చోరీ జరిగిన విషయం బయటపడింది.

మహారాష్ట్ర కొత్త డీజీపీగా 26/11 హీరో సదానంద్ దాతే

ముంబై: మహారాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్(డీజీపీ)గా 26/11 ఉగ్రదాడుల సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన సదానంద్ దాతే నియమితులయ్యారు. 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన 59 ఏళ్ల సదానంద్ జనవరి 3న బాధ్యతలు స్వీకరించనున్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అధిపతిగా ఉన్న ఆయన ఇటీవలే కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయ్యారు. రాష్ట్ర, కేంద్ర ఏజెన్సీల్లో ఆయనకు విస్తృతమైన అనుభవం ఉంది. ఆర్థిక నేరాలపై పరిశోధనలకు గాను ఆయన పుణె విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న కీలక సమయంలో బాధ్యతలు స్వీకరిస్తున్నారు. దాతే 26/11 ముంబై ఉగ్రదాడులను ఎదుర్కొన్న హీరోల్లో ఒకరిగా నిలిచారు. 2008 నవంబర్ 26న ఉగ్రదాడుల సమయంలో ఆయన ముంబై సెంట్రల్ రీజియన్ అదనపు పోలీసు కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఆయన నాయకత్వంలోని ఓ బృందం కామా ఆసుపత్రిపై దాడి చేసిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్‌లను చుట్టుముట్టింది. గ్రెనేడ్ శకలాల వల్ల దాతే తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ ఉగ్రవాదులతో పోరాడారు. ఆయన సేవలను కేంద్రం రాష్ట్రపతి పతకంతో సత్కరించింది. ఆ గ్రెనేడ్ శకలాలు ఇప్పటికీ ఆయన శరీరంలో, కంటి దగ్గర ఉన్నాయి. వాటిని గాయాలుగా కాక యుద్ధ క్షేత్రపు పతకాలుగా ఆయన అభివర్ణిస్తారు.

నేటి నుంచి యూరో కరెన్సీ జోన్‌లోకి బల్గేరియా

సోఫియా: బల్గేరియా సొంత కరెన్సీ లెవ్ నుంచి యూరో కరెన్సీ జోన్‌లో చేరింది. దీంతో యూరో కరెన్సీ యూనియన్‌లో చేరిన 21వ దేశంగా అవతరించింది. దీనిపై దేశంలో సగం మంది ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 1989లో సోవియట్ తరహా ఆర్థిక వ్యవస్థ నుంచి స్వేచ్ఛా మార్కెట్టుకు మారిన తర్వాత ఈ చర్యను గొప్ప విజయాల్లో ఒకటిగా ప్రకటించుకున్నారు. ఇది పెట్టుబడులను మరింత ఆకర్షిస్తుందని, సంపన్న పశ్చిమ ఐరోపా దేశాల తరహాలో మారుస్తుందని చెబుతున్నారు.

ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌గా హెమ్మతి

టెహ్రాన్: ఇరాన్ సెంట్రల్ బ్యాంక్‌కు కొత్త గవర్నర్‌ను నియమించింది. మాజీ ఆర్థిక మంత్రి అబ్దోల్‌నాసెర్ హెమ్మతిని కొత్త గవర్నర్‌గా నియమిస్తూ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దాడులతో అన్ని రంగాల్లో ఏర్పడ్డ సంక్షోభం దేశాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఇంతకుముందెన్నడూ లేని విధంగా ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడంతో వ్యాపారులు, ప్రజలు పెద్దెత్తున తిరుగుబాటు చేశారు. వేలాది మంది వీధుల్లోకి రావడంతో టెహ్రాన్ వీధులన్నీ రణరంగాన్ని తలపించాయి. దీంతో కరెన్సీ పతనానికి బాధ్యత వహిస్తూ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ మహమ్మద్ రెజా ఫర్జిన్ సోమవారం రాజీనామా చేశారు. ఆయన స్థానంలో హెమ్మతిని నియమించారు.

చైనాలో పర్యటించనున్న పాక్ ఉపప్రధాని

ఇస్లామాబాద్: పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్‌దార్ చైనాలో పర్యటించనున్నారు. ఈ వారం చివర్లో చైనాను సందర్శించనున్న ఆయన చైనా విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. 7వ దశ ద్వైపాక్షిక చర్చలు జనవరి 4న బీజింగ్‌లో జరుగుతాయని పాక్ విదేశాంగ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఆహ్వానం మేరకు దార్ ఈ పర్యటన చేస్తున్నారని వెల్లడించింది. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మొదలై 75 సంవత్సరాలవుతున్న సందర్భంగా ఇరు దేశాలు స్మారక కార్యకలాపాలను ప్రకటించనున్నట్లు తెలిపింది. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సహకార భాగస్వామ్యం, ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, అభివృద్ధిని ఈ పర్యటన బలోపేతం చేస్తుందని ప్రకటించింది.

దాపోలిలో పురాతన మరాఠీ శిలాశాసనం

థానే: మహారాష్ట్ర రత్నగిరి జిల్లాలోని దాపోలిలో ఒక పురాతన మరాఠీ శిలాశాసనాన్ని కనుగొన్నట్లు కొంకణ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రకటించింది. దాపోలీ పట్టణానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో కోట్‌జాయ్ నది ఒడ్డున ఒక స్థలంలో శాసనం లభించిందని, ఇది క్రీ.శ. 1052వ సంవత్సరానికి చెందినదని పేర్కొంది. ఈ శిలా శాసనాన్ని అధ్యయనం చేయాలని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాను కోరినట్లు హిస్టరీ కాంగ్రెస్‌కు చెందిన ప్రవీణ్ కదమ్ తెలిపారు.

బకింగ్‌హామ్ ప్యాలెస్ సమీపంలో రూ.150 కోట్ల స్థిరాస్తి అటాచ్

- మనీ లాండరింగ్ కేసులో ఈడీ దర్యాప్తు
- భారతీయ బ్యాంకులను మోసం చేసిన వస్త్ర వ్యాపారి

న్యూఢిల్లీ: బ్యాంకు రుణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా యూకే రాజధాని లండన్‌లోని బకింగ్‌హామ్ ప్యాలెస్ సమీపంలో రూ.150 కోట్ల విలువైన స్థిరాస్తిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసింది. ఈ ఆస్తి నితిన్ శంభుకుమార్ కాస్లివాల్‌తోపాటు అతడి కుటుంబ సభ్యుల యాజమాన్యంలో ఉన్నట్లు ఈడీ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సంబంధిత ఆస్తిని అటాచ్ చేయడానికి ఈడీ మంగళవారం మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద ప్రొవిజినల్ ఆర్డర్ జారీ చేసింది. వస్త్ర వ్యాపార సంస్థ ఎస్.కుమార్స్ నేషన్‌వైడ్ లిమిటెడ్, ఆ సంస్థ మాజీ సీఎండీ నితిన్ శంభుకుమార్ కాస్లివాల్ భారత్‌లోని బ్యాంకుల కన్సార్టియం నుంచి రుణం తీసుకొని, తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టినట్లు కేసు నమోదైంది. బ్యాంకులను రూ.1,400 కోట్ల మేర మోసగించినట్లు ఈడీ గుర్తించింది.

4 దశాబ్దాల తర్వాత న్యాయం

ప్రయాగ్‌రాజ్(యూపీ): చేయని నేరానికి శిక్ష పడి 38 ఏళ్లపాటు జైలుజీవితం గడిపిన ముగ్గురు నిరపరాధులకు ఎట్టకేలకు జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. ఇంకెవరో చేసిన నేరానికి ఈ ముగ్గురినీ హంతకులుగా నిర్ధారించి ట్రయల్ కోర్టు దాదాపు 4 దశాబ్దాలపాటు అన్యాయంగా కారాగారంలో బంధించిందని అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం ఆవేదన వ్యక్తంచేసింది. ముగ్గురికీ యావజ్జీవ కారాగార శిక్షను రద్దుచేస్తూ జస్టిస్ జేజే మునీర్, జస్టిస్ సంజీవ్ కుమార్‌ల అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం గత ఏడాది డిసెంబర్ 18న ఇచ్చిన తీర్పు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రయాగ్‌రాజ్‌లోని సోరావ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1982 జూలై 8న ఒకతడిని కొందరు మూకుమ్మడిగా దాడిచేసి కొట్టిచంపారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే నిన్నూ చంపేస్తామని మృతుని సోదరుడిని బెదిరించారు. హత్య విషయం తెల్సి పోలీసులు కేసు నమోదుచేసి 11 మందిని అరెస్ట్‌చేశారు. ట్రయల్ కోర్టు 1987 ఏప్రిల్ 13వ తేదీన వీళ్లందరికీ యావజ్జీవకారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును అందరూ ఉన్నత న్యాయస్థానంలో సవాల్‌చేశారు. కేసు తేలేలోపే ఈ 11 మందిలో 8 మంది చనిపోయారు. మిగిలిన ఈ ముగ్గురి కేసును అలహాబాద్ హైకోర్టు విచారించి ముగ్గురూ నిర్దోషులని తేల్చింది. ''బలమైన సాక్ష్యాధారాలు లేకుండా కేవలం అనుమానం ఉందనే ఒకే ఒక్క కారణంతో, పేలవమైన సాక్ష్యాలతో ట్రయల్ కోర్టు కఠినమైన శిక్ష విధించింది. సాక్ష్యాధారాలను ట్రయల్ కోర్టు జడ్జి సరిగా పరిశీలించలేదు. తప్పుడు నిర్ణయానికి వచ్చారు'' అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

'సిందూర్'లో రాముడి ఆశయాలు పాటించాం

- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి
- అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట రెండో వార్షికోత్సవం

రామ జన్మభూమి ఉద్యమం మహోన్నత గాథ

అయోధ్య: దేశంలో రామ జన్మభూమి ఉద్యమం ఒక మహోన్నత గాథ అని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. ఈ ఉద్యమం భవిష్యత్తుకు పునాది వేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో శ్రీరాముడి ఆశయాల మేరకు మన దేశం నడుచుకున్నట్లు వివరించారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో బుధవారం భవ్య రామమందిర ప్రాణప్రతిష్ట రెండో వార్షికోత్సవంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. గర్భాలయంలో బాల రాముడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రామ మందిరం ప్రాంగణంలోని అన్నపూర్ణ ఆలయంపై ధ్వజారోహణ గావించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతీయ సనాతన సంప్రదాయాలను అంతం చేయడానికి విదేశీ దురాక్రమణదారులు ఎన్నో కుట్రలు సాగించారని చెప్పారు. అయినప్పటికీ నేడు రామ మందిరంపై కాషాయ ధ్వజం సగర్వంగా రెపరెపలాడుతూ నాగరికత కొనసాగింపు సందేశాన్ని ఇస్తోందని హర్షం వ్యక్తంచేశారు. వినమ్రతకు, మంచితనానికి మారుపేరైన శ్రీరాముడు అవసరమైతే దుష్టులను అంతం చేయడానికి ఉగ్రరూపం కూడా దాలుస్తాడని రాజ్‌నాథ్ ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాముడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లామని స్పష్టంచేశారు. రాముడి అసలు లక్ష్యం రావణుడిని అంతం చేయడం కాదని.. అధర్మాన్ని నిర్మూలించడమేనని అన్నారు. అదే తరహాలో ఉగ్రవాదులకు, వారి పోషకులకు బుద్ధి చెప్పడమే మన ధ్యేయమని వెల్లడించారు. ఆధునిక భారత దేశం సంఘర్షణల్లోనూ 'మర్యాద'కు కట్టుబడి ఉంటుందన్నారు. అయోధ్యలో రాముడు కొలువుదీరడం కళ్లారా చూస్తున్నామని, అది మనకు గొప్ప సంతృప్తి ఇస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.

దశాబ్దంలో అయోధ్యలో పెనుమార్పులు: యోగి

ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో గత దశాబ్దకాలంలో అయోధ్యలో పెనుమార్పులు వచ్చాయని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. గతంలో కొందరు వ్యక్తులు, మతోన్మాదులు అయోధ్యను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. రామమందిర ప్రాణప్రతిష్ట రెండో వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. రామ జన్మభూమి ఉద్యమంలో రాజ్‌నాథ్ సింగ్ చురుకైన పాత్ర పోషించారంటూ ప్రశంసించారు. 500 ఏళ్ల తర్వాత రామ మందిరం సాకారం కావడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. నగరానికి గతంలో తరచుగా ఉగ్రవాద బెదిరింపులు వచ్చేవని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరం పూర్తి సురక్షితంగా మారిందన్నారు. గత ఐదేళ్లలో 45 కోట్ల మంది భక్తులను అయోధ్యను దర్శించుకున్నట్లు యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

మన విశ్వాసం, సంప్రదాయాల వేడుక: మోదీ

అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది మన విశ్వాసం, సంప్రదాయాల మహోన్నత దైవిక వేడుక అని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. దేశ విదేశాల్లోనికోట్లాది మంది రామ భక్తుల తరఫున అయోధ్య రాముడి పాద పద్మాలకు వినమ్రంగా నమస్కరిస్తున్నట్లు ఉద్ఘాటించారు. రాముడి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు చేకూరాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. ఐదు శతాబ్దాల ప్రజల సంకల్పం రెండు సంవత్సరాల క్రితం నెరవేరిందని వివరించారు. రామ్‌లల్లా ప్రతిష్ట ద్వాదశికి ఆలయంపైనున్న ధర్మధ్వజం ఒక ప్రతీకగా నిలుస్తోందన్నారు. గత నెలలో జరిగిన ధర్మధ్వజ వేడుకలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి హృదయం సేవ, అంకితభావం, కరుణ అనే భావనలతో నిండిపోవాలని, స్వయం సమృద్ధ భారత్‌కు అదే పునాది అని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు.

'హెచ్-1బీ' దరఖాస్తు ఫీజు పెంపు చట్టబద్ధమే

- రుసుము పెంచే అధికారం అధ్యక్షుడు ట్రంప్‌కు ఉంది
- యూఎస్ జిల్లా కోర్టు న్యాయమూర్తి బెరిల్ హోవెల్ తీర్పు

వాషింగ్టన్: అమెరికాలో తాత్కాలికంగా ఉద్యోగాలు చేసుకోవడానికి వీలు కల్పించే హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఏకంగా లక్ష డాలర్లకు పెంచడానికి వ్యతిరేకంగా సాగిస్తున్న న్యాయ పోరాటానికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ నిర్ణయం చట్టబద్ధమేనని కొలంబియా జిల్లాకు చెందిన యూఎస్ జిల్లా కోర్టు న్యాయమూర్తి బెరిల్ హోవెల్ తేల్చిచెప్పారు. ఈ మేరకు డిసెంబర్ 23న ఉత్తర్వు జారీ చేసింది. వీసా దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచడాన్ని సవాలు చేస్తూ యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ అక్టోబర్‌లో యూఎస్ జిల్లా కోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వ నిర్ణయంలోని చట్టబద్ధతను ప్రశ్నిస్తూ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయమూర్తి బెరిల్ హోవెల్ విచారణ చేపట్టారు. రుసుమును విపరీతంగా పెంచేయడం ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని చాంబర్ ఆఫ్ కామర్స్ వాదించింది. వీసా ఫీజును నిర్ణయించే విషయంలో కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌కు ఉన్న అధికారాన్ని సైతం ట్రంప్ ప్రభుత్వం అతిక్రమించినట్లు పేర్కొంది. ఫీజును తగ్గించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరింది. అయితే, ఈ వాదనను బెరిల్ హోవెల్ తిరస్కరించారు. అధ్యక్షుడు ట్రంప్ చట్టప్రకారమే నడుచుకున్నారని, వీసా ఫీజు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసే అధికారం ఆయనకు ఉందని న్యాయమూర్తి స్పష్టంచేశారు. బెరిల్ హోవెల్ గతంలో అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించిన న్యాయవాది కావడం విశేషం. మరోవైపు జిల్లా కోర్టు తీర్పును సవాలు చేస్తూ యూఎస్ చాంబర్ కామర్స్.. అప్పీల్స్ కోర్టును ఆశ్రయించింది. నోటీసు ఆఫ్ అప్పీల్స్‌ను దాఖలు చేసింది. జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై త్వరలోనే అప్పీల్స్ కోర్టులో విచారణ జరుగనుంది.

హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజు విషయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ న్యాయ పోరాటం ఫలించడం అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు. చివరకు ఈ వ్యవహారం అమెరికా సుప్రీంకోర్టుకు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. హెచ్-1బీ వీసాల కోసం అమెరికా వృత్తి నిపుణుల నుంచి విపరీతమైన డిమాండ్ ఉంది. మొత్తం వీసాల్లో దాదాపు 70 శాతం వీసాలను భారతీయులే దక్కించుకుంటున్నారు. వీసా ఫీజు లక్ష డాలర్లకు(రూ.89.86 లక్షలు) చేరడం అమెరికా కంపెనీలకు పెనుభారంగా మారింది. ఈ ఖర్చు భరించలేక విదేశీ నిపుణులను నియమించుకొనే ప్రక్రియను కంపెనీలు వాయిదా వేస్తున్నారు. అంతిమంగా విదేశీ వృత్తి నిపుణులే నష్టపోతున్నారు.

ప్రజల విలువను కులం, ధనంతో తూచొద్దు

- కుటుంబ సంస్కృతిని పదిలంగా కాపాడుకోవాలి
- ఆరెస్సెస్ చీఫ్ భాగవత్

రాయ్ పూర్: సమాజంలో సామరస్యం అత్యంత ప్రధానమని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. 'ఈ దేశం అందరిదీ. కులం, ధనం, భాష తదితరాలను బట్టి మనుషులనునంచ వేసే ధోరణి సరికాదు. ఈ విభజనలకు అతీతంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వివక్షను మనసు మూలాల్లోంచి పూర్తిగా తుడిచిపెట్టడమే ఇందుకు మార్గం' అన్నారు. ఛత్తీస్ ఘడ్ లోని రాయ్ పూర్ జిల్లా సోన్ పైరీ గ్రామంలో బుధవారం హిందూ సమ్మేళన్ లో ఆయన మాట్లాడారు. భారతదేశ గొప్పదనానికి మూలమైన కుటుంబ సంస్కృతిని పది కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరి మీదా ఉందని భాగవత్ అన్నారు. 'కుటుంబ సభ్యులంతా వారంలో కనీసం ఒక్క రోజైనా వీలైనంతసేపు కలిసి గడపాలి. ఆలయ సందర్శన, పూజలు, కలిసి భోజనం, మనసు విప్పి మాట్లాడుకోవడం వంటివి చేయాలి' అని సూచించారు. 'ఒంటరిగా ఉంటే దురలవాట్లకు సులువుగా లొంగుతారు. కుటుంబీకులతో కలిసి ఉంటే అందుకు ఆస్కారం తక్కువ' అన్నారు. గ్లోబల్ వార్మింగ్ తదితర విపత్తుల పట్ల భాగవత్ ఆందోళన వెలిబుచ్చారు. పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. నీటి పొదుపు, వాననీటి సంరక్షణ, వీలైనన్ని మొక్కలు నాటడం అందరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. పౌర జీవనంలో క్రమశిక్షణ చాలా ముఖ్యమన్నారు. రోజువారీ జీవితంలో విలువలు పాటించడం చాలా ముఖ్యమని గుర్తెరగాలన్నారు. 'ఆలయాలు మొదలుకుని శ్మశానాల దాకా సామాజిక వనరులు హిందువులందరికీ సమానంగా చెందుతాయి. ఈ విషయంలో ఎలాంటి వివక్షకూ తావుండరాదు' అని స్పష్టం చేశారు. ఆరెస్సెస్ శతాబ్ది సందర్భంగా వేడుకలు చేసుకునే ఆలోచనలేవీ లేవని భగవత్ స్పష్టం చేశారు. 'వందేళ్లు పూర్తి చేసుకోవడం గొప్ప కాదు. ఆ వందేళ్లలో ఏం చేశామన్నదే ప్రధానం. అప్పుడెప్పుడో నాగ్ పూర్ లో ఒక చిన్న శాఖగా మొదలైన సంస్థ ఇప్పుడు దేశమంతటా వటవృక్షంలా విస్తరించింది. ఎనలేని సేవా కార్యక్రమాల్లో మునిగి తేలుతోంది' అని చెప్పారు.

అడుగడుగునా ఉల్లంఘనలే

ఉప్పునీటి కయ్యపై అక్రమంగా నైట్‌క్లబ్ నిర్మించారు

ట్రేడ్ లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు సాగించారు

గోవా నైట్‌క్లబ్ ప్రమాదంపై మేజిస్టీరియల్ విచారణ నివేదిక

పనాజీ: గోవా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం, 25 మంది మరణంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు మేజిస్టీరియల్ విచారణ పూర్తయ్యింది. నివేదికను అధికారులు బుధవారం బహిర్గతం చేశారు. డిసెంబర్ 6న ఉత్తర గోవాలోని అర్పోరా గ్రామంలో ఉన్న 'బిర్చ్ బై రోమియో లేన్'లో అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. ఆ క్లబ్‌ను ఉప్పునీటి కయ్యపై చట్టవిరుద్ధంగా నిర్మించినట్లు విచారణలో తేలింది. చెల్లుబాటయ్యే ట్రేడ్ లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వెల్లడయ్యింది. అంతేకాకుండా అక్కడ ఎన్నో లోపాలు ఉన్నాయని, అవన్నీ చివరకు అగ్ని ప్రమాదానికి దారి తీశాయని విచారణ నివేదిక పేర్కొంది. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిసినప్పటికీ నైట్‌క్లబ్‌పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలియజేసింది. సరైన జాగ్రత్తలు తీసుకోకుండానే బాణాసంచాను కాల్చారని వెల్లడించింది. అక్కడ ఫైర్ సేఫ్టీ పరికరాలు కూడా తగినంత లేవని గుర్తించినట్లు తెలిపింది. ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకోవడానికి నైట్‌క్లబ్‌లో అత్యవసర ద్వారాలు లేవని, అందుకే మరణాల సంఖ్య పెరిగినట్లు స్పష్టంచేసింది. పోలీసు క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను క్లబ్ యాజమాన్యం ఫోర్జరీ చేశారని వెల్లడించింది.

గడువు ముగిసినా పునరుద్ధరించుకోలేదు

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో మెజిస్టీరియల్ నివేదికను అధికారులు సమర్పించారు. నైట్‌క్లబ్‌కు 2023 డిసెంబర్ 16న అర్పోరా గ్రామ పంచాయితీ ఎస్టాబ్లిష్‌మెంట్ లైసెన్స్ ఇచ్చినట్లు నివేదిక తెలియజేసింది. ఈ లైసెన్స్ కాలపరిమితి 2024 మార్చి 31న ముగిసిపోగా, ఆ తర్వాత పునరుద్ధరించుకోలేదని వెల్లడించింది. గోవా పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 72ఏ ప్రకారం ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సంస్థను మూసివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయినప్పటికీ నైట్‌క్లబ్ విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించినట్లు తప్పుపట్టింది. చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన మాట వాస్తవమేనని గ్రామ సర్పంచ్ రోషన్ రెడ్కార్ మేజిస్ట్రేట్ ఎదుట అంగీకరించారు. ఇదిలా ఉండగా, విచారణ నివేదికను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

దేశంలో తొలిసారి భూదానాలు చేసిన రాజులు?



సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

మౌర్యుల అనంతర యుగం

భారతదేశ చరిత్రలో మౌర్య సామ్రాజ్యం పతనమైనప్పటి నుంచి గుప్తుల పరిపాలన ప్రారంభమయ్యేంత వరకు ఉన్న కాలాన్ని (క్రీ.పూ. 200 – క్రీ.శ. 300) 'మౌర్యుల అనంతర యుగం'గా పిలుస్తారు. ఈ కాలంలో అనేక దేశీయ, విదేశీ రాజ్యాలు ఏర్పడ్డాయి. దేశంలో రాజకీయ వికేంద్రీకరణ, అనిశ్చిత పరిస్థితులు ఉండటం వల్ల కొంతమంది చరిత్రకారులు దీన్ని 'చీకటి యుగం'గా పేర్కొన్నారు. సాంస్కృతికంగా, ఆర్థికంగా ఈ యుగంలో అనేక కీలక పరిణామాలు సంభవించి తర్వాతి కాలంలో భారతదేశ చరిత్రపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.

దేశీయ రాజవంశాలు

శుంగవంశం

విదిష రాజధానిగా మగధను పాలించారు.

పుష్యమిత్ర శుంగుడు: శుంగ వంశ స్థాపకుడు. చివరి మౌర్య చక్రవర్తి బృహద్రథుని వద్ద సేనాధిపతిగా ఉంటూ, చక్రవర్తిని చంపి ఇతడు స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. పతంజలి ఇతడి వద్ద ప్రధాన పురోహితునిగా పనిచేశాడు. ఇతడి ఆధ్వర్యంలోనే పుష్యమిత్రుడు అశ్వమేథ యాగాన్ని నిర్వహించాడు.

అగ్నిమిత్రుడు: పుష్యమిత్రుని తర్వాత సింహాసనం అధిష్టించిన రాజు ఇతడు. కాళిదాసు రచించిన 'మాళవికాగ్నిమిత్ర' అనే కావ్యంలోని కథానాయకుడు ఇతడే. అగ్నిమిత్రుని తర్వాత జేఠమిత్రుడు, వసుమిత్రుడు, వజ్రమిత్రుడు అనే అంతగా ప్రాధాన్యం లేని రాజులు పాలించారు.

భాగవతుడు: బేసనగర్ స్తంభ శాసనంలో పేర్కొన్న భాగభద్రుడు ఇతడే. ఇండో గ్రీకు రాజు యాంటియాల్‌సిదాస్ రాయబారి హెలియోడోరస్ ఇతడి ఆస్థానాన్ని సందర్శించాడు.

దేవభూతి: శుంగ వంశంలో చివరి రాజు. ఇతడు తన మంత్రి వాసుదేవుని చేతిలో హత్యకు గురయ్యాడు.

కణ్వ వంశం

ఇది శుంగుల తర్వాత మగధను పాలించిన మరో బ్రాహ్మణ వంశం. వీరి రాజధాని పాటలీపుత్రం.

వాసుదేవకణ్వుడు: కణ్వ వంశ స్థాపకుడు. ఇతని తర్వాత భూమిమిత్రుడు, నారాయణుడు అనే బలహీన రాజులు పాలించారు.

సుశర్మ: ఇతడు కణ్వవంశంలో చివరి పాలకుడు. ఆంధ్ర శాతవాహన రాజు (వాశిష్టి పుత్ర పులోమావి లేదా మొదటి పులోమావి అని చరిత్రకారుల అభిప్రాయం) మగధపై దాడిచేసి ఇతడిని అంతం చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి.

చేది వంశం

దీన్నే 'మహా మేఘవాహన' వంశం అని కూడా పిలుస్తారు. ఈ వంశస్థాపకుడు మహామేఘవాహనుడు.

ఖారవేలుడు: చేది వంశంలో అందరికంటే గొప్పవాడు ఖారవేలుడు. ఇతడు తన పాలనా కాలంలోని తొలి 14 ఏళ్ల చరిత్ర గురించి తెలియజేస్తూ భువనేశ్వర్ సమీపంలోని ఉదయగిరి కొండలపై 'హాతిగుంఫ' అనే గుహ వద్ద ఒక శాసనం వేయించాడు. ఇతడు మగధను జయించి, నందుల కాలంలో కళింగ నుంచి తీసుకు వెళ్లిన జైన తీర్థంకరుల విగ్రహాలను వెనక్కి తెచ్చాడు. శాతవాహనులను కూడా ఓడించి వారి సామ్రాజ్యంలోని 'పితుండ' అనే నగరాన్ని ధ్వంసం చేశాడు.

సంగం రాజ్యాలు

ఈ కాలంలో దక్షిణ భారతదేశాన్ని పాలించిన చోళ, చేర, పాండ్య రాజ్యాలను 'సంగం' రాజ్యాలుగా పేర్కొంటారు. సంగం అంటే పాండ్యుల రాజధాని మధురైలో జరిగిన కవి సమ్మేళనాలు. ఈ సమావేశాల్లో సంకలనం చేసిన సాహిత్యమే సంగం సాహిత్యం. అశోకుని శిలా శాసనాల్లోనూ, మెగస్తనీస్ ఇండికాలోనూ ఈ రాజ్యాల ప్రస్తావన ఉంది.

చోళరాజ్యం

వీరి మొదటి రాజధాని ఉరయూరు. రెండో రాజధాని పుహార్ లేదా కావేరి పట్టణం. వీరి రాజ చిహ్నం పులి.

ఎలారా: శ్రీలంకను జయించిన తొలి చోళరాజుగా ప్రసిద్ధి చెందాడు.

పెరునార్‌కిల్లి: చోళుల్లో రాజసూయ యాగాన్ని నిర్వహించిన ఏకైక రాజు.

కరికాల చోళుడు: ప్రాచీన చోళుల్లో అందరికంటే గొప్పవాడు. పుహార్ రాజధాని నగర నిర్మాత. తంజావూర్ సమీపంలోని వెన్నియుద్ధంలో ఇతడి విజయం గురించి పత్తినపలై అనే సంగం సాహిత్య గ్రంథంలో కీర్తించారు. ఇతడు శ్రీలంక నుంచి బందీలుగా తెచ్చిన కార్మికులతో కావేరి నదికి ఆనకట్టలు నిర్మించాడు. వహైప్పరండాలి అనే మరో యుద్ధంలో 9 తెగల కూటమిపై ఘన విజయం సాధించాడు.

సెంగానన్: చోళవంశంలో మరో ముఖ్యమైన రాజు. గొప్ప శివభక్తుడు. శివునికి 70 ఆలయాలు నిర్మించాడు.

చేర రాజ్యం

నేటి కేరళ ప్రాంతాన్ని వీరు పాలించారు. వీరి రాజధాని వంజీ లేదా కరూర్.

ఉదయాంజిరెల్: చేరవంశంలో తొలి పాలకుడు. ఇతడు ఒక భారీ వంటశాలను నిర్మించాడని ప్రతీతి. కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొన్న కౌరవ, పాండవ సైన్యాలకు భోజనాలు పెట్టించాడని 'పురాననూరు' గ్రంథంలో పేర్కొన్నారు.

నెడుంజెరల్ ఆదన్: ఇతడికి 'ఇమయా వరంబన్' అనే బిరుదు ఉంది. హిమాలయాలను తన రాజ్య సరిహద్దులుగా కలిగి ఉన్నాడు.

సెంగుట్టవన్: ఇతడికి 'ఎర్ర చేర' అనే బిరుదు ఉంది. ఇతడు హిమాలయాల నుంచి తెచ్చిన శిలతో కన్నగి విగ్రహాన్ని ప్రతిష్టించాడు. కన్నగిని ఆదర్శపత్నిగా కొలిచే 'పత్తిని' పూజా పద్ధతిని ప్రవేశపెట్టాడు.

పాండ్యులు

వీరి రాజధాని మధురై.

నెడుంజెళియన్: పాండ్యుల్లో ముఖ్యమైనరాజు. తలైయా లంగాణ అనే యుద్ధ విజేత. ఇతడి ఆస్థాన కవి మంగుడి మరుదన్ 'మధురైక్కంజి' అనే గ్రంథాన్ని రాశాడు. మరో ఆస్థాన కవి నక్కిరార్. ఇలాంగో అడిగల్ రచించిన 'శిలప్పాధిగారం' గ్రంథంలో ప్రస్తావించిన కోవలన్‌ను ఉరితీసిన సంఘటన ఈ రాజు కాలంలోనే జరిగింది.

శాతవాహన రాజ్యం

ఈ వంశంలో సుమారు 30 మంది రాజులు 45 ఏళ్ల పాటు దక్కన్ ప్రాంతాన్ని పాలించారు. వీరి రాజధాని ప్రతిష్టానపురం. మౌర్యుల పాలన నుంచి పొందిన అనుభవం ఆధారంగా పటిష్టమైన పాలనా వ్యవస్థను నిర్మించుకున్నారు. ఐతరేయ బ్రాహ్మణంలో వీరి తొలి ప్రస్తావన ఉంది. మెగస్తనీస్ వీరి బలసంపత్తిని వర్ణించాడు. శాతవాహనుల కులం, వంశం, జన్మస్థలం మొదలైన అంశాలపై చరిత్రకారుల మధ్య భిన్న వాదనలు కొనసాగుతున్నాయి.

శ్రీముఖుడు: ఇతడు శాతవాహన వంశస్థాపకుడు. కోటిలింగాల వద్ద ఇతడి కాలంనాటి నాణేలు లభించాయి.

కన్హ (కృష్ణ): ఇతడు శ్రీముఖుని సోదరుడు. ఈ వంశంలో రెండో రాజు. శాతవాహన రాజ్య విస్తరణను ప్రారంభించింది ఇతడే.

మొదటి శాతకర్ణి: వైదికమతాన్ని శాతవాహనుల అధికారిక మతంగా చేశాడు. అనేక వైదిక యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించాడు. ఇతడి విజయాల గురించి అతడి భార్య నాగనిక వేయించిన నానాఘాట్ శాసనం తెలియజేస్తోంది. ఇతడికి 'దక్షిణాపథపతి' అనే బిరుదు ఉంది.

కుంతల శాతకర్ణి: ఇతడి ఆస్థానంలో శర్వవర్మ, గుణాఢ్యుడు అనే కవులుండేవారు. శర్వ వర్మ 'కాతంత్ర వ్యాకరణం', గుణాఢ్యుడు 'బృహత్కథ' అనే గ్రంథాలు రచించారు. వాత్సాయనుడు కూడా ఈ కాలానికి చెందినవాడే అనే అభిప్రాయం ఉంది.

హాలుడు: ఈ వంశంలో 17వ రాజు. ఇతడు 'గాథాసప్తశతి' అనే ప్రాకృత కావ్యాన్ని రచించాడు. దీనికి మరో పేరు 'శాలివాహన సప్తశతి'. హాలుడు తన ఆస్థానంలో అనేక మంది కవులకు ఆశ్రయమిచ్చి 'కవివత్సలుడు' అనే బిరుదు పొందాడు.

గౌతమీపుత్ర శాతకర్ణి: శాతవాహన చక్రవర్తులందరిలో గొప్పవాడు. ఇతడి తల్లి గౌతమీ బాలశ్రీ వేయించిన నాసిక్ ప్రశస్తి ఇతడి విజయాల గురించి తెలియజేస్తోంది. క్షహరాట నహపాణుడిని ఓడించి శకుల రాజ్యాన్ని ఆక్రమించాడు. జోగల్‌తంబి వద్ద లభించిన నాణేలు ఈ విజయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. ఇతడికి ఏకబ్రాహ్మణ, ఆగమనిలయ, త్రి సముద్ర తోయ పీత వాహన అనే బిరుదులున్నాయి.

వాశిష్టీపుత్ర పులోమావి: ఇతడు కార్ధమక శక రాజు చష్టానునికి సమకాలీనుడు.

యజ్ఞశ్రీ శాతకర్ణి: ఇతడు ఓడ గుర్తు కలిగిన నాణేలను జారీ చేశాడు. ఆచార్య నాగార్జునుడు రాసిన 'సుహృల్లేఖ' గ్రంథం ఈ రాజును ఉద్దేశించిందేనని చరిత్రకారుల అభిప్రాయం. బాణుడు ఇతడిని 'త్రిసముద్రాధిపతి' అనే బిరుదుతో ప్రస్తావించాడు.

మూడో పులోమావి: ఇతడు శాతవాహన వంశంలో చివరి రాజు.

మాదిరి ప్రశ్నలు

1. పతంజలి రాసిన మహాభాష్యం దేనికి వ్యాఖ్యాన గ్రంథం?
   ఎ) పాణిని అష్టాధ్యాయి
   బి) వసుమిత్రుడి మహావిభాషా శాస్త్రం
   సి) అశ్వఘోషుడి శారిపుత్ర ప్రకరణం
   డి) చరకుడి చరకసంహిత
2. రాజవంశాలు, వాటి రాజచిహ్నాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
   ఎ) చోళులు – పులి
   బి) చేర – విల్లు, బాణం
   సి) పాండ్యులు – ఏనుగు
   డి) పైవన్నీ
3. కరీంనగర్ జిల్లా కోటిలింగాలలో ఏ రాజు కాలంనాటి నాణేలు బయటపడ్డాయి?
   ఎ) శ్రీముఖ శాతకర్ణి బి) కృష్ణ లేదా కన్హ
   సి) మొదటి శాతకర్ణి
   డి) పైన పేర్కొన్న అందరివీ లభించాయి
4. అశ్వమేథ యాగాన్ని నిర్వహించిన తొలి శాతవాహన రాజు?
   ఎ) గౌతమీ పుత్ర శాతకర్ణి
   బి) రెండో శాతకర్ణి
   సి) మొదటి శాతకర్ణి డి) శ్రీముఖుడు
5. పుష్యమిత్ర శుంగుని సమకాలీనుడైన ఇండో–గ్రీకు రాజు?
   ఎ) మినాండర్ బి) డెమిట్రియస్
   సి) డిమోడోదిస్ డి) యాథీడిమస్
6. నాసిక్ శాసనాన్ని ఎవరి పాలనా కాలంలో వేశారు?
   ఎ) గౌతమీపుత్ర శాతకర్ణి
   బి) వాశిష్టీపుత్ర పులోమావి
   సి) యజ్ఞశ్రీ శాతకర్ణి
   డి) మూడో పులోమావి
7. రోమన్ చక్రవర్తులు అగస్టస్, ట్రోజన్ వద్దకు రాయబారులను పంపిన దక్షిణ భారతదేశ రాజులు?
   ఎ) చోళులు బి) చేరరాజులు
   సి) శాతవాహనులు డి) పాండ్యులు
8. సంగం సాహిత్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
   ఎ) శిలప్పాధిగారం – ఇలాంగో అడిగల్
   బి) మణిమేగలై – సీత్తాలై సత్తానార్
   సి) తిరుక్కురల్ – తిరువల్లువార్
   డి) తొల్కప్పియం – అగట్టియార్
9. రుద్రదమనుని కుమార్తెను వివాహమాడిన శాతవాహనరాజు?
   ఎ) వాశిష్టీపుత్ర శివశ్రీ శాతకర్ణి
   బి) వాశిష్టీపుత్ర మొదటి పులోమావి
   సి) వాశిష్టీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి
   డి) గౌతమీపుత్ర యజ్ఞశ్రీ
10. తమిళ లిపికి ఆధారమైన లిపి ఏది?
   ఎ) బ్రాహ్మీలిపి బి) గ్రంథలిపి
   సి) ఖరోష్టిలిపి డి) అరమిక్ లిపి
11. భారతదేశంలో తొలిసారిగా భూదానాలు చేసిన రాజులు?
   ఎ) శుంగులు బి) గుప్తులు
   సి) శాతవాహనులు డి) మౌర్యులు
12. 'గాథాసప్తశతి'ని ఏ భాషలో రచించారు?
   ఎ) సంస్కృతం బి) ప్రాకృతం
   సి) పాలీ డి) మగధి
13. రాజ్యాలు–వాటి రాజధానులకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
   ఎ) శాతవాహనులు – ప్రతిష్టానపురం
   బి) శుంగులు – పాటలీపుత్రం
   సి) కణ్వులు – విదీష
   డి) చోళులు – మధురై

సమాధానాలు

1) ఎ; 2) సి; 3) డి; 4) సి; 5) బి; 6) బి; 7) డి; 8) డి; 9) ఎ; 10) బి; 11) సి; 12) బి; 13) ఎ.

'ఆపాదమస్తకం' అంటే అర్థం ఏమిటి?

అర్థాలు – నానార్థాలు
ప్రకృతి – వికృతులు

తెలుగులో 8, 9, 10 తరగతుల పాఠ్యాంశాల ఆధారంగా 'అర్థాలు –నానా ర్థాలు, ప్రకృతి–వికృతులపై తప్పనిసరిగా ప్ర శ్నలు అడుగుతారు. కాబట్టి విద్యార్థులు వీటిపై అవగాహన పెంచుకోవాలి.

మాదిరి ప్రశ్నలు

1. 'అనవుడు' పదానికి అర్థం ఏమిటి?
   1) వినినంతనే 2) అనినంతనే
   3) చెప్పినంతనే 4) చేసినంతనే
2. 'ఆపాదమస్తకం' అంటే అర్థం ఏమిటి?
   1) పాదం 2) శిరస్సు
   3) శరీరమంతా 4) ఉదరం
3. 'ఈప్స' పదానికి అర్థం?
   1) కోరిక 2) అసూయ
   3) విసుగు 4) కోపం
4. 'అహరహం' పదానికి అర్థం?
   1) అహం 2) రాత్రి
   3) పగలు 4) ప్రతి దినం
5. 'అంబుజనాభుడు' పదానికి అర్థం?
   1) అగ్ని దేవుడు 2) విష్ణువు
   3) బ్రహ్మ 4) శివుడు
6. 'అన్పతం' అంటే అర్థం ఏమిటి?
   1) అమృతం 2) సత్యం
   3) అసత్యం 4) నేయి
7. 'అంబోధి' పదానికి అర్థమేంటి?
   1) నది 2) ప్రవాహం
   3) సముద్రం 4) ఆకాశం
8. 'ఉద్వృత్తి' పదానికి అర్థం?
   1) గొప్ప వృత్తి 2) తొందరపాటు
   3) గర్వం 4) యాచక వృత్తి
9. 'ఋక్కు' పదానికి అర్థం?
   1) నక్షత్రం 2) అకాశం
   3) వేదశ్లోకం 4) గ్రంథం
10. 'ఎలనాగ' అంటే అర్థమేంటి?
   1) నాగజాతి 2) సంతోషం
   3) దుఃఖం 4) స్త్రీ
11. 'ఎఱకలు' పదానికి అర్థం?
   1) ఎర్ర కలువ 2) జాతి
   3) రెక్కలు 4) వెంట్రుకలు
12. 'కులిశం' పదానికి అర్థమేంటి?
   1) తులసి 2) వజ్రాయుధం
   3) మెరుపుతీగె 4) నక్షత్రం
13. 'ఛాత్రులు' పదానికి అర్థం?
   1) శాస్త్రవేత్తలు 2) చట్టకోవిదులు
   3) శిష్యులు 4) పెద్దలు
14. 'కైరవం' పదానికి అర్థం?
   1) పెద్ద ధ్వని 2) తెల్ల కలువ
   3) తామర పుష్పం 4) బాణం
15. 'కూర్మం' అంటే ఏమిటి?
   1) మొసలి 2) చేప
   3) తాబేలు 4) కప్ప
16. 'ఉప్పరం' పదానికి అర్థం?
   1) పొంగుట 2) భూమి
   3) ఆకాశం 4) నక్షత్రం
17. 'కంఠీరవం' పదానికి అర్థం?
   1) కంఠహారం 2) సింహం
   3) పులి 4) ఎలుగుబంటు
18. 'కుద్యం' పదానికి అర్థం?
   1) చిత్రం 2) గోడ
   3) మేడ 4) గోయి
19. 'జానపదులు' అంటే ఎవరు?
   1) దేవతలు 2) నాగరికులు
   3) పల్లెటూరి ప్రజలు 4) పట్టణ ప్రజలు
20. 'నిదాఘం' పదానికి అర్థమేంటి?
   1) ఇంకిన నది 2) చలి కాలం
   3) వేసవి కాలం 4) రాత్రి వేళ
21. 'పరాభవం' పదానికి అర్థం?
   1) గౌరవం 2) పరలోకం
   3) అతి వినయం 4) అవమానం
22. 'పారాశర్యుడు' అని ఎవరికి పేరు?
   1) దుర్వాసుడు 2) వ్యాసుడు
   3) విశ్వామిత్రుడు 4) వశిష్ఠుడు
23. 'సౌదామిని' పదానికి అర్థం?
   1) మేఘం 2) నక్షత్రం
   3) మెరుపు తీగ 4) ఆకాశం
24. 'హితైషులు' అంటే అర్థం?
   1) శత్రువులు 2) మిత్రులు
   3) వీరులు 4) యాచకులు
25. ఒక పదానికి అనేక అర్థాలు ఉండడాన్ని ఏమంటారు?
   1) పర్యాయ పదం 2) బహుళార్థం
   3) నానార్థం 4) అనేకార్థం
26. 'అర్థి' పదానికి నానార్థం కానిది?
   1) ధనవంతుడు 2) యాచకుడు
   3) సేవకుడు 4) అసత్యవాది
27. 'కళ' పదానికి నానార్థం?
   1) చదువు 2) శిల్పం
   3) చంద్రుడిలో పదహారో వంతు
   4) పైవన్నీ
28. 'కుండలి' పదానికి నానార్థం కాని పదం?
   1) పాము 2) ఎలుక
   3) నెమలి 4) వరుణుడు
29. కింది వాటిలో 'కులం' పదానికి నానార్థం?
   1) వంశం 2) జాతి
   3) ఇల్లు 4) పైవన్నీ
30. 'గురువు' పదానికి నానార్థం కానిది?
   1) ఉపాధ్యాయుడు 2) తండ్రి
   3) సుతుడు 4) పురోహితుడు
31. 'వనం' పదానికి నానార్థం?
   1) అడవి 2) తోట
   3) జలం 4) పైవన్నీ
32. 'ధాత' పదానికి నానార్థం కాని పదం?
   1) బ్రహ్మ 2) తాత
   3) సూర్యుడు 4) రక్షకుడు
33. 'అక్షరం' పదానికి నానార్థం?
   1) ధ్వనికి లిపి రూపం
   2) నాశనం లేనిది
   3) పరబ్రహ్మం 4) పైవన్నీ
34. 'దారం, స్వభావం, వింటినారి' అనే నానార్థాలు ఉన్న పదం?
   1) కరణం 2) గుణం
   3) విల్లు 4) తురగం
35. 'ఆజ్ఞ' పదానికి నానార్థం కాని పదం?
   1) ఉత్తరువు 2) అహం
   3) దండనం 4) భ్రూమధ్యస్థానం
36. 'అమృతం' పదానికి నానార్థం?
   1) నీరు 2) నేయి
   3) పాలు 4) పైవన్నీ
37. 'పృథ్వి' పదానికి నానార్థం కానిది?
   1) భూమి 2) సముద్రతీరం
   3) అతిశయం 4) నల్ల జీలకర్ర
38. కింది వాటిలో 'అంబరం' పదానికి నానార్థం?
   1) ఆకాశం 2) వస్త్రం
   3) దూది 4) పైవన్నీ
39. 'దాహం' పదానికి నానార్థం కానిది?
   1) దప్పిక 2) కాలుట
   3) ఆకలి 4) మంట
40. 'పాలు' పదానికి నానార్థం ఏది?
   1) పెరుగు 2) మజ్జిగ
   3) క్షీరం 4) నీరు
41. 'శ్రీ' పదానికి నానార్థం కానిది?
   1) లక్ష్మి 2) సిరి
   3) సాలె పురుగు 4) వాణి
42. 'కులిశం' పదానికి నానార్థం?
   1) వజ్రాయుధం 2) పిడుగు
   3) బలం 4) పైవన్నీ
43. 'అంతర్యామి' పదానికి నానార్థం?
   1) చేప 2) యజ్ఞం
   3) పరమాత్మ 4) విష్ణువు
44. 'అంబిక' పదానికి నానార్థం కానిది?
   1) పార్వతి 2) తల్లి
   3) పురాణ స్త్రీ 4) లక్ష్మి
45. 'ధార' పదానికి నానార్థం?
   1) జడివాన 2) రథం
   3) కత్తి పదును 4) పైవన్నీ
46. 'సుధ' పదానికి నానార్థం కానిది?
   1) సున్నం 2) అన్నం
   3) పాలు 4) అమృతం
47. 'కరము' పదానికి నానార్థం కానిది?
   1) చేయి 2) కిరణం
   3) శిరస్సు 4) తొండం
48. 'కేసరి' పదానికి నానార్థం?
   1) పులి 2) మేక
   3) సింహం 4) రాక్షసి
49. 'పుండరీకం' పదానికి నానార్థం కానిది?
   1) పెద్ద పులి 2) తెల్ల తామర
   3) తెల్ల గొడుగు
   4) ఎలుగుబంటు
50. 'ఉమ' పదానికి నానార్థం కానిది?
   1) పార్వతి 2) సరస్వతి
   3) కాంతి 4) పసుపు
51. 'విద్య' పదానికి వికృతి రూపం?
   1) విదియ 2) విజ్జ
   3) విద్దె 4) విధ్య
52. 'బిచ్చము' పదానికి ప్రకృతి రూపం?
   1) బత్తెము 2) భిక్షము
   3) భైక్షము 4) బిచ్చెము
53. 'మత్స్యము' పదానికి వికృతి రూపం?
   1) మచ్చీ 2) మత్తియము
   3) మచ్చెము 4) మత్యము
54. 'జాతర' పదానికి ప్రకృతి రూపం?
   1) యాతర 2) యాత్ర
   3) జైత్ర 4) యాతరము
55. 'గృధ్రము' పదానికి వికృతి రూపం?
   1) గృద్ర 2) గెద్ద
   3) గద్ద 4) గద్దె
56. 'బంతి' పదానికి ప్రకృతి రూపం?
   1) పంతి 2) పంక్తి
   3) భంతి 4) భక్తి
57. 'ఆశ్చర్యము' పదానికి వికృతి రూపం?
   1) అచ్చెర్యము 2) ఆచ్చెర్యము
   3) అచ్చెరువు 4) అచ్చేర్యము
58. 'ఆన' పదానికి ప్రకృతి రూపం?
   1) యాన 2) ఆజ్ఞ
   3) యజ్ఞ 4) విఘ్న
59. 'పక్షి' పదానికి వికృతి రూపం?
   1) పక్కె 2) పక్కెము
   3) పక్కి 4) పక్క
60. 'బాగ్గెము' పదానికి ప్రకృతి రూపం?
   1) బోగము 2) బోగ్గెము
   3) భాగ్యము 4) భాగ్గెము
61. 'దూరం' పదానికి వికృతి రూపం?
   1) దెవ్వ 2) తెరవు
   3) ధవ్వ 4) దవ్వు
62. 'పగ్గియ' పదానికి ప్రకృతి రూపం?
   1) పగ్గెము 2) ప్రజ్ఞ
   3) పెగ్గెము 4) పగ్గము
63. 'పుష్పం' పదానికి వికృతి రూపం?
   1) సుమము 2) పూపము
   3) పువ్వు 4) పువ్వము
64. 'సింగారం' పదానికి ప్రకృతి రూపం?
   1) శృంగారి 2) శృంగారము
   3) సింగారి 4) ఏదీకాదు
65. 'ధర్మము' పదానికి వికృతి రూపం?
   1) ధమ్మము 2) దామము
   3) దమ్మము 4) ధర్మువు
66. 'పక్కెము' పదానికి ప్రకృతి రూపం?
   1) పక్కము 2) పక్షము
   3) ప్రాపకము 4) పాకెము
67. 'అంబ' పదానికి వికృతి రూపం?
   1) ఆంబ 2) ఆమ్మ
   3) అమ్మ 4) హమ్మ
68. 'పుత్రుడు' పదానికి వికృత రూపం?
   1) సుతుడు 2) పౌత్రుడు
   3) వారసుడు 4) బొట్టెడు
69. 'కబ్బం' పదానికి ప్రకృతి రూపం?
   1) కావ్యం 2) కాబ్యం
   3) కవ్వం 4) కర్జ
70. 'ప్రస్తరం' పదానికి వికృతి రూపం?
   1) ప్రతారం 2) పాత్రం
   3) పొత్తరం 4) పొత్తారం

సమాధానాలు

1) 2; 2) 3; 3) 1; 4) 4; 5) 2; 6) 3; 7) 3; 8) 3; 9) 3; 10) 4; 11) 3; 12) 2; 13) 3; 14) 2; 15) 3; 16) 3; 17) 2; 18) 2; 19) 3; 20) 3; 21) 4; 22) 2; 23) 3; 24) 2; 25) 3; 26) 4; 27) 4; 28) 2; 29) 4; 30) 3; 31) 4; 32) 2; 33) 4; 34) 2; 35) 2; 36) 4; 37) 3; 38) 4; 39) 3; 40) 3; 41) 4; 42) 4; 43) 3; 44) 4; 45) 4; 46) 2; 47) 3; 48) 3; 49) 4; 50) 2; 51) 3; 52) 2; 53) 3; 54) 2; 55) 3; 56) 2; 57) 3; 58) 2; 59) 3; 60) 3; 61) 4; 62) 2; 63) 3; 64) 2; 65) 3; 66) 2; 67) 3; 68) 4; 69) 1; 70) 3.

విద్య, ఉద్యోగ సమాచారం

ఆర్ఆర్ఐ, బెంగళూరులో సైంటిస్ట్ పోస్టులు

బెంగళూరులోని రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఆర్ఆర్ఐ) రెగ్యులర్ ప్రాతిపదికన సైంటిస్ట్–ఏ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ, పీహెచ్‌డీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వయసు:** 06.01.2026 నాటికి 35 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **దరఖాస్తులకు చివరితేది:** 06.01.2026.
» **వెబ్‌సైట్:** https://www.rri.res.in

ఐసీఏఆర్-ఐఏఆర్ఐ, న్యూఢిల్లీలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఐసీఏఆర్–ఇండియన్ అగ్రికల్చర్ ఇన్‌స్టిట్యూట్(ఐఏఆర్ఐ) ఒప్పంద ప్రాతిపదికన యంగ్ ప్రొఫెషనల్–1 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 21 ఏళ్ల నుంచి 45 ఏళ్లు ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.30,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా .
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **దరఖాస్తులకు చివరితేది:** 20.01.2026.
» **వెబ్‌సైట్:** https://www.iari.res.in

ఎన్ఎఫ్ఎస్‌యూ, మణిపూర్ క్యాంపస్‌లో పీజీ ప్రవేశాలు

నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, మణిపూర్ క్యాంపస్ 2026 సంవత్సరానికి సంబంధించి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం సీట్ల సంఖ్య:** 40.

కోర్సుల వివరాలు

» పోస్టు గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, పోస్టు గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్రైమ్ సీన్ మేనేజ్‌మెంట్.
» **కాల వ్యవధి:** 6 నెలలు
» **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ/బీటెక్, బీసీఏ, బీఎస్సీ ఉత్తీర్ణులవ్వాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా .
» **దరఖాస్తులకు చివరితేది:** 10.01.2026.
» **వెబ్‌సైట్:** https://www.nfsu.ac.in

‘క్వీన్ ఆఫ్ అరేబియా’ అని ఏ ఓడరేవును పిలుస్తారు?

భారతదేశంలో రవాణా

జల రవాణా

రవాణా మార్గాలన్నింటిలోకెల్లా అతి తక్కువ ఖర్చుతో కూడినది జల రవాణా. కారణం.. నీటికి కదిలే గుణం ఉండటం వల్ల దానిపై తేలే వస్తువులను సులభంగా కదిలిస్తుంది. జల రవాణాలో ఇంధన ఖర్చు కూడా తక్కువ. ఈ వ్యవస్థ ద్వారా నిత్యం వేల టన్నుల సరుకును ఖండాతరాలకు చేరవేస్తున్నారు.

నౌకాయానంలో ప్రపంచంలో భారత్ 17వ స్థానంలో ఉంది. దేశంలో జలమార్గాలను ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. అవి... 1) భారతదేశంతో అనుసంధానమైన అంతర్జాతీయ జల మార్గాలు, 2) అంతః స్థలీయ జల మార్గాలు

భారతదేశంతో అనుసంధానమైన అంతర్జాతీయ జలమార్గాలు:

ఇవి అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. వర్ధమాన దేశాలన్నింటికంటే భారతదేశానికి అత్యధిక వాణిజ్య నౌకలున్నాయి. అంతర్జాతీయ జల మార్గాల్లో ముఖ్యమైనవి....

సూయజ్ కెనాల్ మార్గం: ఈ మార్గానికి రూపకల్పన చేసిన ఇంజనీర్ ఫెర్డినాండ్ డిలెప్సీ. ఇది భారతదేశాన్ని ఐరోపా దేశాలతో కలుపుతుంది. విదేశాలతో సముద్ర మార్గం ద్వారా జరిగే వివిధ వస్తువుల రవాణాలో అత్యధిక భాగం దీనిదే. కాబట్టి భారతదేశ ఎగుమతి, దిగుమతుల్లో 75 శాతం సరకు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. అలెగ్జాండ్రియాకు చెందిన ‘ఫిలిప్స్’ అనే ఫ్రెంచ్ కౌన్సిలర్ 1859లో సూయజ్ కాలువ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఇది మధ్యధరా, హిందూ మహాసముద్రాల్లో నౌకాయాన సౌకర్యాలను కల్పిస్తోంది. ఈ కాలువ ప్రారంభం కావడంతో ముంబై – లండన్‌ల మధ్య 7040 కి.మీ.లు, లండన్ – సింగపూర్‌ల మధ్య 5336 కి.మీ.లు, లండన్ – కోల్‌కతాల మధ్య 5627 కి.మీ.ల దూరం తగ్గింది.

పనామా కాలువ: ఈ మార్గం పసిఫిక్, అట్లాంటిక్ మార్గాలను కలుపుతుంది. పనామా కాలువ ప్రారంభమైన తర్వాత పసిఫిక్ తీరంలో ట్రాఫిక్ బాగా ఎక్కువైంది. ఈ కాలువ వల్ల 4000 కి.మీ. నుంచి 12,000 కి.మీ. వరకు దూరం తగ్గింది. దీనివల్ల దక్షిణ అమెరికా పశ్చిమ తీర ప్రాంతానికి, తూర్పు సంయుక్త రాష్ట్రాలకు మధ్య వ్యాపారం పెరిగింది.

అంతః స్థలీయ జలరవాణా:

భారత్‌లో దాదాపు 14,500 కి.మీ.ల పొడవైన జల మార్గాలు ఉన్నాయి. ఇందులో 10,049

కి.మీ.ల పొడవున నదులు, 4,303 కి.మీ.ల పొడవున కాలువల ద్వారా జలరవాణా జరుగుతోంది. దేశంలోని అంతఃస్థలీయ జలమార్గాల్లో ఆరింటిని జాతీయ జల మార్గాలుగా గుర్తించారు. అవి..

ఎ) **జాతీయ జల మార్గం–1 (1,620 కి.మీ.):** పశ్చిమ బెంగాల్‌లోని హాల్దియా నుంచి అలహాబాద్ వరకు ఇది విస్తరించి ఉంది. దీన్నే ‘గంగా–భాగీరథ – హుగ్లీ నది’ జల మార్గం అని పిలుస్తారు.

బి) **జాతీయ జల మార్గం–2 (891 కి.మీ.):** అసోంలోని సదియా నుంచి బంగ్లాదేశ్ సరిహద్దులోని దుబ్రి వరకు ఇది విస్తరించి ఉంది. దీన్నే ‘బ్రహ్మపుత్ర నది’ జల మార్గం అని పిలుస్తారు.

సి) **జాతీయ జల మార్గం–3:** కేరళలోని కొల్లాం నుంచి కొట్టాపురం వరకు విస్తరించి ఉంది. దీన్నే ‘పశ్చిమ తీర కాలువ’ అని పిలుస్తారు.

డి) **జాతీయ జల మార్గం–4:** కాకినాడ నుంచి పుదుచ్చేరి వరకు వెళ్లే జల మార్గం. దీన్నే ‘బకింగ్‌హామ్ కాలువ’ అని పిలుస్తారు.

ఇ) **జాతీయ జలమార్గం–5:** బ్రాహ్మణి నది నుంచి మహానది డెల్టా వ్యవస్థలో భాగంగా ఉంది. దీన్నే ‘తూర్పు తీర కాలువ’ అని పిలుస్తారు.

ఎఫ్) **జాతీయ జల మార్గం–6:** లకీపూర్ నుంచి భాంగా వరకు బారక్ నదిలో భాగంగా నిర్మించే జల మార్గం. దీన్నే ‘బారక్ కెనాల్’ జల మార్గం అని పిలుస్తారు. ఇది మణిపూర్ ద్వారా ప్రవహిస్తుంది.

దేశంలోని ప్రధాన ఓడరేవులు

సముద్రాన్ని భూభాగంతో కలిపే ముఖ ద్వారాన్ని ‘ఓడరేవు’ అని పిలుస్తారు. ప్రస్తుతం మనదేశంలో 13 ప్రధాన ఓడరేవులు ఉన్నాయి.

1) **కాండ్ల ఓడరేవు:** గుజరాత్‌లోని కచ్ సింధుశాఖలో దీన్ని ఏర్పాటు చేశారు. దేశంలోని ఏకైక టైడల్ ఓడరేవు. దీన్నే ‘స్ట్రింగ్ ఆఫ్ పార్టిషన్’ అని పిలుస్తారు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

జాగ్రఫీ

2) **ముంబై ఓడరేవు:** దేశంలోని అతి పెద్ద, సహజ సిద్ధ ఓడరేవు. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండేది కూడా ఇదే. ప్రధానంగా ఈ ఓడరేవు నుంచే పెట్రోలియాన్ని దిగుమతి చేసుకుంటున్నారు.

3) **నవసేవ ఓడరేవు:** దీన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు అని కూడా అంటారు. దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని ఏర్పాటు చేశారు. ముంబై ఓడరేవు రద్దీని తగ్గించడానికి దీన్ని అభివృద్ధి చేశారు. ఇది దేశంలోనే అతి పెద్ద కంటెయినర్ ఓడరేవు.

4) **మార్మగోవా ఓడరేవు:** ఇది జువారి నది ఎడమ వైపు ఒడ్డున ఉంది. ఇక్కడి నుంచి ఇనుప ఖనిజాన్ని పశ్చిమదేశాలకు ఎగుమతి చేస్తారు.

5) **న్యూ మంగళూరు ఓడరేవు:** దీన్నే ‘గేట్ ఆఫ్ కర్ణాటక’ అని పిలుస్తారు. ఇది గురుపూర్ నది ఒడ్డున ఉంది.

6) **కొచ్చిన్ ఓడరేవు:** దీన్ని ‘క్వీన్ ఆఫ్ అరే బియా’ అని పిలుస్తారు. ఇది వెంబనాడ్ కాయల్ వద్ద ఉంది. ఇక్కడి నుంచి ప్రధానంగా సుగంధ ద్రవ్యాలు, కంటెయినర్లు ఎగుమతి చేస్తారు.

7) **ట్యూటికోరిన్ ఓడరేవు:** హిందూ మహా సముద్ర తీరంలో ఉన్న ఏకైక ఓడరేవు. ఇది ముత్యం చిప్పలకు ప్రసిద్ధి చెందిన ఓడరేవు.

8) **చెన్నై ఓడరేవు:** దేశంలోని పురాతన, పశ్చిమ తీరంలో ఉన్న అతిపెద్ద ఓడరేవు.

9) **ఎన్నోర్ ఓడరేవు:** ఇది దేశంలోని ఏకైక కార్పొరేట్ ఓడరేవు. నెదర్లాండ్స్ సహకారంతో చెన్నై ఓడరేవుపై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి దీన్ని నిర్మించారు. ప్రస్తుతం దీన్ని ‘కామరాజన్’ ఓడ రేవుగా పేరు మార్చారు.

10) **విశాఖపట్నం ఓడరేవు:** ఇది దేశంలోనే అత్యంత లోతైన సహజసిద్ధ ఓడరేవు. అతిపెద్ద కన్వేయర్ బెల్ట్, ఔటర్ హార్బర్ ఉన్న ఓడరేవు. దీనికి సహకారంగా విశాఖ తీరంలో ‘గంగవరం పోర్ట్’ను నిర్మించారు. జపాన్‌కు ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తారు.

11) **పారాదీప్ ఓడరేవు:** ఇది ఒడిశా తీరంలో ఉంది. జపాన్‌కు ఈ ఓడరేవు నుంచి ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేస్తున్నారు.

12) **కోల్‌కతా ఓడరేవు:** ఇది దేశంలో నదీ ఆధారిత ప్రధాన ఓడరేవు. హుగ్లీ నది కుడివైపున ఉంది.

13) **హాల్దియా ఓడరేవు:** నదీ ఆధారిత ఓడ రేవు. హుగ్లీ నది ఎడమ గట్టున ఉంది. పూడిక సమస్య ఎక్కువగా ఉన్న ఓడరేవు.

మాదిరి ప్రశ్నలు

1. దేశంలో ఓడరేవులు ఎక్కువ సంఖ్యలో ఉన్న రాష్ట్రం ఏది?
   ఎ) తమిళనాడు
   బి) మహారాష్ట్ర
   సి) గుజరాత్
   డి) ఆంధ్రప్రదేశ్
2. దేశంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏది?
   ఎ) కొచ్చిన్
   బి) గోవా
   సి) కృష్ణాపట్నం
   డి) గంగవరం
3. కింది వాటిలో నదీ ఆధారిత ఓడరేవు ఏది?
   ఎ) పారాదీప్
   బి) మంగళూరు
   సి) కొచ్చిన్
   డి) హాల్దియా
4. దేశంలో 25 శాతం వాణిజ్యాన్ని నిర్వహిస్తోన్న మిక్కిలి పెద్ద ఓడరేవు?
   ఎ) చెన్నై
   బి) ముంబై
   సి) నవసేవ
   డి) కొచ్చిన్
5. కింది వాటిలో సహజసిద్ధ ఓడరేవు కానిది?
   ఎ) కాండ్ల
   బి) మార్మగోవా
   సి) కొచ్చిన్
   డి) విశాఖపట్నం
6. జాతీయ జలమార్గాల్లో గుర్తించిన చంపారన్ కాలువ ఏ రాష్ట్రంలో ఉంది?
   ఎ) తమిళనాడు
   బి) పశ్చిమబెంగాల్
   సి) కేరళ
   డి) ఒడిశా
7. సూయజ్ – కొలంబో అంతర్జాతీయ జలమార్గానికి సమీపంలో ఉన్న రేవు పట్టణం ఏది?
   ఎ) ముంబై
   బి) మార్మగోవా
   సి) కొచ్చిన్
   డి) న్యూమంగళూరు
8. భారతదేశంలో అతిపెద్ద కంటెయినర్ పోర్ట్ ఏది?
   ఎ) చెన్నై
   బి) ముంబై
   సి) కోల్‌కతా
   డి) నవసేవ
9. సాగరమాల అనే పదం కింది వాటిలో దేనికి సంబంధించింది?
   ఎ) డ్రిల్లింగ్ వాహనం
   బి) ఓడరేవు అభివృద్ధి ప్రాజెక్ట్
   సి) చమురు బావి డి) బొగ్గు బావి
10. జపాన్‌కు ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా ఏ ఓడరేవు నుంచి ఎగుమతి చేస్తున్నారు?
   ఎ) కోల్‌కతా బి) పారాదీప్
   సి) విశాఖ డి) చెన్నై
11. జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు అని ఏ ఓడరేవును పిలుస్తారు?
   ఎ) ముంబై బి) కాండ్ల
   సి) నవసేవ డి) కొచ్చిన్
12. ముత్యం చిప్పల అభివృద్ధికి ప్రసిద్ధి చెందిన ఓడరేవు?
   ఎ) ధనుష్కోటి
   బి) నవసేవ
   సి) ట్యూటికోరిన్ డి) కాండ్ల
13. ‘బకింగ్ హామ్ కెనాల్’ జలమార్గం ఏ రాష్ట్రంలో ఉంది?
   ఎ) ఒడిశా
   బి) తమిళనాడు
   సి) కేరళ
   డి) ఆంధ్రప్రదేశ్
14. దేశంలో పొడవైన జాతీయ జలమార్గం ఏది?
   ఎ) గంగ–భాగీరథ–హుగ్లీ నదీ జలమార్గం
   బి) బ్రహ్మపుత్ర నదీ జలమార్గం
   సి) పశ్చిమతీర కాలువ
   డి) బకింగ్ హామ్ కెనాల్
15. మన దేశంలో ఏ రేవు పట్టణం అధికంగా పూడిక సమస్యను ఎదుర్కొంటోంది?
   ఎ) కోల్‌కతా
   బి) హాల్దియా
   సి) చెన్నై
   డి) కొచ్చిన్
16. సుగంధద్రవ్యాల ఎగుమతికి ప్రసిద్ధి చెందిన ఓడరేవు ఏది?
   ఎ) ముంబై
   బి) మంగళూరు
   సి) కొచ్చిన్
   డి) చెన్నై
17. ‘క్వీన్ ఆఫ్ అరేబియా’ అని ఏ ఓడరేవును పిలుస్తారు?
   ఎ) గోవా
   బి) ముంబై
   సి) కొచ్చిన్
   డి) చెన్నై
18. దేశంలో ఏకైక టైడల్ ఓడరేవు ఏది?
   ఎ) గోవా
   బి) కొచ్చిన్
   సి) కాండ్ల
   డి) ముంబై
19. నూతనంగా నిర్మించబోయే బారక్ కెనాల్ జలమార్గం ఏ రాష్ట్రంలో ఉంది?
   ఎ) అసోం
   బి) ఒడిశా
   సి) పశ్చిమ బెంగాల్
   డి) మణిపూర్
20. రవాణా మార్గాలన్నింటిలో అతి తక్కువ ఖర్చుతో అయ్యే రవాణా ఏది?
   ఎ) జల రవాణా
   బి) వాయు రవాణా
   సి) రైల్వే రవాణా
   డి) రోడ్డు రవాణా

సమాధానాలు

1) బి; 2) సి; 3) డి; 4) బి; 5) బి; 6) ఎ; 7) సి; 8) డి; 9) బి; 10) సి; 11) సి; 12) సి; 13) డి; 14) ఎ; 15) బి; 16) సి; 17) సి; 18) సి; 19) డి; 20) ఎ.

The scientific objectives include..

MODEL QUESTIONS

Directions (Q. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. If I was president (1)/ I will (2)/ make health care (3)/ more affordable. (4)/ No error (5)
2. Despite government sponsored endeavors (1)/ to improve classroom performance, (2)/ an extra-ordinary high percentage of students(3)/ fail to gain admission to higher education.(4)/No error (5)
3. Wordsworth was one of the first European poet (1)/ to consider (2)/ the lowliest members of society (3)/ to be valid subjects for poetry. (4)/ No error (5)
4. It is probable (1)/ that the prototype cellular motor (2)/ might be ready for testing (3)/ around the end of next year. (4)/ No error (5)
5. The publishers, unwilling to shoulder the entire risk, (1)/ insisted that the author (2)/ shou-ld pay half the cost of the initial print run (3)/ of his controversial new book. (4)/ No error (5)

Directions (Q. 6 to 10): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

6. It ought to be <u>her with whom you share your secrets, not me</u>.
   1) her with whom you share your secrets, not I.
   2) she with whom you share your secrets, not me.
   3) she with whom you share your secrets, not I.
   4) her with who you share your secrets, not me.
   5) No correction required
7. The government requires <u>that these forms should be submitted</u> before the end of the financial year.
   1) that these forms should be submitted
   2) that these forms be submitted
   3) for these forms to be submitted
   4) these forms submission
   5) No correction required
8. A conjunction is used to connect <u>words and sentences together.</u>
   1) words and sentences together
   2) words or sentences together
   3) words and sentences
   4) words or sentences
   5) No correction required
9. <u>You taking a loan to buy a car annoyed Father.</u>
   1) Your taking a loan to buy a car annoyed Father.
   2) Your taking a loan to buy a car aggravated Father.
   3) You taking a loan to buy a car annoyed Father.
   4) Father was annoyed by you taking a loan to buy a car.
   5) No correction required
10. Between you <u>and I, I doubt that he will come.</u>
   1) and I, I doubt that he will come.
   2) and I, I doubt that he would come.
   3) and me, I doubt that he will come.
   4) and me, I doubt that he would come.
   5) No correction required

Directions (Q. 11-15): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) The scientific objectives include atmospheric entry science, long range and close-up surface imaging, rock and soil composition and material properties experiments, and meteorology, with the general objective being to characterize the Martian environment for further exploration.

B) Mars Pathfinder was an ambitious mission to send a lander and a separate, remote-controlled rover to the surface of Mars.

C) The mission had the primary objective of demonstrating the feasibility of low-cost landings on and exploration of the Martian surface.

D) This was the second of NASA's low-cost planetary Discovery missions to be launched.

E) This objective was met by tests of communications between the rover and lander, and the lander and Earth, tests of the imaging devices and sensors, and tests of the maneuverability and systems of the rover on the surface.

F) It demonstrated a number of innovative, economical, and highly effective approaches to spacecraft and mission design of a planetary landing mission.

BANK EXAMS

GENERAL ENGLISH

11. What is the FIRST sentence after rearrangement?
   1) C 2) B 3) D
   4) E 5) F
12. What is the THIRD sentence after rearrangement?
   1) A 2) B 3) D
   4) F 5) C
13. What is the FOURTH sentence after rearrangement?
   1) A 2) C 3) D
   4) E 5) F
14. What is the FIFTH sentence after rearrangement?
   1) B 2) C 3) D
   4) E 5) F
15. What is the SECOND sentence after rearrangement?
   1) A 2) B 3) D
   4) E 5) F

Directions (Q. 16-20): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

16. Contrary to the weekly action in the market which is ____ with activity, today it presents a ____ picture.
   1) Abuzz, grim 2) critical, solid
   3) appreciated, wonderful
   4) honoured, celebrating
   5) praise, amazing
17. He ____ his demand for registration of a case against the ____.
   1) Assured, law
   2) support, punished
   3) believed, persons
   4) reiterated, culprits
   5) withheld, sensitive
18. Severity of the heat ____ in many regions reached new heights with the____ temperature rising above 43 degrees.
   1) Transforms, matters
   2) summer, issues
   3) boils, issues
   4) wave, maximum
   5) minimizes, problems
19. The government ____ an expert committee to study the ____ of the project.
   1) Grown, participation
   2) people, utility
   3) upcoming, involve
   4) constituted, feasibility
   5) urban, content
20. The Srisailam dam ____ constructed and completed in all ____ in 1984.
   1) Had, aspect
   2) has, expects
   3) expertise, were
   4) have, issues
   5)was, respects

Directions (Q. 21-30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Many decades ____ (21), radio commentary used to be the best way to catch the cricket ____ (22). Then ____ (23) live television. It may now well be the age of data, ____ (24) live over smart phones and shareable ____ (25) social media. Cricket analytics and content firms, which came up in recent years to serve the burgeoning ____ (26) of professional teams in an era of non-stop cricket, now ____ (27) they have a new audience to serve. This, even as they are finding newer ways ____ (28) teams make better decisions and players iron out their grey areas. "Gone are the days when people chased cricket. It is cricket that is running behind fans with data and scorecards," Mr. Ramakrishnan says. His idea is to keep cricket fans engaged without their having to watch it live, which is possible because of ____ (29) Internet. So a ____ (30) travelling in a bus will not only be able to have an informed opinion about a match currently taking place but also can be in a position to share that immediately on social media.

21. 1) before 2) ago 3) after
   4) old 5) behind
22. 1) action 2) deed 3) act
   4) exploit 5) battle
23. 1) comes 2) will came
   3) came 4) come
   5) coming
24. 1) delivered
   2) brings
   3) transport
   4) pass
   5) fetch
25. 1) on 2) in 3) with
   4) for 5) from
26. 1) interest2) wish 3) needs
   4) serve 5) progress
27. 1) demand
   2) substitute
   3) bear
   4) burden 5) recognize
28. 1) to help
   2) for helping 3) helps
   4) helped 5) help
29. 1) some
   2) any one 3) ethernet
   4) mobile 5) date
30. 1) buff 2) fan
   3) prediction
   4) fawn 5) preference

ANSWERS

1) 1 2) 1 3) 4 4) 3 5) 3
6) 5 7) 2 8) 4 9) 1 10) 3
11) 2 12) 4 13) 2 14) 4 15) 3
16) 1 17) 4 18) 4 19) 4 20) 5
21) 2 22) 1 23) 3 24) 1 25) 1
26) 3 27) 5 28) 1 29) 4 30) 2